CC0. In Public Domain, Digitizagtion by eGangotri

5.1

శ్రీ జయదేవుని గీతగోవిందము

ఆంధ్రీకరణము



భాషాప్రవీణ

డాక్టర్ వైద్యుల కృష్ణారావు

हरि चरण शरण जयदेव कवि भारती
बसतु हृदि युवतिरिव कोमल कलावती

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

SRI JAYADEVUNI GITA GOVINDAMU - ANDHRIKARANAMULU

(DOCTORAL THESIS)

With Best Regards
To Smt Kapila Vatsyayan
V. Krishna Rao
20-11-87

Dr. Vaidyula Krishna Rao,
M.A., Ph.D.,
Head of the Dept. of Telugu,
D.A.R. COLLEGE
NUZVID - 521 201.

Bhashapraveena

Dr. Vaidyula Krishna Rao M.A., Ph.d.

DHARMA APPARAO COLLEGE

N U Z V I D - 521 201.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

1985 మార్గశీర్షము

ప్రతులు : 1000

సర్వస్వామ్యములు రచయితవి.

మూల్యము : రూ. 60

For Copies :
V. Janaki Raghavendra Rao
Agent, L.I.C. of India,
Ramamandir Street,
N U Z V I D - 521 201.

AND

Navodaya Publishers
Eluru Road
VIJAYAWADA-2

శ్రీ బాలాజీ ప్రింటర్స్,
విజయవాడ - 1.
11-26-361, సామరంగం చౌక్,

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

Prof. M. R. Appa Row garu, M. A.,
Founder President, D. A. R. College
Former Vice - Chancellor, Andhra University,
Ex - M. L. A., Ex - M. P.,
Director of Institute Applied Economics

NUZVID
26—10—1985

I am glad about the publication of a thesis by Dr. VAIDYULA KRISHNA RAO, on Jayadeva's Gitagovinda for which Andhra University conferred on him the Doctorate.

Jayadeva of the 12th Century was known as a great Sanskrit poet, for his immortal Gita Govindam. It's theme is the eternal love of Radha towards Krishna.

The poems are full of lyrical beauty and melliflous verbal music. It attracted the poets of the Western world also and some of them translated it into English, French, German, Latin, etc., after mastering the Sanskrit Language.

I am deeply impressed with the translations of Sir Williom Jones, Edwin Aronld, and Duncun greenless and they created good. interest in me,

Dr. Krishna Rao explained in detail in his thesis the sweetness of the Kavya and how attractive it is for every one,

These are devotional songs with mysticism, Dr. Rao was successful in expressing it in full.

He has taken pains with a devoted heart, he toured the whole of India, met the Sanskrit scholars, collected meteriel, studied it from various angles and made this publication' keeping in view the present generation.

I am glad for his dedication for research and I am proud of his being in our *Dharma Appa Rao College*.

May God Bless him.

(Sd/-) M. R. Appa Row

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

Prof. Bh. Krishnamurty garu,
M. Sc., D. Sc., F. I. G. U., F. A. S. I., F. C. I. P. (CZECH)
Special Officer, **A. U. P. G. E.** Centre
N U Z V I D.

Gitagovindam' written by the Indian poet Sri Jayadeva, is an extensively popular and extremely venerated literary composition in Sanskrit, popular for its enticing sringara and venerated for its enchanting Haribhakti. Its appeal has crossed the frontiers of India, and several other countries have treasured it, either in the form of the original text or in the form of trnslations into their respective languages. Almost all Indian languages have translated version of the book. It consists of 24 songs, called Astapadis, in view of each song having 8 charanas, and 9? slokas, dispersed into 12 sargas. The pious theme of Bhakti is robed in captivating sringara and melodious diction.

But the irony of it is that in spite of its commanding esteem and in spite of several scholarley and historical evidences being adduced in clearing certain doubts pertaining to this work. still there is a lingering controvercy in regard to some aspects, and the issues are not clinched or closed. For instance' did Jayadeva belong to Bengal or Orissa? was it 10th, 11th, or 12th century in which he lived? Is Gitagovindam an independent creation, or is it a n imitation of an earlier work? Is this work just an exuberant display of the voluptuous vipralambha sambhoga sringara with Radha and Krishna as the indluging couple, or is it a pious bhakti legend culminating in the union of Jeeva and Paramatma symbolised by Radha and Krishna?

In this background Dr. Vaidyula Krishna Rao's exercise in embarking on a comprehensive study of Gitagovindam is laudable. Dr. Krishna Rao being a Bhashapraveena and a doctorate in Telugu literature, possesses the traditional oriental scholarship on the scientific analysis, Dr. Krishna Rao, who is now engaged in writing a book on Vaggeyakarulu, and who has undertaken some assignments from the State Telugu Akademy, is perhaps the right type of man to take up a comprehensive study of Jayadeva's Gitagovinda, His probe into this work are backed by hi

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

extensive visits to many famous literaty centres in the country under the sponsorship of the U. G. C. He can therefore afford to be precise and authoritative in his finding on this exquisite work of Jayadeva.

Dr. Krishna Rao's present work under reference, " **SRI JAYADEVUNI GITAGOVINDAMU- ANDHRIKARANAMULU,** " is essentially a critical elucidation of the tatva of Gitagovindam, with particular reference to Ashtapadis, which from the most significant part of Gitagovindam. Certain additional unique features of the work are also brought out. Based on the exist - ing litereture on Jayadeva's time and place of existance, he gives his findings on them. While this forms the content of the first part of his book, the second part presents a brief comparative estimate of the andhrikaranams of Gitagovindam.

Dr. Krishna Rao has made a consolidated estimate of the obtaining voluminous but frogmented evidences regarding Jaya-deva's nativity and time. He fixes Bengal as his nativity and 12th century as the time of his living. But I would like to know why Jayadeva chose eight charanas to his songs? was eight a favourite figure of the folk of Bengal or Orissa during that period? Perhaps it can give a further clue in fixing up his nativity though empirically.

Dr. Krishna Rao authoritatively asserts that Jayadeva's Gitagovindam is an independent creation and unique composition and that there was no matruka for it. The absence of the chara-eter of Radha in the earlier epics like Vishnupuranan, Brahma - purana, Maha Bharatam, Harivamsam, and Bhagavatam, accord - ing to him, eliminates any suggestion that it had any matruka' In fact he shows that this work has many anukaranams in subse-quent periods.

Dr. Krishna Rao describes that Jayadeva's Gitagovindam is full of madhurabhakti. Tth under current of bhakti is express-ed in madhura (Srungara) bhasha. The infatuation of Radha for Krishna, her viraha, her voluptuous agony for a physical commu-oion with him, according to him. have to be interpreted as symbolic of yearning of Jeeva for amalgamation with Paramatma-The bahya srungara in the work is only to attract the reader to the concealed bhakti. Dr, Rao points out that the Jayadeva him.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri
self appeals to the reader to ' examine ' his work tn this light, n the lines.

" Tatsarvam ....
Sanandah parisodhayantu sudhiyasrigitagovindatah"
(12 - 10)

It is easy to see that Gitagovinda is not a dyardhi kavya with a double meaning. Jayadeva, we can say, is an artist who used srungara as a hue to paint the landscape of bhakti.

Dr. Krishna Rao has also brought out and discussed how Jayadeva soaked his ashtapadis in gandharva. He copiously illustrated how the ashtapadis are set to facilitate their singing. In fact Jayadeva himself fixes the ragas and talas for his ashtapadis and Dr. Rao lists them out in his book as obtained from the Bombay, copy of the work.

Another remarkable feature of Gitagovindam, which Is brought out by such a rhythm. and are composed in such a sweet language, that they are amenable for abhinaya also. Jayadeva has almost choreographed them himself. The ashtapadis are therefore a unique blend of bhakti, gandharva and abhinaya.

The second part of Dr. Rao 's book is devoted to a brief comparative study of andhrikaranamulu of Gitagovindam, and directs the reader to refer to the MSS of the book for a fuller account. He has presented tn this part Lee Siegel's estimate of the translations of the Gitagovindam by some English authors like Sir William Jones' Edwin Arnold, Goerge Keat, aud Duncan Greenlees.

Thus Dr. Krishna Rao's book is a valuable contribution to the understanding of the multifacted splendour of Jayadeva's Gitagovindam. It dispels the nagging controversies and it is a learned exposition of the all time and universal values of the esteemed work of Jayadeva.

(*Sd/-*) Bh. KRISHNA MURTY
10—10—1984

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

Prof. B. V. Suryanarayana garu
(Reted) Professor & Head
DEPARTMENT OF TELUGU
BANARAS HINDU UNIVERSITY
VARANASI - 221005 (U.P.)

శుభాశంసనము

ఆత్మీయులు వర్ధిష్ణువులునైన డా. వైద్యుల కృష్ణారావుగారు వ్రాసిన శ్రీజయదేవుని గీతగోవిందము-ఆంధ్రీకరణములు అను గ్రంథమును మున్నే చదివి చూచిన నేను స్నేహార్ద్రమగు వారి అభ్యర్థన కారణముగ మరల చవి చూచితిని.

హరి స్మరణయందు మనసుండుటయు, విలాస కళల యందు కుతూహలముండుటయు కారణముగ మధురకోమల కాన్త పదావళియగు జయదేవ సరస్వతిని గాని, విపుల విశిష్టకాన్త పదావళియగు తద్విమర్శనా సరస్వతినిగాని అందరు సహృదయులవలె నేనును పదేపదే వినవలయునను అభిలాష కలిగియుండుటలో ఆశ్చర్యమేమున్నది।

అందరివాడే అయిన గోవిందునికి సంబంధించిన ఈ మధురకృతి ఉక్తముగా కాక గీతమై మధురాతి మధురమైనది. వట్టిదేవుడు కాక జయదేవుడైన కవికి ఈ కృతి రచనమున జయముగాక పరాజయమన్న ప్రశ్నకు తావెక్కడున్నది?

భక్తి శృంగారములను ఒడ్లు ఒరయుచు ప్రవహించిన సంగీత సాహిత్యాభినయ కళా స్రవంతీ త్రివేణీ ప్రవాహమే గీతగోవింద మహాకావ్యము.

క్షేమేంద్రుడు తన దశావతార చరిత్రమున కృష్ణావతార వర్ణనకు సంబంధించిన శ్లోకముల నడుమ ఒకే ఒక్క గేయములో అందించిన భావచిత్రము మడుగు మహాసముద్రమైన మాడ్కి, అణువు అనంత సృష్టియైనట్లు, అడుగు ఆకసమంతయు వ్యాపించిన చందాన, గోపశిశువు గోవర్ధనగిరిధారియైన తీరున దాల్చిన విశ్వరూపమే జయదేవుని గీతగోవిందకృతి.

సాహిత్య పరమగు దీని ప్రశస్తిని గూర్చి స్వర్గీయ పం. బలదేవోపాధ్యాయులు ఇట్లనినారు :-

'గీతగోవిందము గైర్వాణియగు సంస్కృతవాణియొక్క సౌందర్య మాధుర్యములకు పరాకాష్ఠ'

'ఆనందకందుడైన వ్రజ చంద్రుని యొక్కయు, దివ్యరూపిణియగు రాధాదేవియొక్కయు లలిత లీలా విలాస వర్ణనములను ఇంతటి మధుర మనోహరముగ వర్ణించిన మరియొకతావు మనకెక్కడ చిక్కగలదు।

సంగీత పరమగు ప్రశస్తివి - యద్గాంధర్వ కలాసు కౌశలం
సానందాః పరిశోధయస్తు సుధియః శ్రీ గీతగోవిందతః అని శ్రీ జయదేవ కవియే వచియించియున్నాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కేవలము గీతగోవింద శ్లోకములకు గేయములకు ప్రతిపదమునకు అభినయ విధానమును చూపుటకే అభినయ వ్యాఖ్య వ్రాయబడినదన్నపుడు ఇందభినయమునకు గల ప్రాధాన్యమును గూర్చి వేరే చెప్పవలసిన పనియేమున్నది।

ఇందలి తత్త్వప్రతిపాదన విధానము నిరూపమానము. రాధాకృష్ణుల ప్రేమ యందలి నైర్మల్య భావన, ఆధ్యాత్మభావన కుసుమ కోమలములైన పదములతో నిందభివ్యక్తము చేయబడినది.

'ఇందలి రాధ ఒక మహాభక్తుడగు జీవుడు. అతడు ఈర్ష్యాద్వేషములతో అహంకార పూరితుడై భగవంతునకు దూరుడు కాగా గురూపదేశము వలన ఆత్మ జ్ఞానము పొంది పరమాత్మని శరణాగతి కోరగా అతని అనుగ్రహముతో జీవుడు పరమేశ్వరుని యందు ఐక్యమగుట ఇందలి గూఢార్థము - అన్నమాటలలో ఇదే అంశము స్పష్టము చేయబడినది.

అట్లే ఇందు ప్రతిపాదితమైన మధురభక్తిని గూర్చి—

'జీవులు పరబ్రహ్మకు నిత్యదాసులనియు, కనుక భగవంతునితో ఎడబాటు పొందక పరమాత్మని సాన్నిధ్యమునందు స్థితమగుటయే ముక్తి యనియు వైష్ణవ సమాజాభిప్రాయము. ప్రాకృత స్త్రీ పురుషాది భావమును పొందినట్టి జీవుడు ఆయా ఉపాధులను విడిచి రాధా భావమును పొందగల్గిన స్థితియే ముక్తియని వైష్ణవ సిద్ధాంతము. ఇదియే మధురభక్తియని సర్వజనాభిప్రాయము' - అన్నమాటలు వివరించుచున్నవి.

కమనీయములగు కమ్మని కవితలనెడి కల్పలతలలో నందనవనమై యల రారుట చేతనే ఈ గీతగోవింద సత్కృతికనేకులు అనుకరించుటయు, అనేకభాష లోని కనువదించుటయు సంభవించినది.

ఈ విశేషములన్నింటిని శ్రీకృష్ణారావుగారు భక్తితో, భావుకతతో, సరసత సంయమముతో, ప్రతిభతో పరిశీలనా పాటవముతో, లెస్సగా సమగ్రముగా శోధిం చిక్కని శైలిలో చక్కని భాషలో ఆయా అధ్యాయములందు తర్క సహముగ వి రించి యున్నారు. ఆంధ్రీకరణములకు విమర్శగ్రంథనామములో లభించిన స్థానమ విమర్శ గ్రంథములో లభించినట్లు కానరాదు.

విషయము నెరింగించుటతో బాటు వీరి విమర్శగ్రంథము పాఠకుల అభిరుచి పరిమార్జితము చేసి గీతగోవిందము నందును అందు ప్రతిపాదితములగు నంశ లందును, జయదేవుని యందును అతని భక్తి కవితా సంగీతాభినయాది ప్రతి విశేషములందును వారికి ఎనలేని గౌరవాదరములను కలిగింపగలవనియు నా ప్రగా విశ్వాసము.

సద్విమర్శకొక ఒరవడిగా కూడ శ్రీ కృష్ణారావుగారి ఈ గ్రంథము పే గడింపగలదనియు, ఇంకను నిట్టి సద్విమర్శల వెలయించుటకు ప్రేరకము కాగ దనియు నా ఆకాంక్ష, హార్దికమగు శుభాశంసనము.

బయ్యా వెంకట సూర్యనారాయ

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

Dr. C. SUBRAMANYA SASTRY GARU, M.A., Ph.D.
Head of the Department of Telugu,
Andhra University, Waltair

ఆశ

డాక్టర్ వైద్యుల కృష్ణారావు పనితనం నాకు తెలుసు. అతని పరిణతిని చూస్తున్నాను.

అవి నేను నూజివీడులో చదువుకొనే రోజులు. శ్రీ వైద్యుల నారాయణరావుగారు ఒకటి రెండుసార్లు మా క్లాసుకు వచ్చారు.

శ్రీ నారాయణరావుగారు పద్యం చదివినతీరూ, అష్టపది పాడినరీతీ క్లాసులో వారి చమత్కార సంభాషణా, విధి నిర్వహణ చాతురీ, చిన్నవాణ్ణయిన నన్ను వెంటనే ఆకట్టుకొన్నాయి. తర్వాత తర్వాతనే వారిలోని భక్తీ, కార్యదీక్షా, సమర్పణా, నిరీహా, నిరాడంబరతా వ్యక్తమయ్యాయి. భగవద్గీతా గానంలోనూ, ప్రవచనంలోనూ భగవద్ధ్యానంలోనూ విధురత్వాన్ని విస్మరించి, నిరర్ధకమైన జీవితాన్ని సార్ధకం చేసుకొన్న ధన్యజీవి శ్రీ నారాయణరావుగారు.

అట్టి నారాయణరావుగారి పుత్రరత్నం డాక్టర్ వైద్యుల కృష్ణారావు. డాక్టర్ కృష్ణారావు శ్రద్ధాళువు. శ్రమ పడతాడు; చక్కగా చదువుకొన్నవాడు, ఇంటి తాత్పర్యాలు ఒంటబట్టించుకొన్నవాడు.

వారివారి అభిరుచుల్నిబట్టీ, వారివారి సామర్థ్యాలనుబట్టీ పరిశోధన విషయ నిర్దేశం జరగడం సమంజసం. అప్పుడే రాణింపు.

అతని అభిరుచీ, సామర్థ్యమూ సరిగ్గానే పోల్చుకోగలిగాననే తృప్తి నాకు మిగిలింది.

ఎన్నెన్ని ఊళ్ళు తిరిగాడో, ఎందరెందరు వ్యక్తులను కలిశాడో, ఎంతెంత విషయాన్ని సేకరించాడో ఆలోచిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఒక చోట దొరుకుతుంది అని చూచాయగా తెలిసినా, రెక్కలు కట్టుకొని అక్కడ వాలేవాడు; తాను సంపాదించిన విషయాన్ని తెచ్చి చూపేవాడు. వ్యయప్రయాసలకు ఎన్నడూ వెనుదీయలేదు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అంతనీ ఆకళించుకొని, ఆతర్వాతనే సిద్ధాంత వ్యాసవుటచ్చులో పోశాడు.

దీనిలో మెరుగు తరుగులా? పుస్తకం ఉంది, లోకం ఉంది; మధ్య నేనెందుకు?

ఇంతకు మించిన పని మొదలు పెట్టాడు డా॥ కృష్ణరావు. అది లోకం వెలుగు చూడాలనీ, లోకం అందులోని వెలుగు చూడాలనీ ఆశిస్తున్నాను.

చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి

* * *

శ్రీ దామెర లక్ష్మణరావుగారు, M. Com.,

ప్రిన్సిపాల్, ధర్మఅప్పారావు కాలేజి, నూజివీడు.

మా కళాశాల ఆంధ్రోపన్యాసకులు, మిత్రులు డా. వైద్యుల కృష్ణారావుగారు విద్యార్థుల, అధ్యాపకుల మన్ననలను పొందినవారు. నిరంతర సాహితీ కృషీవలులు: వారి కర్తవ్యదీక్ష దృఢమైనది. ఇటు ఉద్యోగము - అటు సంఘసేవ రెండును సమర్థవంతముగ నిర్వహించుచు సమయమును వ్యర్థము చేయక పరిశోధనలో నిమగ్నులై పిహెచ్.డి. పట్టమును పొందుట మా కళాశాలకు గర్వకారణము. వారి దీక్షా ఫలమే నేటి ఈ గ్రంథ ఆవిష్కరణము. ఈ జయదేవుని గీతగోవింద సిద్ధాంతవ్యాసము సహృదయాకర్షకమగునని ఆశించుచు నా శుభాకాంక్షలను అందజేయుచున్నాను.

(Sd/-) దామెర లక్ష్మణరావు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

Dr. V. HANUMANTHA RAO
B.A., B.Ed., R.H.M.P.
Retired A.P.E.S.S.
64-10-12, 'BADARIKA'
S. Atchutapuram; KAKINADA-533 004.

Dr. VAIDYULA KRISHNA RAO is known to me for a pretty long time. Even as a child, he had to learn self-confidence, having lost his mother at a very early age. Left to the mercy of certain well meaning people, he had to grope his way in utter darkness, in order to cherish his desire to get himself well-educated. As a boy-pupil, while in even in teens, he had to certain odd jobs to eke his livelihood somehow or other. Very often it was highly discouraging. Still, without losing presence of mind, he stead fastly perserved, having always before him the idea of acquisition of knowledge, which was deemed to be his life's goal. It is highly apprecia-ble to note that what all he acquired is more by self-effort than by guidance from outside agencies. Intelligence coupled with industry and strong deter-mination to pull along to achieve his life's ambition stood him in good stead and made him the man he is at present.

He started his career as a humble Telugu Pandit on a petty salary of Rs. 45/- per mensem, and gradually improved his qualifications by private study, while devoting sufficient time for efficient discharge of his duties as school master. Inter, B.A and M A. were all done most creditably without any detriment to his normal professional duties. I have never seen him going to bed before midnight, and never observed him having a square meal anyday. Thus did he attach much sanctity to his work, and never enjoyed a holiday.

His life is purely devotion to hard and sincere work. In preparing the thesis on JAYADEVA'S 'GITA GOVINDAM', he left no stone unturned, to get full and genuine material for his immortal work. For more than a couple of years, he undertook long and extensive tours all over India, very often risking even minimum comforts, and at last got the required information and finalised his thesis with much confidence No one can question the authenticity of the details gathered by him. No one can question It is because of this originality of the author that the thesis could win the appreciation of all the examiners concerned and made them confer uniamimously, the award of Doctorate on him.

I am also proud enough to announce that his Post Doctoral Thesis "VAGGEYA KARULU & THEIR PHILOSO PHIC BACK GROUND" a master piece would see the light of the day very soon.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

I wish him all success in life, and pray the almighty to bless him with long healthy and prosperous life, thus enabling him to produce more and more literary works of this type.

KAKINADA
1-3-1985.

V. HANUMANTHA RAO
(Retired A.P.E.S.S.)

★ ★

Bhashapraveena Dr. T. RAMAKRISHNAMURTY,
M. A., Ph.D.
ఆంధ్రప్రదేశ్ గురుకుల కళాశాల, నాగార్జునసాగర్

సహృదయాశంసనము

ప్రియమిత్రులు డా॥ వైద్యుల కృష్ణారావు వ్రాసిన 'శ్రీ జయదేవుని గీతగోవిందము' అను గ్రంథము చూచితిని. మేమిరువురము సహాధ్యాయులము. బాల్యస్నేహమే నన్నీ వ్రాతకు పురికొల్పినది.

రసములలో శృంగారము ప్రథమస్థానము నాక్రమించినది. అట్టి శృంగారమును భక్తితో సమ్మిళితము నొనర్చి పవిత్రతను సంతరించినాడు జయదేవుడు. అట్లే తెలుగున పోతనకూడ అట్టి పవిత్రతనే సంతరించినాడు దానినే 'మధురభక్తి' అను పేరుతో పిలుచుచున్నారు. జయదేవుడు గీతగోవిందములో సరస కోమలకాంత పదావళితో సరస కోమల కాంతపదాభినయానుకూలమయిన సంగీతమును జోడించినాడు. అనగా సాహిత్యమును సంగీతమును మేళవించినాడు.

మా కృష్ణారావు సాహిత్య సంగీతములలో సవ్యసాచిత్వము నెరపి ఈ పరిశోధన గ్రంథమును రచించి మా కెల్లరకు ప్రీతిదాయకులయ్యెను. 'గీతగోవిందము-మధురభక్తి' అను ప్రకరణము ఈ గ్రంథమునకు తలమానికమయినది

జయదేవుని గీతగోవిందమునేగాక తెలుగున వెలసిన అనువాదములను సయితము పరిశీలించి పరిశోధనకు సమగ్రతను సంతరించినారు మా కృష్ణారావు.

సంగీత ప్రధానములుగా చెలామణి అవుతున్న జయదేవుని అష్టపదులలోని సాహిత్య ప్రాధాన్యమును వివరించి రచయిత జయదేవుని రచనకు సంపూర్ణ న్యాయమును చేకూర్చినారు. వారికి నా అభినందనలు.

రామకృష్ణమూర్తి

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

SRI V. KRISHNA DWIPAYAN,
M.A., B.Sc , B.Ed.,
Govt. Jr. College, Mandapeta.

శ్లో॥ శ్రీ కృష్ణరాయ నామాసౌ జాతస్సోమ ఇవాంబుధేః ।
వైద్యులాఖ్యవంశేతు గుణవాన్ ధృతిమాన్ సుధీః ॥

జయదేవస్య కృతిర్హి గీతగోవిందనామకా ।
పరిశోధితా చ వ్యాస రూపేణాద్య సంకలితా॥

కష్టసాధ్యాపి సాకృతిః కృష్ణరాయేణ సాధితా ।
నిస్సందేహమియం జీయాత్ లోకకల్యాణార్థం హివై॥

తతోఽ స్త్విదం భూయా చ్ఛ్రియః సర్వమంగళ కారకం ।
కృపయా దేవదేవస్య గురురాజ ప్రసాదతః ॥

శ్రీరస్తు సర్వేశ్వర పాదభక్త్యా
దీర్ఘాయు రిష్టార్థ సమాగమశ్చ!
భక్తిశ్చ భూయాద్గురు పాదపద్మే
విద్యాసు శ్రద్ధా మహతీ చ భూయాత్ ॥

గౌరవేణచ భక్త్యాచ కృష్ణరాయాయ ధీమతే ।
కృష్ణద్వైపాయ నోఽహంవై కృతవాన్ శ్లోకపంచకం ॥

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అక్షరాంజలి

1978లో పరిశోధన నిమిత్తము మద్రాసులో ఉండగా నా యందలి ఆదరాభిమానములతోను, గీతగోవింద కావ్యమునందలి రక్తితోను తమంత తాముగ నా యీ సిద్ధాంత వ్యాసముద్రణ భారమును తామే వహింతుమని ప్రకటించి నన్ను ఆనంద పారవశ్య మున మునకలు వేయించిన డాక్టర్ రజా మేకా వేంకట మనోహర కృష్ణ అప్పారావు బహద్దర్, ఎమ్.ఏ. పిహెచ్.డి., ఎమ్.బి.ఏ., వారికి నా కృతజ్ఞతలను ప్రకటించుటకు అక్షరములు చాలవు. వారి ఆ ప్రోత్సాహమే నన్ను ద్విగుణీకృతోత్సాహుని చేసి కార్యసాధకుని గావించినది.

బాల్యమునుండియు స్వయంకృషితో విద్యా సముపార్జనము చేసి ఆర్థికశాస్త్రమున నిష్ణాతులై ఆంధ్రవిశ్వకళాపరిషత్తు నుండి డాక్టరేట్ పట్టమును పొందుట వారి జ్ఞాన పిపాసకు నిదర్శనము. డా. అప్పారావుగారు దేశ, విదేశ పత్రికా వ్యాస ప్రకటనములతో పేరు గడించి నేడు మద్రాసు నగరమున ఆర్థిక వాణిజ్య సలహాదారుగ గణనకెక్కిరి. రంగము వేరైనను సంగీత సాహిత్యములు వీరికి అభిమాన విషయములు. ఈ నా జయదేవుని గీతగోవింద సిద్ధాంత వ్యాసముద్రణమునకు ఆంధ్రప్రదేశ ప్రభుత్వమువారు అందించిన ఆర్థిక సహాయమునకు తోడుగ పూర్తి ముద్రణ వ్యయభారమును వహించి గ్రంథావిష్కరణమునకు కారకులయిన శ్రీ రాజావారి ఔదార్యమును నేను మఱువజాలను. సర్వదా కృతజ్ఞుడను. ఎపుడో గురుత్వము వహించినందులకు ఈ బహుమానము. వారి ఈ సంస్కారమునకు నా అక్షరాంజలి.

వైద్యుల కృష్ణారావు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain. Digitization by eGangotri

నివేదనము

సాహితీ జగత్తులో జయదేవ కవీంద్రుని గీతగోవిందము అత్యద్భుతరస సృష్టి. నా పూజ్య పితృపాదులు శ్రీ పైద్యుల నారాయణరావుగారు తనమృదుమధుర కంఠముతో అష్టపదులను పాడుచు వానియందు నాకు ఆసక్తిని కల్పించి ఈ పరిశోధనమునకు మార్గోపదేష్టలయినారు. అందు గల సాహిత్యము - భక్తితత్త్వము, సంగీతము - నాట్యము సర్వజనానందకరమని తలచితిని. కొందఱు ఈగీతగోవింద కావ్యమును కేవలము శృంగారమని నిరసించినవారును కలరు. అష్టపదులు బహుళ ప్రచారములోఉన్నను అందలి అంతరార్థమును గమనింపని వారికిగల దురభిప్రాయమును తొలగించుట నా కర్తవ్యమని భావించితిని. ఆ భక్తకవి జీవితవిశేషములను, ఆతని కావ్యవిశేషములను ప్రపంచీకరించుట నా అదృష్టమని భావించి ఈ ఉద్యమమునకు పూనుకొంటిని.

నా సుకృతమెట్టిదోగాని నా ఈ పరిశోధన వ్యాసంగమునకు దర్శకత్వమును వహించి అత్యుత్సాహమును ఉత్తేజమును గల్పించిన వారు గురువర్యులు డాక్టర్ చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, ఎమ్.ఏ.పి.హెచ్.డి. గారు. విసువు విరామములేక అత్యంతాదరముతో నా వ్యాసములను పరిష్కరించి ఈ సిద్ధాంతవ్యాసమును ఆవిష్కరించుటకు కారణభూతులైన ఆ గురుదేవులకు నా హృదయాంజలి.

నన్ను పరిశోధకవిద్యార్థిగా మన్నించి వెన్నుతట్టిన నా డాక్టరల్ కమిటీ సభ్యులు ఆచార్యశ్రీ ఎస్.వి. జోగారావు ఎమ్,ఏ.పి.హెచ్.డి. గారికిని, నా పరిశోధనను మన్నించి అశీర్వదించిన ఆచార్యదేవులు శ్రీ కోరాడ మహదేవశాస్త్రి, శ్రీ కొత్తపల్లి వీరభద్రరావు, శ్రీ బయ్యా వెంకట సూర్యనారాయణ మహోదయులకు నా వినమ్రాంజలి.

నన్ను పరిశోధక విద్యార్థిగా స్వీకరించి, డాక్టరేట్ పట్టమునొసంగిన ఆంధ్ర విశ్వకళాపరిషత్తునకు నా కృతజ్ఞతాంజలి. నా పరిశోధనకు, ఈగ్రంధావిష్కరణమునకు అనుమతినిచ్చి ప్రోత్సహించిన మా ధర్మ అప్పారాయకళాశాల పాలకవర్గమునకును, అప్పటి ప్రధానాచార్యులు కీ.శే. శ్రీ ఎఱ్ఱోజు మాధవాచార్యులు గారికిని నేటి ప్రిన్సిపాల్ శ్రీ దామెర లక్ష్మణరావు, ఎమ్.కామ్. గారికిని, నా ఈ ప్రయత్నమునకు ఆనందించిన అధ్యాపక సోదరబృందమునకును కృతజ్ఞతాంజలి.

చిన్ననాటినుండియు నాయందు అవ్యాజమగు అపార వాత్సల్యమును ప్రకటించుచు, నా జీవితమునకు వెలుగునుచూపి నన్ను ముందునకు నడిపించు మా కళా

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శాల స్థాపకాధ్యక్షులు, ఆంధ్రవిశ్వకళాపరిషదుపాధ్యక్షులు అయిన మాన్య శ్రీ రాజా ఎమ్.ఆర్. అప్పారావు మహోదయులకు నేను ఎన్నికృతజ్ఞతలు చెప్పినన తక్కువేయగును.

నా ఈ ప్రయత్నములో పరిశోధనకాలమున ఆర్థిక సహాయ మందిం యు. జి. సి. వారికిని, ఆత్మీయులు శ్రీ రాజా మేకా వేంకట సుకుమారకృష్ణ అప్పారావు బహద్దరు వారికిని, శ్రీ జాను లియోంచినీ స్వామికిని ఈ గ్రంథ ముద్రణ మునకు ఉదారముగా రూ.5000/- ఆర్థికసహాయ మందించిన ఆంధ్రప్రదేశ ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాలశాఖ కమీషనర్ మాన్యశ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద గారికిని, ఆ సంస్థ డైరెక్టర్ శ్రీ సుబ్బారావుగారికిని నా హృదయపూర్వక నమోవా ములు. ఆంధ్రప్రదేశ ప్రభుత్వమునకు నా కృతజ్ఞతాంజలి.

చిరకాలము నుండియు నాయందు అపారమగు ఆదరాభిమానములను చూ చున్న నా శ్రేయోభిలాషులు, అడుగడుగునా నా కష్టసుఖములలో పాలుపంచుకొన ఆత్మీయులు ఎలమట్టు రాకుమారులు డాక్టర్ రాజా ఎమ్. వి. ఎమ్. కె. అప్పారావు శ్రీ రాజా ఎమ్.వి.కె.కె. అప్పారావు, శ్రీ రాజా ఎమ్. వి. ఎస్. కె. అప్పారావు శ్రీ రాజా ఎమ్.వి.ఆర్.కె.కె. అప్పారావు, శ్రీ రాజా ఎమ్.వి.పి.కె.కె. అప్పారావ బహద్దరువారలకు నా కృతజ్ఞతా పూర్వక శుభాభివందనములు.

నా యందు వాత్సల్యముతో తమ ఆశీస్సులనందించిన ఆత్మీయులు ఆచార్య దేవులు శ్రీ రాజా ఎమ్. ఆర్. అప్పారావు బహద్దరువారికి, శ్రీ బి. వి. సూర్య నారాయణగారికి, శ్రీ బి. హెచ్. కృష్ణమూర్తిగారికి, గురుదేవులు డా. చిలుకూ సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి, ప్రిన్సిపాల్ శ్రీ డి. లక్ష్మణరావుగారికి, డా. వేముగం హనుమంతరావుగారికి, డా. టి. రామకృష్ణమూర్తికి, శ్రీ వి. కృష్ణద్వైపాయనున నా కృతజ్ఞతలు.

నా ఈ పరిశోధన వ్యాసంగమునకు సహాయపడిన గ్రంథాలయములు ఆంధ్ర విశ్వవిద్యాలయము, వారణాసి హిందూ విశ్వవిద్యాలయము, లక్నో, బొంబాయి పూనా, జయపూర్, ఉస్మానియా, బెంగుళూరు, తిరుపతి, మద్రాసు విశ్వ విద్యాలయములు, కలకత్తా నేషనల్ లైబ్రరీ, శాంతినికేతనము, భండార్క పరిశోధన గ్రంథాలయము, మద్రాస్, తంజావూరు తాళపత్ర గ్రంథాలయము పాండిచ్చేరి అరవిందాశ్రమ గ్రంథాలయము, వేటపాలెము సారస్వత నికేతనము కాకినాడ ఆంధ్రసాహిత్య పరిషత్తు గ్రంథాలయము, విజయవాడలోని అన్ని గ్రం

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

లయములు, ధర్మ అప్పారావు కాలేజి గ్రంథాలయము, ఆంధ్రప్రాంతమునందలి అనేక గ్రంథాలయములు. వీరికందఱకును నా కృతజ్ఞతాభివందనములు.

నాకు విద్యాభిక్ష నొసంగిన ఆకిరిపల్లి శ్రీ మార్కండేయ సంస్కృత కళాశాల గురుదేవులకు, మమకారము జూపిన శ్రీ సూరి శోభనాద్రి శాస్త్రిగారికిని, కీ. శే. అంజయ్యగారికిని నమస్సులు !

బాల్యముననే నా మాతృదేవత భాగీరథమ్మను కోల్పోయినను నిరాడంబర జీవితము గడుపుచు ఐచ్ఛిక దారిద్ర్యము ననుభవించుచు గాంధేయుడై మమ్ము సాకుచున్న నా తండ్రి శ్రీ నారాయణరావుగారికిని, తల్లిలేని లోటును తీర్చి కంటికి రెప్పగా మమ్ములను పెంచిన పితామహి కీ. శే. ప్రయాగమ్మగారికిని ఎన్ని జన్మ లెత్తినను వారి ఋణము తీర్పలేను. వారికివే నా సాష్టాంగ ప్రణామములు !

నా జీవిత సారథియై కొండంత అండగా నిలబడి మమ్ము తీర్చిదిద్దుచున్న మధ్వశ్రీ వేముగంటి హనుమంతరావు మామగారికివే నా నమస్కారములు! నా ఈ వ్యాసంగమునకు ఆటంకము లేకుండ తోడ్పడుటయేగాక పరిశోధన సమయమునను, ముద్రణా సందర్భముననను తోడ్పడిన నా సహధర్మచారిణి చి. సౌ. కల్యాణికిని, చిరంజీవులు రాఘవేంద్రరావు, నారాయణరావు, శేష హనుమంతరావు పద్మావతీప్రయాగలక్ష్మిలకు నా శుభాశీస్సులు, చేదోడు వాదోడుగా సహాయపడిన ఆత్మీయమిత్రుడు వి.వి. కృష్ణారావుగారికిని నా శుభాశీస్సులు. వాల్తేరులో పరిశోధన కాలమున ఆతిథ్యమిచ్చిన చి. సౌ. మాలతీ సుబ్రహ్మణ్యం కుటుంబమునకు నా ఆశీస్సులు.

ఈ గ్రంథమునందు సాంకేతికముగ ఇబ్బందులకు గురి అయినను ఇంత సుందరముగ గ్రంథము నందించిన శ్రీ బాలాజీ ప్రెస్సువారికి నా కృతజ్ఞలు. ముద్రారాక్షసములను మన్నింపప్రార్థన.

యథామతిని పరిశోధనవ్యాసమును సమర్పించు చున్నాడను. బుధజనులు క్షీరనీరన్యాయమున గ్రహింతురుగాక !

శ్రీ కృష్ణ చరణారవిందములకు
అర్పణము

వైద్యుల కృష్ణారావు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitization by eGangotri

శ్రీ

శ్రీ జయదేవుని గీతగోవిందము - ఆంధ్రీకరణములు

విషయసూచిక

	పుట
ప్రథమ భాగము	
భూమిక	1
శ్రీ జయదేవుని దేశకాలములు	3
ఇతర రచనలు	22
మహత్త్వము-ఐతిహ్యములు	30
శ్రీ గీతగోవిందమాతృకలు	37
కథాప్రణాళిక	41
మధురభక్తి	77
తత్త్వప్రతిపాదనము	101
గాంధర్వకళావైభవము	116
అభినయ కళావైభవము	140
గీతగోవిందానుకరణములు	164
ద్వితీయ భాగము :	
ఆంధ్రీకరణములు-భూమిక	196
ఇతర భాషానువాదకులు	205
ఆంధ్రానువాదకులు	210
శ్రీ ఉప్పలూరి కనకయ్యగారు	211
శ్రీ పతికి శ్రీనివాసరావుగారు	225
శ్రీ మేకా వేంకటాద్రి అప్పారావుగారు	237
శ్రీ చల్లా పిచ్చయ్యశాస్త్రిగారు	244
శ్రీ గట్టి లక్ష్మీనరసింహశాస్త్రిగారు }	247
శ్రీ కూచిభట్ల ప్రభాకరశాస్త్రిగారు }	
శ్రీ భువనగిరి విజయరామయ్యగారు	249
శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు	250
శ్రీ కన్నెకంటి రాజమల్లాచారిగారు	252
ఇతర ఆంధ్రానువాదకులు	254
వ్యాఖ్యానములు	254
ఉపసంహారము	257
ఉపజీవ్య గ్రంథపట్టిక	
శ్రీ గీతగోవిందకావ్యము (మూలము)	

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ జయదేవుని గీతగోవిందము

ప్రథమ భాగము

ప్రణమ్య భారతీం దేవీం సర్వాభీష్ట ఫలప్రదాం ।
గీతగోవింద వివృతిం ప్రకరోమి సతాం ముదే ॥

శ్రీ గీతగోవింద మహాకావ్యము సంస్కృతసారస్వతము నందు ఒక అపూర్వ సృష్టి. అత్యద్భుత రచనాచమత్కృతులతో విలసిల్లు ఒక మహాకావ్యరాజమిది. మృదుపదలలితము, సరససరాగ సుప్రబంధ ప్రధానమును, శృంగారరస మిళిత భక్తిరసభాండారమును అగు ఈకృతి సుకృతియగు జయదేవమహాకవి కృతము.

ఈ కవిశేఖరుడు 12 వ శతాబ్దియందు వంగదేశమును పాలించిన లక్ష్మణసేనుని సభాపండితరత్నములలో విశేషాదరమును పొందిన మహాకవి.

పరమ భాగవతోత్తముడగు ఈ కవీశ్వరుడు ప్రాచ్య పాశ్చాత్య పండితప్రకాండుల నేకులచే ప్రశంసింపబడినవాడు. సంగీత సాహిత్యరసజ్ఞశేఖరులకు, రసికజన సమూహమునకు, భక్తబృందమునకును పరమానందానుభూతిని కలిగించు విధముగా గీతగోవింద మహాకావ్య రచనముచేసి సాహిత్య ప్రపంచమున అద్వితీయస్థానమును అలంకరించినాడు జయదేవ మహాకవి.

ఈ కావ్యమునందు 24 గేయములును (ఎనిమిది చరణము లుండుటచే ఇవి అష్టపదులనబడుచున్నవి) 92 శ్లోకములును కలవు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇందలి మధుర కోమలకాంతపదావళి నిజముగా అమృతధారావళియే. జీవిత లక్ష్యమగు హరిస్మరణముచే తాను తరించి, శ్రోతలను, పఠితలను తరింపజేసినాడు భక్తాగ్రేసరచక్రవర్తి, పద్మావతీ చరణచారణ చక్రవర్తియు అగు ఈ జయదేవుడు.

కవితావిషయమునందును, ఆలంకారికరచనా చమత్కృతియందును, భక్తిప్రబోధమునందును, సంగీతశాస్త్ర వైదుష్యమునందును, అభినయకలావైభవమునందును గీతగోవింద మహాకావ్యము సర్వోత్కృష్టమయినదని ఎల్లరును అంగీకరించిన విషయమే. ఇందలి సరళతరళరుచిర వాక్యశైలి అనితరసాధ్యమయినది.

ఈ కావ్యమునందలి ప్రధానాంశము హరిస్మరణము. రాధాకృష్ణుల ప్రణయలీలలు (విప్రలంభసంభోగశృంగారములు) ఇందు సుందరముగా వర్ణింపబడినవి. ఇందు ప్రతిపాదింపబడిన రాధాకృష్ణ ప్రణయతత్త్వము విశిష్టమైనది. ఇందు రాధ జీవునిగాను, శ్రీకృష్ణుడు పరమాత్మగాను చిత్రింపబడెను. జీవేశ్వరుల ఐక్యమే ఇందలి నిగూఢార్థము. ఇందలి శృంగారము మధురభక్తియుతము.

జయదేవకవి సంగీతరసజ్ఞశేఖరుడగుటచే తనకాలమునాటి రాగతాళములతో గీతికనుగుణమగు పదజాలమును సమ్మేళనముచేసి తన కవిత్వమునకు అమృతత్వ మొసంగినాడు. భావమునకు తగిన శబ్దము - శబ్దమునకు తగిన గీతము - ఒకదాని నొకటి పెనవేసికొనియున్నవి. ఇందలి 24 అష్టపదులును ఈ మహాకవికి ప్రపంచ ప్రఖ్యాతి నార్జించిపెట్టినవి. సంగీతసాహిత్య సమ్మేళనముతో రసికహృదయములను ఉఱ్ఱూతలూగించినది గీతగోవింద మహాకావ్యము.

ఈ కావ్యము అభినయానుకూలము. జయదేవుడు పద్మావతీచరణచారణ చక్రవర్తి. తన భార్యఅగు పద్మావతితో కలిసి భక్తబృందమున జయదేవుడు ఆడుచు పాడుచు భగవదారాధనము చేసినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఈ విధముగా గీతగోవిందమహాకావ్యము సకల కలా విలసితమయి, సర్వాంగసుందరమయి, సంగీతసాహిత్యకలానిలయమయి, మధుర భక్తిభావయుతమయి ప్రపంచసాహిత్య చరిత్రమున అత్యుత్తమ కృతులలో ఒకటిగా పరిగణింపబడుచున్నది. ఇట్టి కావ్యరాజమును రచించిన జయదేవుని జీవితవిశేషములను ముందుగా తెలిసికొనుట ఆవశ్యకము.

దేశకాలములు

ప్రాచీన సంస్కృత మహాకవులు పలువురు తమ జీవిత విషయములను మనకు వెల్లడింపలేదనుట నిశ్చయము. వారు కావ్య నిర్మాణమునందే తమ శక్తియుక్తులను చూపిరికాని, అర్వాచీనులకు తమ దేశకాలాదులనుగూర్చి వివాదములు చెలరేగునని వారు ఊహింపరైరి. దేశకాలాదులను తెలిసికొనుట కావ్యపరిశీలనమునకు ఉపయుక్తమగుటచే తప్పక చర్చింపవలసియున్నది. బాణభట్టు, భవభూతి మొదలగు మహాకవులవలె కాక శ్రీ జయదేవకవి తన విషయములను చాల క్లుప్తముగ గీతగోవిందకావ్యమున తెలిపినాడు.

శ్లో ॥ శ్రీ భోజదేవ ప్రభవస్య రాధాదేవీసుత శ్రీజయదేవకస్య
పరాశరాది ప్రియవర్గ కంఠే శ్రీగీతగోవిందకవిత్వమస్తు ॥

(12-12)

జయదేవుని తల్లి రాధాదేవి అనియు, (రామాదేవి, వామాదేవి పాఠాంతరాలు) తండ్రి భోజదేవుడనియు తెలియుచున్నది. పరాశరాదులు ఇతని మిత్రులు.

"విహిత పద్మావతీ సుఖసమాజే
భణతి జయదేవ కవిరాజరాజే 11 - 21

అని 21 వ అష్టపదియందు తన భార్యయగు పద్మావతిని పేర్కొని నాడు. తనను పద్మావతీ చరణచారణ చక్రవర్తిగా తెలుపుకొని నాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వర్ణితం జయదేవకేన హరేరిదం ప్రవణేన ।
కిందు బిల్వసముద్రసంభవ రోహిణీ రమణేన. 3.

అను 7 వ అష్టపదియందు జయదేవుడు తన గ్రామమును బిందు బి ముగా పేర్కొనెను.

శ్లో॥ వాచః పల్లవయత్యుమాపతి ధరస్సందర్భ శుద్ధింగిరామ్
జానీతే జయదేవ ఏవ శరణః శ్లాఘ్యో దురూహద్రుతేః
శృంగారోత్తర సత్ప్రమేయరచనైరాచార్య గోవర్ధన
స్పర్ధీ కోఽపిన విశ్రుత శ్రుతిధరో ధోయీ కవిక్ష్మాపతిః 1.

అను శ్లోకమునందు తన సమకాలికులగు ఉమాపతిధరుడు, శరణుడు ఆచార్యగోవర్ధనుడు, ధోయీకవిరాజు మొదలగు కవిశేఖరుల తెలిపెను.

ఇట్టి స్వల్పమగు ఆధారములుమాత్రమే గ్రంథమునుండి లభించు చున్నవి. ఇట్లుండగా చంద్రదత్తుడు, నాభాజీ మొదలగువారు రచించిన భక్తమాలాది గ్రంథములలో జయదేవుని విషయములు అనేకములు కలవు. కాని వానియందు చారిత్రకసత్యమును నిరూపించుకొ దగిన ఆధారములు లేకపోవుటచే మనకు లెక్కకురాకున్నవి.

భక్తమాలాది పురాణములలో చెప్పబడిన కథలు ప్రశ కెక్కినవే అయినను ప్రత్యక్షసాక్ష్యములు కాజాలమి, సంపూర్ణమ ఆధారములుగా అంగీకరింపజాలినవికావు.

'శకశుభోదయ' అను సిక్కుల గ్రంథమున జయదేవు చరిత్రము కొంతచెప్పబడినది. చారిత్రకముగ దీనిని గ్రహింపవచ్చునే చరిత్రకారులు అనేకులు నిర్ధారణముచేసిన విషయములు మనకు విశ్వసింపదగినవి. సమకాలిక రచనములలో లభించు అంశముల మనము గ్రహింపవచ్చును.

పైన పేర్కొనబడిన విషయములను దృష్టియందు నిలి జయదేవుని దేశకాలములను పరిశీలించుట యుక్తము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

జయదేవుని జన్మస్థలము కిందుబిల్వము అని సప్తమాష్ట పదియందు చెప్పబడినట్లు తెలిసికొంటిమి. ఈ కిందుబిల్వమునే తిందు బిల్వమనియు, కెందుబిల్వమనియు అనుచున్నారు. అయిన ఈ కెందు బిల్వము ఏ ప్రాంతమున ఉన్నది? ఉత్కళమా? వంగదేశమా? మఱి ఏ ప్రాంతము? ఈతడు ప్రఖ్యాతుడగుటచే ఎల్లరును తమ వాని నిగ పేర్కొనుటకు గర్వపడుట సహజము.

ముఖ్యముగా ఉత్కళులు తమదేశమువాడనియు, వంగదేశీయులు తమవాడేననియు వాదులాడుట మనము గమనింపగలము. జగన్నాథపురప్రాంతమువాడని ఉత్కళులును, శాంతినికేతనమునకు దగ్గరగానున్న జయదేవకెందూలియే జయదేవుని జన్మస్థలమని వంగీయులును చెప్పుచున్నారు.

చంద్రదత్తుని భక్తమాలలో

"జగన్నాథపురీప్రాంతే దేశేచై వోత్కలాభిధే
కిందుబిల్వ ఇతిఖ్యాతో గ్రామో బ్రాహ్మణసంకులః
తత్రోత్కలే ద్విజో జ్ఞాతో జయదేవ ఇతి శ్రుతః
విద్యాభ్యాసరతః శాంతః పురుషోత్తమ పూజకః"

అని చెప్పబడుటచే ఉత్కళులకిది బలవత్తరమగు ఆధారమయినది. డా. ఎన్. కె. సాహు, డా. బి. రథ్, శ్రీ కేదారనాథమహాపాత్ర మొదలగువారు జయదేవుని జన్మదేశము ఉత్కలమనియే ప్రకటించి యున్నారు.

డా. సాహు అభిప్రాయమును చూడుడు.

* "సంప్రదాయ ప్రదీపమను తన గ్రంథములో గదాద్వివేది అను కవి జయదేవుని ఉత్కలునిగ పేర్కొనినాడు. ఇతడీ కావ్యమును 1553 లో వ్రాసెను. గ్వాలియరు ప్రాంతమునకు చెందిన ప్రముఖకవి నాభాజీ భక్తమాల (హిందీభాష) లో జయదేవుని ఉత్కళునిగనే వర్ణించెను. జయదేవుడు తన కావ్యములో సముద్రమునుండి చంద్రు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ముద్భవించినట్లుగా తాను కెందు బిల్వమునుండి ఉద్భవించినట్లు చెప్ప కొనినాడు.

మహారాష్ట్ర కవియగు మహీపతి తన భక్తవిజయము గ్రంథములో వ్యాసుని అపరావతారముగ జయదేవుని వర్ణించుచు పురుషోత్తమపూరీ సమీపమునందలి కెందుబిల్వ గ్రామస్థుని పేర్కొనినాడు."

* Gada Dwivedi in his work Sampradaya Pradipa date 1553 A. D. states that Jayadeva belonged to Utkal Nabhaji, the well known poet of Gwalior in his Bhakt mala written in Hindi, also states that Jayadeva was poet of Utkala. Jayadeva himself in his Gitagovin states that he was born like a moon from the sea Kendubilva.

The Maharastrian poet Mahipati in his popular wo Bhaktavijayam declares Jayadeva as an incarnation Vyasa and identifies Kendubilva with a Village calle Tindubilva near the sacred city of Purushottampuri Dr. N. K. Sahu, M.A., Ph.D., D.Litt., - Jayadev Souv nir, P. 18.

డా. బి. రథ్ అభిప్రాయమును పరికింపుడు.

* "గీతగోవింద వ్యాఖ్యలన్నియు కెందుబిల్వమే జయదేవు జన్మస్థలమని పేర్కొనినవి. ఈ కెందుబిల్వమును నిర్ధరించుటలో పండితులలో ఏకాభిప్రాయము కుదురుటలేదు. ఇది వివాదాస్ప మగు అంశము. అనేకములగు కట్టుకథలతో భీర్భూముజిల్లాయంద గల అజయానది ఒడ్డున ఈ కెందుబిల్వము కలదని కొందరు చెప్ప చున్నారు. ఉత్కళ పండితులు ఈ గ్రామము ఉత్కళమందలి ప్రతా రుద్రపూరు శాసనముకడ ఉన్నదనియు, ప్రాచీనది కుశభద్రానదుల నడుమ ఉన్న ప్రదేశము అదియే అనియు నిర్ధరించుచున్నారు."

* All the commentaries of the Gitagovinda have accepte 'Kindubilva' as the birth place of Jayadeva. The loca tion of the village 'Kindubilva' has become a matte of long standing contraversy among scholars. A host o

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

critics have tried to identify the 'Kindubilva' with the fictitious Kenduli village situated on the bank of the Ajaya river in the Birhum District of Bengal; while the Orissan scholars easy to locate the place Kindubilva near the Pratapa Rudrapur Sasana between the rivers Prachi and Kusabhadra and try to identify the same with the KenduliSasana in the district of Puri - Dr. B. Rath - Orissa Homeland of Jaydev (essay). MSS P. 5

శ్రీ కేదారనాథమహాపాత్ర తమ సుదీర్ఘమైన 'జయదేవుని జన్మస్థలము' అను వ్యాసములో.

"పైన తెలిపిన చర్చనాధారముగ ప్రాచీనది ఒడ్డున ఉన్న 'కెందూలిశాసనము' అను గ్రామము పురావస్తుసంబంధియగు బలమును పుంజుకొనియున్నది. అందు గాంగులకు ముందున్న భక్తిప్రభావ పరిస్థితులు ఈ గ్రామమున మెండుగ కన్పట్టుచున్నవి. ఈ పరిస్థితులే జయదేవుని భక్తకవిగా పరిణమింపజేసియుండును. భీర్భూము జిల్లాయందున్న కెందూలియందు ఈ పరిస్థితులు కానరావు. 17 వ శతాబ్దికి ముందుగల పరిస్థితులు ఏవియును అందు లేవు. అందువలన ప్రాచీనది ఒడ్డున ఉన్న కెందూలిశాసనమే జయదేవుని కావ్యమున పేర్కొనబడిన 'కెందుబిల్వము' ని ఆనందముతో చెప్పుకొనవచ్చును.

* From the fore - going discussion it can be said with emphasis that the Kenduli Sasana on the Prachi had got very rich Archaeological background and devetional environment of the pre-Ganga period, which contributed a lot in moulding the career of the saintly poet Jayadeva where as the Birbhum Kenduli sadly lacks in this respect and has got no antipuities worth the name which can be assigned to the pre - seventeenth century. Hence this piace can convincingly be identified with 'Kindubilva' proclaimed with pride as his birth place by the poet in his immortal work, the Gitagovinda - Sri Kedarnath Mahapatra - Souvenir on Jaydev, p. 41

అని అనేకములగు ఉపపత్తులను చూపినారు. డా. సాహు,

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

డా. రథ్, శ్రీ పాత్రోలు ముగ్గురును ఉత్కళులే. వీరు చూపి ఆధారములు ఇంచుమించుగ సమానములే.

ఇక జయదేవుడు వంగదేశీయుడే అనుటకు శ్రీ సునీత్ కుమార్ ఛటర్జీ తమ 'జయదేవ్' అను ఆంగ్లగ్రంథములో ఇట్లు వెలిబుచ్చిరి.

* "గీతగోవింద కృతికర్తయగు జయదేవమహాకవి కెందుల అను గ్రామమునకు సంబంధించినవాడు. ఈ కెందుబిల్వము పశ్చిమ బంగాళమునందలి భీర్భూమ్‌జిల్లాలో కలదు." అని నిశ్చయించుచు కేదారనాథమహాపాత్రుని వ్యాసవిషయములను ఖండించుచు వంగ దేశీయునిగ నిరూపించినారు. శ్రీ ఛటర్జీ వంగదేశీయులు.

Jayadeva, author of the Gitagovinda, is almost universally connected with the village of Kenduli, the ancient Kendubilva, in the district of Birbhum in West Bengal. Jaidev - by Sunith Kumar Chatarji (Sahitya Academy Delhi)

ఇట్లు ఇరుపక్షములవారును కెందుబిల్వమును జయదేవుని జన్మస్థలముగా అంగీకరించుచునే అది తమ ప్రాంతములలోనిదని వాదించుటను గమనించితిమి.

ఇది ఇట్లుండ ఈ కవి మైథిలీయుడనియు, గుజరాతీయుడనియు ఎవరికి తోచినట్లు వారు చెప్పుకొనుచున్నారు. కాని వీనికన్నిటికి చారిత్రక నిరూపణములు లేవు. జయదేవ నామధేయులు పలువురు ఉండుటచే ఇట్టి భ్రమకు తావుకల్గినది.

శ్రీ జయదేవమహాకవి వంగదేశీయుడనియే వంగీయులు కాని పలువురు చరిత్రకారులు, పండితులు, అనేకులు నొక్కి చెప్పుచున్నారు.

ముందుగా చరిత్రకారుల వ్రాతలను చూతము. మెక్‌డొనాల్ తన 'సంస్కృత సాహిత్యచరిత్ర' లో "గీతగోవిందకావ్య నిర్మా

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

యగు జయదేవుడు వంగదేశవాసి. లక్ష్మణసేనమహారాజు సహవాసి" అని వంగీయునిగ చెప్పెను.

* Its author Jayadeva, was probably a native of Bengal, having been a contemporary of a Bengal king named Lakshamana Sena, pp. 290.

A. B. కీత్ తన సంస్కృతసాహిత్యచరిత్రలో *"వంగదేశపు సార్వభౌముడగు లక్ష్మణసేనుని ఆస్థానమున భోజదేవుని కుమారుడగు జయదేవుడు కలడు. ఇతడు కెందుబిల్వనివాసి. ఈ కవితోపాటు గోవర్ధనుడు, శరణుడు, ఉమాపతిధరుడు అను నల్గురును అతని ఆస్థానమలంకరించిరి." అని వంగదేశీయునిగనే చిత్రించెను.

* To the Regin of Lakshmana Sena in Bengal belongs the last great name in Sanskrit poetry, Jayadeva son of Bhojadeva of Kindubilva and with Govardhana, Dhoi, Sarana and Umapathi Dhara, one of five jewals which adorned the court - A. B. Keith - A History of Sanskrit literature - pp. 190.

Herbert Gowen తన History of Indian Literature అను గ్రంథములో * "జయదేవుడు 12 వ శతాబ్దియందు వంగదేశమున నివసించినాడు." అని వంగీయునిగ చెప్పెను.

* Jayadeva lived in Bengal about the middle of the 12th century - Herbert Gowen - A History of Indian literature, pp. 417.

H. R. అగర్వాల్ అను సాహిత్య చరిత్రకారుడు * "జయదేవుడు వంగదేశపు రాజయిన లక్ష్మణసేనుని ఆస్థానరత్నములలో ఒకడు" అని పేర్కొనెను.

* Jayadeva was one of the gems in the court of Lakshmana Sena of Bengal. H. R. Agar wall - A short history of Sanskrit literature, p. 117.

K. వాసుదేవశాస్త్రి తమ అభినయవ్యాఖ్యలో వ్రాసిన ఉపోద్ఘాతమున *"జయదేవుడను భక్తకవి జగన్నాథుని భక్తుడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇతడు 12వ శతాబ్దియందలివాడు. ఇతడు వంగదేశమునందు పుట్టిన పూరీయందే నివాసమును ఏర్పాటుచేసికొనెను."

* The author Jayadeva is a saint well known for his de devotion to Lord Jagannadha. He appears to have liv in the 12th C. He was born in Bengal but he made h his home - K. Vasudeva Sastri - Abhinaya introducti

డంకన్ గ్రీన్‌లీస్ అను గీతగోవిందాంగ్లానువాదకర్త "జ దేవుడు వంగీయుడు. ఇతడు తన మిత్రుడగు పరాశరునితో పాట పాడుచు జగన్నాథపురమునకు చేరినాడు" అని ఉపోద్ఘాతమ వ్రాసెను.

గీతగోవిందమును ఆంగ్లమునకు అనువదించిన జార్జి కీ "గీతగోవింద రచయితయగు జయదేవుడు 12 వ శతాబ్దివాడు. అ జన్మస్థానము కెందూలి. ఇదియే కావ్యమున పేర్కొనబడిన కెం బిల్వము. రమాదేవి భోజదేవులు ఇతని పితరులు. హిందూరాజ్యము పాలించిన వంగచక్రవర్తులలో లక్ష్మణసేనుడు కడపటివాడు. ఇత ఆస్థానపండితుడే జయదేవుడు." అని ఉపోద్ఘాతమున వ్రాసెను.

M. R. కృష్ణమాచారి History of Classical literature అ తమ గ్రంథములో * "ఇతడు కెందుబిల్వమందు జన్మించెను. భీర్భూమ్ జిల్లాయందుకల అజయానది ఒడ్డున కలదు. ఇది వం రాష్ట్రమున కలదు." అని వక్కాణించిరి.

* Bilva Mangala was reborn as Jayadeva. Such is t belief of the Indian devotee. Jayadeva the son of Bhoj deva and Vamadevi. He was born at Kendubilva (Ke duli) on the banks of the river Ajaya in the Birbhu district of Bengal.

ఆల్బ్రెట్టువీబరు తన History of Indian Literature అ గ్రంథములో * "భూలర్ అను చారిత్రక రచయిత వ్రాసిన ప్ర

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తము జయదేవుడు లక్ష్మణసేనుని ఆస్థానమండలివాడు. ఇతడు గౌడ రాజు." అని వ్రాసెను.

* According to Bhuler, Jaidev, who floursihed under king Lakshmanasena of Gouda, of whom there is extent an inscription of the year 1116 and whose era still current in Mithila begins in A. D. 1170.

ప్రసిద్ధ చరిత్రకారుడగు మజుందార్ సేనవంశస్థులను గురించి వ్రాయుచు *"లక్ష్మణసేనుడు తన పూర్వులవలంబించిన శైవమునుండి విడివడి వైష్ణవమును స్వీకరించినాడు. ఇతడు వీరుడే కాదు, కవియును. ఇతని శ్లోకములు శ్రీధరదాసుని సదుక్తికర్ణామృతమున కలవు. ఇతని ఆస్థానమున జయదేవుడు, ధోయీ, హలాయుధుడు మొదలగు కవులు కలరు." అని పేర్కొనెను.

* Lakshmanasena changed his ancestral faith and became a devout Vaishnva. He was not only a distinguished soldier, but also a great poet and some verses composed by him found place in Sridharadas's Sadukti Karna-mruta. His court was graced by a number of famous poets such as Jayadeva, the author of Gitagovinda and Dhoyi, the author of pavana duta, as well as scholars like Halayudha, the author of Brahmana Sarveswar - Majundar's history.

ప్రసిద్ధ గ్రంథమగు 'శకశుభోదయ' అను గ్రంథములో ఒక మహమ్మదీయఫకీరు క్రీ. శ. 1203 వ సంవత్సరములో లక్ష్మణసేనుని ఆస్థానమును దర్శించినట్లును, పద్మావతితోకూడ జయదేవుడు అతని ఆస్థానమున ఉన్నట్లును, జయదేవుడు బోధనమిశ్రునితో సంగీతవిషయమున పోటీపడినట్లును చెప్పబడినది.

శ్రీధరదాసుని సదుక్తికర్ణామృతములో జయదేవుని శ్లోకములు, లక్ష్మణసేనుని శ్లోకములు ఉండుటయేగాక జయదేవునిగూర్చి

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వంగదేశీయునిగనే చెప్పియున్నాడు. ఈ శ్రీధరదాసుడు 1205 ప్రాంత
మున లక్ష్మణసేనుని ఆదరమును పొందినవాడు.

అమెరికా ఖండములోని హవాయ్ విశ్వవిద్యాలయమున
దలి లీసీగల్ (Leesigel) అను గీతగోవిందపరిశోధకుడు తన వ్యా
ములో

* "వంగదేశ పాలకుడగు లక్ష్మణసేనుని కొలువులో ఉన్న
పుడు (1179 - 1209) జయదేవుడు గీతగోవింద రచనము చేసినట్ల
భావింపవచ్చును." అని పేర్కొనెను.

* "It is probable that the Gitagovinda was written unde
Patronage of Lakshmana Sena of Bengal."... Sacred and
Profane Dimensions of love in Indian Traditions a
Exemplified in Gitagovinda- Lee Sigel. pp. 209.

గీతగోవింద పరిశోధకురాలు బార్బారాస్టూలర్ మిల్లర్ అను
అమెరికా మహిళ

*"వంగదేశమున భీర్భూమ్ జిల్లాయందుగల కెందూలి అను
గ్రామమునందు ప్రతి సంవత్సరము జరుగు మేలాయందు గీతగోవిం
దాష్టపదులు ప్రముఖముగా గానము చేయబడుచున్నవి. ఈ కెందూ
లియే జయదేవుని జన్మస్థలముగా గుర్తింపబడినది" అని వ్రాసెను.

* See Jayadeva's Gitagovinda - Love Song of the dark
Lord. Preface Page 11.

తంతితపాలాశాఖవారు భీర్భూమ్ సందలి కెందూలిని జయ
దేవ్ కెందూలి అని వ్యవహరించుచున్నారు. భారత ప్రభుత్వపు
టూరిస్టు శాఖవారుకూడ తమ ముఖ్యప్రాంతముల పట్టికలో జయదేవ
కెందూలిని చేర్చిరి.

జయదేవ మఠము అను పేరుతో కెందూలియందు ఒక
పెద్ద మఠము కలదు. అందు రాధాకృష్ణుల నిలువెత్తుమూర్తుల గుడి
కలదు. నిత్యము ధూపదీపాదికము జరుగుచున్నది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇది రాధాకృష్ణ మందిరము



Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సిద్ధాసనము అను పేరుతో పిలువబడుచున్న క్రింది ఛాయా చిత్రము జయదేవుడు ధ్యానముచేసిన చోటుగా చెప్పబడుచున్నది.



ఈ వ్యాసకర్త 1982 జనవరి 14 వ తేదిని జయదే కెందూలిలో జరిగిన మేలాయందు స్వయముగా పాల్గొనుట జరిగినది.

ఈ విధముగా చారిత్రకాధారములను పరిశీలించినను వాఙ్మయాధారమును చూచినను జయదేవుడు వంగదేశీయుడే. లక్ష్మణ సేనుని ఆస్థానమునందలివాడే. అనంతరకాలమున శ్రీ జగన్నాథపు మునకు వచ్చి అందు శేషజీవితమును గడిపియుండును.

జయదేవ మహాకవి ఏ ప్రాంతమువాడయినను అతడు భార తీయ కవి. ప్రపంచమున కంతటికిని ఆరాధ్యుడై యశశ్చంద్రికలను వ్యాపింపచేసినాడు. అతడు భారతీయుడగుట మన భాగ్యము.

ఇతని దేశమును గూర్చిన వివాదమువలెనే కాలమును గూర్చియు వివాదము కలదు.

జయదేవకవి పదవశతాబ్దివాడనియు, పదునొకొండవశతాబ్ది వాడనియు, పండ్రెండవశతాబ్దివాడనియు పలువురు తెలిపియున్నారు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీనివాస సోదరులు ఆంధ్రవిజ్ఞాన సర్వస్వమున

"శ్లో ॥ గోవర్ధనశ్చ శరణో జయదేవ ఉమాపతిః ।
కవిరాజశ్చ రత్నాని సమితౌ లక్ష్మణస్య చ ॥

అను శ్లోకము వంగదేశాధిపతియగు లక్ష్మణసేనుని సభామందిర ద్వారశిలాపట్టమున కనిపించుచున్నది. ఈ శ్లోకమునుబట్టి క్రీ. శ. 11 వ శతాబ్ది ఉత్తరార్ధమున వంగదేశమును పాలించిన లక్ష్మణసేన మహారాజు నాస్థానమున ఈ కవివరేణ్యుడు ఉండెనని తెలియు చున్నది." అని వ్రాసిరి.

జయదేవుడు లక్ష్మణసేనుని ఆస్థానమున ఉండుటను వీరు అంగీకరించిరి కాని కాలనిర్ణయమునమాత్రము 11 వ శతాబ్దివానినిగ ఊహించిరి.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు తమ ...ఆంధ్రీకరణమున "పదవ శతాబ్దమున వంగదేశ ప్రభువులౌ లక్ష్మణసేన ...మహారాజు నాస్థానవిద్వాంసులే జయదేవాదులు. ఉమాపతి ...శ్రుతిధరాది పండితవర్గములో జయదేవకవియు నొకరై విలసిల్లిరి."

ఆం. గీ. ద్వి. ముద్రణ.

శ్రీ రాజావారును లక్ష్మణసేనుని ఆస్థానమున జయదేవు డుండెననియు, వంగదేశస్థుడనియు అంగీకరించిరి. బహుశః వారికి కాల ...విషయమున సరియగు ఆధారము దొరకకపోయి యుండవచ్చును. ...అయినను వారికి గ్రంథానువాదమందే ఆసక్తికాని కాలవిషయమున పట్టింపు లేకపోవచ్చునుగదా !

ఇట్లు ఎల్లరును లక్ష్మణసేనుని ఆస్థానమందలివానినిగ జయ దేవుని గుర్తించుటచే లక్ష్మణసేనుని కాలమును పరిశీలించినచో జయదేవుని కాలము నిర్ణయమగును.

A. B. కీత్, మేక్‌డొనాల్, M. కృష్ణమాచారియర్

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

మొదలగు సాహిత్యచరిత్రకారులు, చరిత్ర పరిశోధకులును లక్ష్మ
సేనుని పండ్రెండవ శతాబ్దివానినిగ పేర్కొనిరి.

డా. S. లక్ష్మీనరసింహశాస్త్రి తమ గీతగోవింద సిద్ధాం
వ్యాసములో

*"జయదేవుని జీవితకాలమునుగాని, జీవితవిశేషములనుగా
తెలిసికొనుట సులభమైన విషయముకాదు. అతని జీవితమునకు సంబ
ధించిన చారిత్రాత్మకమైన సంఘటనలు ఏవియు లభ్యములుకా
పూర్వమునుండి అనుశ్రుతముగా వచ్చుచున్న కథలను, పురాణ
లను ఆధారములుగా గైకొన్నచో కొన్ని విశేషములు లభిం
చున్నవి. అతని జీవితకాలము పండ్రెండవ శతాబ్దియని పండితా
ప్రాయము" అని వ్రాసిరి.

* Nor again, is a study of salient features of the life an times of Jayadev so easy. There is next to nothing c Historic data with regard to his life. We have to glea a few outstanding features of His life from the hagilogi and quasi legendary details that have been woven roun his life in the course of the centuries that have passed Concensus of scholarly opinion points to the late 12t century (circa 1168) as the possible period of Jayadeva' existence - S. L. N. Sastry - in the preface to his transla lation.

శ్రీనివాస సోదరులు పేర్కొనిన శిలాపట్టకమునంద
శ్లోకమునకు అనుగుణముగ గీతగోవింద కావ్యమున

వాచః పల్లవయత్యుమాపతిధరః సందర్భ శుద్ధిం గిరాం
జానీతే జయదేవ ఏవ శరణః శ్లాఘ్యోదురూహద్రుతేః
శృంగారోత్తర సత్ప్రమేయరచనై రాచార్య గోవర్ధన
స్పర్ధీ కోఽపి న విశ్రుతః శ్రుతిధరో ధోయీకవిక్ష్మా పతిః॥

గీ. గో.

ఉమాపతిధరుడు, శరణుడు, గోవర్ధనుడు, శ్రుతిధరుడు, ధోయి

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అను కవులు జయదేవునిచే పేర్కొనబడినవారు. ఈ శ్లోకమునకు కుంభరాణా తన రసికప్రియవ్యాఖ్యలో

"ఇతి షట్పండితా స్తస్య రాజ్ఞోలక్ష్మణ సేనస్య ప్రసిద్ధా ఇతి రూఢిః" అని లక్ష్మణసేన సభాస్థలిలోని పండితులుగ పైకవులను సమర్థించెను.

ఇక చరిత్రకారుల అభిప్రాయములను పరిశీలింతము.

*హెచ్. సి. రే. అను చరిత్రకారుడు తన గ్రంథమున "బల్లాలసేనుని కుమారుడగు లక్ష్మణసేనుడు నూతనముగా రాజ్యమునకు వచ్చినట్లు మాధవనగర శాసనమునుబట్టి విదితమగుచున్నది. లక్ష్మణసేనుడు క్రీ. శ. 1185 ప్రాంతమున రాజ్యాధికారమును స్వీకరించియుండవచ్చును" అనివ్రాసెను.

* The Dynamic history of north India - H. C. Ray, pp, 367 - 68.

విశ్వరూపసేనుడు తన తండ్రియగు లక్ష్మణసేనునకు అశ్వపతి, గజపతి, నవపతి, రాజత్రయాధిపతి, సేనకులకమల, వికాసభాస్కర, సోమవంశప్రదీప, పరమశౌర్య, అరిరాజమదనశంకర, గౌడేశ్వర మొదలగు బిరుదములు గలవని మదనపారా శాసనమున తెలిపినాడు. ఈ బిరుదములన్నియు అతని సైనిక విజయమును దెలుపుచున్నవి. ధోయీ మహాకవి రచించిన పవనదూతకావ్య మాధారముగ లక్ష్మణసేనుని విజయయాత్ర మలయపర్వతమువరకు విస్తరించినదని నిర్ధరింపవచ్చును.

గహదవలలు సేనరాజులకు శత్రువులు. తురుష్క దండయాత్రలయందు ఈ యిరువురును వారిపై ఎదుర్కొనవలసివచ్చినది.

క్రీ. శ, 1192 లో తరారాజీ యుద్ధమునందు హిందువులు ఓడిపోయిరి. ఢిల్లీ గూడ ముట్టడింపబడినది. ఇక్తియారుద్దీన్ మహమ్మదుబీను భక్తియారు యుద్ధమున విజయమును సాధించెను. క్రీ. శ.

3]

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

1193 లో కుతుబుద్దీనుచే సేనవంశీయులు ఓడింపబడిరి. ఈ విషయ మున భిన్నాభిప్రాయములు గలవు. ఎట్లున్నను క్రీ. శ. 1205 సంవత్సరమునకు ముందుమాత్రమే ఈ సంఘటన జరిగియుండవచ్చును.

లక్ష్మణసేనుడు ఉత్తమకళాపోషకుడు. దేవపరశాసనకర్త యగు ఉమాపతి తాతతండ్రుల కాలమునందేగాక ఈ లక్ష్మణసేనుని కాలమునందుగూడ కొలది కాలము జీవించియుండవచ్చును.

ఇతని ఆస్థానమునందు గీతగోవిందకర్తయగు జయదేవుడును, పవనదూతకావ్యనిర్మాతయగు ధోయీ కవియును, బ్రాహ్మణసర్వస్వ గ్రంథరచయితయగు హలాయుధకవియును, సదుక్తికర్ణామృత రచయిత యగు శ్రీధరదాసుడును ఇతని ఆస్థానవిద్వాంసులలో ముఖ్యులు. వీరిలో శ్రీధరదాసుడు మహామాండలికునిగాను మహాసనంతచూడా మణి, వటుదాసుల కుమారునిగాను పేర్కొనబడినాడు.

లక్ష్మణసేనుడును మహాకవియే. ఇతనిరచనలందలి తొమ్మిది పద్యములు సదుక్తికర్ణామృతమున ఉట్టంకింపబడినవి. తనతండ్రి అసం పూర్ణముగా విడిచిన అద్భుత సాగరకావ్యము నీతడుపూరించెను.

ఇతడిచ్చిన సేనవంశీయుల క్రమ మిది -

వీరసేన
|
సామంతసేన / 1050-75
|
హేమంతసేన / యశోదేవి / 1075-97
|
విజయసేన / విలాసదేవి 1097-1159
|
బల్లాలసేన / రమాదేవి / 1159-1185
|
లక్ష్మణసేన / తండ్రాదేవి / 1185-1206
|
మాధవసేన | విశ్వరూపసేన / 1206-1225 / | కేశవసేన /1225-1230 /

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇది 'శే' ఇచ్చిన సేనచరిత్ర. దీనినాధారముగ లక్ష్మణసేనుడు క్రీ. శ. 1185 నుండి 1206 వరకు నున్నట్లును జయదేవమహాకవి ఇతని ఆస్థానమున ఆ 12 వ శతాబ్దికాలమున నున్నట్లును స్పష్టమగుచున్నది.

ప్రఖ్యాతచరిత్రకారుడగు ఆర్. సి. మజుందార్ గూడ లక్ష్మణసేనుడు భక్తియారు చేతిలో ఓడిన విషయమును దెల్పెను.* ఇతని రాజధాని గౌడదేశమున నాడియా. ఇప్పుడు నవద్వీప ప్రాంతము. ఇతడిచ్చిన కాలము పై 'శే' కాలమునకు సరిపోవుచున్నది.

* History of Bengal by R. C. Majundar - Appendix III, Part I, p. 243.

"మిన్హాజుద్దీను అనునాతడు 'క్వాతే-ఇ-నాశరీ' అను చారిత్రాత్మక గ్రంథమును రచించినాడు. ఇతడు ఢిల్లీ సుల్తానులకడ ఉన్నతాధికారి. **ఇతడు** క్రీ. శ. 1241 లో ఢిల్లీ రాజ్యమునకును, రాజధానికిని గూడ **ముఖ్యుడగు** 'కాజీ' గా నియమింపబడినాడు. ఈ పదవిని వదలుకొని లక్ష్మణావతికి వచ్చి రెండు సంవత్సరములు గడిపినాడు. ఈ కాలముననే ఇతడు వంగదేశచరిత్రమును తెలిసికొనెను. ఇందు క్రీ. శ. 1260 వరకుగల అంశములు తెలుపబడినవి. క్రీ. శ. 1260 అనంతరమే ఈ గ్రంథము వ్రాయబడినది" అని మజుందారుని కథనము.

మహమ్మదుభక్తియారుఖిల్జీ బీహారును ముట్టడించి పిదప నాడియాపైకి వచ్చుచుండగా లక్ష్మణసేనుని గూఢచారులు తెలిసికొని పారిపొమ్మని అతనికి సూచించిరట. కాని ఈలక్ష్మణసేనుడు పారిపోక ధైర్యముగా నిలబడెను. ఇతని శక్తి ఖిల్జీకి అర్థమయినదని వ్రాయుచు "లక్ష్మణసేనుని రాజధానియగు నాడియాపై జరిగిన ఖిల్జిదండయాత్రా కాలమును నిర్ణయించుట కష్టము. ఎట్లున్నను క్రీ.శ. 1200సంవత్సరమునకు కొద్దికాలము ముందుగాని తరువాతగాని ఈ దండయాత్ర జరిగియుండవచ్చునని విశ్వసించుచున్నారు. 'శకశుభోదయ' అను గ్రంథమునందలి ఒక పద్యమున ఈ దండయాత్ర క్రీ. శ. 1202 లో జరిగినట్లు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తెలుపబడినది. ఈ కాలమును 'పాగ్ శాన్ జాన్ జాంగ్' (Pagsan Ji Zong) అను గ్రంథము గూడ నిర్ధరించుచున్నది. అందుచే ఈ క్రీ. శ. 1202 కాలమే నాడియాపై దండయాత్ర జరిగిన కాలముగా నిర్ణయింప వచ్చును.

ఇట్లు లక్ష్మణసేనుని 12 వ శతాబ్దివానినిగ చిత్రించుటయే కాక ఇతడే తన 'హిస్టరి అండ్ కల్చర్ ఆఫ్ ఇండియన్ పీపుల్' 5 వ భాగములో 'సంస్కృత సాహిత్య గీతికావ్యములలో అత్యున్నత స్థానమునుబొందిన గీతగోవిందకావ్యమును రచించిన జయదేవుని వలన వంగ దేశమునకు ఖ్యాతి కలిగినది. ఈ జయదేవుడు లక్ష్మణసేనుని యాస్థానమున పండ్రెండవ శతాబ్ది యందున్నవాడు. ఇతడు శ్రీకృష్ణ భక్తుడు.' * అని జయదేవుని 12 వ శతాబ్దివానినిగను, వంగదేశీ యునిగను చెప్పుట సమంజసమే యగుచున్నది.

* To Bengal goes the credit for having produced in Jaya deva a master of Sanskrit diction who in his Geetagovinda has attained to very great heights of Sanskrit Lyric poetry. He lived in the court of king Lakshmanasena of Bengal (12th C.) and was a devout worshipper of Krishna - History and culture of the Indian people p. 302.

చరిత్రకారులగు హెచ్. సి. రే., మజుందార్, అగర్వాల్ మొదలగువారు వ్రాసినట్లు లక్ష్మణసేనుడు 12 వ శతాబ్ది యందుండె ననియు అతనితో సన్నిహిత సంబంధము గల జయదేవుడును పండ్రెం డవ శతాబ్ది యందే యుండెననియు నిర్ధారణము చేయబడినది.

సంస్కృతభాషలో గీతగోవిందకావ్య పరిశోధనముపై ప్రశంస మును పొందిన గోపీకృష్ణద్వివేది తన పరిశోధనవ్యాసమున జయదేవుని లక్ష్మణసేనుని ఆస్థానమునందలి వానినిగను, పండ్రెండవ శతాబ్దివాని గను నిర్ణయించుట జరిగినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తస్మిన్ కాలే వంగదేశాధిపతిః లక్ష్మణసేనః రాజధాన్యాం నవద్వీపాయాం నాడియా మండలేస్థితః తస్య ఆక్రమణ సమయస్సన్ 1167 ఎ. డి. అర్థాత్ ద్వాదశ శకస్యంతిమభాగే సమ్యక్ప్రకారేణ ఇతిహాసేన ప్రసిద్ధా. తస్మాత్ జయదేవస్యాపి క్రిస్తసంవత్సరస్య ద్వాదశశతకమేవ నిర్ణీతం భవతి' * అని ఆచార్య గోపీకృష్ణద్వివేదీ 1950 లో / వారణాసి హిందూ విశ్వవిద్యాలయ విద్యార్థి / తన పరిశోధన వ్యాసమున నిర్ణయించినారు.

* గీతగోవింద కావ్యవిమర్శ - గోపీకృష్ణ ద్వివేది - 016, ఐఫ్ 80, ఐ. జి. జె. ఒ. సెంట్రల్ లైబ్రరీ, వారణాసి.

డంకను గ్రీన్‌లీస్ అను ఆంగ్లానువాదకర్త గూడ జయదేవుని 12 వ శతాబ్దివానినిగను వంగదేశపువానినిగను నిర్ణయించినాడు.

ఈ విధముగ చరిత్రకారుల నిర్ణయానుసారముగ పురాణాదుల నన్నిటిని విడిచి ఇతరుల అభిప్రాయములను పరిశీలించుచు జరిపిన పరిశోధనలో తేలిన సారాంశ మిది -

'లక్ష్మణసేనుడు పండ్రెండవ శతాబ్దివాడనియు అతని ఆస్థానమందున్న జయదేవుడును పండ్రెండవ శతాబ్దివాడనియు క్రీ.శ. 1180 ప్రాంతమున లక్ష్మణసేనుని ఆస్థానమందుండుటచే అంతకుపూర్వము పదునైదు ఇరువది వత్సరములకు ముందుగనే అనగా క్రీ. శ. 1160 ప్రాంతమున గీతగోవింద కావ్యమును జయదేవుడు రచించి యుండవచ్చుననియు చెప్పవచ్చును. తన నలుబదవయేట ఆ కావ్యము రచింపబడినదని ఊహించినను జయదేవుని జననకాలము క్రీ. శ. 1120 ప్రాంతము కావచ్చునని ఊహించుట అసమంజసము కాదని చెప్పవచ్చును.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇతర రచనలు

శ్రీ జయదేవమహాకవి గీతగోవిందమహాకావ్య ర మాత్రముననే ప్రపంచప్రఖ్యాతి పొందియుండెను. ఈ కవీశ్వరు గీతగోవిందకావ్యముతోపాటు చంద్రాలోకము, ప్రసన్న రాఘవ రాధామాధవము, రామగీతగోవిందము, రతిమంజరి, గంగాష్ట మొదలగు గ్రంథములను కూడ రచించినట్లు కొందరు పేర్కొ చున్నారు. కాని అందుకు తగిన గ్రంథస్థమగు ఆధారములు కన్పట్ట జయదేవ నామధేయులు పలువురు ఉండుటచే ఇట్టి భ్రమ కల చున్నది. పరిశీలింతము.

చంద్రాలోకము, ప్రసన్న రాఘవములను రచించిన జ దేవకవి సుమిత్రా కౌండిన్యుల పుత్రుడు. గీతగోవింద కావ్యరచ అగు జయదేవుడు రామాదేవీ భోజదేవుల పుత్రుడు. కాన వీరిరు భిన్నులు అని స్పష్టమగుచున్నది.

రాధామాధవకవియగు చింతలపూడి ఎల్లనార్యుడు కావ్య పీఠికలో కవి స్తుతిచేయుచు

క. నుతియింతు వాగ్విశేష
స్థితి రాధామాధవంబు జెప్పిన విద్యా
చతురానను నీలాచల
పతిహితు జయదేవసుకవి పంచప్రవదరున్. — 10

అని జయదేవుడు రాధామాధవమును రచించినట్లు తెలిపెను. రాధామాధవకావ్యము నేడు అలభ్యము. ఇది గీతగోవింద రచ అగు జయదేవుడు రచించినది కాదని చెప్పవచ్చును. ఎల్లనార కావ్యమునందలి రాధ వివాహితమహిళారత్నము. గీతగోవిందకావ్య నందలి రాధ స్వీయకాదు. ఒకే కవి ఇట్టి భేదమును పాటింపడుగదా కావున రాధామాధవ రచయిత అగు జయదేవుడు గీతగోవిందకా రచయితకంటె భిన్నుడని నిర్ధరింపవచ్చును.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వారణాశిలోని హిందూ విశ్వవిద్యాలయము నందలి సెంట్రల్ లైబ్రరీలో 849. 2/151 A c c. No. 38981 అను సంఖ్యతో ఉన్న "రామగీతగోవిందము" అను కావ్యము ఒకటి లభించినది. ఈ కావ్యము జయదేవ కృతము. రచన మధురము. శైలి, సరళి అన్నియు గీతగోవింద కావ్యమునకు అనుసరణములే.

ఆ గ్రంథమునందలి ఉపోద్ఘాతములో

"శ్రీ జయదేవస్య పూర్వోక్త సర్వగుణ భూషితా భారతీ శ్రీరామగీత గోవిందం నామ మహాకావ్యం గీతగోవిందవత్పరమ మనోహరమిదమ్ శ్రుతచరమ్ ఆసీత్పరమ్. తదుత్కంఠి తైరతి ప్రయాసిభిరస్మాభిరధునా తివారీపుర వాస్తవ్య శ్రీలాలమణ్యాత్మజ శ్రీమదంబికా ప్రసాద వాజపేయినః సకాశాత్ శ్రీసుధీలాల్ మిశ్రద్వారా సాక్షల్లబ్ధమ్. తదేవ పరమాహ్లాదేన ముద్రితం విరాజతే తరామ్."

అని తివారి గ్రామవాసియు లాలమణి కుమారుడును అగు శ్రీమదంబికా ప్రసాదవాజిపేయి నుండి సుధీలాల్ మిశ్ర అనువారివలన ఈ రామగీతగోవిందము లభించినట్లు ముద్రాపయిత వ్రాసెను.

ఈ వ్యాసకర్త ఉద్యోగించుచున్న ధర్మ అప్పారావు కళాశాల గ్రంథాలయము నందును మరియొక రామగీతగోవింద ప్రతి లభించినది. ఇది R. అనన్తరామయ్యర్ ప్రకటించిన కావ్యము. ఇది వారి గురువులగు సుబ్రహ్మణ్య భాగవతార్ నుండి లభించినదని పేర్కొనిరి.

పైన పేర్కొనబడిన రెండు ప్రతుల వలన జయదేవుడు రామగీతగోవిందమును వ్రాసినట్లు తెలియుచున్నది. కాని ఇది గీత గోవిందమహాకావ్య నిర్మాతయగు జయదేవుడు మాత్రము రచించినది కాదని రూఢిగ చెప్పవచ్చును. ఇందు పేర్కొనబడిన రెండవ ప్రతి 1940 లోను, మొదటి ప్రతి 1966 లోను వెలుగులోనికి వచ్చినవి.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

రామగీతగోవిందమును సాకల్యముగ పరిశీలించితిమేని
జయదేవ కృతము కాదనియు స్వార్థరహితుడగు ఏ కవియో రచి
ప్రచారముకొరకు జయదేవ కృతమని వ్రాసియుండుననియు గమని
గలము. ఏమైనను గీతగోవింద కావ్యకర్త అగు జయదేవుడుమాత్ర
రామగీతగోవిందమును రచింపలేదని చెప్పవచ్చును.

రామగీతగోవిందమునందు 6 సర్గలు కలవు. సర్గముల
అన్నిటికి గీతగోవిందమునవలె పేరులు పెట్టబడినవి. ఇందు 24 అ
పదులు కలవు. అష్టపదులలో అంత్యాచరణములలో జయదేవము
కలదు. అష్టపదులకు అనుసంధానముగా 67 శ్లోకములు చెప్పబడిన

ఇందు కవికి సంబంధించిన విషయములు ఒకటి రెం
మాత్రమే చెప్పబడెను. ఇందు తల్లిదండ్రుల స్మరణగాని, పద్మా
విషయముకాని లేవు. గీతగోవిందమున కెందుబిల్వమును జన్మస్థలము
పేర్కొనగా ఇందు

శ్రీమద్విదేహ నృపదేశ విశేషవాసో
నిశ్శేష భూమిపతిమండల మాననీయః ।
ఏతచ్చకార వరగానరస ప్రధానం
కావ్యం కవిప్రకరమౌళి విభూషణం సత్ ॥

రా. గీ. గో. - 6 -

అని విదేహ దేశమునందు వాసముచేయువానినిగను, గానరసప్రధ
మైన కావ్యమును కవిప్రకరమౌళి విభూషణుడు వ్రాసెననియు చె
కొనెను.

ఇందు శ్లోకములుకాని, అష్టపదులుకాని గీతగోవిందమున
అనుకరణములు అనియే చెప్పవచ్చును.

శ్లో॥ యది రామపదాంబుజే రతి
ర్యది వా కావ్యకలాసు కౌతుకమ్ ।
పఠనీయమిదం తదౌజసా
రుచిరం శ్రీ జయదేవ నిర్మితమ్ ॥ రా. గీ గో. - 1 -

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అను శ్లోకము

యది హరిస్మరణే సరసం మనో
యది విలాసకలాసు కుతూహలం ।
మధుర కోమల కాంత పదావళీం
శ్రుణు తదా జయదేవ సరస్వతీం ॥ గీ. గో. - 1 . 4.

అను గీతగోవింద శ్లోకమునకు అనుకరణముకాదా ?

శ్రీ జయదేవ వేదుదితం ద్విజరాజమహాభుజ రూపం
పూరయతు ప్రణతస్య జనస్య మనోరథమానుసరూపం.

అని కవి నామాంకిత ముద్రకూడ అనుకరింపబడినది.

ఈ విధముగా పరిశీలించినచో రామగీతగోవిందము అనుకరణగ్రంథమే అని స్పష్టమగును. భావము, భాష, శయ్య అన్నియు అనుకరింపబడినవి. ఈ రెండింటిలో ఏ ఒక్కదానియందును రెండవ కావ్యము పేర్కొనబడలేదు. ఈ రామగీతగోవిందము నిశ్చయముగా గీతగోవిందానంతర రచనమే. కాని గీతగోవిందకర్తయగు జయదేవుడు మాత్రము దీనికర్తకాడు. కవిరాజరాజు అని చెప్పుకొనిన జయదేవమహాకవి వేరొక రచనము చేయబూనినచో తన కావ్యమును తానే అనుకరింపడు. మరొక క్రొత్త పద్ధతిని అనుసరించును.

కావున రామగీతగోవింద కర్తృత్వము గీతగోవిందకృతికర్తయగు జయదేవునకు ఆపాదించుట న్యాయముకాదు. ఈ గ్రంథమునకు వ్యాఖ్యానములుకాని, అనువాదములుకాని కన్పట్టవు. ఇది అనుకరణము మాత్రమే.

జయదేవుడు గంగాస్తవమును వ్రాసినట్లుగా తెలియుచున్నది. వి. వరదాచారిగారు తమ సంస్కృతసాహిత్య చరిత్రలో ఈ విషయమును వెలిబుచ్చిరి.

4]

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇందలి శైలి సరళము. ప్రసాదగుణభూయిష్ఠము. గీత గోవింద శైలితో ఇది సామ్యము వహించుచున్నది. ఈ గంగా స్తవ మద్రాసులోని మహామంత్ర భజనమండలివారిచే ప్రచురింపబడిన పరిశీలింపుడు.

జయదేవకవికృత గంగా స్తవ ప్రబంధము :

1. మధుమథన మూర్తివర, ఇష్టకరకాముకం
వహసి బహువారి సురతరంగే
హరిచరణ నఖభిదుర జగదండనిర్గతా బ్రహ్మ జలపాత్ర
కృతసంగే
నమో దేవిగంగే! నమోదేవి గంగే! హర నిఖిలమఘ మలకనద్దే ॥నమో॥

2. త్వమసి జనపాలినీ చతురుదధిగామినీ సప్తర్షికుల సుకృతసారే [ధ్రువ
కనకగిరి లంఘితే సకలమునివందితే హరమకుట సితకుసుమమాలే ॥నమో॥

3. సగరసుత సంగమే అసదమరసుందరీదూతికే దుష్కృతిదురాపే
నిరయగతిబాధకే నిర్వాణసాధకే భక్తజనహృతసంతాపే ॥నమో॥

4. తీర్థవరకాంక్షిణీ పూర్వజోద్ధారిణీ హిమశైలపాషాణభేదే
నాగరం ప్లావయసి పూరయసి సాగరం సంగతా వింధ్యగిరిపాదే ॥నమో॥

5. శుభసలిల నిర్ధౌతపుళినవతి కుర్వత స్తవనామ నిర్మలాలాపం
వందితా వీక్షితా చింతితావగాహితా మజ్జితా మమహరసిపాపం ॥నమో॥

6. ఇహ నిఖిలమునిగణై రిహ నిఖిలసురగణై రిహ నిఖిలవేదై రుదారే
పీయసే గీయసే స్తూయసే జహ్నుమునికన్యకే సంసారసారే ॥నమో॥

7. గండూషమిహ మే౽ఘశతమధిజయతు తవకర నికరగంభీరతోయే
పరలోకబంధురసి సుందర సింధురిపి తటిని సురసదససాధనోపాయే ॥నమో॥

8. ఇతి రామలక్ష్మణకౌశికానుజ్ఞయా సురసరిత్కృత నమస్కారం
భణంతమిహసాదరం ధీరజయదేవకవిముత్తారయసి భవజలధిపారం ॥నమో॥

ఈ స్తుతి యందు ఆద్యంతము జయదేవుని కవితాసరళి గాన వచ్చుచున్నది. కాన ఇది ఒకటి జయదేవుని రచనగా స్వీకరిం వచ్చును.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

చంద్రదత్తకృత భక్తమాల యందు జయదేవుడు గంగాస్తనమును జేసినట్లు గలదు —

అథకాలేన కియతా జయదేవో జరాం గతః
తథాపి నిత్యకర్మాది న తత్యాజ కదాచన
గంగాస్నానవ్రతం తస్య నిత్యసంకల్పితం పురా
ఏకదా కృతశౌచాదిశ్చలితో జాహ్నవీతటీమ్
స్నానమార్గే జరాక్రాంతో విశశ్రామ క్వచిత్క్వచిత్
గత్వా కథంచిద్గంగాయాం స్నాత్వాపీత్వా జలంపునః
ఆగచ్ఛన్ పథి బభ్రామ నిపపాత ముమూర్ఛచ ।

ఈ విధముగా గంగానదియందు స్నానమాడి వచ్చుచు మార్గమధ్యమందు పడిన జయదేవుని విషయము అచటివారు చెప్పగా రాజు వెంటనే అచటకు వచ్చి పల్లకీలో మందిరమునకు జేర్పించెనట. రాజు పల్లకీలోనే గంగాస్నానమునకు పోయిరావలసినదని ప్రార్థింపగా "ఓ రాజా! పల్లకీ వలదు. కాలినడకతోనే గంగాస్నానము చేయు వ్రతము నాది" అని పల్కెను. పిమ్మట ఆ ఊరిలోనివారందరు స్వప్నమున ఒక అద్భుతమును గాంచిరి. గంగాదేవి —

అహం భాగీరథీదేవీ ప్రాతరాది నిరంతరమ్
జయదేవస్య వాప్యాం వై నివసిష్యామ్యసంశయమ్
జానీహి ప్రత్యహం తత్ర పద్మమేతన్మయాసహ
ఆవిర్భవిష్యతి జలేద్రష్టవ్యం భవతాపునః
అయాతు జయదేవో మే భక్తోఽతీవప్రియఃసదా
నైతస్య వ్రతభంగోఽస్తి వాప్యాం స్నానం కరోత్వయం

— భక్తమాల

అని పలికి అంతర్ధానమైనది. వారు మరునాడు జయదేవునితో ఈ విషయము చెప్పిరి.

జయదేవోఽపి పూజార్థ మర్ఘ్యాదీన్ పరికల్ప్యచ
జగామ తత్రవాప్యాంతు స్నాతుం పద్మావతీయుతః

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తత్రవాపీ సమీపే తు గత్వా లేతు నృపాదయః
జయదేవం పురస్కృత్య సర్వే తత్రావతస్థిరే
జయదేవోఽధస్నానీయం మంత్రం భక్త్యా పఠజ్జలే
ప్రవివేశ తదా గంగా తత్ర ప్రాదుర్బభూవహ

— భక్తమా

ఈ విధముగా గంగాదేవి జయదేవుని అనుగ్రహించినట్ల భక్తమాలాది గ్రంథములు తెల్పుచున్నవి. రచనా సరళినిబట్టి, య దృచ్ఛికముగా వచ్చు కథలనుబట్టి, చంద్రదత్తకృత భక్తమాలాదుల బట్టి ఈ గంగాస్తవము జయదేవుని రచనయే కావచ్చును. ఈ స్తవ నిర్ణయసాగర ముద్రాపకులు గీతగోవిందాంతమున ముద్రించిరి.

ఆ గ్రంథవ్యాఖ్యాత :- "యద్యప్యస్య ప్రబంధస్య భణంతమిహ ప రం ధీరజయదేవకవి ముత్తారయసి" ఇత్యాద్యంతిమ పద్యార్థేన గీతగోవిందక జయదేవ కవిప్రణీతత్వ మాపాత స్త కుర్యలే తథాపి గీతగోవిందస్థ అఖిలప్రప సాధారణానాం పదలాలిత్య-రచనాచాతురీ-కల్పనా చమత్కార- వర్ణనా నైపుణ్యాదీ నిరుక్తజయదేవ కృతిత్వానుమాపకానామత్ర లేశతోఽప్యనధిగమాత్ నాయం ప్రబ గీతగోవింద కావ్యకర్తుః శ్రీ జయదేవస్య కృతిరితి బలీయోఽనుమానం విజృం తరామ్. అతోఽస్య ప్రబంధస్య ప్రణేతా నిరుక్తజయదేవాద్భిన్నో ధీరజయదేవనా అన్యః కోఽపి కవిస్యాదితి నిష్కర్షః

1. గంగాస్తవప్రబంధవ్యాఖ్య—నిర్ణయసాగర ముద్రణా గీతగోవిందం, పు. 2

ఏతద్గ్రంథశోధన జేసిన నారాయణరామ ఆచార్యులవ పై అభిప్రాయము ధీరజయదేవు డనువాడు ఈ గంగాస్తవము రచించియుండునని వెలిబుచ్చిరి.

ధీరుడైన జయదేవుడు గాని ధీరజయదేవ్రుడు గాడు. విశే ణముగానుంచబడినది.

కావున ఈ గంగాస్తవమును గీతగోవింద కర్తయగు జయ

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వుడే రచించియుండునని నిష్కర్షగా చెప్పవచ్చును.

జయదేవుడు రతిమంజరిని వ్రాసినట్లు శ్రీ వేంకటాద్రి అప్పారావు ప్రభువులు పేర్కొనిరి. ఇది ఆధారసహితమైన నిర్ణయ మని తోచుటలేదు. గీతగోవిందమువంటి ఉత్తమగ్రంథమును, దైవ సంబంధమగు గ్రంథమును పరమభక్తిశ్రద్ధలతో వ్రాసిన మహాభక్తుడు 'రతిమంజరి' వంటి కావ్యమును వ్రాసియుండెననుటకు తగిన ఆధార ములు లేకపోయినచో సాహితీలోకము మెచ్చదు.

గంగాస్తవముతోబాటు 31 శ్లోకములు గీతగోవిందకారుని విగా సదుక్తి కర్ణామృతము నందు గన్పట్టుచున్నవని శ్రీసునీత్ కుమార్ ఛటర్జీగారి అభిప్రాయము. సదుక్తి కర్ణామృతకర్త శ్రీధరదాసుడు. వతదాసుని పుత్రుడు. జయదేవుని సమకాలికుడు. పంచప్రవాహము లలో ననేకులగు కవుల శ్లోకములను సంకలనము జేసెను. అందు గీత గోవిందమునలేని కొన్ని శ్లోకములు జయదేవునివిగా చెప్పబడినవి. అవి ఏ కావ్యమునుండి చెప్పబడినవో అందు పేర్కొనబడలేదు.

గీతగోవింద కావ్యరచనకు పూర్వము కొన్ని చాటు శ్లోక ములను వ్రాసియుండవచ్చును. అవి కావ్యరూపము ధరింపకపోవ చ్చును. గీతగోవిందమే ప్రథమ ప్రయత్నమనరాదు. అభ్యాసము లేనిచో అంతటి కవితాశక్తి లభించియుండదు. 'జయదేవపండితకవి' నని కవియే చెప్పుకొనుటచే అంతకుమున్ను వ్రాసిన శ్లోకములు గాని కావ్యములు గాని కాలగర్భమున కలిసియుండనోపు. ఉన్నతోన్నత మైన గీతగోవింద మహాకావ్యమే సాహితీలోకమున నిలిచియుండ వచ్చును.

ఈ చర్చ వలన జయదేవమహాకవి గీతగోవిందమును, గంగా స్తవమునుమాత్రమే వ్రాసియుండెననియు ఇంక ఏ ఇతర గ్రంథమును వ్రాయలేదనియు గీతగోవిందరచనా మాత్రముచేతనే జయదేవుడు యశస్సు నార్జించినాడనియు తెలిసికొంటిమి.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

జయదేవుని మహత్వము- ఐతిహ్యములు

భక్తాగ్రగణ్యుడగు జయదేవమహాకవిని నుతింపని గ్రంథమే లేదు. ఆస్తిక మహాశయులెల్లరును జయదేవునకు భక్తకోటియందున్న స్థానమును కల్పించిరి. భక్తమాల, మహాభక్తవిజయము మొదలగు గ్రంథములు జయదేవుని మహత్వములను విపులముగ పేర్కొనినవి. వ్యాసుడే జయదేవునిగ అవతరించినటుల ఆగ్రంథములు వక్కాణించినవి. ఈకథలు విశ్వసనీయములా? అన్నచో విశ్వాసమే ప్రమాణము. మహాత్ములు చెప్పిన విషయములు అసత్యములు కాజాలవు. వారిది స్వార్థరహిత పారమార్థిక దృష్టి. విశ్వశ్రేయమే వారి ఆకాంక్ష. 'సర్వే జనాస్సుఖినో భవంతు' అని వారిఆశీర్వచనము. అట్టి యోగీశ్వరులు ప్రబోధించిన విషయములను విశ్వాసముతోనే స్వీకరింప వలయును. వీనికన్నిటికిని చారిత్రకాధారములు కనుపింపవు. ఈ ఐతిహ్యములన్నియు జయదేవుని మహత్వములను చాటుచుండుటచే తత్సంబంధములగు ఐతిహ్యములను కొన్నిటిని క్లుప్తముగ తెలిసికొందము. ఈ కథలన్నిటికిని చంద్రదత్తుడు రచించిన భక్తమాలయే ఆధారము.

1. జయదేవుని పితరులు సంతానార్థమై విష్ణుమూర్తిని ప్రార్థింపగా పుండరీకాక్షుడు సంతసించి వ్యాసమహర్షిని పిలిచి "ఓ మునికుల సార్వభౌమా! పూర్వము మనము భూలోక సంరక్షణార్థము తీర్మానించిన ప్రకారము కెందుబిల్వమునందుండెడు రమాదేవి భోజదేవుల గర్భంబున అవతరింపుము" ని ఆజ్ఞాపించినాడు. ఆ పరమాత్ముని ఆజ్ఞానుసారముగ వ్యాసమహర్షియే ఆ దంపతుల గర్భమున జయదేవునిగ అవతరించినాడు.

2. జయదేవుడొక ఉత్తమ బ్రాహ్మణుడు. పండితుడు. జన్మతః కవి. కృష్ణభక్తుడు. సామాన్యముగా భక్తమహాశయులెల్లరు పేదతికమునందుండినట్లే జయదేవుడును పేదతికమునందే జీవించినాడు. గ్రామబాహ్యప్రదేశమున ఒక పర్ణకుటీరమున శాస్త్రప్రవచనము

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తోను, శ్రీకృష్ణుని ధ్యానమునందును తన కాలమును గడిపెడి వాడు.

"తంతు పర్ణకుటీమధ్యే గ్రామాద్బహిరవైక్షత
దరిద్రం నిరపేక్షం చ శాస్త్రం పశ్యంతమాదరాత్
మనసా తు జగన్నాథం ధ్యాయంతం ముదితాననం."

(భక్తమాల. అధ్యా. 3॥)

ఇట్లు తన సమయమంతయు పురుషోత్తముని ధ్యానమునందే గడిపెడివాడు.

ఇతడు నివసించిన గ్రామమునందే అపుత్రకుడగు దేవశర్మ యను బ్రాహ్మణుడు గలడు. అతడు జగన్నాథుని ప్రార్థించుచు తనకు సంతానము కలిగినచో ప్రథమ సంతానమును స్వామికి నర్పించుకొందునని బాసచేసినాడు. ముందుగా కొమరిత జన్మించినది. తన భార్యతో పద్మావతియను నా కూతును తీసికొని మందిరమునకేగి ఆమెను స్వామి కర్పణముగా అచటి ఆలయానికారి కామెను అప్పగించెను. దేవశర్మ ఆ రాత్రి ఆలయ సమీపమునందే గడిపినాడు. అంత జగన్నాథుడు దేవశర్మకు స్వప్నమున గన్పట్టి తాను సంతసించితిననియు, ఈ పద్మావతికి జయదేవునితో వివాహము చేయుమనియు చెప్పి అంతర్హితుడాయెను. జయదేవుని కడకు వచ్చినాడు దేవశర్మ. కాని ఆతనికి వివాహమునందిచ్ఛ లేదు. తనకు సరియగు వాసమే లేదనియు వివాహమున కనస్పృహ ననియు చెప్పినాడు. దేవశర్మ తన నిశ్చయమును వీడలేదు. జయదేవుని కడనే పద్మావతిని విడిచి ఆతడే నాథుడని చెప్పి వెడలిపోయినాడు. ఆమెను పితరుల కడకు మరలిపొమ్మని ఎన్ని పర్యాయములు చెప్పినను వీడలేదు. ఆమె నిశ్చయమునకు చకితుడైన జయదేవుడు వివాహమాడుట తన ధర్మమని భావించి దేవశర్మకడ కేగి శాస్త్రోక్తముగా పద్మావతిని వివాహమాడెను. నాటినుండి వారి మనసులొకటయి ఆనందముగా

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గడుపుచు శ్రీకృష్ణ ధ్యానమునందు లీనవగుచు ఆడుచు పాడుచు స్వామినే సేవించుచుండిరి.

"నృత్యంతే చాపి గాయంతౌ శ్రీకృష్ణార్చన తత్పరౌ
గాయస్తు దేవసేవాగ్రే పత్న్యా సహ ననర్తహ." —భక్త

ఈ విధముగవారు తమ జీవితములను పరమాత్మునికంకి గావించిరి. ఇట్టి తరుణముననే జయదేవుడు గీతగోవింద మహా మును వ్రాయబూనెను. రాధాకృష్ణుల ప్రణయలీలలను వర్ణింప చెను. గీతగోవిందమును వ్రాయుచున్న సందర్భమున

స్మరగరళ ఖండనం మమ శిరసిమండనం
దేహిపదపల్లవ ముదారం. (19 వ అష్ట

అను చరణమును వ్రాయుటకు సందేహించి అది కవి రాని దోషమని భావించి తాళపత్రము నచటనేయుంచి స్నానా యేగెను. అతడట్లు ఇల్లు వెడలగానే శ్రీకృష్ణపరమాత్మ జయ రూపధారియై వచ్చి ఆ వ్రాతప్రతిని పద్మావతికడనుండి దీసి పూర్వము జయదేవుడు వ్రాయుటకు వెనుకాడిన భావమునే వెడలినాడట. జయదేవుడు స్నానాంతరము తిరిగివచ్చి తన రచన కుపక్రమించినాడు. గ్రంథమును దెఱచి చూచి పై వాక్య లుండుట కాశ్చర్యచకితుడయినాడు. పద్మావతిని ప్రశ్నించి నాడు. ఆమె సమాధానమును విని మూగవోయినాడు. పరమాత్మ స్వాయముగా వచ్చి ఈ పని చేసియుండుననియు, తనభార్యకు శ్రీ పరమాత్ముని దర్శనము లభించినదనియు ఎంతగానో సంతసించిన ఈయైతిహ్యము ఈ గ్రంథమునకు గల ప్రాశస్త్య సూచకము. జయదేవుని భక్తిభావమును, భగవంతుని కారుణ్యమందను గ్రహ వెల్లడియగుచున్నవి.

ఆ రాత్రి పురుషోత్తముడు స్వప్నమున గన్పట్టి మును దెలిపినాడు. పరమాత్ముని ఆమోదమునుగూడ గ్రంథము గీతగోవిందమని క్రింది శ్లోకములు నిరూపించుచున్నవి.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శిరస్యా దేహి మే పాద మిత్యర్థం చ కరం హృది
సమాయత్తం న తద్దాతుం శశాకేశ్వరతాం స్మరన్
అన్యదన్వేషమాణోపి న లేభే తాదృశం పదం
సంస్థాప్య పుస్తకం స్నాతుం జగామన్య ద్విచింతయన్
తావజ్జయ దేవరూపేణ కృష్ణస్తత్ర సమాగతః

ఈ విధముగా శ్రీకృష్ణుడే జయదేవ రూపమున ఆ పాదములను పూరించెనని తెలుపుచున్నది ఈ కథ......

అహర్నిశం తమేవార్థం చింతయన్నా లభత్సుఖం
తస్మిన్దినే రాత్రిశేషే స్వప్నే శ్రీ పురుషోత్తమః
ఉవాచ జయదేవం తు సుస్వప్నే ముముదే భృశం
స్వపత్నీం సుభగాం మేనే పురుషోత్తమ దర్శనాత్.

(భక్తమాల)

3. ఈ మహాకావ్యమునకు గల పావిత్ర్యమును తెల్పుటకు మరి యొక కథను చూతము.

సాత్యకి అనురాజు జయదేవుని గీతగోవిందమును వినినాడు. సంతసించి తనకడనే ఆ కావ్యము నుంచుకొని తదనుగుణముగా మరొక గీతగోవిందము రచించి తన ప్రజలను ఈ అపర గీతగోవిందమునే పఠింపవలెనని ఆజ్ఞాపించినాడు. ఇట్టి కఠినమగు ఆంక్షతో జయదేవుని కావ్యమును చదువుట కెల్లరు భయమందిరి. ఒకనాడు జయదేవుడు జగన్నాథుని ఎదుట స్వరచిత గీతగోవింద చరణములను పాడుచు ఆడుచు తన్మయుడయి యుండగా రాజువిని తన శాసనము నతిక్ర మించుటకు గల కారణమును అడిగినాడు.

ఈ అపర గీతగోవిందము మంచి కావ్యమే యైనను శ్రీకృష్ణ పరమాత్మ కది ప్రీతిపాత్రము కాకపోవుటచే తన గీతములనే పాడు కొనుచుంటినని సమాధాన మిచ్చినాడు. అంత రాజు రెండు కావ్యము లను శ్రీ పురుషోత్తముని పాదములకడనుంచి తన గ్రంథ పావిత్ర్యమును వెల్లడింతునని ప్రతిజ్ఞ చేసినాడు

5]

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"పరంతు మత్కృతేనాయం యథాతుష్యతి కేశవః
న తథా త్వత్కృతేనాఽపి పరీక్షా క్రియతామిహ" (భక్తమా

రెండిటిని స్వామి చరణసన్నిధినుంచి తన కావ్యాధిక్యము జూపుమని జగన్నాథుని ప్రార్థించి తాళము వేయించి మరలిపోయినాడు. మరునాటి ఉదయమున ఆలయమును ప్రవేశించి చూడగా జయదేవు గ్రంథము పైనఉండి రాజు రచించిన కావ్యము క్రిందపడి ఉండుట గమనించిరి. నాటినుండి సాత్యకి నిద్రాహారములులేక అనమానముతో కృశించినాడు.

"తత్యాజ అన్నంచ పానీయం రాత్రౌ తత్రైవ తస్థివాన్"
(భక్తమా

మూడవజామున పురుషోత్తముడు సాత్యకికి కనుపించి నిరా చెందవలదనియు, ఇదియును తనకు ప్రీతిపాత్రమేఅనియు చెప్పి అం ర్హితుడయ్యెనట. ఇట్టి కథలయందుగల సత్యాసత్యము లెట్లున్న జయదేవుని గీతగోవింద మహాకావ్యముతో సాటివచ్చు గ్రంథ మే యును లేదనుట నిస్సంశయము.

కిమర్థం శోచసే వృథా! గీత గోవింద సదృశం నాన్యత్కావ్యం
ప్రియం మమ! త్వత్కృతేనాఽపి తుష్యామి భక్తస్త్వం
నాఽత్ర సంశయః! పరంతు గీతగోవిందం స్వీకరోతు భవానపి.
(భక్తమా

నాటినుండి జయదేవుని గేయములను గూడ రాజు పాడుచుండుటయే గాక అతనికి అనుచరుడయ్యెనట.

ఈ గ్రంథముయొక్క ఔన్నత్యమునకు మరొక కథ వినబడు చున్నది.

4. శాకవిక్రయిణి యగు ఒక ముదుసలి తన గ్రామములోని వంగతోటలో కాయలను కోయుచు గీతగోవిందాష్టపదులను పాడు కొనుచున్నది. ఒకనాటి శారద రాత్రివేళ "రతిసుఖసారే గతమభిసారే యను పదునొకండవ గేయమును పాడుకొనుచుండగా పరవశుడై

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

పురుషోత్తముడు ఆమె వెనుకనేయుండి తోటలోకి తీసుగాడెను. అట్టి తరి ఆతని పట్టువస్త్రములు ముండ్లవలన చిరిగినవి. కాలికి ముండ్లు గ్రుచ్చుకొని రక్తము వచ్చినది. అవ్వ తిరిగి ఇంటికి చేరినది. స్వామియును తన ఆలయమునకు మఱలిపోయినాడు. పూజారి తలుపులు తెఱచి చూడగా ఆ పురుషోత్తముని వస్త్రములు చిరిగియుండుటయు, ముండ్లు గ్రుచ్చుకొనియుండుటయు చూచి ఆశ్చర్యచకితుడై రాజునకు చూపినాడు. ఎవడో ఒక ఉన్మాది తలుపులు తెఱచి లోనికి ప్రవేశించి చేసిన అకృత్య మిదియనియెంచి గట్టి తాళములను వేయసాగిరట. అంత పురుషోత్తముడు తనకు సంభవించిన ఆ స్థితిని వారలకు స్వప్నమున కన్పట్టి యధార్థమును చెప్పినాడు.

"ఇతస్తతో హ్యధావం తు తతో వృంతాక కంటకైః
ఖండః స్ఫుటితం వస్త్రం సత్యమేతన్న సంశయః." (భక్తమాల)

అంత రాజును, అర్చకుడును శాక విక్రేతయగు అవ్వను అభినందించి, గీత గోవింద మాహాత్మ్యమును ప్రస్తుతించిరి. ఈ విధముగా పురుషోత్తముడు మరొక పర్యాయము గీత గోవిందాధిక్యమును ఋజువుచేసినాడు.

5. ఇక జయదేవుని దైవత్వమును తెలుపు కథలనుచూతము.

ధనికుడొకడు జయదేవునికడకు వచ్చి తన ఆతిథ్యమును స్వీకరించి తనను ధన్యుని గావింపుమని ప్రార్థింపగా సమ్మతించి జయదేవుడు అతనితో వెళ్లెను. అంత అ వణిజుడును, ఆతని భార్యయు అత్యంత భక్తిశ్రద్ధలతో జయదేవుని పూజించిరి. ఇంటికి మరలిపోవు సమయమున పద్మావతి కప్పగింపుమని అమూల్య వస్త్రాభరణములను, వేయి 'వరహా' లను రథసారథికి యిచ్చి పంపగా మార్గమధ్యమున చోరు లడ్డువచ్చి వస్త్రాభరణములను, ధనమును అపహరించుటయేగాక కట్టుబట్టను గూడ ఒలిచి కౌపీనమాత్రావశిష్టునిగా చేసిరి. అంతియేకాదు. బ్రతికి బయటపడ్డచో తమ కపకారము జరుగునని కాలు సేతులను ఖండించి సమీపమునందున్న కూపమున బడవేసి తమ

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

దారినిబోయిరి. కొంత తడవునకు క్రౌంచదేశాధిపతి వేట నెపమున వచ్చి, దాహమునకై నూతిని సమీపించి అందున్న జయదేవుని గాంచి దుఃఖించి ఆతనిని రక్షించెను. దైవకృపచే ఆతని అంగము లెప్పటి యట్లయినవి.

తరువాత కొన్ని దినములకు పూర్వపుచోరులు దండ కమండల కాషాయములు ధరించి ద్రవ్యాసక్తులై క్రౌంచదేశమునకు వచ్చి జయదేవుని చూచి భయపడిరి గాని జయదేవుడు వారికి అభయ మిచ్చి రాజుచే సన్మానముల జేయించి పంపెను. ఆ కపట సన్యాసులు మార్గమధ్యమున తమతో వచ్చు రక్షకభటులతో జయదేవుని దూషణ చేయుగా భూదేవి సహింపజాలక వారిని భూమిలోనికి క్రుంగ చేసెను. అనంతరము జయదేవుడది విని వారలను పునరుజ్జీవితు నట్లు దైవప్రార్థనముగావించి రక్షించెను.

6. ఇక పద్మావతీ పాతివ్రత్యమహిమనుగూర్చి తెలియు కథను పరిశీలింతము.

పద్మావతీ జయదేవులు క్రౌంచదేశముననున్న సమయ ఒకనాడు జయదేవుడును రాజుతో వేటకుపోవుట సంభవించె రాజ సహచరు డొకడు మరణింపగా నా వార్త విన్న యాతని సహగమనమునకై చితిని పేర్చుకొన్నది. దీనిని నిరసించుచు వతి "సహగమనమన్న నిది కాదు. వార్త విన్నంతనే ప్రాణత్యా చేయుటయే" అని వక్కాణించినది. పట్టపురాణికి కొంత కష్టము పద్మావతిని ఎట్లయినను పరీక్షింపదలచి కొన్ని దినముల త జయదేవుడే పులివాతబడి మరణించెనని అసత్యవార్తను కల్పిం పద్మావతికి వినిపింపగా తక్షణమే ఆమె ప్రాణత్యాగము చే ఇందుల కెంతయు రాణి పరితపించినది. జయదేవుడు మరలివచ్చిన అతనికి వృత్తాంతము నెఱింగించిరి. జయదేవుడు "ప్రియే చా అను పందొమ్మిదవ అష్టపదిని గానముజేసి ఆమెను బ్రతికించు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

7. జయదేవుని తల్లిదండ్రులు ఋణబాధావిముక్తికై తమ గృహమును నిరంజనుడనువానికి ఇచ్చివేసిరి. ఒకనాడు ఆ గృహమునకు అగ్నిప్రమాదము సంభవింపగా జయదేవుడు పరుగున అచటకు పోయి నదే తడవుగా అగ్ని చల్లారెనట. నాటినుండి నిరంజనుడు జయదేవుని భక్తునిగా ఉండెనట.

ఇట్టి పురాణకథలు ఎన్నియోగలవు. అవి జయదేవుని పరమ భక్తాగ్రగణ్యునిగ చిత్రించినవి.

ఇట్టి కథలు భక్తిని స్థాపించుటకు చక్కగా ఉపయోగించును. సంసారసాగరములో సతమతమగు ప్రజావళికి ఇవి పాథేయములు. అంతియగాని ఇందు రహస్య మిసుమంతయును లేదు.

ఈతని ఋషిత్వమునకు దగినట్లు గీత గోవింద రచనను ప్రేరేపించుటకై భగవానుడు పద్మావతీ పరిణయమును నిర్ణయించెను. ఆమె సాహచర్యమున మానవప్రేమను ఆకళింపుచేసికొనుటచే గీత గోవిందమున రాధాకృష్ణుల ప్రేమతత్త్వమును అభివర్ణింపగలిగినాడు.

ప్రపంచమే ఒక మాయ. కాని భగవంతుడు తనను ప్రేమించినవారిని మాయాదూరుని జేయును. అందుచే అట్టి భక్తాగ్రేసరుడు సర్వమును తన దృష్టితో చూడగలడు. జయదేవుడు పరమ భక్తుడగుటచే రాధాకృష్ణుల ప్రణయ తత్త్వమును దర్శింపగలిగి మనకు జూపగలిగినాడు.

శ్రీ గీతగోవింద మాతృకలు

గీతగోవింద మహాకావ్యరచన కాధారభూతమైన మాతృక లేమేనిగలవా? లేక ఇక్కావ్యము జయదేవ మహాకవి నూతనసృష్టియా? అను విషయములను బరిశీలింపవలసి యున్నది.

గీతగోవింద కావ్యము రాధాకృష్ణుల ప్రణయతత్త్వమును, వారి విరహదుఃఖమును, అతివేలమగు సంభోగమును వర్ణించినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇమ్మహాకావ్యము శ్రీమద్భాగవత గ్రంథమువలె ద్వా సర్గలుగా విభజింపబడినది. అష్టాక్షరీ మంత్రతుల్యములగు ఇరు నాల్గు గేయములు రాగతాళ లయాన్వితముగ, అభినయానుకూల్య రచింపబడినవి. అనుసంధానముగను, సందర్భానుసారముగను తొ రెండు శ్లోకములు రచింపబడినవి.

ఇది ఇతిహాసముగాదు. వస్తుకావ్యమును కాదు, నా మును కాదు. కాని వస్తుకావ్య నాటకలక్షణ మిశ్రితమగు నూ కావ్య పద్ధతిని రచింపబడిన ప్రథమ కావ్యరాజము. ఇది జయదే అపూర్వసృష్టి.

గేయముల కనుసంధానముగా వ్రాయబడిన శ్లోకము కథాగమనము జరిగినది.

జయదేవ మహాకవి తన కాలమునాటికి కావ్యములందే జానపదులలో గూడ పరిణతిచెందిన రాధాకృష్ణుల ప్రణయవృత్తా మును ఇతివృత్తముగా గైకొనినాడు. జానపద ప్రసిద్ధమగు వృత్తా మును తీసికొనినను అద్దానిని చిత్రాతిచిత్రమగు కళాఖండ మలచికొనినాడు.

ఈ సందర్భమున ఎ.బి. కీత్ అభిప్రాయమును గమనింత 'గీతగోవిందకావ్య రచనా విధానము పూర్తిగ స్వతంత్రమైనది. ఒక నూతన కావ్యము. ఈ కావ్యమును చదువువారలకు యక్ష మును చదువుచున్నట్లుగా తోచును. జయదేవుడు తన కావ్యరచ ముందు వంగదేశమున ప్రసిద్ధముగానున్న రాధాకృష్ణ సంబంధి నృత్యనాటకములను ఆధారముగా జేసికొని గీతగోవిందము సంగీత నాట్యములకు ప్రవేశమును కల్పించినాడు. ఈ గేయము దేవాలయములలోను ఉత్సవాదుల యందును, పాడదగునని మా గానే యూహించినాడు.'

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

The form of the poem is extremely original and led to the belief that we have in the poem a little pastoral drama .... on the other hand he had before his mind when he writes the Yatras of Bengal, where in honour of Krisna in a primitve form of drama dances accompanied by music and song were performed and in inserting as the most Vital element in his poem such songs he doubtless foresaw the use that would be made of them both in the temples and at festivals.- A. B. keith -A History of sanskrit literature, P. 191.

ఈ కావ్యమున ప్రతిపాదింపబడిన రాధ ఎవరు? ఇది చాల ఉత్సుకతతో కూడిన విషయము. భారత భాగవత గ్రంథములలో పేర్కొనబడని ఈ రాధను జయదేవుడు కల్పించెనా? పరిశీలింతము.

విష్ణుపురాణము, బ్రహ్మపురాణము, మహాభారతము, హరివంశము, శ్రీకృష్ణావతారమును దివ్యముగా వర్ణించిన శ్రీమద్భాగవత పురాణమును - ఇందలి ఏ యొక్క గ్రంథముగాని మన కావ్య కథానాయిక యగు రాధను పేర్కొనలేదు.

భాగవతమున శ్రీ శుకమహర్షి భగవంతుని అవతారములను అన్నింటిని సుందరముగ వర్ణించినాడేగాని ఎచటను రాధనుగూర్చి పేర్కొనకపోవుట ఆశ్చర్యకరము. రాధ శ్రీకృష్ణుని ఆత్మగదా! శ్రీమద్భాగవతమున గల రాస పంచాధ్యాయమునందుగాని రాసలీలావర్ణనమందుగాని స్వల్పముగానైనను రాధను పేర్కొనలేదు.

శ్రీమద్భాగవతమున:—

అనయాఽఽరాధితో నూనం భగవాన్ హరిరీశ్వరః
యన్నో విహాయ గోవిందః ప్రీతో యామ నయద్రహః.

—10-30, శ్లో. 28

ఈ శ్లోకమున రాధానామ మున్నదని క్లిష్టమగు నన్వయమును చేయుచు చెప్పుట కవకాశమున్నదేమోగాని వ్యాకరణశాస్త్రవేత్తలందుల కంగీకరింపక పోవచ్చును. శ్రీకృష్ణుని అవతారపురుషునిగా

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

చిత్రించిన శ్రీమద్భాగవత పురాణము రాధను పేర్కొనలేదు నిస్సంశయము. కావున శ్రీమద్భాగవతము గీత గోవింద మహా మునకు మాతృక యగుననుటకు సాధ్యముకాదు.

దేవీ భాగవతము, బ్రహ్మ వైవర్త పురాణము, గర్గ సంహి అను గ్రంథములు సంపూర్ణముగా రాధను వర్ణించినవి. దేవీ భా తమున నవమస్కంథము నందలి ప్రథమోధ్యాయమున—

శ్రీ నారాయణ ఉవాచ :—

గణేశ జననీ దుర్గా రాధా లక్ష్మి సరస్వతీ
సావిత్రీ చ సృష్టి విధౌ ప్రకృతిః పంచధాస్మృతా

ఇందు రాధాదేవి పంచప్రాణాధిదేవిగా పేర్కొనబడి ఆమె పరమానందరూపగా, రాస మండల రాజ్ఞిగా వర్ణింపబడినది.

రాసక్రీడాధి దేవీ శ్రీకృష్ణస్య పరమాత్మనః
రాస మండల సంభూతా రాసమండల మండితా
రాసేస్వరీ సురసికా రాసావాస నివాసినీ
గోలోక వాసినీ దేవీ గోపీవేష విధాయకా

దేవి-భా-న-ప్ర-శ్లో. 46, 47;

"రాధా రోమకూపములనుండి అనంతకోటి గోప ము లుద్భవించిరనియు వారితో రాసలీల ప్రారంభమయ్యెన చెప్పబడినది. గోపికలతో కృష్ణుడు రాసలీలయందు తేలియ చుండగా రాధకు కోపము వచ్చినది. రాధాదేవి కోపము సుధామ అసహ్య కారణమయ్యెను. కటువుగా మాటలాడుటచే రా కోపమునచ్చి సుధాముని అసురుడవై జన్మింపుమని శాపమిచ్చె ప్రతిశాపముగా సుధాముడు కృష్ణవియోగ దుఃఖమును అనుభ మని రాధకు శాపమిచ్చినాడు. ఈ శాపమే భారతదేశమునకు దానముగా పరిణమించి భారతవర్షము రాధామధుర లీలారస వితమయ్యెను' అని విద్యాన్ బులుసు సూర్యప్రకాశ శాస్త్రి అభిప్రాయము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

దేవీ భాగవతమునందలి కథను ఈ అభిప్రాయము అనుగుణముగా ఉన్నది.

శ్లో. అర్ధాంగ ద్విభుజః కృష్ణో యోఽర్ధాంగేన చతుర్భుజః
కృష్ణవామాంగసంభూతా బభూవ రాధికాపురా

దేవీ. భా. 14 అ. 15 శ్లో

ఇట్లు దేవీ భాగవతమున రాధాజన్మవృత్తాంతము కలదు గాని ఆ గ్రంథము రాధాకృష్ణలీలలను వర్ణింపలేదు. కాన దేవీ భాగవతము గీతగోవింద కావ్యమునకు మాతృక అనుటకు వీలుపడదు.

రాధాకృష్ణతత్త్వమును విశేషముగా ప్రతిపాదించిన గ్రంథము బ్రహ్మవైవర్తపురాణము. కృష్ణుడే ఇందు విష్ణువును, బ్రహ్మను, రుద్రుని, లక్ష్మిని, దుర్గను, సమస్తదేవతలను, జీవరాసులను సృష్టించినట్లు చెప్పబడినది. ఇతని నివాసము గోలోకము. అక్కడ గోవులు, గోపకులు, గోపికాగణములు దేవతలకంటె అధికులు. ఈ గోలోకధామమునకు అధిష్ఠాతృదేవత కృష్ణవిలాసిని యగు రాధాదేవి. రాసమండలమునుండి రాధ సృష్టింపబడినట్లు ఈ పురాణమునందు చెప్పబడినది.

శ్లో. రాసే సంభూయ గోలోకే సా దధావ హరేః పురః
తేన రాధా సమాఖ్యాతా పురావిద్భిర్ద్విజోత్తమ.

బ్రహ్మఖండము - బ్ర. వై. పు. అ. 5.

ఇందలి గోలోకధామము బృందావనమునకు ప్రతిగాఉన్నది. జయదేవ మహాకవి ఈ బ్రహ్మవైవర్తపురాణముచే ప్రభావితుడయినట్లు కన్పట్టుచున్నది. వంగదేశపు కవులు పెక్కండ్రు ఈ బ్రహ్మవైవర్తపురాణమును ఆధారముగా చేసికొని రచనలు చేసిరి.

జయదేవుడు ఇందలి మూలకథను పూర్తిగా అనుసరింపడు. ఈ పురాణమున రాధ కృష్ణుని వివాహపత్నిగా పేర్కొనబడినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

రాధ శ్రీదాముడిచ్చిన శాపానుసారముగ శ్రీకృష్ణునకం వయసున కొంత పెద్ద అయినట్లు చెప్పబడియున్నది. శ్రీకృష్ణుని వమునాటికి ఆమె యువతిగా ఉండెను.

ఏకదా కృష్ణసహితో నందో బృందావనం యయౌ
తత్రోపవనభాండారే చారయామాస గోకులమ్
స ధరస్సుస్వాదు తోయంచ పాయయామాస తం పపౌ
ఉవాస వటమూలే చ బాలం కృత్వా స్ల్వవక్షసి
ఏతస్మిన్నంతరే కృష్ణో మాయాబాలక విగ్రహః
చకార మాయయా కస్మాన్మేఘాచ్ఛన్నం నభోమునే
మేఘావృతం నభో దృష్ట్వా శ్యామలం కాననాంతరమ్
ఝంఝూవాతం మేఘశబ్దం వ్రజశబ్దం చ దారుణమ్
వృష్టిధారామతి స్థూలాం కంపమానాశ్చ పాదపాన్
దృష్ట్వైవం పతితస్కంధాన్ నందో భయమవాపహ

....

కథం యాస్యామి గోవత్సం విహాయ స్వాశ్రమం ప్రతి
గృహం యది న యాస్యామి భవితా బాలకస్య కిమ్
ఏవం నందే ప్రవదతి రురోద శ్రీహరిస్తదా
మాయాభియా భయేభ్యశ్చ పితుః కంఠం దధార సః
ఏతస్మిన్నంతరే రాధా జగామ కృష్ణసన్నిధిమ్

బ్ర. వై. పు. శ్రీకృష్ణజన్మఖండము - శ్లో.

ఒకప్పుడు నందుడు కృష్ణునితో బృందావనమునకు వెళ్లె అచట భాండీరవనమున గోగణములు సంచరించుచుండెను. అందలి స వరమునందలి స్వాదుజలములను ఆ గోవులచే త్రావించి వా త్రావిరి. అనంతరము నందుడు బాలకుని వక్షస్థలమునందుంచు ఒక మఱ్ఱినీడను కూర్చుండెను. అంత శిశుశరీరధారి అయిన ఆ కృష్ణ తన మాయచే ఆకాశమును మేఘావృతమగునట్లు చేసెను. ఆ కాన ప్రదేశమంతయు శ్యామలమయమగుటచేతను, ఉఱుములు, పిడు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

మొదలగువానిచేతను, వర్షధారలచేతను వృక్షములన్నియు తూగాడుచు విరిగిపడుననను శంకచే నందుడు భయపడినాడు.

"గోవత్సములను తీసికొని పోకుండ గృహమునకు ఎట్లు పోగలను ? గృహమునకు పోకున్న ఈ బాలకుడు ఏమి అగును ?" అని నందుడు పలుకగా ఆ మాటలను విని కృష్ణుడు ఏడ్చుచు భయపడినవానివలె తండ్రి కంఠమును కౌగిలించుకొనెను. ఆ సమయమున రాధ కృష్ణుని సమీపమునకు వచ్చి నిలిచినది.

రాధయొక్క లోకోత్తర సౌందర్యమును చూచి నందుడు విస్మితుడై "రాధా ! నీవు లక్ష్మికంటె కూడ హరికి ప్రియురాలవు. ఇతడు పరమ నిర్గుణస్వరూపుడైన మహావిష్ణువు. అయినను నేను మానవస్వభావుడనగుటవలన విష్ణుమాయచే మోహితుడనైతిని. రాధా! నీ ప్రాణనాథుని కొనిపొమ్ము. సుఖముగా ఉండు ప్రదేశమునకు తీసికొనిపోమ్ము మనోరథమును ఈడేర్చుకొని నీ ప్రాణనాథుని నాకు ఇమ్ము." అని రాధతో పలికి నందుడు కృష్ణుని ఆమెకు అప్పగించెను.

రాధ కేళీవిహారముచేయుచు కృష్ణుని తనతో తీసికొని పోయెను. కొంతదూరముపోయినపిదప రాధ రాసమండలమును స్మరించెను. ఆ స్మరణతోడనే మనోవిహారభూమి ఒకటి సృష్టికావింపబడినది. కృష్ణుడు ఆ సమయమున శైశవరూపధారియై యుండెను. కృష్ణుడు "రాధా ! గోలోకమునందు నీకు వాగ్దానముచేసిన ప్రకారము నీ కోరిక నెరవేర్చెదను"అని ఆమెతో క్రీడించుచుండగా బ్రహ్మ ఆ ప్రదేశమునకు వచ్చి తాను స్వయముగ కన్యాప్రదాతయై శాస్త్రోక్తముగ రాధాకృష్ణుల వివాహము జరిపించి అంతర్హితుడయ్యెను.

ఇది సంక్షిప్తముగ బ్రహ్మవైవర్త పురాణకథ.

ఈ కథలు విష్ణుపురాణమునందుగాని, భాగవతమునందుకాని కనుపట్టవు. రాధ ఈ నూతన వైష్ణవధర్మ స్వరూపమునకు కేంద్రము. జయదేవమహాకవి ఈ వైష్ణవధర్మావలంబన మొనర్చియే గీతగోవింద కావ్యమును రచించియుండెనని ఊహింపవచ్చు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గీతగోవింద కావ్యమునందలి నాందీ శ్లోకమును చూద్దు

శ్లో. మేఘైర్మేదురమంబరం వనభువశ్శ్యామాస్తమాలద్రుమైః
నక్తం భీరురయం త్వమేవ తదియం రాధే! గృహం ప్రాపయ
ఇత్థం నందనిదేశతశ్చలితయోః ప్రత్యధ్వకుంజద్రుమం
రాధామాధవయోర్జయన్తి యమునాకూలే రహః కేళయః

"రాధా! ఆకాశము మేఘావృతమై ఉన్నది. తమాల్ వృ
ములచే వనము అంతయు అంధకారబంధురముగా ఉన్నది. కా
నీవు ఈతనిని గృహమునకు తీసుకొనిపొమ్ము" అని నందుడు
పింపగా కుంజద్రుమాభిముఖముగా పోవుచు యమునాకూలమున
రించు రాధా మాధవుల రహస్య కేళి అందఱకును జయ మొసగునుగా
అను ఈ ప్రథమ శ్లోకము బ్రహ్మవైవర్త పురాణమును అనుస
వ్రాయబడినటుల గమనింపగలము. బ్రహ్మవైవర్త పురాణమున
పై శ్లోకములోని భావముతోపాటు పదములుగూడ నాందీ శ్లోక
కన్పట్టుచుండుటచే జయదేవమహాకవి ఏతద్గ్రంథ ప్రభావితుడ
తప్పడు. అంతమాత్రముచేత గీతగోవింద మహాకావ్యమునకు బ్ర
వైవర్తపురాణము మాతృక కాదు. గీతగోవిందకావ్యమున రా
కృష్ణుల వివాహము వర్ణింపబడలేదుకదా!

మన షడ్దర్శనములలో వేదాంత సాంఖ్యశాస్త్రము
మిక్కిలి ప్రసిద్ధములు. వేదాంతశాస్త్రమునకు ఉపనిషత్తులు ఆధ
ములు. ఉనిషత్తులలో ఈశ్వరుని గుఱించియే చెప్పబడినది.

ఈ ప్రపంచమును, ప్రపంచమునందలి జీవులును ఈశ్వ
అంశమాత్రములు. ఈశ్వరుడు ఒక్కడే. కాని సృష్టిచేయ కోరి
అనేకత్వమును పొందియున్నాడు. ఈశ్వరుని మాయవలన జీవ
కలుగుచున్నది. ఆ మాయనుండి ముక్తిని పొందినయెడల ఈ
రత్వముసిద్ధించుచున్నది. ఇది అద్వైతసిద్ధాంతము. ఈ సిద్ధాంత మా
రముగ వైష్ణవ ధర్మము ప్రతిపాదింపబడినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ బంకించంద్ర చటోపాధ్యాయగారు తమ శ్రీకృష్ణ చరిత్రలో సాంఖ్యసిద్ధాంతమును అనుసరించి తమ అభిప్రాయమును ఇట్లు వెలువరించిరి.

"పరమాత్మ అనగా పురుషుడు. పురుషుడు సంపూర్ణముగ సంగ శూన్యుడు. అతడేమియును చేయడు. జగత్తులో అతనికెట్టి సంబంధమును లేదు. జడజగత్తునకును, జడజగన్మయమైన శక్తికిని ప్రకృతి అని పేరు పెట్టియున్నారు. ఈ ప్రకృతియే సర్వసృష్టికారిణి. ఈ ప్రకృతి పురుషతత్త్వములనుండియే ప్రకృతి ప్రధానమైన తాంత్రిక శాస్త్రము పుట్టినది. ఈ తాంత్రిక ధర్మములందు ప్రకృతి పురుషుల ఏకత్వమును, వాని సన్నిహిత సంబంధమును అంగీకరింపబడినను, ఇవి ప్రకృతిని ప్రధానముగ గైకొనియుండుటచే ఈ ధర్మము లోకరంజకములై ఉన్నవి. ఈ ధర్మమును ప్రచారముచేయుటకు బ్రహ్మవైవర్త పురాణము పూనుకొనినది."

కావుననే

"మమ అర్ధాంశ స్వరూపా త్వం మూల ప్రకృతిరీశ్వరీ

బ్ర. వై. పు 6. 15 శ్లో. 9

అని శ్రీకృష్ణుడు రాధను మూల ప్రకృతి అని స్వయముగ సంబోధించినాడు.

పరమాత్మకును ప్రకృతికిని అనగా కృష్ణునకును రాధకును ఎట్టి సంబంధముగలదో బ్రహ్మవైవర్తపురాణము ఇట్లు చెప్పినది.

యథా త్వం చ తథాహం చ భేదోహి నావయోర్ధ్రువం
....
సృష్టే రాధారభూతా త్వం బీజరూపోహమచ్యుతః
త్వం చ శక్తి స్వరూపాసి సర్వస్త్రీరూపధారిణే

– బ్ర. వై. పు. శ్రీకృష్ణ జన్మఖండము 6-15.

ఓ రాధా! నీకును నాకును భేదమేమియునులేదు. నేను నీ సహాయములేకుండ సృష్టి ఒనర్పజాలను. నీవు స్త్రీవి, నేను పురుషుడను. నేను యోగమార్గమున సర్వబీజ స్వరూపుడనైనపుడు నీవు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శక్తిస్వరూపవగుదువు." అను బ్రహ్మవైవర్తపురాణ విషయమ
గీతగోవిందకారుడు విశేషముగ ప్రభావితుడయినట్లు తెలియుచున్న
రాధాకృష్ణుల సంభోగమే అద్వైతము. అదియే ప్రకృతి పురుష
సమ్మేళనము. జయదేవకవి ఏతదంతరార్థమును భావించియే శా
రచన చేసినాడు.

భాగవతమున చెప్పబడని రాధ జయదేవుని నూతన సృ
మాత్రముకాదు. అయిదవశతాబ్దికిపూర్వము హాలుని గాథాసప్తశతి

"ముహం మారు ఏణ తం కహ్నగోరు రాహి ఆఏ అవణేంతో"

(అధ్యా 1-శ్లో.

అను శ్లోకమున 'రాహి అఏ' అనునది రాధాశబ్ద పరముగ ఉపయో
గింపబడినది. ('రాధికాయై' అని సంస్కృతము)

ఎనిమిదవ శతాబ్దమున భట్టనారాయణుడు తన వే
సంహారనాటకమున నాందీ శ్లోకములో రాధాకృష్ణుల వర్ణనము
చేసెను.

శ్లో. "కాలింద్యాః పులినేషు కేలి కుపితాముత్సృజ్య రాసే రసం
గచ్ఛంతీ మనుగచ్ఛతోఽశ్రు కలుషాం కంసద్విషో రాధికాం
తత్పాద ప్రతిమానివేశిత పదస్యోద్భూత రోమోద్గతే
రక్షుణ్ణోఽనునయః ప్రసన్నదయితా దృష్టస్యపుష్ణాతువః

వేణీసంహార-శ్లో.

పదునొకండవ శతాబ్దియందలి క్షేమేంద్రుడు దశావతా
చరిత్రమను తన కావ్యమునందు

శ్లో. యచ్ఛన్గోకుల గూఢకుంజ గహన్యాలోకయన్కేశవః
సోత్కంఠం వలితాననే వనభువా సఖ్యేవరుద్ధాచ్ఛలః
రాధాయా న న నేతి నీవిహరణే వైక్లబ్యలజ్యాక్షరాః
సస్మార స్మర సాధ్వసాద్భుతతనో రోమోక్తి రిక్తాగిరః

171

అని రాధాకృష్ణుల విలాసములను వర్ణించెను.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇట్లే త్రివిక్రమభట్టు నలచంపువునందును, సోమదేవసూరి యశస్తిలకమందును రాధను పేర్కొనిరి. వీరు పండ్రెండవ శతాబ్దమునకు పూర్వులు -

పద్మపురాణమునందును రుద్రుడు పార్వతితో మహారాస వర్ణనమును చెప్పినట్లు కలదు.

గర్గాచార్య సంహితలో బృందావన ఖండమందు రాధాకృష్ణుల ప్రేమలీలలు స్పష్టముగా వర్ణింపబడినవి. ఇందు రాసక్రీడ కూడ వర్ణింపబడినది.

రాధతో కృష్ణుడు ఇట్లుపలికెను.

శ్రీకృష్ణ ఉవాచ -

శ్లో. రంభో౽ చంద్రవదనే వ్రజసుందరీశో రాధే
ప్రియే నవసుయౌవన మానశీలే
ఉన్మీల్య నేత్రమపి పశ్యసమాగతం మాం
తూర్ణం త్వయా మధురయా చ గిరోపహూతం.

—గర్గ సంహిత. పు - 45.

ఈ శ్లోకమును ఆధారముగా జయదేవుడు 'ప్రియే చారుశీలే' అను పందొమ్మిదవ అష్టపదిని రచించియుండెనని ఊహింపగలము.

శ్రీమద్భాగవతమున రాసపంచాధ్యాయమున శరదృతు వర్ణనము కలదు కాని వసంతవర్ణనము లేదు. భాగవతమందలి రాసపంచాధ్యాయ విషయమును భావించియే చతుర్థ గేయమున

కరతళ తాళతరళవలయావళికలిత కలస్వనవంశే
రాసరసేసహ నృత్యపరా హరిణాయువతిః ప్రశశంసే

-గీ. గో. 4-6

అనియు, పంచమ గేయమున

రాసే హరిమిహ విహిత విలాసం
స్మరతి మనోమమ కృతపరిహాసం -గీ. గో. 5-1

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అనియును రచించుటచే శ్రీమద్భాగవతము గీతగోవింద రచనము ప్రేరకమనుట యుక్తము.

క్షేమేంద్రుడు దశావతార చరిత్రమున

"లలితవిలాస కళాసుఖఖేలన లాలన యౌవన
మానిత నవమదనే" -17

అని వ్రాసిన గేయము వంటి శ్లోకము జయదేవుని అమితముగ ఆకర్షించినది. ఆ ప్రేరణముతో గీతగోవిందమున 24 గేయములను రచించి ఇతడు ప్రపంచ ప్రఖ్యాతిని పొందెను. క్షేమేంద్రుని శబ్ద చమత్కారమును ఇతనిని అధికముగా ముగ్ధుని కావించినది.

"సస్మార స్మరసాధ్వసాద్భుత తనోరోవోక్తి రిక్తాంగిరః"
దశావతార చరిత్ర. శ్లో.

అను క్షేమేంద్రుని వాక్యమును ఎట్లు అనుకరించెనో తిలకింపుడు.

శ్లో. సా స సాధ్వస సానందం గోవిందే లోలలోచనా
శింజాన మంజు మంజీరం ప్రవివేశ నివేశనం — గీ. గో. 11

వీనిని పరిశీలింపగా జయదేవుని గీతగోవింద రచనమునకు క్షేమేంద్రుని దశావతార చరిత్రమే అధిక ప్రేరకమని నొక్కివక్కాణింప వచ్చును.

ఈ విధమగు ఆధారములనుబట్టి గీతగోవింద మహాకావ్య రచనమునకు శ్రీమద్భాగవతరాస పంచాధ్యాయము, బ్రహ్మవైవర్త పురాణము, గర్గసంహిత, దశావతార చరిత్రము మొ॥ గ్రంథములు ప్రేరకములు, స్ఫూర్తిదాయకములేకాని మాతృకలు కానసుట నిస్సంశయము. గీతగోవింద మహాకావ్యము జయదేవుని నూతనసృష్టి అని నిర్ణయించుట సమంజసము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ గీతగోవింద మహాకావ్య కథా ప్రణాళిక

శ్లో॥ శ్రీ వాసుదేవ రతికేళి కథాసమేత
మేతం కరోతి జయదేవకవిః ప్రబంధమ్. 1 — 2.

శ్రీ జయదేవమహాకవి శ్రీ వాసుదేవ రతికేళితో కూడిన కథను గీతగోవింద ప్రబంధముగ రచించినాడు. ఇది కావ్యప్రపంచమున మహాకావ్యముగ ప్రసిద్ధికెక్కి మహోన్నత స్థానమును ఆక్రమించినది.

వాల్మీకిరామాయణమువలె గాని, వ్యాస భారతమువలె గాని ఇది మహా కావ్యమగునా ? కథా విషయములోగాని, సంవిధానములోగాని ఆ గ్రంథములతో సాటియగునా ? అను సందేహము కలుగవచ్చును. అంతేకాక రఘువంశము, శిశుపాల వధ, నైషధము మొదలగు కావ్యములతోనైనను సరిపోల్చినచో గీతగోవిందము ఒక లఘు కావ్యము మాత్రమే అగును. ఆలంకారిక శాస్త్ర దృక్పథముననుఇది ఒక లఘు కావ్యమే అగును. పరిమాణమునకాక ఒక ప్రత్యేక పరిగణనమున మాత్రము గీతగోవిందము మహా కావ్యముగ పరిగణింపబడుచున్నది.

నగరార్ణవశైల ర్తు చంద్రార్కోదయ వర్ణనైః
ఉద్యాన సలిలక్రీడా మధుపానరతోత్సవైః
విప్రలంభైర్వివాహైశ్చ కుమారోదయవర్ణనైః
మంత్రదూత ప్రయాణాజి నాయకాభ్యుదయైరపి.

దండి — కావ్యాదర్శము - 1-16, 17.

అను ఆలంకారిక నియమానుసారము మహాకావ్యము అష్టాదశ వర్ణనాయుతమై యుండవలెననిగదా ! అనగా మహా కావ్యమునందు నగర వర్ణనము, సముద్ర, పర్వత, ఋతు, సూర్యోదయ, చంద్రోదయ, యుద్ధ, ప్రయాణ, నాయక విజయాదులు వర్ణింపబడవలెను. ఇట్టి శాస్త్ర విచారము చేసినపుడు ఇన్ని లక్షణములుగల కావ్యములను పరిగణించినచో రామాయణ మహాభారతములు మాత్రమే లెక్కకు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వచ్చును. ఇందులోని కొన్ని లక్షణములు తక్కువైనను నైషధ కావ్యములును మహా కావ్యములుగనే పరిగణింప బడుచున్నవి.

గీతగోవింద కావ్యమున ఈ అష్టాదశ వర్ణనములలో కొన్ని మాత్రమే కలవు.

వసన్తే వాసన్తీ కుసుమ సుకుమారైః 1.

అని వసంత వర్ణనము కలదు.

అత్రాంతరే చ కులటాకుల వర్త్మపాత
సంజాతపాతక ఇవ స్ఫుట లాంఛనశ్రీః
బృందావనాంతర మదీపయదంశుజాలైః
దిక్ సుందరీవదన చందన బిందురిందుః 7.

ఇది చంద్రోదయ వర్ణనము. జార స్త్రీల మార్గమునకు అడ్డువచ్చుట కలిగిన పాపకళంకమో అనునట్లుగా తూర్పు దిక్కున ఉదయి నాడట చంద్రుడు. ఇట్టి వర్ణనములు అనేకములు కలవు. నాయి నాయకుల విరహము, సంభోగమును వర్ణింపబడినది. ఋతువర్ణ విపులముగా చేయబడినది. విప్రలంభము, శృంగార క్రీడలు వేలముగా వర్ణింపబడినవి. కేవలము ఈ స్వల్పమగు వర్ణన మాత్రముననే గీతగోవిందము మహాకావ్యమగునా ? అను సంశయ కలుగవచ్చును.

తొలుత పేర్కొనిన మహాకావ్యములలో నవరసములు పోషి బడినవి. కాని ఈ కావ్యమున మధురభక్తియుతమగు శృంగా మాత్రమే పోషింపబడినది. కావున ఇది శృంగార కావ్యమగుట సందేహములేదు. జయదేవుడును దీనిని శృంగార కావ్యమ పేర్కొనినాడు. ఆలంకారిక నియమానుసారము దీనిని ఖండక మనుటయే సమంజసము. అయినను గీతగోవిందము మహాకావ్యమ సాహిత్య ప్రపంచమున కీర్తింపబడుచున్నది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కావ్యమునందు ప్రతిపాదింపబడిన వస్తువు నిస్తులమగుటయే అందులకు కారణము. కావ్య నాయిక అగు రాధ నాయకుడగు శ్రీకృష్ణునికొఱకు విరహవేదనాదోదూయమాన మానసయై పరి పరి విధముల తపించి, చెలి నెఱపిన దూతకృత్యమువలన అతనిని పొందును. ఇది బాహిరముగ మనకు కనుపట్టు కథ. ఇందలి రాధ ఒక మహా భక్తుడగు జీవుడు. అతడు ఈర్ష్యా ద్వేషములతో అహంకార పూరితుడై భగవంతునకు దూరుడుకాగా గురూపదేశమువలన ఆత్మ జ్ఞానముపొంది పరమాత్మని శరణాగతికోరగా అతని అనుగ్రహముతో జీవుడు పరమేశ్వరునియందు ఐక్యమగుట ఇందలి నిగూఢార్థము. ఇట్టి ఆధ్యాత్మ విషయమును నిరర్గళ కవితాధారతో, ఆపాతమధురముగ, సహృదయ హృదయరంజకముగ చెప్పిన జయదేవుని ప్రతిభ అసామాన్యము. ప్రప్రథమముగా సంగీత నాట్యములతో భగవదా రాధనచేసిన కావ్యమిది. ఈ కావ్యమునందలి సాహిత్య సంగీత నాట్య సమ్మేళనము రసజ్ఞుల హృదయములను ఆనందడోలికలలో ఉఱ్ఱూత లూగించును. కావుననే గీతగోవిందము మహాకావ్యముగ ప్రస్తుతింప బడుచున్నది.

కావ్య కథను స్థూలముగా సమీక్షింతము. 1. సామోద దామోదరము. 2. అక్లేశ కేశవము. 3. ముగ్ధమధుసూదనము. 4. స్నిగ్ధమధుసూదనము. 5. సాకాంక్ష పుండరీకాక్షము. 6. ధన్య (ధృష్ట) వైకుంఠము. 7. నాగర నారాయణము. 8. విలక్షలక్ష్మీపతి. 9. ముగ్ధ ముకుందము. 10. చతుర చతుర్భుజము. 11. సానంద దామోదరము. 12. సుప్రీత పీతాంబరము అను పండ్రెండు సర్గలుగా ఈ కావ్యము విభజింపబడినది. ఈ సర్గ విభజనము శ్రీమద్భాగవత మహాపురాణమునందలి ద్వాదశస్కంద విభజనమునకు అనుగుణముగా చేయబడినది.

"మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతాని చ శాస్త్రాణి ప్రథంతే"

అను శాస్త్ర వచనమునకు తగినట్లుగా కావ్య ప్రారంభమున

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

మేఘైర్మేదురమంబరం వనభువశ్శ్యామా స్తమాలద్రుమైః
నక్తంభీరురయం త్వమేవ తదిమంరాధే గృహం ప్రాపయ
ఇత్థం నందనిదేశితశ్చలితయోః ప్రత్యధ్వకుంజద్రుమం
రాధామాధవయోర్జయన్తి యమునాకూలేరహః కేళయః. 1

అను మంగళ శ్లోకము నాందిగా చెప్పబడినది. ఇందు శ్రీకృష్ణునిచర్య ఇట్టివి అని కావ్యార్థ సూచనము చేయబడినది.

ఇత్థం కేళితతీర్విహృత్య యమునాకూలే సమం రాధయా
తద్రోమావళి మౌక్తికావళియుగే వేణీభ్రమం బిభ్రతి
తత్రాహ్లాది కుచప్రయాగ ఫలయోర్లిప్సావతోర్హస్తయోః
వ్యాపారాః పురుషోత్తమస్యదదతు స్ఫీతాం ముదాం సంపదమ్. 12

అని కావ్యాంతమున ఆశీస్సు చెప్పబడినది.

అనంతరము జయదేవుడు తనకు గ్రంథ రచనయందు అధికారమును తెలుపుకొనెను.

వాచః పల్లవయత్యుమాపతిధరః సందర్భశుద్ధిం గిరాం
జానీతే జయదేవ ఏవ శరణః శ్లాఘ్యోదురూహద్రుతేః
శృంగారోత్తర సత్ప్రమేయరచనైరాచార్య గోవర్ధన
స్పర్ధీకోఽపి న విశ్రుతః శ్రుతిధరో ధోయీ కవిక్ష్మాపతిః. 1

లక్ష్మణసేన మహారాజు కొలువునందుగల ఇతని సమకాలికులైన ఉమాపతిధరునికంటె, శరణ కవికంటె శృంగారరస ప్రధానమగు ఆర్యాశతిని రచించిన గోవర్ధనాచార్యునికంటె, శ్రుతిధరునికంటె, ధోయి కవికంటె మిన్నగ కవిత చెప్పగల దిట్ట జయదేవ కవి. జయదేవుడొక్కడే సందర్భశుద్ధిగ కవిత్వమును చెప్ప సమర్థుడు అని కవీశ్వరు తెలుపుకొనెను. తాను "వాగ్దేవతా చరిత చిత్త సద్మ"డట. అంతే కాక పద్మావతీ చరణ చక్రవర్తి అని తన నాట్యకళా కౌశలము వెలువరించెను. 'యద్గాంధర్వ కలాసుకౌశలం' అను శ్లోకమున

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గాంధర్వ విద్యా వైదుష్యమును ఎఱుకపరచినాడు. తాను మధుర కోమల కాంతపదావళిని వ్రాయబోవుచున్నటుల చెప్పుకొనినాడు.

ఇట్లు ఈ ప్రబంధ రచనమునకు తనకుగల అధికారమును తెలుపుకొనెను. ఈ గ్రంథమును పఠించుటకు అందఱును అర్హులుకారు.

యది హరిస్మరణే సరసం మనో
యది విలాసకలాసు కుతూహలం
మధురకోమల కాంతపదావళీం
శృణు తదా జయదేవసరస్వతీం. 1 - 3.

హరిస్మరణమునందును, విలాసకళలయందును కుతూహలము కలవారికి మాత్రమే తన కావ్యశ్రవణమునందు అధికారము కలదని స్పష్టముచేసినాడు. ఈ కావ్యమునందు హరిస్మరణమే ముఖ్యము. శృంగారక్రీడలు గౌణములు.

కుంభరాణా రసికప్రియ వ్యాఖ్యలో

"విలాసకలాశిక్షా అవాంతర ప్రయోజనమ్. హరిస్మరణమ్ పరమం ప్రయోజనమ్. వైష్ణవాః అధికారిణః" (పుట - 9)

అని ఈ కావ్యమునకు వైష్ణవులే అధికారులని స్పష్టీకరించినాడు.

ఇక ఈ కావ్యమునందలి కవితా మాధుర్యము ఎట్టిదో ఆత్మ ప్రత్యయముతో తెలుపుకొనుచున్నాడు.

సాధ్వీ ! మాధ్వీక ! చింతా న భవతి భవతః శ్శర్కరే ! కర్కశాఽసి
ద్రాక్షే ! ద్రక్ష్యంతి కే త్వా మమృత ! మృతమసి క్షీర ! నీరం రసస్తే !
మాకంద ! క్రంద కాంతాధర ! న తులాంగచ్ఛ యచ్ఛంతి భావం
యావ చ్ఛృంగారసారం శుభమివ జయదేవస్య వైదగ్ధ్యవాచః ॥
12 - 12.

జయదేవుని కవితా మాధుర్యముముందు ఇప్పుపూ దేనియ తలవంచినది. శర్కర కర్కశమైనది. అమృతము మృతమైనది. క్షీరము నీరమైపోయినది. మాకందము ఆక్రందించుచున్నది. కాంతయొక్క

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అధరోష్ఠమును జయదేవుని కవితామాధుర్యమునకు సాటిరాకున్న జయదేవకవి కవితావైభవము అట్టిదేగదా !

ఇట్లు కథా రచనకు తగిన 'పునాది' వేసికొని కవీశ్వ తనకుగల రచనాధికారమును తెలిపి నాయకవర్ణమునకు కడంగిన మధురశృంగార మహాకావ్యమునకు నాయకుడగుటకు అన్నివిధ తగినవాడు రసికశిఖామణియగు కృష్ణుడేకాని అన్యుడు సర్వాధికుడయినవాడు శ్రీకృష్ణపరమాత్ముడు. ఆ పురుషోత్త లీలలు అనంతములు. దుష్టశిక్షణమునకు శిష్ట రక్షణమునకు అ లగు అవతారములను దాల్చినాడు.

ప్రళయపయోధిజలే ధృతవానసి వేదం
విహిత వహిత్ర మఖేదమ్
కేశవ ! ధృతమీనశరీర ! జయ జగదీశ ! హరే ! 1 – 1

కృష్ణా ! మత్స్యరూపధారివై జలప్రళయమునందు మునిగిపోకుండ వేదములను ఉద్ధరించితివి. కూర్మావతారుడవై పాతాళమునకు దిగ కుండునట్లు ఈ భూమిని మోసితివి. వరాహావతారమునెత్తి ఈ భూ కోఱలపై నిల్పితివి. నరసింహావతారుడవై హిరణ్యకశిపుని సంహ ప్రహ్లాదుని రక్షించితివి. వామనరూపధారివై బలిని అణచి ఆ సందర్భముననే గంగానదిని భూలోకమున వ్యాపింపచేసి మా లను పవిత్రవంతులచేసితివి. పరశురామావతారమునెత్తి క్షత్రి ఉక్కడచితివి. రామావతారమున రావణాసురుని సంహారముచేసి బలరాముడవై హలాయుధమును చేపట్టి దుష్టశిక్షణ చేసినావు. క రూపధారివై మ్లేచ్ఛులను మూర్ఛనొందించినావు. దశవిధరూప యగు కృష్ణా !

శ్రీ జయదేవ కవేరిదముదితముదారం
శృణు శుభదం సుఖదంభ వసారమ్
కేశవ ! ధృతదశవిధరూప ! జయజగదీశ ! హరే ! 1 – 1

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సంసారబంధములను ఛేదించి నిత్యసుఖమును ప్రసాదించు ఈ జయదేవుని శుభవాక్యములను వినుము! అని భగవన్నుతినిచేయుచు తన కావ్యరచనోద్దేశమును తెలిపినాడు. ఈ అష్టపదియందు వర్ణితుడైన శ్రీకృష్ణుడే ఈ కావ్యనాయకుడు. కావుననే ఆ పరమాత్ముని దివ్యావతారములను గేయరూపమున రాగ తాళ లయాన్వితముగా స్తుతించినాడు. అట్లు వర్ణించినను తనివిసనక ఆ భావములనే సంక్షిప్తముగ చక్కని క్రియాపదముల పొందికతో శ్లోకరూపమున వెలార్చినాడు.

శ్లో॥ వేదానుద్ధరతే జగన్నివహతే భూగోల ముద్బిభ్రతే
దైత్యాన్దారయతే బలింఛలయతే క్షత్రక్షయం కుర్వతే
పౌలస్త్యం జయతే హలంకలయతే కారుణ్యమాతన్వతే
మ్లేచ్ఛాన్మూర్ఛయతే దశాకృతికృతే కృష్ణాయ తుభ్యం నమః.

1 - 5.

ఇట్లు వర్ణించుట కావ్యనాయకుడగు శ్రీకృష్ణుడు సర్వాధికుడని చెప్పుటకొఱకే. 'కృష్ణస్తు భగవాన్ స్వయమ్' అను భాగవత వచన మాధారముగ శ్రీకృష్ణుడే దశావతారములను ధరించినట్లు వర్ణించినాడు.

శ్రితకమలా కుచమండల! ధృతకుండల ఏ
కలితలలితవనమాల! జయజయ దేవ హరే! 1

దినమణి మండలమండన! భవఖండన! ఏ
మునిజన మానసహంస! జయ జయ దేవ! హరే! 2

కాళియ విషధరగంజన! జనరంజన! ఏ
యదుకులనలిన దినేశ! జయ జయ దేవ! హరే! 3

మధుముర నరక వినాశన! గరుడాసన! ఏ
సురకులకేళినిదాన! జయ జయ దేవ హరే- 4

అమల కమల దళలోచన! భవమోచన ఏ
త్రిభువన భవన నిదాన! జయ జయ 5

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

జనకసుతాకృత భూషణ! జితదూషణ! ఏ
సమర శమిత దశకంఠ! జయ జయ

అభినవ జలధరసుందర! ధృతమందర! ఏ
శ్రీముఖ చంద్రచకోర! జయ జయ

తవచరణే ప్రణతావయమితిభావయ ఏ
కురు కుశలం ప్రణతేషు జయ జయ

శ్రీ జయదేవ కవేరిదం కురుతే! ముదం ఏ
మంగళముజ్జ్వల గీతి! జయ జయ దేవ హరే!

ఇది నాయకవర్ణనము, శ్రుతికి ఇంపగు సులభ సమాసము అంత్యాను ప్రాసములతో మధురముగను కోమలముగను చేయ గేయరచనమిది. ఈ గేయమునందు

"కాళియ విషధరగంజన, మధుమురనరకవినాశన, సమర దశకంఠ, ధృతమంధర" మొదలగు సమాసములు నాయకుని వీర కృత్యములను వివరించుచున్నవి.

"శ్రితకమలా కుచమండల; జనరంజన, అమల కమల లోచన, అభినవ జలధర సుందర" మొదలగు సమాసములు నాయ సౌందర్యమును వ్యక్తీకరించుచున్నవి.

"భవఖండన, భవమోచన, త్రిభువన భవననిదాన" మొద సమాసములు నాయకుని దివ్యత్వమును స్పష్టీకరించుచున్నవి. ఈ ముగ ఒకే గేయమున కావ్య నాయకునకు తగిన గుణవిశేషము భక్తుని అనుగ్రహించుటకు తగిన సర్వేశ్వరత్వమును ఇందు వ్య నాడు కవీశ్వరుడు.

జయదేవ మహాకవి తన భక్తి ప్రపత్తులను వెల్లడింప గేయమున తన పేరునుకూడ భగవన్నామముతో మేళవించి ప్రతి గేయమునందును జయదేవ ముద్రను నిబంధించినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

బృందావన క్రీడలకు రంగమును సిద్ధపరచినాడు. అది వసంతము. ప్రేయసీ ప్రియులకు నవచైతన్యవంతము. ఈ కావ్యమున నాయిక రాధ. ఆమె కృష్ణునియందలి ప్రేమచే విరహమును అనుభవించుచున్నది. కృష్ణుని వెదకుచున్న రాధను చూచి ఆమె సఖి

లలిత లవంగ లతాపరిశీలన కోమలమలయ సమీరే
మధుకర నికర కరంబిత కోకిల కూజిత కుంజకుటీరే
విహరతి హరిరిహ సరసవసన్తే నృత్యతి
యువతిజనేన సమం సఖి! విరహి జనస్య దురంతే 3 - 1.

రాధా! బృందావనమున కృష్ణుడు జవరాండ్రతో ఆడుచు పాడుచు ఈ వసంతమును ఆనందముగ గడపుచున్నాడు. రమ్ము. అచటికి పోవుదము.” అని పలికినది.

ముని మనసామపి మోహనకారిణి

ముని మానసములనుకూడ చలింపచేయు వసంతమది! అది విరహిజన దురంతము. చెలి రాధకు శ్రీకృష్ణుని క్రీడలను వర్ణించి చెప్పినది. మల్లెపూవుల పరిమళము, గేదంగి పూవుల పరిమళము; దిక్కుల వెద జల్లుటచే విరహిజనుల తాపము అధికమగుచున్నది. అట్టి సమయమున విరహిజనులు ధ్యానముచేతనే తమ ప్రియా సంగమమును అనుభ వించుచు వాసరములను అతి కష్టముగా గడుపుచున్నారు. వసంతమున కోకిలలు ‘కుహూ కుహూ’ అని కూయగా విరహులకు భయమెక్కు వయినది.

రాధ శ్రీకృష్ణునికై తపించుచున్నట్లును, విరహవేదన తాళజాల కున్నట్లును వర్ణించి ఈ విధముగా ప్రథమ సర్గమున ప్రాథమికమగు రంగమును సిద్ధపరచినాడు.

ఇది సామోద దామోదరము.

ఇక ద్వితీయ సర్గము అక్లేశ కేశవము. ఇందు రాధ అసూయ పడినవిధము వర్ణితము. రాధప్రేమ అసూయలమధ్య కొట్టుమిట్టాడినది.

7]

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అందరి యందుకంటె తనయందే అధికమగు ప్రేమగలవాడని గ్రహించినరాధకు ఆ శ్రీకృష్ణుడితర స్త్రీల యందును సమానమైన ప్రేమను చూపుటచే అసూయపడినది.

"హరే రఖిలాషేశ్వర్యారూపదోలారూఢ చిత్తా రాధా"

అని శంకర మిశ్రుని వ్యాఖ్య. ఒక పొదరింటిలో తన చెలికి రహస్యముగా నిట్లు చెప్పినది.

సంచర దధరసుధామగ్నరధ్వని ముఖరిత
మోహనవంశం
చలితదృగంచల చంచల మౌళికపోల విలోల
వతంసమ్
రాసే హరిమిహ విహిత విలాసం
స్మరతి మనోమమ కృతపరిహాసం. 5

రాధ అసూయపడుటకుగల కారణముగాని, రాధాకృష్ణులమధ్య విచ్ఛిన్నమగు ఈ విరహబాధకు గల కారణముగాని మనకు కవి చూపలేదు.

బ్రహ్మవైవర్త పురాణము, గర్గసంహితలు రెండును రాసలీలలో రాణి రాధయనియే వర్ణించినవి.

రాస రవే సహ నృత్యపరా హరిణా యువతిః ప్రశశంసే

అని పూర్వ చరిత్రను స్మరించుట జరిగినది. శ్రీకృష్ణుడీమెను చిన్నచూపు చూచుటకు కారణమును జయదేవుడు స్పష్టముగ చెప్పలేదు. రాధ తన సౌందర్యమునకు గర్వించియుండుటయే కారణము కావచ్చును. ఆమె అసూయను తొలగించుటకే అన్యాసక్తుడయి కృష్ణుడుండెనని ఊహింపవచ్చును.

భాగవతమున

"తా సా తత్సౌభగమదం వీక్ష్యమానం చ కేశవః
ప్రశమాయ ప్రసాదాయ తత్రైవాంతరధీయత" 10 - 30 - 2

శ్రీకృష్ణుడు గోపికల గర్వమును వీక్షించి తన యభిమాన గోపికతో

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వెడలినట్లు స్పష్టముగా జెప్పబడినది. ఈమె రాధయేయని పలువురి అభిప్రాయము.

"యన్నాం విహాయ గోవిందః ప్రీతోయామనయద్ రహః"

10 - 36 - 28

శ్రీమద్భాగవతమందు ఒక గోపికతో రహస్యముగా కృష్ణుడేగినట్లు చెప్పగా జయదేవుడు తన కావ్యమున

శ్లిష్యతి కామపి చుంబతి కామపి
రమయతి కామపి రామామ్.

అని కథానాయికయగు రాధ కసూయ కలుగునట్లు చెప్పినాడు. రాధ అనిన కృష్ణునకు పంచప్రాణములు కదా! ఆమెను విడిచి ఇతరులతో క్రీడించుటకు కారణమేమి? ఆమెకు తగిన గుణపాఠము చెప్పవలయు ననియే కాబోలు!

"ఈర్ష్యావశేన గతాన్యతః" 2 - 1.

ఇతరుల అతిశయమును సహింపక రాధ మఱియొక చోటున కేగినది.

కృష్ణుడు

తన్వి! ఖిన్నమసూయయా హృదయం తవాకలయామి 7 - 5.

రాధా! నే జేసిన తప్పునుబట్టి అసూయపడితివని తలంచుచున్నాను. కారణమును జెప్పమని బతిమాలినాడు.

భాగవతములో రాసలీల ఘట్టమున ఈర్ష్యాద్వేషములకు తావు లేదుగాని ఇందువానికి స్థానముగల్పించుటకు కారణము కావ్యమున ఒక నిగూఢమగు అర్థమును ప్రతిపాదించి ఉత్సుకత గొనివచ్చుటకే అని భావింపవచ్చును.

ఈ అసూయ నిమిత్తముగానే

అనిల తరళకువలయ నయనేన
తపతినసా కిసలయ శయనేన
సఖి! యారమితా వనమాలినా" 16 - 1.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

'ఏ యువతి శ్రీకృష్ణునిచే రమింపబడెనో ఆమె చిగురు పాన్పున
పడుగదా!' అని రాధ చెవిలో తన బాధ నొలుకబోయును.
నడిపిన రాయబారముతో తనకడకు వచ్చియున్న శ్రీకృష్ణుని

యాహి మాధవ! యాహి కేశవ
మా వద కైతవ వాదమ్
తామనుసర సరసీరుహలోచన
యా తవహరతి విషాదమ్.

అని గెంటినది. ఇంతలో సఖి

మాకురు మానిని! మానమయే
హరిరభిసరతి మధుపవనే
కిమపరమధిక సుఖం భవనే
తాళఫలాదపి గురుమతి సరసం
కిమువిఫలీకురుషే కుచకలశమ్. 18.

ఏల కాలయాపన చేసెదవు? అతనికడకు పొమ్మని హి
చేసినది.

భాగవతమున దశమస్కంధమున రహస్యముగా కృష్ణు
వెడలిన గోపికను జూచి ఇతర గోపికలు విచారపడినటుల గలదు.

"అనయాఽఽరాధితోనూనం భగవాన్ హరిరీశ్వరః"

కాని కావ్యమందలి నాటకీయతకు తన కథ కనుగుణముగ రా
అసూయపడినట్లు మార్పుచేయవలసి వచ్చినది. రాధకు ఇంత అసూ
కలిగినను అతనియందుగల అనురాగము సడలలేదు'

రాసే హరిమిహవిహిత విలాసం
స్మరతి మనోమమ కృతపరిహాసం 6.

"ఆతని దివ్యమోహన విగ్రహమును ఎట్లు మఱువగలను. నా
సాతనినే స్మరించుచున్నదని ప్రకటించినది. యథార్థ ప్రేమకు
ముండదుగదా! అందులకై సఖితో

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సఖి ! హే కేశిమథన ముదారం
రమయమయాసహ మదన మనోరథ భావితయా సవికారం 6 - 1

కృష్ణుడు నాతో రమించునట్లు చేయుమని కోరినది రాధ. ఇట్లు తపించి చెలితో

దురాలోక స్తబకనవకా శోకలతికా
వికాసః కాసారోపవన పవనో ऽ పి వ్యథయతి
అపి భ్రామ్యద్భృంగీ రణితరమణీయా న ముకుళ
ప్రసూతి శ్చూతానాం సఖి! శిఖరిణీయం సుఖయతి 2 - 4

తనకీ మలయమారుతములుగాని మామిడి చిగుళ్ళుగాని ఏవియును సుఖపెట్టుటలేదని విరహబాధను వెల్లడించినది.

ఇది అక్లేశ కేశవమను ద్వితీయసర్గము.

రంగము మారుచున్నది. ఇంతవఱకు రాధయొక్క విరహమునే గమనించినాము, మఱి నాయకుడగు కృష్ణునకు ఆమెపై అనురాగము కలదా ? అతడు ఎట్లుండెను ?

కంసారిరపి సంసారవాసనా బద్ధ శృంఖలామ్
రాధామాధాయ హృదయే తత్యాజ వ్రజసుందరీః

తృతీయరంగమును సిద్ధపఱచినాడు. నాయకునకు రాధయందు గాఢమైన అనురాగము కలదు. రాధనే మనస్సున తలచుకొని ఇతర గోపికలను విడిచినాడు.

అతడిప్పుడు అనంగబాణ వ్రణఖిన్నమానసుడు. కావుననే కాళిందీనదీ తీరమునగల పొదరిండ్లనుచేరి విషాదమును పొందినాడు. రాధ ఇతర గోపికలతో విహరించుచున్న కృష్ణునిచూచి కోపగించుకొనుటలోకాని, వారినిచూచి అసూయపడుటలోగాని దోషములేదు. అందు శ్రీకృష్ణుని అపరాధము లేకపోలేదు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

మామియం చలితా విలోక్యవృతం వధూనిచయేన
సాపరాధతయా మయాఽపి న వారితాఽతిభయేన
హరి హరి! హతాదరతయా
సా గతా కుపితేవ
కిం కరిష్యతి కిం వదిష్యతి సా చిరం విరహేణ
కిం ధనేన జనేన కిం మమ జీవితేన గృహేణ
హరి హరి ... .

"నేను బృందావనమున జవరాండ్రతో విహరించుచుండగా రాధ నన్ను చూచి కోపగించుకొని వెడలిపోయినది, ఆమెను పోవలదని నివారింపనయితిని. ఏమిచేయుదును ? ఆమెలేని నా జీవితమే వ్యర్థము. ఆమెలేని ఈ గృహములు జనములు నాకు ఏల." అని తపించినాడు శ్రీకృష్ణుడు.

క్షమ్యతా మపరం కదాపి తవేదృశం న కరోమి
దేహి సుందరి! దర్శనం మమ మన్మథేన దునోమి కుపితేవ

ఓ సుందరి రాధా! నన్ను క్షమింపుము. ఇట్టి అపరాధములు ఇక ఎన్నడును చేయను. నాకు దర్శనము ఇమ్మని కోరినాడు. ఆమె స్మరణముచే మన్మథబాధ మరింత ఎక్కువయినది. మన్మథుడు బాణముపై బాణము ప్రయోగించుచున్నాడు.

హృది బిసలతాహారో నాయం భుజంగమనాయకః
కువలయదళశ్రేణీ కంఠే న సా గరళద్యుతిః
మలయజరజో నేదం భస్మప్రియా రహితే మయి
ప్రహరసి హరభ్రాంత్యాఽనంగ! క్రుధా కిము ధావసి

"ఓయీ మన్మథుడా! నేను శివుడనుకాను. నా హృదయమున తామర తూడుల దండను ధరించితిని. అది సర్పముకాదు. నా కంఠమున చల్లదనము కొఱకు నల్లకలువరేకులను ఉంచితిని, అది విషముకాదు. నేను పూసికొనిన మంచిగంధము నీకు భస్మముగా కనిపించినదా ? రాధయందలి విరహవేదనతో తపించు నన్ను శివునిగా భ్రమించి నామీ

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

దకు ఉరుకుచుంటివి. నీ ప్రయత్నము వ్యర్థము సుమా!" అని కృష్ణుడు మన్మథుని మందలించెను.

"పాణౌ మా కురు చూతసాయకమముం మా చాపమారోపయా"

నామీద విల్లు ఎక్కుపెట్టవలదని కోరినాడు. ఈ విధమగు బాధకు కారణము రాధయేకదా! కావున మన్మథుని విడిచి రాధనే స్మరించుచు ఇట్లనుకొనుచున్నాడు.

భ్రూచాపే నిహితః కటాక్షనిశిఖో నిర్మాతు మర్మవ్యథాం
శ్యామాత్మా కుటిలః కరోతు కబరీ భారోऽపి మారోద్యమమ్
మోహం తావదయంచ తన్వి! తనుతాం బింబాధరోరాగవాన్
సద్వృత్తః స్తనమండల స్తవ కథం ప్రాణైర్మమ క్రీడతి.

రాధా! నీ కటాక్షములనెడు బాణములు కనుబొమలు అనెడు విల్లున ఎక్కుపెట్టబడినవిగాన అవి నన్ను బాధించుట ధర్మమే. నీ నల్లని కేశపాశములు కుటిలములు అగుటచే నన్ను వేధించుటలో ఆశ్చర్యము లేదు. నీ అధరము రాగవంతమగుటచే నన్ను మోహపెట్టుట న్యాయమే, కాని సద్వృత్తములగు నీ స్తనములు నన్ను ఏల బాధించుచున్నవో గదా!

రమణీయమగు వర్ణనము. జయదేవ కవి కల్పనా సామర్థ్యమున కిట్టి వర్ణనములు మచ్చుతునకలు.

"నా సర్వేంద్రియములు రాధా సుఖమునే అనుభవించుచున్నను నాకు విరహవ్యాధి ఏల వృద్ధిపొందుచున్నది." ఈ విధముగా నాయకుడగు కృష్ణుడు ఎంత విరహతప్తుడైనాడో తెలియుచున్నది. నాయికా నాయకులు ఇరువురును పరస్పరము అభిలాషను పెంచుకొనుచుండగా ఇంక అడ్డేమి కలదు?

అసూయతో అలిగి వెళ్ళిన రాధను నాయకుని కడకు చేర్చుట మాత్రికార్యమే.

ఇది ముగ్ధమధుసూదనమను తృతీయ సర్గము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇక మరొక రంగము. అదియే చతుర్థ సర్గము.

రాధా మాధవులను ఇద్దఱను ఒకచోట కూర్పదలచి రా
యొక్క సఖి దూతకృత్యమును నెఱప పూనుకొనినది. ఆ
శ్రీకృష్ణునికడకు వెళ్ళి

మాధవ! మనసిజ విశిఖ భయాదివ
భావనయా త్వయి లీనా
సా విరహే తవ దీనా
నిందతి చందన మిందుకిరణమను
నిందతి ఖేదమధీరమ్.

కృష్ణా! నీయందలి అధికమగు ప్రేమతో రాధ విరహమును తాళజా
కున్నది. చంద్రుని చంద్ర కిరణములను దూషించుచున్నది. మల
మారుతమును గరళముగా భావించుచున్నది. మన్మథ బాణము
తనపై పడకుండునట్లు ఆమె ధ్యానమువలన సాక్షాత్కరించిన నీయం
దాగినది. ఆ రాధకు

ఆవాసో విపినాయతే ప్రియసఖీమాలాఽపి
జాలాయతే
తాపోఽపి శ్వసితేన దావదహన జ్వాలా
కలాపాయతే
సాపి త్వద్విరహేణ హంత! హరిణీ రూపాయతే
హా! కథం
కందర్పోఽపి యమాయతే విరచయన్
శార్దూల విక్రీడితం

వాసగృహమే అడవిగా ఉన్నది. ఆమె చెలికత్తెలగుంపే వల అయి
శరీర తాపమే తాపాగ్నిజ్వాలలయినవి, ఆమె ఆ వనమున లేడి అ
నది. మన్మథుడు పెద్దపులియై ఆమె పైకి దుముకుచున్నాడు
స్థితిలో ఆమె ప్రాణములు నిల్పుకొనునా?

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కృష్ణా! ఆ రాధ

స్తన వినిహితమపి హారముదారమ్
సా మనుతే కృశతను రివ భారమ్
రాధికా కృష్ణ! రాధికా
రాధికా తవ విరహే కేశవ!
సరసమసృణమపి మలయజపంకం
పశ్యతి విషమివ వపుషి సశంకం
హారిరితి హారిరితి జపతి స కామమ్
విరహవిహిత మరణేన నికామం

నీ వియోగమువలన మిక్కిలిగా కృశించినది. స్తనములమీదగల ముత్యాలహారమునుగూడ ఎంతో భారముగా భావించుచున్నది. ఆమె చందనపుపూతను విషముగా చూచుచున్నది. నిరంతరము హరి హరి అని నీ నామమే జపించుచున్నది, కృష్ణా! నీవు అనుగ్రహింపనిచో ఆమె ప్రాణములు దక్కవని హెచ్చరించి చెలి దూత్యమును చక్కగా నెఱపినది.

ఇది స్నిగ్ధమధుసూదనమను చతుర్థ సర్గము.

ఇక పంచమ సర్గము సఖి ప్రయత్నము వ్యర్థము కాలేదు కృష్ణుడు దూతీ వాక్యములకు చలితుడైనాడు. దయాళువు కదా!

అహమిహ నివసామి యాహి రాధాం
అనునయ మద్వచనేన చానయేథాః
ఇతి మధురిపుణా సఖీనియుక్తా
స్వయమిద మేత్య పునర్జగాద రాధామ్.

నేను ఇచటనే ఉండెదను. నా మాటగా చెప్పి ఆ రాధను ఊరడించి ఇచటకు తీసికొని రమ్మని అని సఖితో చెప్పినాడు కృష్ణుడు. వెంటనే చెలి రాధకడకు వచ్చి కృష్ణుని విరహ తాపమును వర్ణించి చెప్పినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తవ విరహే వనమాలీ
సఖి! సీదతి రాధే!
దహతి శిశిరమయూఖే మరణమనుకరోతి
పతతి మదనవిశిఖే విలపతి వికలతరోతి.

రాధా! నీ విరహముతో కృష్ణుడు బాధపడుచున్నాడు. చంద్ర కిర(ణ)ముల తాకిడికి భయపడి మరణమే శరణమనుచున్నాడు. మన్మ(థ) బాణములచే వాలిపోయినాడు.

అని అతనికి జెప్పినట్లే ఈమెకును ఆతడు మరణావస్థయందున్న(ట్లు) వర్ణించి నిజముగా దూతకృత్యమును చరితార్థమును చేసినది స(ఖి) ఆతడు పొదరింటిలో

పూర్వం యత్ర సమం త్వయా రతిపతే రాసాదితా
స్సిద్ధయః
తస్మిన్నేవ నికుంజమన్మథ మహాతీర్థే పునర్మాధవః
ధ్యాయం స్త్వామనిశం జపన్నిపి తవైవాలాప
మంత్రావళీం
భూయ స్త్వత్కుచకుంభ నిర్భరపరీ
రంభామృతం వాంఛతి.

పూర్వము మీరిరువురు ఏ పొదరింటియందు మన్మథక్రీడలను సల్పి(రో) ఆ మన్మథ మహాతీర్థముననే నిన్నే ధ్యానించుచు నీ పరీరంభామృ(త) మును కోరుచున్నాడు. కావున రాధా!

రతిసుఖసారే గతమభిసారే మదనమనోహరవేశం
న కురు నితంబిని! గమనవిళంబన మనుసర తం హృదయేశం
ధీర సమీరే యమునాతీరే వసతి వనే వనమాలీ
గోపీపీన పయోధరమర్దన చంచలకరయుగ శాలీ.
పతతి పత్రే విచలతిపత్రే శంకిత భవదుపయానమ్
రచయతి శయనం సకచితనయనం పశ్యతి తవ పంథానమ్
హరిరభిమానీ రజనిరిదానీ మియమపియాతి విరామం
కురు మమ వచనం సత్వరరచనం పూరయమధురిపుకామం.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"శ్రీకృష్ణుడు యమునాతీరమున ఉన్నాడు. అతనికడకు ఆలసింపక వెళ్ళుము. నా మాట వినుము. అతడు నీయందు ఎంతో అభిమానముతో ఉన్నాడు. ఆకురాలిననను ఈకకదలిననను నీ రాకను శంకించుచున్నాడు. ఇది రాత్రి. దీనిని వ్యర్థపుచ్చక అతనికడకు వెళ్లుము."

సుముఖి! సుభగః పశ్యన్ స త్వాముపైతు కృతార్థమ్.

నీవేగినచో అతడు కృతార్థుడగును. రాధా! ఇదియే అభిసారమునకు తగిన సమయము. అని సఖి రాధకు జ్ఞానోపదేశముచేసి ప్రేరేపించినది. ఈమె ఉపదేశము ఫలించినది.

ఇది సాకాంక్ష పుండరీకాక్షమను పంచమ సర్గము.

ఇట్లు ద్వితీయ తృతీయ చతుర్థ పంచమ సర్గములలో జయదేవుడు రాధాకృష్ణులయొక్క విప్రలంభమును మధురాతి మధురముగ చిత్రించినాడు.

ఆరవ సర్గనుండి కథ మఱొక మలుపు తిరిగినది. రాధ కృష్ణుని చేరుటకు అంగీకరించినదిగాని అతనికడకు వెళ్లుటకు మాత్రము అశక్తురాలు.

అథ తాం గంతు మశక్తాం చిరమనురక్తాం
లతాగృహే దృష్ట్వా
తచ్చరితం గోవిందే మనసిజమందే సఖీ ప్రాహ.

ఆ కారణమున కృష్ణునే రాధకడకు తీసికొనివచ్చుటకు సఖి వెడలినది.

ఇంకను ఆలస్యమెందుకు? నాయికా నాయకు లిరువురును సుముఖులే అయిరికదా! ఇక కథ పెరుగుటకు అవకాశములేదు. అయినను ఇది ఒక విశిష్టమగు కావ్యమగుటచే ఇంకను కొంత వ్యవధి కావలసివచ్చినది. ఆమె అనురక్తయేగాని కృష్ణునికడ కేగుటకు అశక్తురాలు. తన నికుంజముననే కృష్ణుని కలియగోరినది.

"అస్మిన్నేవ లతాగృహే కేలిః కర్తవ్యేతి
చిరకాలీనం తస్యా అనురాగం జ్ఞాత్వా" (రసమంజరీవ్యాఖ్య)

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సఖి వెడలినది. నిజమే. ఇపుడశక్తురాలయిన నాయిక కొంతసే
గడచిన పిదప

ద్వారే నికుంజ నిలయస్య హరిం నిరీక్ష్య!
వ్రీడావతీ మథ సఖీమియ మిత్యువాచ॥

చెలి కృష్ణుని చూపి "రాధా! లోనికేగి సుఖింపుము"న్నది వెంటనే

సా ససాధ్వససానందం గోవిందే లోలలోచనా
శింజానమంజుమంజీరం ప్రవివేశ నివేశనమ్.

రాధ కృష్ణుని చూచుచు ఆనందముగా కేళీమందిరమును ప్రవేశించి
కదా! అశక్తురాలగుట సమంజసమా?

ఆమె అశక్తురాలుకానిచో గీతగోవింద కావ్యము ఇంతటితో ముగి
వలెను. కాని అట్లు ముగియలేదు.

ఇచట రాధను అశక్తురాలుగా చిత్రించుటలో జయదేవు
భావమును గ్రహింపవలెను. ఈ సందర్భమున అలంకార శాస్త్రము
చెప్పబడిన వివిధ నాయికలను అనగా వాసకసజ్జిక, విప్రలబ్ధ, ఖండి
కలహాంతరిత, అభిసారికాది నాయికలను రాధయందు ఆరోపి
చూపుటయే కవి ఆశయము. భరతశాస్త్రమునకు అనుగుణము
నాయికయొక్క భిన్నావస్థలను చిత్రీకరించినాడు.

సప్తమ, అష్టమ సర్గలను చదివినచో నాయికా నాయకుల
అభిమానమును పొందుటకు మాఱుగా పాఠకుడు రసాభాసము
పొందునేమో! అవి రాధాకృష్ణుల విలాస క్రీడలే తప్ప అన్యము
కావు. ఒకరినొకరు కలియకున్నచో మరణమునొందగలరని దూ
చెప్పుటచే వారి ప్రేమ ఎట్టిదో గమనింపగలము.

కావ్యమును ఆఱునుండి పదిసర్గలవఱకు విస్తరించుటకు
కారణము నాయికా నాయకుల వివిధ భంగిమలను విపులము
వర్ణించి చెప్పుటయే. అట్లు కానిచో అయిదవ సర్గ అనంతరము ప
నొకండు, పండ్రెండు సర్గలను చెప్పిన చాలునుకదా!

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సప్తమ అష్టమ సర్గములలో రాధయొక్క అసూయను మరల పెంచినట్లయినది. మిగిలిన కథాభాగముతో నిమిత్తములేకుండ ఆఱునుండి పది సర్గలవఱకుగల కావ్యము ఒక స్వతంత్ర గ్రంథమగును. అది సంగీత నాట్యయుతమై నిస్తులమగు వర్ణనాభాగమనుటకు సందియములేదు.

కావుననే షష్ఠ సర్గము ధన్య (ధృష్ట) వైకుంఠమును ప్రారంభించినాడు.

సఖి రాధ అశక్తతను తెలుపుటకయి కృష్ణునికడకు వచ్చినది. కృష్ణా!

పశ్యతి దిశి దిశి రహసి భవంతం
త్వదధరమధురమధూని పిబంతం
నాథ! హరే! జగన్నాథ! హరే!
త్వదభిసరణరభసేన వలంతీ
పతతి పదాని కియంతి చలంతీ
భవతి విలంబిని విగళిత లజ్జా
విలపతి రోదితి వాసకసజ్జా

ఓ జగన్నాథా! కృష్ణా! నీ కొఱకు నలుదిక్కుల చూచుచున్నది. నీకడకు రాదలచియు నీమీది విరాళిచే తాపమువహించిన దగుటచే నడువజాలకున్నది. నీ కొఱకే ఎదురుచూచుచు విలపించుచున్నది.

అంగేష్వాభరణం కరోతి బహుశః పత్రేఽపి సంచారిణీ
ప్రాప్తం త్వాం పరిశంకతే వితనుతే శయ్యాం చిరంధ్యాయతి
ఇత్యాకల్పవికల్పతల్ప రచనా సంకల్పలీలాశత
వ్యాసక్తాఽపి వినా త్వయా వర తనుర్నైషా నిశాం నేష్యతి॥

నీవు ఆమెకడ లేకుండుటచే కాలయాపనకై ఆభరణములను ధరించుచున్నది. ఏ అలికిడి అయినను నీ రాకనే ఊహించుచున్నది. ఉత్కంఠితురాలై నిన్నే స్మరించుచున్నది. నీవు దగ్గఱలేకపోవుటచే ఈ రాత్రిని

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గడపజాలకున్నది. కావున అనుగ్రహింపుమని సఖి కృష్ణుని ప్రార్థిం
నది.

ఇది ధన్య (ధృష్ట) వైకుంఠమను షష్ఠ సర్గము.

మఱి కృష్ణుడు వెంటనే ఆమెకడకు వెళ్ళవచ్చును కదా? జాగే
కారణమును కవి చెప్పుటలేదు. సుదీర్ఘమగు చెలి సందేశము
కృష్ణుని సమాధానము లేదు.

ఇంతలో చంద్రోదయమైనది.

అత్రాంతరే చ కులటాకుల వర్త్మపాత
సంజాతపాతక ఇవస్ఫుట లాంఛనశ్రీః
బృందావనాంతరమ దీపయదంశుజాలైః
దిక్సుందరీ వదనచందన బిందు రిందుః

చంద్రుడు బృందావని నంతటిని వెలిగించుచున్నాడు. ఇప్పట్టున
చంద్రునిలోగల నల్లమచ్చలను జారస్త్రీల మార్గముల కడ్డువచ్చు
కలిగిన కలంకముగా వర్ణించినాడు. చంద్రుడు జారచోరులకు శ
వనుట సత్యమేగదా! సొగసైన కల్పనము.

ప్రసరతి శశిధర బింబే
విహితవిలంబే చ మాధవే విధురా
విరచిత వివిధ విలాపం
సా పరితాపం చకారోచ్చైః

చంద్రుని ఉదయముతోబాటు రాధ దుఃఖమును అధిక
చున్నది.

చెప్పిన సమయమునకు ప్రియుడు రాడేమి?

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కథితసమయేఽపి హరి రహహ న యయౌ వనం
మమ విఫల మిద మమలరూపమపి యౌవనం
యామి హే క మిహ శరణమ్
సఖీజన వంచితాఽహమ్
మమ మరణమేవ వరమతి వితథకేతనా
కిమితి విషహామి విరహానల మచేతనా
హరిచరణ శరణ జయదేవకవిభారతీ
వసతు హృది యువతిరివ కోమల కలావతీ

అతడు రానిచో నా తను ధన మాన ప్రాణములు నిష్ఫలములేగదా!

అంధకారిణి వనాభ్యర్ణే కిముద్భ్రామ్యతి

ఒకవేళ ఈ చీకటిలో సంకేతస్థానమును కనుగొనజాలక నా ప్రియుడు ఈ వనసమీపమున తిరుగుచున్నాడా? ఇట్లు రాధ ఊహించుకొనుచుండగనే సఖి వచ్చినది.

అథాగతాం మాధవమంతరేణ
సఖీమియం వీక్ష్యవిషాదమూకామ్
విశంకమానా రమితం కయాఽపి
జనార్దనం దృష్టవదేతదాహ.

ఆమెతో కృష్ణుని ఆగడములను చూచినదానివలె ఊహించి చెప్పినది.

సఖి! యారమితా వనమాలినా
తపతి న సా కిసలయ శయనేన,

అని దూతిని ప్రశ్నించినది. మలయమారుతమును దూషించినది. మన్మథోపాలంభనము చేసినది. ఈ విధముగా నాగరనారాయణమను సప్తమసర్గ ముగిసినది.

ఎట్లో రాత్రి గడపినది. ప్రాతఃకాలమున కృష్ణుడు వచ్చి ఎదుట నిలబడినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అథ కథమపి యామినీం వినీయ
స్మరశరజర్జరితాపి సా ప్రభాతే
అనునయవచనం వదంతమగ్రే
ప్రణతమపి సాభ్యసూయం

అట్లు వచ్చినవానిని అసూయతో పొమ్మని గెంటినది.

యాహి మాధవ! యాహి కేశవ! మా వద కైతవవాదమ్
తా మనుసర సరసీరుహలోచన! యా తవహారతి విషాదమ్
రజనిజనిత గురుజాగరరాగకషాయితమలస నిమేషమ్
వహతి నయనమనురాగ మివ స్ఫుటముదితరసాభినివేశమ్
శ్రీ జయదేవ భణిత రతివంచిత ఖండితయువతి విలాపమ్
శృణుత సుధామధురం విబుధా విబుధాలయతోఽపి దురాపం

అని కసరికొట్టినది. నీ కోరికలు తీర్చి నీ ముద్దు చెల్లించు వారెవ్వరో వారికడకే పొమ్ము. అని నిందించుటయే కాక ఆతడు ఇంతకుముందు తీర్చిన శృంగారలీలలను సంపూర్ణముగ వర్ణించినది. అవియెల్ల నిజమే అను భావము మనకు కలుగకపోదు. ఈ చేష్టలను అనుమానించినది గాని సత్యములు కావని

"విశంకమానా రమితం కయాఽపి" అను కవి వాక్యములవలన తెలియుచున్నదిగదా

రాధ అసూయాగ్రస్తురాలగుటచే కథితసమయమునకు కృష్ణుడు రాని కారణమున పెక్కు భంగుల ఊహించినది. ఇదిసహజము అయినచో ఉత్తమ నాయకుడైన శ్రీకృష్ణుని యందు జారత్వమునే నిరూపించుటకు జయదేవ మహాకవి ఎచ్చటనైనను నిరూపించియుండ వలసినది. రాధ అట్లు నిందారోపణచేయుట చమత్కారమునకే పాఠకునకు తోచునట్లు చెప్పియుండవలసినది. కావ్య నాయకుడు ఈ ఊహలు నిజమనునట్లుగా

"క్షమ్యతాం అపరం కదాపి తవేదృశం న కరోమి"

అని రాధను వేడుకొనినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

రాధకొఱకై విరహవేదనను అనుభవించి ఆమె పొందుకై పరితపించియు ఇతర స్త్రీలతో కృష్ణుడు క్రీడించుట సమంజసమా ?

ఈ విషయములనే దృష్టియందిడుకొని అజ్ఞానులెల్లరును శ్రీకృష్ణపరమాత్మని స్త్రీలంపటునిగాను, జారునిగాను చిత్రించుచున్నారు. ఇతర కావ్యములు, పురాణములు మొదలగు వానిని విడిచి ఇందలి నాయకుని సమాధానమును మనము కోరవలసియున్నది. జయదేవకవి ఇట్లేల చిత్రించినాడు ? ఈ విషయమును పరిశీలింపవలసియున్నది. శ్రీకృష్ణుని పరమాత్మునిగాను, తాను శ్రీకృష్ణైకతానాత్మునిగాను చిత్రించుకొనిన జయదేవుడు అట్టివానిని స్త్రీలంపటునిగా చిత్రించుట హాస్యాస్పదముగాదా ? పరిశీలింతము.

భగవత్సేవాపరాయణుడయిన జయదేవుడు

"సానందాః పరిశోధయంతు సుధియః శ్రీ గీతగోవిందతః."

అని కోరినాడు. పరిశీలించి పరిశోధించి తన భావములను గ్రహింపుడని విన్నపముచేసికొనినాడు. తాను ప్రతిపాదించిన నిగూఢార్థమును తెలిసికొనక దూషింపవలదని పాఠకుని హెచ్చరించినాడు.[1] నిజమునకు కృష్ణునకు రాధయందు మాత్రమే ప్రేమగలదనుట యథార్థము కాదు. కానిచో ఆమెను బాధించుట యేల ? అను ప్రశ్న ఉదయించును. ఆమె బాధను చూచి ఆనందించుటకు కాదు. రాధకు తనపై గల ప్రేమ అమితము. కాన ఆమెను సంతృప్తిపఱచుటకే క్షమింపుమని ప్రార్థించినాడుగాని దోషముచేసి పశ్చాత్తాపమునొంది క్షమింపుమని కోరలేదు. శ్రీకృష్ణుడు కామోద్రేకియై ఇతర స్త్రీలతో వ్యభిచరింపలేదు. అతడు పురుషోత్తముడు. సర్వేశ్వరుడు. సర్వాంతర్యామి. జీవుల నందఱను ఆనందపఱచుట ఆతనిపని. జీవుని సర్వాగర్వమును, అహంకారమును అణిగిననే గాని పరమాత్ముడు సాయుజ్యమును ప్రసాదింపడు. రాధకూడ ఒక జీవుడు. ఆమెను మహాభక్తురాలుగా చిత్రించి

1. ఈ చర్చ తత్త్వప్రతిపాదము అను అధ్యాయమున చూడదగును.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తనకు శ్రీకృష్ణపరమాత్మునిపైగల భక్తి ప్రపత్తులను ఆ పాత్ర ము… మున ఎఱుకపఱచినాడు జయదేవ మహాకవి.

శ్రీకృష్ణపరమాత్మునియందు మనము ఆపాదించిన దోషము… త్రోసిపుచ్చుటకై

పరిహర కృతాతంకే! శంకాం త్వయా సతతం

అని అతనిచేతనే పలికించినాడు. తనయందు పరమప్రేమగల రాధ… సంతోషపఱచుటకై దోషముచేసినటుల ఒప్పుకొనినాడే గాని చేసి… దోసముకాదు.

ప్రస్తుత కథాభాగమును చూతము.

తనముందు నిలబడిన కృష్ణుని సాపరాధునిగా భావించి పొమ్ము… కసరికొట్టినది.

ఇది విలక్షు లక్ష్మీపతియను అష్టమ సర్గము.

ఇక నవమ సర్గము.

రాధ కలహాంతరితయై పరితపించుచుండగా సఖి వచ్చినది.

తా మథ మన్మథఖిన్నాం
రతిరసభిన్నాం విషాదసంపన్నామ్
అనుచింతితహరిచరితాం
కలహాంతరితామువాచ రహసి సఖీ!

రహస్యముగా చెలి ఇట్లు రాధకు చెప్పినది.

హరిరభిసరతి మధుపవనే
కిమపరమధికసుఖం భవనే
మాధవే
మా కురుమానిని! మానమయే
తాళఫలాదపి గురుమతి సరసం
కిము విఫలీకురుషే కుచకళలమ్.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

రాధా! నీ వెంత వెఱ్ఱిదానవు. నీ ప్రియునియందు అనవసరముగా కోపగించుకొంటివి. శ్రీకృష్ణుడు నీ సంకేతస్థానమునకు వచ్చు చున్నాడు. అతడులేని నీకు సుఖముండునా? నీ కుచకుంభములను వ్యర్థముచేయకుము. నిన్నుజూచి నీ చెలికత్తెలు పరిహాసము చేయు చున్నారు.

స్నిగ్ధేయత్పరుషాఽసి యత్ప్రణమతి స్తబ్ధాఽసి యద్రాగిణి
ద్వేషస్థాఽసి యదున్ముఖే విముఖతాం యాతాఽసి తస్మిన్ప్రియే
తద్యుక్తం విపరీతకారిణి! తవ శ్రీఖండ చర్చావిషం
శీతాంశు స్తపనో హిమం హుతవహః క్రీడాముదో యాతనాః

స్వయంకృతాపరాధములే నీకష్టమునకు కారణములు. నీ ప్రియుడు సరసుడై నీకడకు రాగా నీవు కఠినురాలవైతివి. అతడు ప్రసన్నుడు కాగా నీవు విముఖురాలవయితివి. వేయేల! అతనిని శత్రువుగా భావించి దూరమయి దుఃఖపడుచుంటివి. ఈ విపరీతములవలన నీకు చందనము విషమువలెను, చంద్రుడు సూర్యునివలెను, మంచు నిప్పు వలెను శృంగారసంబంధములగు ఆనందములు నరకయాతనలవలెను నీకు తాపమును కలిగించుచున్నవి.

హరిరూపయాతు వదతు బహుమధురమ్
కిమితి కరోషి హృదయమతి విధురమ్

రాధా! కృష్ణుడు నీకడకువచ్చి నీతో మధురముగా భాషింప గలడు. దుఃఖింపకుము" అని చెలి రాధను ఓదార్చెను.

ఇది ముగ్ధముకుందమను నవమ సర్గము.

మన్మథ బాణపీడితమై దుఃఖించుచున్న రాధకడకు కృష్ణుడు స్వయముగ వచ్చినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సవ్రీడ మీక్షితసఖీవదనాం దినాంతే
సానందగద్గదపదం హరి రిత్యువాచ

ఆనంద పారవశ్యముతో ప్రియుడు రాధతో ఇట్లనుచున్నాడు.

ప్రియే! చారు శీలే! ప్రియే! చారు శీలే
ముంచ మయి మాన మనిదానం
సపది మదనానలో దహతి మమ మానసం
దేహి ముఖకమల మధుపానమ్
వదసి యది కించిదపి దంతరుచికౌముదీ
హరతి దరతిమిరమతిఘోరమ్
స్ఫురదధర శీధవే తవ వదన చంద్రమా
రోచయతు లోచన చకోరమ్
స్మరగరళఖండనం మమ శిరసి మండనం
దేహిపదపల్లవ ముదారం
జయతి జయదేవకవిభారతీభూషితం
మానినీ జనజనిత శాతమ్.

ఓ ప్రియురాలా! నాపై కోపమేల? నీవు మాటాడినచో నీద కాంతులవెన్నెలచే నా భయమనెడు చీకట్లు తొలగిపోవును. నాయ నీకు కోపమున్నచో నీ భుజములతో నన్ను బంధించుము. దంతక్షత లతో బాధింపుము. నీవేదండనమును విధించినను అనుభవింతు కోపమును మాత్రము విడువుము.

శశిముఖి! తవభాతి భంగుర భ్రూః
యువజనమోహ కరాళకాల సర్పీ
తదుదిత విషభంజనాయ యూనాం
త్వదధరశీధు సుధైవ సిద్ధమంత్రః

రాధా! నీ కనుబొమలు యువజనులకు మోహమును కలిగించు సర్పము. ఆ కాలసర్ప విషమును శమింపచేయుటకు నీ అధరామృ సిద్ధమంత్రముకదా!

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వ్యథయతి వృథామౌనం తన్వి ! ప్రపంచయ పంచమం
తరుణి ! మధురాలాపై స్తాపం వినోదయ దృష్టిభిః
సుముఖి ! విముఖీభావం తావద్విముంచ న ముంచ మాం
స్వయమతిశయస్నిగ్ధో ముగ్ధే ! ప్రియోఽయముప స్థితః

రాధా ! నాతో ఏల మాటలాడవు ? పంచమస్వరముతో మధురముగా మాటలాడుము. నీ చల్లని చూపులతో నా తాపమును చల్లార్చుము. నీయందలి ప్రేమతో స్వయముగ వచ్చితిని. ఏల నన్ను పరిగ్రహింపకున్నావు ?

బంధూకద్యుతిబాంధవోఽయ మధరః స్నిగ్ధోమధూకచ్ఛవిః
గండశ్చండి ! చకాస్తి నీల నళినశ్రీమోచనం లోచనం
నాసాఽత్యేతి తిలప్రసూనపదవీం కుందాభదంతి ! ప్రియే
ప్రాయ స్త్వన్ముఖసేవయా విజయతే విశ్వం స పుష్పాయుధః

ప్రేయసీ ! నీ అధరోష్ఠము మంకెన పూవువలెను, నీ చెక్కిళ్ళు ఇప్ప పూలవలెను ప్రకాశించుచున్నవి. నీ నేత్రములు నల్లకలువలను తిరస్కరించుచున్నవి. కుందరదనా ! నీ ముక్కు నువ్వు పువ్వును అతిక్రమించుచున్నది. కావున వీనినిబట్టి పరిశీలించినచో పుష్పాయుధుడగు మన్మథుడు నీ ముఖమును సేవించి ప్రపంచమును జయించుచున్నాడని భావించెదను.

దృశౌ తవ మదాలసే వదన మిందు మత్యుజ్జ్వలం
గతిర్జన మనోరమా విధుతరంభమూరు ద్వయం
రతి స్తవకలావతీ రుచిర చిత్రలేఖే భ్రువౌ
అహో ! విబుధ యౌవతం వహసి తన్వి ! పృథ్వీగతా !

ప్రేయసీ ! నీ దృష్టులు మదాలసలు, నీ ముఖము ఇందు మత్యుజ్జ్వలము నీ గమనము జనమనోరమ. నీ ఊరువులు రంభలే. నీ రతి కలావతి. నీ కనుబొమలు చిత్రలేఖలు. ఇది విచిత్రము నీవు భూమియందున్నను

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

మదాలస, ఇందుమతి, మనోరమ, రంభ, కళావతి, చిత్రలేఖ మొదలగు దేవతా స్త్రీల సౌందర్యమంతయు నీయందే కన్పట్టుచున్నది.

ఈవిధముగా నాయకుడగు శ్రీకృష్ణుడు రాధను ప్రసన్నురాలిని చేసికొనుటకు ఎంతగానో ప్రయత్నించెను. తాను రాధతో మఱొక పొదరింటిని చేరినాడు.

ఇది చతురచతుర్భుజము అను దశమ సర్గము.

ఇట్లు పదిసర్గములవఱకు విరహము వర్ణింపబడినది. మిగిలిన ఏకాదశ, ద్వాదశ సర్గములు రెండింటియందును సంభోగ శృంగారము వర్ణింపబడినది.

సుచిరమనునయేన ప్రీణయిత్వా మృగాక్షీం
గతవతి కృతవేశే కేశవే కుంజశయ్యాం
రచితరుచిరభూషాం దృష్టిమోషే ప్రదోషే
స్ఫురతి నిరవసాదాం కాపి రాధాం జగాద.

కృష్ణుడు రాధను అనునయించి వెడలగా ఆమె సుముఖురాలయి రతియోగ్యవేషధారిణియైయుండగా ఒక చెలి ఆమెతో ఇట్లు పలుకుచున్నది.

ముగ్ధే! మధు మధనం
అనుగత మనుసర రాధే!
విరచిత చాటువచనరచనం చరణే రచితప్రణిపాతం
సంప్రతి మంజుల వంజుళ సీమ నికేళిశయనమనుయాతమ్

రాధా! శ్రీకృష్ణుని అనుసరింపుము. అతడు నీకై వేచియున్నాడు. ఇపుడు చీకటి. ఇది అభిసారమునకు తగిన సమయము. చీకటియందు కృష్ణుడు నీ కొఱకు ఎదురుచూచుచున్నాడు. చేరుము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

హారావళీ తరళమంచన కాంచిదామ
మంజీరకంకణమణిద్యుతి దీపితస్య
ద్వారే నికుంజనిలయస్య హరిం నిరీక్ష్య
వ్రీడావతీ మథ సఖీ మియమిత్యువాచ

చెలి ప్రోత్సాహమున రాధ సంకేతస్థానమునకుచేరి పొదరింటివాకిట సిగ్గుతో నిలబడినది.

ప్రవిశ రాధే! మాధవసమీప మిహ
కురు మురారే! మంగళశతాని
మంజుతర కుంజతల కేళిసదనే
ఇహ విలస రతిరభసహసితవదనే

రాధా! కృష్ణుని సమీపింపుము. అనేకములగు శుభములను కలిగింపుము అని పలుకగానే

సా ససాధ్వస సానందం గోవిందే లోలలోచనా
శింజాన మంజుమంజీరం ప్రవివేశ నివేశనమ్

ఆమె అత్యంతానందముతో కేళీమందిరమును ప్రవేశించినది.

రాధావదనవిలోకన వికసిత వివిధ వికారవిభంగం
జలనిధిమివ విధుమండల దర్శన తరళిత తుంగతరంగం
హరి మేకరసం చిరమభిలషిత విలాసం
సా దదర్శ గురుహర్షవశంవద వదన మనంగనివాసమ్

చంద్ర దర్శనముచే ఉప్పొంగు సముద్రునివలె రాధాముఖదర్శనముచే మన్మథ వికారతరంగములతో అత్యంతానందమునుపొందు శ్రీకృష్ణ పరమాత్ముని రాధ సేవించినది.

"సానందం నందసూనుర్దిశతు పరతరం సమ్మదం మందమందం"
పరమానందముతో కృష్ణుడు రాధను కౌగిటచేర్చి ఆనందపఱచినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇది సానంద దామోదరము అను ఏకాదశ సర్గము. ఇక పన్నెండవ సర్గము. సుప్రీత పీతాంబరము. ఇందు సంభోగ శృంగారము విస్తారముగ వర్ణింపబడినది,

చెలికత్తెలు రాధను శ్రీకృష్ణునికడకుచేర్చి వెడలిపోయిరి. వ్రీడావతియై యుండగా కృష్ణుడు

> కిసలయ శయనతలే కురు కామిని! చరణ నళిన వినివేశం
> తవపదపల్లవవైరిపరాభవ మిద మనుభవతు సువేశం
> క్షణమధునా నారాయణం
> అనుగత మనుసర రాధే!

రాధా! చిగురుటాకుల పాన్పుపై నీ పాదములుంచుము. నీకు శత్రు ఆ చిగురుటాకులకు పరాభవము కలుగును. నేను నీకు అనుకూలు నేను నారాయణుడను. (జీవులకు సాధనమైన వాడను.) నన్ను అ రింపుము. అని ఆమెను అక్కునచేర్చి సురతక్రీడలను అనుభ సుఖపెట్టెను.

> అథ సహసా సుప్రీతం సురతాంతే సా నితాంతఖిన్నాంగీ
> రాధా జగాద సాదరమిద మానందేన గోవిందమ్.

శ్రీకృష్ణుడు ప్రీతుడైనట్లు తెలిసికొని అత్యంతానందముతో రాధ సాదరముగ అతనితో

> కురు యదునందన! చందనశిశిరతరేణ కరేణ పయోధరే
> మృగమదపత్రక మత్రమనోభవ మంగళకలశ సహోదరే
> నిజగాద సా యదునందనే
> క్రీడతి హృదయానందనే

కృష్ణా! నా స్తనములందు కస్తూరిని దిద్దుము. నా కనులయ కాటుకను పెట్టుము. నా ముంగురులను దువ్వుము. అని కోరగా

> ఇతి నిగదితః ప్రీతః పీతాంబరోఽపి తథాఽకరోత్.

కృష్ణుడు ఆమెకోరికలు దీర్చి ఆమె ముద్దు చెల్లించినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇత్థం కేళితతీర్విహృత్యయమునాకూలేసమం రాధయా
తద్రోమావళి మౌక్తికావలియుగే వేణీభ్రమం బిభ్రతి
తత్రాహ్లాది కుచప్రయాగ ఫలయోర్లిప్సావతోర్హ స్తయోః
వ్యాపారాః పురుషోత్తమస్యదదతు స్ఫీతాం ముదాం సంపదమ్.

ఈ విధముగా రాధతో యమునాతీరమున అనేక క్రీడలతో తేలియాడు చుండిన శ్రీకృష్ణుడు మనకు సమస్త మంగళములను ఒసగుగాక! అని భరతవాక్యము.

ఇది సంక్షిప్తముగా గీతగోవింద కావ్య కథా భాగము.

ఈ కావ్య కథ కాలపరిమితినిబట్టి అయిదు దినములలో జరిగి నట్లుగా భావింపవచ్చును.

సఖిచేసిన వసంతవర్ణనము, శ్రీకృష్ణుని రాసలీల ఒక వసంతము నాటి సాయంకాలము జరిగియుండును.

"నిందతి చందనమిందు కిరణమ"ని సఖి కృష్ణునితో చెప్పి యుండుటచే ఆనాటి రాత్రియే రాధ తన ప్రియుని తనకడకు చేర్చు మని సఖిని కోరినది.

రెండవనాటి సాయంకాలము శ్రీకృష్ణునికడకు దూతి వెడలి రాధయొక్క విరహమును వర్ణించి చెప్పును. అనంతరము ఆనాటి అర్ధ రాత్రమునందే సఖి శ్రీకృష్ణునికడనుండి మరలివచ్చి రాధకు శ్రీకృష్ణుని అనురాగమును తెలుపును.

హరిరభిమానీ రజనిరిదానీమియమపియాతివిరామమ్ (8 వ అష్టపది)

మూడవనాటి రాత్రి దూతి రాధయొక్క అశక్తతను శ్రీకృష్ణునకు తెలుపుటకు వచ్చినది.

శ్లిష్యతి చుంబతి జలధరకల్పమ్
హరిరుపగత ఇతి తిమిరమనల్పమ్ (12 వ అష్టపది)

అని రాధ వర్ణించినదికదా! ఇంతలో చంద్రోదయమైనది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

బృందావనాంతరమదీపయదంశుజాలై
ర్దిక్సుందరీవదన చందనబిందు రిందుః (13 సర్గ - 1 శ్లో)

నాలుగవనాటి ప్రభాత సమయమున కృష్ణుడు రాధకడకు వచ్చినప్పటికిని

అథ కథమపి యామినీం వినీయ
స్మర శరజర్జరితాపి సా ప్రభాతే (8 సర్గ 1 శ్లో)

ఆనాటి సాయంకాలమున మాత్రమే

స వ్రీడమీక్షితసఖీవదనాం దినాంతే (10 సర్గ 1 శ్లో)

కృష్ణుడు ఆమెతో

"ప్రియే ! చారుశీలే" అని వేడుకొనగలిగినాడు.

ఇంతలో గాఢముగా చీకటి అలముకొన్నది.

ఏత త్తమాల దళనీల తమిస్రం
తత్ప్రేమ హేమ నికషోపలతాం తనోతి (11 - 3)

అనంతరము రాధ శ్రీకృష్ణుని చేరినది. వారి సంభోగముతో తెల్లవారినది. ఈ విధముగా అయిదవనాటి ప్రభాతముతో కథ ముగిసినది. ఇట్లు ఈ కావ్య కథ అయిదు దినములలో జరిగినట్లుగా ఊహింపవచ్చును.

ఇందు భాగవతమునందలి ద్వాదశ స్కంధములవలె పండ్రెండు సర్గలు కలవు. చతుర్వింశత్యక్షరాత్మకమగు గాయత్రీ మహా మంత్రము వలె ఇరువది నాలుగు గేయములు కలవు. కృష్ణైకతానాత్ముడగు జయదేవ మహాకవి ఇందు రాధా కృష్ణుల లీలలను మధురాతి మధురముగ చిత్రించినాడు. ఇవన్నియు పరమాత్ముని స్తోత్రములే సహృదయ హృదయాకర్షకములే.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఈ కావ్యమునందలి మధురకోమలకాంతమగు పదరచనము, గాంధర్వకళాకౌశలము, వైష్ణవధ్యానము, శృంగార రచనా నైపుణ్యము అనితరసాధ్యములు.

ఇందలి ఆలంకారికరచనము, సరళతరళరుచిర వాక్యశైలి మనోహరములు. సుదీర్ఘ సమాసములున్నను సులభ సుందరములు. మధుర మంజులములును.

మణిమయమకరమనోహరకుండలమండితగండముదారమ్
పీతవసనమనుగతమునిమనుజసురాసురవరపరివారమ్ (5-6)

శబ్దముల కూర్పులో కవిచూపిన నేర్పు అనన్య సామాన్యము.

ఉన్మీలన్మధుగంధలుబ్ధ మధుపవ్యాధూత చూతాంకుర
క్రీడత్కోకిలకాకలీ కలకల "మువంటి ప్రౌఢదీర్ఘసమాసములు

క్వాచిత్కములు. ఈ కవీశ్వరునకు వృత్త్యనుప్రాసము, అంత్యానుప్రాసము, యమకము మొదలగు శబ్దాలంకార రచనములందు ప్రీతి మెండు. చూడుడు!

కథితసమయేఽపి హరిరహహ న యయౌ వనం
మమవిఫలమిదమమలరూపమపి యౌవనం (13 - 1)

అనిల తరళకువలయ నయనేన
తపతిన సా కిసలయశయనేన (16 - 1)

సముదితమదనే రమణీవదనే చుంబనవలితాధరే
మృగమదతిలకం లిఖతి స పులకం మృగమివ రజనీకరే (15 - 1)

ఇట్లు ఎన్ని ఉదాహరణములైనను చూపవచ్చును. అల్పాక్షరములలో అనల్పార్థ రచనము కొన్ని తావులలో కన్పట్టును. పరిశీలింపుడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వేదానుద్ధరతే జగన్నివహతే భూలోకముద్బిభ్రతే (1 - 5)

ఆవాసో విపినాయతే ప్రియసఖీమాలాపి జాలాయతే (4 - 2)

సా రోమాంచతి సీత్కరోతి విలపత్యుత్కంపతే తామ్యతి (49)

ఇక అర్థాలంకార సౌందర్యమును స్థాలీపులాకన్యాయమున చూతము.

హృది బిసలతాహారో నాయం భుజంగమ నాయకః
కువలయదళశ్రేణీ కంఠే న సాగరళద్యుతిః
మలయజరజోనేదం భస్మ ప్రియారహితేమయి
ప్రహరసి హరభ్రాంత్యానంగ! క్రుధా కిముధావసి (3 - 1)

ఇందలి భ్రాంత్యలంకారము హృదయాకర్షకము. మన్మథుడు కృష్ణుని చూచి శివుడని భ్రమించినాడట! అతని హృదయమునందలి తామర తూడును చూచి సర్పమనుకొనినాడు. కంఠమునందలి నల్లకలువను చూచి కాలసర్పమనుకొనినాడు. గంధపు పూతను భస్మముగా భ్రమించినాడు. పూర్వము తనను శివుడు భస్మముచేసియుండుటచే ఆ వైరమును స్మరించి సమయముకొఱకు ఎదురుచూచుచున్న తను ఇపుడు అవకాశము చిక్కినదని భావించి అతనిపైకి దుమికినాడు. అందులకు కృష్ణుడు కినిసి నేను శివుడను కాదని మన్మథుని హెచ్చరించినాడు.

ఇట్టి మధురభావనలతో అలంకార సౌందర్యమును మేళవించి కమనీయ కావ్యముగ గీతగోవింద మహాకావ్యమును రచించి జయదేవ మహాకవి సాహిత్య ప్రపంచమున అగ్రతాంబూలము నందుకొనినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గీతగోవిందము - మధురభక్తి

మహాభక్తాగ్రగణ్యుఁడగు జయదేవ మహాకవి పరమభక్తి భావముతో కృష్ణైకతానాత్ముడై గీతగోవిందమును రచించెను. ఇయ్యది వాసుదేవ రతికేళికథాసమేతము. శృంగారముతో మేళవింపబడిన మధురభక్తియుత గ్రంథరాజము.

యది హరిస్మరణే సరసంమనో
యది విలాస కలాసు కుతూహలం
మధురకోమల కాంతపదావళీం
శృణు తదా జయదేవ సరస్వతీం (1-3)

ఈ కావ్య లక్ష్యములలో ప్రధానమైనది హరిస్మరణము. విలాసకలా కుతూహలము గౌణము. రతికేళితో కూడిన వాసుదేవుని గాథ ఇది. ప్రత్యక్షముగ గోచరించునది శృంగారమే. కాని పరిశోధించి పరిశీలనాత్మక దృష్టితో జూచినచో కావ్యమందంతటను భక్తియే మనకు గోచరించును. ఆత్మాశ్రయ కవియైన జయదేవుడు ఇందు తన దైవమును తనివిదీర వర్ణించినాడు.

ఈ కావ్యమునకు వ్యాఖ్యాతయైన కుంభరాణా దీనిని 'రాధా మాధవ సారస్యమ'ని పేర్కొనినాడు. ఇందు రాధా మాధవుల నాలంబనము జేసికొని శృంగారరస సర్వస్వము ప్రపంచింపబడినదను టలో అతిశయోక్తిలేదు. ఇంత శృంగారమయమైన ఈ కావ్యమును భక్తికావ్యములలో ఎట్లు చేర్పదగునని సందేహము కలుగకపోదు. అట్టి సందేహముగలవారికి జయదేవుడే

తత్సర్వం జయదేవపండితకవేః
కృష్ణైకతానాత్మనః
సానందాః పరిశోధయంతు సుధియః
శ్రీ గీతగోవిందతః (12-10)

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అని తానే చెప్పుకొనినాడు. తాను కృష్ణైకతానాత్ముడు. రమునుండి తొంగిచూచుచున్న ఆత్మభూతమైన ఇందలి ప్రధా భక్తిని విద్వాంసులు పరిశోధింతురుగాక యని జయదేవుని గదా!

మహాకావ్యము శృంగారముగాని వీరముగాని అంగిర నుండవలెనన్నది ఆలంకారికులమతము. ఇది మహాకావ్యము. శృంగారరసప్రధానముగనే నడచినదని గమనించితిమి. శృంగారరసప్రధానమగుచో వసంతఋతువర్ణనముచేయుట కుల నియమము. ఇకావ్యమున

వసన్తే వాసన్తీ కుసుమ సుకుమారై రవయవై
ర్భ్రమన్తీం కాన్తారే బహువిహితకృష్ణానుసరణాం
అమన్దం కందర్పజ్వర జనిత చింతాకులతయా
వలద్బాధాం రాధాం సరసమిదమూచేసహచరీ! (1-1)

వసన్తకాలము విరహులకు తాపకారణము. కృష్ణుడు తనకు దూ నున్నందున రాధ విరహము ననుభవించుచున్నది. శ్రీకృ రాధను విడిచి ఈ వసంతకాలమున లలితలవంగలతాపరిశీలన మలయ సమీరములుగల కోకిలకూజిత కుంజకుటీరములలో జనముతో విహరించుచున్నాడు. అంతియగాదు. కొందరిని చుం చున్నాడు. కొందరిని ఆలింగనముచేసికొనుచున్నాడు. ఇట్టి నున్న కృష్ణుని రాధకు జూపినది సఖి, రాధకు అసూయకలి అయినను ఆమె కృష్ణునియందలి ప్రేమతో విరహము అనుభవిం తన ప్రేమికుని వగలన్నియు స్మరించినది. ఎంతయో విరహా ననుభవించినది.

ఇట కృష్ణుడును అంతమంది స్త్రీలతో విహరి జూచిన రాధ

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"మా మియం చలితావిలోక్యవృతం వధూనిచయేన
సా పరాధతయా మయాఽపి నవారితాఽతి భయేన
క్షమ్యతామపరం కదాపి తవేదృశీనకరోమి" (3-7)

అని వాపోయినాడు. తన తప్పును క్షమింపుమనినాడు. ఇకెప్పుడును ఇట్టి విపరీత కృత్యములు చేయనని ప్రార్థించినాడు. రాధయందుగల ప్రేమతో కృష్ణుడును విరహబాధను అనుభవించినాడు.

ఇంతలో రాధయొక్క సఖివచ్చినది. రాధ విరహవేదనను తాళజాలకున్నదని చెప్పినది. అయినచో తనకడకు తీసికొనిరమ్మనినాడు గాని ఆమె విరహానల పీడితయై అడుగు ముందుకువేయ లేకపోయినది. ఈ అశక్తతను తెలిసికొని ప్రియుడే ఆమెకడకు వచ్చినాడు. రాధ అహంకారము నశింపలేదు. తనకడకు వచ్చిన ప్రియుని గెంటినది.

"యాహి మాధవ యాహి కేశవ
మా వద కైతవవాదం" (8–11)

అపుడు సఖి మరల రాధకు బోధచేసినది.

"హరి మవలోకయ సఫలయ వయనే" (9- 8-55)

ఈ ప్రబోధముతో రాధ కృష్ణునకు అనుకూలవతియయినది. కృష్ణుడు ఆమెతో మాటలాడుమని బతిమాలినాడు. తనను పరిరంభణాదులతోను, దంతనఖక్షతాదులతోను, శిక్షింపుమనినాడు. సఖీ ప్రబోధముతో రాధ మంజుతర కుంజతల కేళిసదనమున ప్రవేశించినది. ఆమె కృష్ణుని సేవించినది. కృష్ణుడు ఆమెను స్వాధీనపఱచుకొని సురతారంభమునకు గడంగినాడు. సురతాంతమున రాధ తనను సేవింపుమని కోరినది. ఆమె కోరికను కృష్ణుడు నెరవేర్చినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇట్లు రాధా కృష్ణుల విరహమును, సంభోగమును అతి
వర్ణించినాడు జయదేవ మహాకవి. ఈ ఇతివృత్తమును పరిశీలించ
ఇందు శృంగారరసమే గోచరమగునుగాని భక్తి ఎట్లు పొడ
అను ప్రశ్న ఉదయింపకపోదు. సూక్ష్మముగా బరిశీలించి
గోచరింపనిది భక్తి. జయదేవుడు భక్తి యను దివ్యౌష
శృంగారమను తేనెతో మేళవించి పాఠకులకందించి వారికి
కలుషజ్వరమును ఖండింప బూనినాడు.

ఇట్లు జగత్పితరులగు రాధా కృష్ణులను శృంగార క్రీడా
వర్ణించుటను పలువురు అపార్థముజేసికొనవచ్చును. తానిక
చేయనని చెప్పుటచే శ్రీకృష్ణుడు విటుడేయని పాఠకునకు
వచ్చును. అట్టి విటుడు కావ్యనాయకుడెట్లగును? అందును
మయమగు కావ్యమునకదియెట్లు సముచితముగానుండును?
పూర్వపక్షమే.

కుమార సంభవమునందు కాళిదాసు ఆది దంపతులగు
పరమేశ్వరుల కామక్రీడలను వర్ణించినాడు.

మమ్మటుడు తన కావ్యప్రకాశమున

"కిం తు రతిః సంభోగ శృంగారరూపా ఉత్తమ
విషయా నవర్ణనీయా తద్వర్ణనం హి స్వ పిత్రోః సంభోగ వర్ణ
అత్యంత మనుచితమ్"

సప్తమోల్లాసము 328 శ్లో. 12 వార్తికము

అని గర్హించెను. కాళిదాసునితో బోల్చినచో జయదే
వర్ణించిన శృంగారమే అధికమని తోచును.

రతి రభస హసితవదనే మంజుతర

కుంజతల కేళిసదనే (11-21-1,

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"సానందం నందసూనుః దిశతు పరతరం సమ్మదం మందమందం
రాధామాధాయ బాహ్వోః వివరమనుదృఢం పీడయన్" (11-9 శ్లో.)
ప్రియపరిరంభణ రభస వలితమివ పులకితమతి దురవాపం. (12-23)
ఉద్భూత స్సతయోర్బభూవ సురతారంభః ప్రియంభావుకః (12—2 శ్లో)

ఇట్టి శృంగార భావములెన్నియో వర్ణింపబడినవి. జగన్నాథ పండిత రాయలు రసగంగాధరమున

"యత్ర సహృదయానాం రసోద్బోధః ప్రమాణ సిద్ధస్తత్రైవ సాధారణీ కరణస్య కల్పనాత్, అన్యథా స్వమాతృ విషయక స్వపితృ రతివర్ణనేఽపి సహృదయస్య రసోద్బోధాపత్తేః. జయదేవాదిభిస్తు గీత గోవిందాది ప్రబంధేషు సకల హృదయ సమ్మతోఽయం సమయో మదోన్మత్త మత్తగజైరివ భిన్న ఇతి, న తన్నిదర్శనేన ఇదానీంతనేన తథా వర్ణయితుం సాంప్రతం"[1]

అని జయదేవకృతమగు సంభోగవర్ణనమును మదించిన గజముగా నిరసించినాడు.

ఇట్లు ఆలంకారికుల మతమునకు భిన్నముగా భక్తాగ్రగణ్యుఁడగు జయదేవ మహాకవి రాధా కృష్ణుల ప్రణయలీలలను ఈ విధముగా వర్ణించుటలో అభిప్రాయమేమైయుండునో పరిశీలింపవలసియున్నది.

దేవాది దేవుడగు పరమాత్ముని విటునిగాను, జగదేకమాత యగు రాధను అభిసారికగాను, వీరిరువురను ప్రేమోన్మాదులగాను వర్ణించుట క్షమింపరాని దోషము. కొందఱు పాశ్చాత్యులీ అభిప్రాయమునే భావమందిడుకొనిరి.

ఈ విధముగ మనము భావించినచో ఈ కావ్యమునకుగల ఆధిక్యమే దిగజారిపోవును. శృంగారమునకే ప్రాధాన్యమిచ్చి గీత గోవిందమును వ్రాసెనా ? పరమ భాగవతోత్తముఁడగు జయదేవుని

1. జగన్నాథ పండితరాయలు - రసగంగాధరము - ప్రథమాననము— రసదోష ప్రకరణము. పుట 64

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అభివాంఛితమదియేనా ? ఇట్టి గ్రంథమును వ్రాసిన కవిని భగవంతు కటాక్షించుటయా ? పరిశీలింతము.

సూక్ష్మ దృష్టితో నిష్కల్మష హృదయముతో పరమపా మగు భక్తిభావముతో గీతగోవిందమును పరిశీలించితిమేని ఇందలి హృదయము అవగతము కాకపోదు.

భాగవత సమాజమునందు జయదేవునికిగల కీర్తి అనన్య వైష్ణవ సమాజమునందు గీతగోవిందమునకుగల ఖ్యాతి అనూహ్య దేవాలయములన్నిటియందును జయదేవుని గేయములు గానము చే బడుచుండుట వాని పావిత్ర్యమును దెలుపుచున్నవని తెలిసి గలము. భక్తులు మధురాతి మధురమగు ఈ గేయములను భక్తి భరితముగా గానము చేసికొనుట ఎల్లరను ఆశ్చర్యచకితు గావించును.

ఈ కావ్యమున శ్రీకృష్ణుడే స్వయముగ స్వహస్తము పందొమ్మిదవ గేయమందలి సప్తమ చరణమును లిఖించెనని ఐతి ములు చెప్పుచున్నవి.

"స్మరగరళ ఖండనం మమ శిరసిమండనం దేహిపదపల్లవ ముదారం"

అను చరణ రచనాసమయమున కవికి "శ్రీకృష్ణుని శిర మహొకరి పాదమునుంచుటయా ?" అను సందేహము కలిగి నప్పటికి ఆపి స్నానార్థమరిగెనట. ఆ సమయమున జయదేవ ధారియై పరమాత్ముడే వచ్చి అద్దానిని పూరించెనట.

చంద్రదత్తుడు వ్రాసిన సంస్కృత భక్తమాలయందు విషయము ఎటింగింపబడినది.

"శిరస్యా దేహిమే పాదమిత్యర్థం, చ, కరం హృది
సమాయంతం స తద్దాతుం శశాకేశ్వరతాం స్మరన్
అన్యదన్వేషమాణోఽపి వ లేఖే తాదృశం పదం
సంస్థాప్య పుస్తకం స్నాతుం జగామ అన్యద్విచింతయన్

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తావజ్జయదేవరూపేణ కృష్ణ స్తత్ర సమాగతః
పద్మావతీమువాచాऽథ పుస్తకం దేహి మే ప్రియే
పద్మావతీ సమానీయ దదౌ తత్పుస్తకం ద్రుతం
గృహీత్వా పుస్తకం తత్ర జయదేవేన యత్కృతం
మనసా తల్లిలేఖాऽసౌ జయదేవస్వరూపదృక్
పునరుత్థాయ స స్నాతుం జగామాతిత్వరాన్వితః
కంచిత్కాలమతీత్యాథ జయదేవః సమాగతః
దేవా నభ్యర్చ్య భక్త్యా చ గృహీత్వా పుస్తకం పునః
మనసా కల్పితం పద్యంలిఖితుం తు సముద్యతః
దదర్శ తత్ర తత్పాదం నాలిఖద్యదయం పురా
అన్యేన లిఖితం జ్ఞాత్వా ప్రాహపద్మావతీం ప్రియాం
అయే కేనేద మాలేఖి తం జానాపి శుచిస్మితే
నాహమే తత్పదం పూర్వమలిఖం నాక్షరం మమ
ఇతి శ్రుత్వా వచ స్తస్య ప్రాహ పద్మావతీ ప్రియా
నాథ కోऽయం భ్రమస్తేऽద్య వచోऽబ్రవీత్
స్నాతుంగతస్తు తత్కాలే పునరాగత్య సత్వరం
గృహీత్వా పుస్తకం మత్తే లిఖిత్వా త్వం పునర్గతః
స్నాతు మేవం తు జానామి కోऽన్య స్త్వత్తోऽత్రలేఖకః
ఇతిశ్రుత్వా ప్రియావాక్యం జయదేవోऽతి విస్మితః
అహర్నిశం త మేవార్థం చింతయన్నాలభత్సుఖం
తస్మిన్దినే రాత్రిశేషే స్వప్నే శ్రీపురుషోత్తమః
ఉవాచ జయదేవం తు సుస్వప్నే ముముదే భృశం
స్వపత్నీం సుభగాం మేనే పురుషోత్తమ దర్శనాత్
తదారభ్యతిభక్త్యా వై పత్న్యా సహ హరిం భజన్
గాయ న్నైవ గీతగోవిందం తోషయామాస కేశవం
నిర్మాయ గీతగోవింద పుస్తకం పురుషోత్తమే
నివేద్య కృతకృత్యా అభూత్ జయదేవో మహామనాః"
ఇతి శ్రీ భగవద్భక్తి మాహాత్మ్యే జయదేవ చరితం నామ
ఏకోన చత్వారింశః సర్గః"[1]

1. భక్తమాల - చంద్రదత్తుడు — 23 వ సర్గ.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇట్లు స్పష్టముగ జయవదేవుని చరిత్రము చెప్పబడినది. ఇ పుక్కిటి పురాణమని త్రోసివేసినను భక్త సమాజమున జయదే డారాధింపబడుట ప్రమాణ సిద్ధమేగదా!

ఇట్టి భక్తుడు గీతగోవిందమున ప్రతిపాదించిన అంశము దెలిసికొనవలయును.

ఈ కావ్యమందలి శ్రీకృష్ణుడే పరమాత్ముడు. రాధాదేవి అనపాయినియగు ప్రకృతిశక్తి. వీరితోనుండు జీవచైతన్యమే చె శ్రీ రాధాకృష్ణుల సంయోగ మందామెకుగల కష్టసుఖార్తియే గు స్వామి. ఈ వేదాంతమే ఇందు ప్రతిపాదింపబడినది. రాధా మా వుల ప్రేమ జీవేశ్వరుల సంబంధమును దెలుపుచున్నది. గాన గీ గోవిందము భక్తిరసాత్మకమగు పవిత్రగ్రంథరాజము. రాధా కృష్ణు శృంగారలీలలతోగూడిన ఈ శృంగారమును మధురభక్తి యందు ఆలంకారికులు భక్తిని రసముగా అంగీకరింపలేదుగాని రూపగోస్వా మధుసూదన సరస్వతియు భక్తిని రసముగా జెప్పి అదియే మధు భక్తియని స్థిరీకరించినారు.

భక్తియననేమి? భజ అనుధాతువునుండి భక్తి ఏర్పడి భగవంతుని భజించుట అని యర్థము.

"సా త్వస్మిన్ ప్రేమరూపా"[1] అని నారదుడు. అనగా నిష్కా మగు భక్తి ప్రపంచ సౌఖ్యములను వీడి భగవంతుని మాత్ర కోరును.

"దేహ బుద్ధ్యాతు దాసోఽహం జీవబుద్ధ్యా త్వదంశకః
ఆత్మబుద్ధ్యా త్వమేవాహ మితిమే నిశ్చితామతిః"[2] నా. భ. సూ

---

1 నారద భక్తి సూత్రములు - సూత్రము - 2 పుట 17

2 ,, ,, రామకృష్ణమఠ ప్రచురణ.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

భగవంతునియందు ప్రేమ యనిన జీవాత్మ పరమాత్మ లకైక్య మనియే చెప్పవలయును.

"నారదస్తు తదర్పితాఖిలాచరతా తద్విస్మరణే
పరమ వ్యాకులతేతి"[1] నా. భ. సు - 19

నారదుని ప్రకారము భక్తియనగా ఒకడు తన సర్వస్వమును భగవంతునకు సమర్పణముజేసి ఆయనకు శరణాగతుడై ఆయన ఎప్పుడైనను మఱచినయెడల భక్తుడు అధికమగు చింతకు గురియగునని భావము.

గోపికలు ఏ పనిచేసినను తన్మయులై చేయుచుందురు. వీనిని పరిశీలించినచో సర్వకాల సర్వావస్థలయందును భగవంతుడు మనయొద్ద ఉన్నాడనియే భావింపవలయును. ఇట్టి భావముగలవాడే మహాకవి జయదేవుడు.

శాండిల్యుడు తన భక్తి సూత్రములలో

"సా పరానురక్తిరీశ్వరే"[2] అని చెప్పినాడు. భగవంతునియందు అమితమగు ప్రేమగలిగియుండుటయే భక్తియని దెల్పినాడు.

శాండిల్య తత్త్వసుధ అను మరొక గ్రంథమున ఆతడే

"సర్వస్మాదధికః స్నేహోభక్తిరిత్యుచ్యతే"[3]

అని చెప్పినాడు.

ఈ సందర్భమున సాధురామ్‌గారు వ్రాసిన వాక్యములను జూతము.

"సృష్ట్యాదినుండి మానవుడు తనను భగదర్పణముకావించు కొనుటకై కుతూహలపడినాడు. ఆయర్పణము ప్రార్థనారూపమును ధరించి తన సృష్టికర్తయగు పరమాత్ముని ఆర్చించుదశను పొందినది

1 నా. భ. సూ — 19 పుట 120. రామకృష్ణమఠ ప్రచురణ,
2 3 శాండిల్యభక్తిసూత్రములు — 2 సూ ప్రథమాధ్యాయం—2వ సూ—పుట 3

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రుతులయందును వివిధ మత గ్రంథములయందును ఈ విషయ
గోచరించును.[1]

(Right from the begining of creation man has felt the urge of submitting himself to the will of God. This urge has manifested itself in prayers and the worship of his creator which we find in all the scriptures and revealed books of different religions)

కఠోపనిషత్తునందు

"నాయం ఆత్మాప్రవచనేన లభ్యో
న మేధయా న బహునాశ్రుతేన
యమ్ ఏవైష వృణుతే తేన లభ్యం
తస్యైష ఆత్మా వివృణుతే తనూంస్వామ్"

ద్వితీయవల్లీ – 23 శ్లో.

భగవంతుని ఆశీస్సులు పొందినవారికే జ్ఞానము కల్గునని కఠోపనిషత్తు చెప్పినది.

శ్వేతాశ్వతరోపనిషత్తునందు

"యస్యదేవే పరాభక్తి ర్యథా దేవేతథాగురౌ
తస్యైతే కథితా హ్యర్థా ప్రకాశంతే మహాత్మనః"[2]

నిజమైన భక్తిని ప్రకటించినవానికే భగవత్సాక్షాత్కారము లభించును అని శ్వేతాశ్వతరోపనిషత్తు చెప్పినది.

---

1 Essays on Sanskrit Lit — by Sadhu Ram.

2 శ్వేతాశ్వతర ఉపనిషత్తు - పుట 76 – 6 అధ్యాయం – 23 శ్లో.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

భగవద్గీతలో

మయ్యావేశ్య మనో యేమాం నిత్యయుక్తా ఉపాసతే
శ్రద్ధయా పరయోపేతాస్ తేమే యుక్తతమా మతాః"[1]

అని పరమాత్ముడే చెప్పినాడు

"భజంత్య అనన్యమనసో జ్ఞాత్వాభూతాదిమ్ అవ్యయం"[2]

భాగవతమున

నిర్విణ్ణానాం జ్ఞానయోగో న్యాసినామ్ ఇహకర్మసు
తేషు అనిర్విణ్ణ చిత్తానాం కర్మయోగస్తు కామినామ్
యదృచ్ఛయా మత్ కథాదౌ జాత శ్రద్ధస్తుయః పుమాన్
న నిర్విణ్ణో నాతిసక్తో భక్తియోగోఽస్య సిద్ధిః 11 స్కం॥ 20 అ॥ 78 శ్లో

అను శ్లోకమునందు సానుభూతి, ఆత్మార్పణము అనునవి భక్తుని లక్షణములుగా పేర్కొనబడినవి. ఈభక్తిసూత్రముల కనుగుణముగనే జయదేవుడు పరమాత్మునకు తన్నర్పించుకొనినాడు.

రూపగోస్వామి 'భక్తిరసామృత సింధువు' అను గ్రంథమునందు మధురభక్తినిగురించి ఇట్లు చెప్పినాడు.

"విభావాద్యైః స్వాద్యతాం నీతో మధురాఖ్యాః స్థాయిభావ ఏవ మధురోనామ భక్తిరసః సంపద్యతే స ఏవరసేషు సర్వేషు శ్రేష్ఠ్య మధికరోతి"

1 భగవద్గీత – 12 అధ్యాయం – 2 శ్లో.
2 ,, 9 ,, 13 ,,

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తథాచోక్తం గోస్వామిపాదేన.

"ఆత్మోచితై ర్విభావాద్యైః పుష్టింనీతా సతాం హృది
మధురాఖ్యో భవేద్భక్తిరసోఽసౌ మధురారతిః
నివృత్తా నృపయోగిత్వాతీ దురుహత్వాదయాం రసః
రహస్యత్వాచ్చ సంక్షిప్య వితతాం గోప్యే లిఖ్యతే"[1]

అని మధురభక్తిని స్థాపించినాడు.

అతడే ఉజ్జ్వల నీలమణియను గ్రంథమునందు

"ముఖ్యరసేష పురాయః సంక్షేపేణోదితా రహస్యత్వాత్
పృథగేవ భక్తిరససరాట్ సవిస్తరేణోచ్యతే మధురః"[2]

వక్ష్యమాణైర్విభావాద్యైః స్వాద్యతాం మధురారతిః
నీతా భక్తిరసః ప్రోక్తో మధురాఖ్యోమనీషిభిః

"స్థాయీ భావోఽత్ర శృంగారే కథ్యతే మధురారతిః
సవిప్రలంభః సంభోగ ఇతి ద్వేధోజ్జ్వలోమతః[3] (ఉజ్జ్వలనీలమణి)

అని వ్రాసెను. ఈ ఉజ్జ్వలనీలమణి కారుడు చెప్పిన సిద్ధాంతము ధ్వన్యాలోక కర్తయు.

"శృంగార ఏవ మధురః పరః ప్రహ్లాదనోరసః" ధ్వన్యాలోక - 2,7

అని అంగీకరించినటుల కన్పట్టుచున్నది.

కవికర్ణ పూరునియొక్క మతమునందును ప్రేమరసము మధుర రసముకంటె భిన్నముకాదు. రాధాకృష్ణుల దివ్యమగు శృంగారము ఇందుదహరించినాడు. అన్ని రసములు ప్రేమరసమునందే అంతర్భ వించునని చెప్పినాడు.

---

1 భక్తిరసామృత సింధు - దక్షిణవిభాగ - పంచమలహరి - 1-2, పిపి 45

2 ఉజ్జ్వలనీలమణి - రూపగోస్వామి — నాయకభేదా; 2, పి పి 4

3 ఉజ్జ్వలనీలమణి - రూపగోస్వామి - పి పి 5, 338, 506

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"ప్రేమరసో సర్వేరసాః అంతర్భవంతీత్యత్ర
మహీయా నేవ ప్రపంచః"

"ఉన్మజ్జంతి నిమజ్జంతి ప్రేమ్యఖండ రసత్వతః
సర్వేరసాశ్చ భావాశ్చ తరంగా ఇవ వారిధా."[1] (కవికర్ణపూరః)

ఈ భావమునే భాగవతముగూడ సమర్థించుచున్నది.

"ఏతే చాంశకాలాః పుంసః కృష్ణస్తుభగవాన్ స్వయం"[2]

ఇందు ప్రేమరసమే అఖండమైనదని సూచింపబడినది.

శ్రీ మధుసూదన సరస్వతియు మధురభక్తిని వక్కాణించినాడు. ఇతడు భగవద్భక్తిరసాయన మను గ్రంథమును రచించినాడు.

"ద్రుతస్య భగవద్ధర్మాత్ ధారావాహికతాం గతా
సర్వేశే మనసో వృత్తిర్భక్తి రిత్యభిధీయతే"[3]

ఇందు భక్తిని నిర్వచించినాడు. సర్వేశ్వరునియందు మనస్సును లగ్నముచేయుటయే భక్తి.

"భగవాన్ పరమానంద స్వరూపః స్వయమేవ హి
మనోగత స్తదాకారో రసతామేతి పుష్కలం"[4] 1 - 10 - 45

పరమానంద స్వరూపుడైన భగవంతుని మనస్సునందు ప్రతిబింబింప జేసికొని స్థాయీభావమును పొంది రసమును పొందుటయే మధుర భక్తియని సిద్ధాంతము.

---

1 కవికర్ణపూరుడు - అలంకారకౌస్తుభ - పంచమకిరణ - పుటలు 141 - 149.

2 భాగవత - 1 - 3 - 28

3 భక్తిరసాయనము — మధుసూదన సరస్వతి -
ఉల్లాసం 1 - 3 - 33 శ్లో -

4 భక్తిరసాయనం - ప్రథమోల్లాసం - శ్లో 10. పుట 4;
మధుసూదన సరస్వతి.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"విభావో ద్వివిధః. ఆలంబనవిభావః. ఉద్దీపనవిభావశ్చ. తత్ర ఆలంబనవిభావో భగవాన్. ఉద్దీపనవిభావః తులసీ చందనా... అనుభావో నేత్ర విక్రియాదిః. వ్యభిచారిణో భావాః నిర్వేదాదయః వ్యక్తీభవద్భగవతాకారతారూప రసాఖ్యః స్థాయీభావః, పరమానంద సాక్షాత్కారాత్మకః ప్రాదుర్భవతి. స ఏవ భక్తియోగ ఇతి. ... పరమం నిరతిశయం పురుషార్థం వదంతి రసజ్ఞాః"

అని భగవదాకారతా చిత్తవృత్తి భక్తిరసమునకు స్థాయీ భావమని మధుసూదన సరస్వతి చెప్పియున్నాడు. ఈ చిత్తవృత్తి ఫలము భగవద్రతియే.

ఈ మధురభక్తిని ఆచార్యశ్రీ పింగళి లక్ష్మీకాంతముగా... ఇట్లు వ్రాక్కుచ్చిరి.

"ఈ రతిలో ప్రేయోభావ మిమిడియున్నది. ప్రేమలేని ... సాయుజ్య సుఖమునీయజాలదు. ప్రేమరహితుడైన భక్తుడు భగవ... నకు దూరుడగును. ప్రేమతో నిండిన భక్తుడు భగవంతుని పాదము... ముద్దిడుకొనుచు, ఆయనచే ముద్దిడుకొనగోరుచు, తమ యిరువు... హృదయైక్యమును భావించుకొనును. ప్రేమ భక్తికి సజాతీయ... ఈ ప్రేమ మిళిత భక్తియే మధురాతి మధురమైన ప్రణయము... పరిణమించును. ఆ భక్తుడు తాను ప్రేయసిగా భగవంతుడు ప్రియుని... విరహబాధ ననుభవించుచు ఒక్కొక్కప్పుడు భగవంతుడు తన... లిలో చేరినట్లు మానసిక సుఖము ననుభవించును. ఆ క్షణము... అతనికి సాయుజ్య సుఖము కలుగును. జీవన్ముక్తుడగును. అట్టి భ... చేసెడి చేష్టలు, పలికెడి మాటలు, లోకమునకు విపరీత కృత్యము... తోచినను భగవంతునకు మాత్రము మురిపెంపు చెయ్యలేయు... ఒక్కొక్క భక్తుని మన స్తత్వమునుబట్టి భక్తితో ప్రేమ కలిసియు... ననియు అది ప్రణయముగామారి శృంగారముగా పర్యవసించును...

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

రత్యాలింగితమైన ఈ భక్తినే వైష్ణవ సంప్రదాయమున మధురభక్తి యనియు నందురు"[1]

శ్రీ లక్ష్మీకాంతముగారి యభిప్రాయములు జయదేవుని గీతగోవిందమున సమన్వయింపవచ్చును. అట్టి మధురభక్తియే గీతగోవింద మహాకావ్యమున ప్రతిపాదింపబడినది.

"పశ్యతి దిశి దిశి రహసి భవంతం
త్వదధర మధుర మధూని పిబంతం"
నాథ! హరే! జగన్నాథ! హరే! (గీ. గో 12 1)

త్వరితము పైతి న కతమభిసారం
హరిరితి వదతి సఖీ మనువారం. (12-5)

శ్లిష్యతి చుంబతి జలధరకల్పం
హరిరుపగత ఇతి తిమిరమనల్పం (12-6)

భవతి విలంబిని విగళిత లజ్జా
విలపతి రోదితి వాసక సజ్జా (12-7)

శ్రీ జయదేవ కవేరిద ముదితమ్
రసికజనం తనుతా మతిముదితం (12-8)

ఈ అష్టపదియందు శ్రీ కృష్ణపరమాత్మునియొక్క దర్శనమందును భాషణమందును స్పర్శనమందును రాధ తాదాత్మ్యమును జెందినది. భగవానుడు సర్వాంతర్యామి. కావుననే అన్ని దిక్కులయందును రాధ చూడగలిగినది. ప్రేయసిగాన పరమాత్ముని చుంబింప గోరినది. అతనికొఱకు తపించినది. ఇట్లు కావ్యమునంతటిని స్థూలముగ సమన్వయము చేసికొనవచ్చును. ఈ విషయములను శ్రీ చల్లా

1 సాహిత్య శిల్ప సమీక్ష — ఆచార్య పింగళి లక్ష్మీకాంతముగారు పుట 161 - 65

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

పిచ్చయ్యశాస్త్రిగారి గీతగోవింద రహస్యమున విపులముగా చూడ గలము [1]

జీవుడు ముక్తిని బొందుట యిందలి విషయము. ముక్తియన నేమి ? దేహేంద్రియాది రూపమైన ఉపాధితో తాదాత్మ్యధ్యాస కర్తృత్వమును పొంది భోక్తృత్వమును పొంది అనేకానర్ధయుక్త గోచరించుచున్న ఆత్మ స్వజాతీయ విజాతీయ స్వగత భేదములను వి నాడి తన శుద్ధ స్వరూపమున స్థితమగుటకే ముక్తియనుచున్నారు.

జీవులు పరబ్రహ్మకు నిత్యదాసులనియు, కనుక భగవంతునితో ఎడబాటుపొందక పరమాత్ముని సాన్నిధ్యమునందు స్థితమగుటయే ముక్తియనియు వైష్ణవ సమాజాభిప్రాయము. ప్రాకృత స్త్రీ పురుష భావములను పొందినట్టి జీవుడు ఆ యా ఉపాధులను విడిచి రాధా భావమును పొందగల్గిన స్థితియే ముక్తియని వైష్ణవ సిద్ధాంతము. ఇదియే మధురభక్తియని సర్వజనాభిప్రాయము.

ఈ సందర్భమున డా॥ ఎస్. సి. ముఖర్జీగారి [2] అభిప్రాయము జూతము.

---

1 చూడుడు – గీతగోవింద రహస్యము - శ్రీ చల్లా పిచ్చయశాస్త్రిగారు.

2 Jaydev presents Radha in his work has symboli zing the Eternal love for Krishna. Symbolically speaking, the whole story to represnt the Journey of the Holy SOUL to Krishna, the path of glory, which abounds in then everlasting peace and the desired Salvation .... The presiding sentiment of his Kavya is Erotic Madhurya. So it can be designated Erotic religious work of the medivel times. However the quick popularity of the work was due to its literary charm and Erotic religious sentiment

Dr S. C. Mukharji – A study of Vaishnavisum ancient and medival Bengal – పుట 95.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"జయదేవుడు తన గీతగోవిందమున రాధను శ్రీ కృష్ణ పరమాత్మని యెడల శాశ్వతమగు ప్రేమకు చిహ్నముగ సంకేత పఱిచినాడు. ఈ కావ్యమంతయు ఆత్మ పరమాత్మను జేరి ముక్తిని బొందు మార్గమునకు సంకేతముగా వర్ణింపబడినది.

ఇందు మధురభక్తి ప్రాధాన్యమును వహించినది. ఇది మధ్య యుగమునందలి ఉత్తమ శృంగారయుత భక్తికావ్యముగ ప్రసిద్ధిగాంచి నది. ఇందున్న మధుర భక్తివలనను, శబ్ద సౌందర్యమువలనను గీత గోవిందము సర్వజనాదరణీయమైనది."

డా॥ ముఖర్జీగారు వ్రాసినట్లు గీతగోవిందమున వర్ణింపబడిన రాధ జీవాత్మయే. ఇందలిసఖియేగురుడు. త్రిగుణ సంసర్గమున జీవుడు పరమాత్మనుండి విశ్లేషణము ననుభవించుచు దోదూయమానాం తరాత్ముడగుటయును, ఆచార్యుడు పరమాత్మను పొందుటకు అతనికి మార్గదర్శకుడై ప్రియమొనర్చుటయును, ఈవిధముగా జీవుడు పరమాత్మ సాయుజ్యమునందుటయును ఇక్కావ్య పరమార్థము. జయ దేవుల కావ్యరచనా ప్రయోజనమిదియేయని గ్రహింపగలము.

"వాగ్దేవతా చరిత చిత్రిత చిత్తసద్మా
పద్మావతీ చరణ చారణ చక్రవర్తీ
శ్రీ వాసుదేవ రతికేళి కథాసమేత
మేతం కరోతి జయదేవ కవిః ప్రబంధం" (గీ. గో - 1-2)

ఈ శ్లోకమునకు ఇరువురు వ్యాఖ్యాతలు వ్రాసిన విషయము లను జూతము

"అత్రరాగిముముక్షు సాధారణ ప్రవృత్త్యర్థం సకలజన మనో

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

హారం శృంగారరసగర్భం భగవత్ కేళి వర్ణనరూపం కావ్యం క్రియ
ఇత్యభిధేయం ప్రతిజానితే.[1]" అని శంకర మిశ్రుడును,

"కవిః ఇదానీం సకల కలి కలుషహారి హరిచరితానుస్మ
సరసతాపాదనేన తద్భాక్తాన్ అనుగృహ్ణాన్ సముచిత ఇష్ట దేవతాభా
భావితాంతఃకరణ సత్ఫలభూతం శృంగారోత్తరం ప్రబంధం క
ప్రతిజానీతే."[2] అని కుంభరాణాయును వ్రాసిరి.

రాగులకొఱకును, ముముక్షువులకొఱకునుగూడ వ్రాయబ
గ్రంథము ఇది

"శృంగారీచేత్ కవిః కావ్యే తదా రసమయం
జగత్"[3] అని సంజీవనీ వ్యాఖ్యాకారుడు
తన అభిప్రాయము ప్రకటించినా

కావున కావ్యమును రసమయ మొనరించుటకు కవి శృం
యైనాడేమో ?

'యది హరిస్మరణే' అని ప్రధానమగు హరిస్మరణము కా
మందంతటను స్పష్టముగ గోచరించును.

నాందీశ్లోకమును బరిశీలింతము.

"మేఘైర్మేదుర మంబరం.... రహః కేళయః (1-1)
"ఆకాశము మబ్బులతో నిండినది. చీకటి ఆవరించినది. రా
ఈ కృష్ణుడు భీరువు. నీవే ఇతనిని ఇల్లు చేర్పవలయును." ఇ

1 శంకరమిశ్రుడు – రసికప్రియ వ్యాఖ్య, పుట–6
2 కుంభరాణా రసమంజరీ వ్యాఖ్య, పుట 6
3 సంజీవనీ వ్యాఖ్య పుట–8

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

భావము మనకు ఆశ్చర్యము కలిగింపకపోదు. కృష్ణుడు పరమాత్మ గదా! అతడు భయపడుటయేమి? రాధకన్న అల్పవయస్కుడా? పరమాత్మునిగా వర్ణింపబోవు కృష్ణుని భీరువని వర్ణించుట అనౌచిత్యముగదా! ఈ విషయమునే

'సానందాః పరిశోధయన్తు' అని పాఠకులను కవి హెచ్చరించినాడు. అపార్థము జేసికొనవలదనినాడు.

పరిశోధించినచో మనకు ఇందలి అంతరార్థము సువ్యక్తమగును.

ఓ రాధా! ఈ శ్రీకృష్ణుడు నామరూప క్రియారహితుడైన పరమాత్ముడు. అట్టివాడు నామరూపములతో జీవదశ చెంది కల్పిత సంసారమునుండి యెట్లు స్వస్థానమును జేరుదునోయని భయపడు చున్నాడనియు అందువలన నీవే యితనిని గృహము చేర్పవలయును అనగా స్వస్థానమును జేర్పుమనియు నిందలి గూఢార్థము.

పరమాత్ముడు జీవదశ చెందినటుల

"కంసారి రపి సంసార వాసనా బద్ధ శృంఖలాం"
రాధామాధాయ హృదయే తత్యాజ వ్రజ సుందరీః (గీ. గో 3.)

అను శ్లోకమునందు స్పష్టముగా జయదేవుడు చెప్పియున్నాడు. ఈ ఉపదేశమును నందుడు చేసెననగా గురుస్థానముననున్న ఆచార్యుని ప్రబోధము.

కావ్యమునందు నాయకుని ప్రవేశపెట్టుచు చేసిన స్తుతి గేయము నందు పరమాత్ముని దివ్యలీలలనన్నిటిని సుందరముగ వర్ణించినాడు.

ద్వితీయాష్టపదియందు శ్రీకృష్ణుని స్వరూప రూప గుణ విభూతులను అభివర్ణించినాడు. పరమాత్మునిగ, ప్రేమికునిగ, కావ్యనాయకునిగ ఇందు చక్కని పదజాలముతో శ్రీకృష్ణుని స్తుతించుట జయదేవుని కవితా వైచిత్ర్యమునకు, భక్తి విశేషమునకు ఉదాహరణము కాగలదు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ప్రేమికునిగ వర్ణించిన విధము—

శ్రితకమలా కుచమండల ధృతకుండల ఏ
కలిత లలిత వనమాల !
దినమణి మండల మండన
జనరంజన
యదుకుల నలినదినేశ
సురకుల కేళినిదాన
అమలకమల దళలోచన
జనకసుతా కుచభూషణ
అభినవజల ధరసుందర
శ్రీ ముఖచంద్ర చకోర

కావ్య నాయకునిగ వీరోచిత కృత్యములను—

కాళియ విషధరగంజన
మధుముర నరకవినాశన
జితదూషణ
సమరశమితదశకంఠ
ధృతమన్దర" అని వర్ణించెను

పరమాత్మునిగ—

భవఖండన
మునిజనమానస హంస
భవమోచన
త్రిభువన భవన నిదాన
తవచరణే ప్రణతావయ మితిభావయ ఏ
కురు కుశలం ప్రణతేషు" అని అభివర్ణించెను.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సర్గాంతములందు మంగళ శ్లోకములను వ్రాసి కావ్యమును భాగవతకోటికి నిత్య పఠనీయముగ జేసెను.

ప్రథమ సర్గ స్మితమనోహారీ హరిః పాతువః

ద్వితీయ ,, హరతు వః క్లేశం నవః కేశవః

తృతీయ ,, వః క్షేమం కటాక్షోర్మయః

చతుర్ధ ,, తనోతు భవతాం శ్రేయాంసి కంసద్విషః

పంచమ ,, అవతు త్వాం దేవకీనందనః

షష్ఠమ ,, గోవిందస్య జయంతి సాయమతిథి
ప్రాశస్త్యగర్భాంగిరః

సప్తమ ,, అస్తు జగదానందాయ నందాత్మజః

అష్టమ ,, కంసరిపో స్సమర్పయతు వశ్శ్రేయాంసి వంశీరవః

నవమ ,, శ్రీ గోవిందపదారవింద మశుభస్కందాయ
వందామహే

దశమ ,, స ప్రీతిం తనుతాం హరిః

ఏకాదశ ,, మానసరాజ హంసనిభతాం
దేయాన్ముకుందో ముదమ్

ద్వాదశ ,, వ్యాపారాః పురుషోత్తమస్య దదతు
స్ఫీతాం ముదమ్

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇటులనే ప్రతిగేయముయొక్క అంతమునందును స్వనామాంకితముద్రతో తనభక్తి భావమును ప్రకటించుచు లోకమునందలి కల్మషమును హరింపజేయ బూనినాడు.

శ్రీ జయదేవ కవేరిద ముదితముదారం
శ్రుణు శుభదం సుఖదం భవసారమ్
కేశవ ! ధృత దశవిధరూప జయ జగదీశ హరే

తవచరణే ప్రణతావయమితి భావయ ఏ
కురు కుశలం ప్రణతేషు జయ జయదేవ హరే
శ్రీ జయదేవ కవేరిదముదితం కురుతే ముదం ఏ
మంగళ ముజ్జ్వలగీతి.... జయ జయదేవ హరే

శ్రీ జయదేవ భణిత మిద ముదయతి హరచరణ స్మృతిసారం
సరసవసన్తసమయవనవర్ణన మనుగత మదన వికారం

శ్రీ జయదేవభణితమిద మద్భుత కేశవ కేళిరహస్యం
బృందావనవిపినే లలితం వితనోతు శుభాని యశస్యం

శ్రీ జయదేవభణితమిద మతిశయ మధురిపు నిధువనశీలమ్
సుఖముత్కంఠిత గోపవధూ కథితం వితనోతు సలీలమ్

వర్ణితం జయదేవకేన హరేరిదం ప్రవణేన
బిందు బిల్వసముద్ర సంభవ రోహిణీ రమణేన

శ్రీ జయదేవభణితమిద మధికం యదిమనసా నటనీయమ్
హరి విరహాకుల వల్లవయువతి సఖీవచనం పఠనీయమ్

శ్రీ జయదేవ భణితమితిగీతం
సుఖయతు కేశవపదముపనీతమ్

Dr. Urmila Sharma Collection, Varanasi

భణతి కవి జయదేవే విరహ విలసితేన
మనసి రభస విభవే హరిరుదయతు సుకృతేన 10

శ్రీ జయదేవే కృతహరిసేవే భణతి పరమరమణీయమ్
ప్రముదిత హృదయం హరిమతిసదయం నమత సుకృతకమనీయమ్ 11

శ్రీ జయదేవ కవేరిద ముదితమ్
రసికజనం తనుతాం అతిముదితమ్ 12

హరిచరణ శరణ జయదేవ కవిభారతీ
వసతు హృది యువతిరివ కోమల కలావతీ 13

శ్రీ జయదేవ భణిత హరిరమితమ్
కలి కలుషం జనయతు పరిశమితమ్ 14

ఇహరసభణనే కృతహరిగుణనే మధురిపుపదసేవకే
కలియుగచరితం న వసతు దురితం కవినృపజయదేవకే 15

శ్రీ జయదేవ భణితవచనేన
ప్రవిశతు హరిరపి హృదయమనేన 16

శ్రీ జయదేవ భణిత రతివంచిత ఖండిత యువతివిలాపం
శృణుత సుధామధురం విబుధా విబుధాలయ తోఽపి దురాపం 17

శ్రీ జయదేవ భణిత మతిలలితం
సుఖయతు రసికజనం హరిచరితమ్ 18

జయతి జయదేవకవి భారతీభూషితం
మానినీ జన జనితశాతమ్ 19

శ్రీ జయదేవ భణిత మధరీకృత హారముదాసితవామం
హరివినిహితమనసా మధిలిష్ఠతు కంఠతటీమ విరామం 20

CC0. In Public Domain, Digitizagtion by eGangotri
Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

విహితపద్మావతీ సుఖసమాజే
భణతి జయదేవ కవిరాజరాజే

శ్రీ జయదేవ భణిత విభవద్విగుణీకృత భూషణభారం
ప్రణమత హృదివినిధాయ హరిం రుచిరం సుకృతోదయసారం

శ్రీ జయదేవ భణిత మిదమను వదనిగదితమధురిపుమోదం
జనయతు రసికజనేషు మనోరమరతిరస భావవినోదమ్

శ్రీ జయదేవవచసిరుచిరే హృదయం సదయం కురుమండనే
హరిచరణ స్మరణామృత నిర్మిత కలికలుషజ్వరఖండనే

ఇటుల ఇరువదినాల్గు గేయములందును తన భక్తి ప్రపత్తులను కావ్యరచనోద్దేశమును, కృష్ణైకతానాత్మత్వమును ప్రకటించుకొనెను.

జయదేవమహాకవి యిట్లు ఈ కావ్యమునందు శృంగారమును భక్తిని మేళవించి మధురభక్తియుతముగ గానముచేసి వైష్ణవసమాజమునకు ప్రాతః స్మరణీయుడయినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ గీతగోవిందము - తత్త్వప్రతిపాదనము

సంసార సాగరమున నిరంతరము మునుగుచు తేలుచుండెడివారి మానసములను దుఃఖమునుండి విముక్తిపఱచి పరమానందమగు తన రూపమును పొందునట్లు చేయుటకై కరుణామయుడును, ఆపద్బాంధవుడు నగు పరమాత్ముడు ధర్మావబోధకమగు వేదరూపమున అవతరించియున్నాడు. కాలముగతించినకొలది వేదముల తాత్పర్యము దురవగాహముకాగా భగవానుడు పురాణేతిహాస కావ్యాదిరూపమున ఆవిర్భవించియున్నాడు. వేదార్థములను నిరూపించుటయే భారతీయ కావ్యాదర్శము.

భారతీయ ధర్మమునందును, సంస్కృతియందును ఆధ్యాత్మిక భావము ప్రాధాన్యమును వహించియున్నది. ఆధ్యాత్మిక తత్త్వము భారతీయతయొక్క ఆత్మ. భారతీయ ధర్మమునకు ఆధ్యాత్మికతయే మూలభూతము. ఇది సనాతమును, శాశ్వతమును. ప్రాచీన భారతీయ సాహిత్యమంతయు అట్టి ఆధ్యాత్మిక తత్త్వముపై ఆధారపడి రచింపబడినదియే. అందులకు దూరమగు కావ్యములు సార్వజనీనములు సార్వకాలీనములునను గానేరవు. వేదాంతార్థ స్ఫురణములేని కావ్యములు అమృతత్వమును పొందలేవు.

పన్నెండవ శతాబ్దమున భారతదేశము మ్లేచ్ఛుల ఆక్రమణమునకు గురియయినది. నాస్తిక భేదభావములుద్భవించి వేదార్థవిరుద్ధ భావములు ప్రచారములగుచున్నవి. అట్టి దురభిప్రాయములను నిరస్తముచేసి వివేక దృష్టి కోల్పోయినవారికి వేదాంతార్థము నెఱింగించి పరమకల్యాణమును ప్రసాదించు భావముతో పరమ భాగవతోత్తముడగు జయదేవ మహాకవి శ్రీ గీతగోవింద మహాకావ్యమును లోకమున కందించి మహోపకార మొనర్చినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కలియుగ ప్రభావమువలన ప్రజలయందు ధర్మదృష్టి నశించినది, కావుననే దశావతార వర్ణన శ్లోకమునందు

"మ్లేచ్ఛాన్ మూర్ఛయతే"

అనియును,

"ఇహరస భణనే కృతహరిగుణనే మధురిపు పదసేవకే
కలియుగ చరితం న వసతు దురితం కవినృపజయదేవకే" (16-8)

అనియును

"శ్రీ జయదేవవచసి రుచిరే హృదయం సదయం కురుమండనే
హరిచరణ స్మరణామృత నిర్మిత కలి కలుషజ్వర ఖండనే" (24-8)

అనియును నుడివినాడు. ఈ హరిచరిత్రమును స్మరించుటవలన కలి యుగమునందలి పాపములంటవు. అంతేయగాదు. ఈ స్మరణము కలి కలుషజ్వరమును ఖండించు మహత్తరమగు ఔషధరాజము. కావున జయదేవుని వాక్కులయందు మనస్సు నిల్పుడని కోరినాడు కవీంద్రుడు.

ఈ గీతగోవిందకావ్యమున దివ్యాతి దివ్యమైన భగవద్రహస్యము గర్భితమైయున్నది. వశీకరణమంత్రముచే ప్రజలా కర్షింపబడినట్లు భక్తజనులా కృష్టులగుట కిదియే కారణము. ఇందు శ్రీకృష్ణ పరమాత్ముని గుణగణములు సమ్మోహనకరముగా వర్ణింపబడినవి. జీవుడు ముక్తినిబొందుట ఇకావ్యమునందు ప్రతిపాదింపబడిన తత్త్వార్థము. ముక్తియన జీవుడు రాధా భావమునుపొంది పరమాత్మునియందు తన్మయుడగుటయేయనియు అదియే మధురభక్తియనియు తెలిసి కొంటిమి.

ముక్తిని ప్రసాదించు మహానుభావుడున్నతోన్నతుడుగావలె గదా! కావుననే మహానుభావుడగు శ్రీకృష్ణపరమాత్ముని దివ్యాతి దివ్యమైన లీలలను ప్రథమ ద్వితీమాష్టపదులయందు స్పష్టము

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వర్ణించినాడు. దశావతార వర్ణనము ఆ పరమాత్ముని జగద్రక్షకత్వమునకు నిదర్శనము

"ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" (భగవద్గీత-4-8)

అను గీతావాక్యమునకు తార్కాణములే ప్రథమ ద్వితీయాష్టపదులు రెండును.

ప్రథమాష్టపదియందు ఆయా అవతార విశేషములను వర్ణించి ద్వితీయాష్టపదియందు ఏతత్కావ్య నాయకుడును, ముక్తి ప్రదాత్ముడునగు శ్రీకృష్ణపరమాత్ముని అతిమానుషలీలలను వర్ణించినాడు. దూషణ విజయము, రావణసంహరణము, కాళియమర్దనము, మందర ధారణము మొదలగు దివ్యలీలలవలన శ్రీకృష్ణుడు సాధారణ వ్యక్తి కాడనియు జగన్నాథుడనియు నిరూపించినాడు. కావుననే

తవ చరణే ప్రణతా వయమితి భావయ
కురు కుశలం ప్రణతేషు జయజయ దేవ హరే (గీ. గో. 2-8)

అని ఆర్తుడై పరమాత్ముని ప్రార్థించినాడు. ఐశ్వర్యవంతుడుకానిదే కామితార్థప్రదాత ఎట్లగునని ఊహించి పరమాత్ముని ఐశ్వర్యావతార మూర్తిగ

శ్రితకమలా కుచమండల! ధృతకుండల
కలిత లలిత వనమాల! (గీ. గో 2-1)

అని వర్ణించినాడు జయదేవ మహాకవి. ఈ అష్టపదియందు భగవానుని దివ్యమంగళ విగ్రహమును కనుపింపజేసినాడు. ఈ దర్శనము నిర్విశేష బ్రహ్మదర్శనముకంటె ఆనందప్రదమై తోచును. జీవుడు (రాధ) పరమాత్మకొఱకై ఆర్తిజెందుచున్నాడు. తద్దర్శనములేనిచో జీవునకు పరిత్రాణములేదు. భక్తియోగరూపమగు ధర్మ సంస్థాపనకొఱకు శ్రీకృష్ణభగవానుడవతరించినాడు. అమలాత్ములకు భక్తియోగ

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

విధానమును ప్రసాదించుటకే భగవానుని ప్రాదుర్భావమని ఫలి తార్థము.

జీవునియందు భగవంతునిపట్ల స్వారసిక ప్రవృత్తి కలుగనంత నరకును అతనికి కృతార్థత శూన్యము. మధురాతి మధురమగు భగ వానుడు మోహావశులై తనయందు ప్రేమచూపక విషయాస చూపువారిని సముద్ధరించుటకును, అట్టివారికి ప్రేమానందము ప్రసాదించుటకును తాను శబ్ద రస రూప గంధ విహీనుడై యుండియు మహా మనోహర దివ్యమంగళ విగ్రహారూపమును ధరించి యున్నాడు.

కంసారిరపి సంసార వాసనాబద్ధ శృంఖలాం
రాధా మాధాయ హృదయే తత్యాజ వ్రజసుందరీః (గీ గో 3-1)

"కం॥ సుఖం. విషయ జన్య మపసారయతి
నిజానంద ప్రదానేన నిజ స్వచ్ఛ ప్రదర్శనేన వా
స కంసారిః శ్రీకృష్ణః" (సంజీవనీ వ్యాఖ్య - పుట 130)

అని సంజీవనీ వ్యాఖ్యాకారుడు వివరించినాడు. తన స్వరూపము ప్రదర్శించి, తన యానందమును సమర్పించి విషయవాసనలను దూరము చేయువాడు శ్రీకృష్ణుడే యని వివరించినాడు.

నిర్విశేషం పరబ్రహ్మ సాక్షాత్కర్తుమనీశ్వరాః
యే మందాస్తేను కంప్యతే సవిశేషనిరూపణైః" (రసికప్రియ-పుట

అని కుంభనృపతి తన వ్యాఖ్యయందు "నిర్విశేషమగు పరబ్రహ్మ మును దర్శింపలేని మందబుద్ధులకు సవిశేష నిరూపణములే ఆవశ్య ములుగాన పరమాత్మని సగుణునిగాను సాకారునిగాను జయదే మహాకవి వర్ణించినాడను భావమును వివరించినాడు.

కావున జయదేవుడు తన కావ్యమునందు తద్భక్తిని ప్రబోధము చేసినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

 CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ గీతగోవింద మహాకావ్యము పూర్ణముగ ప్రబోధ చంద్రోదయమువంటి వేదాంత గ్రంథముకాదు. జాన్ బనియన్ మహాకవి వ్రాసిన 'పిల్‌గ్రిమ్స్ ప్రోగ్రెస్' (Pilgrims progress) వంటిదియును గాదు.

"సామూహిక పరిశీలనమున ఆత్మ మోక్ష నిమిత్తము జేసిన ప్రయాణమే గీతగోవింద కథ" (The whole story is a gradual story of the piligrimage of the soul up to path of glory)[1] అని లీ సీగల్ చెప్పినటుల గీత గోవింద కావ్యమువంతటిని స్థూలముగ పరిశీలించినచో జీవుడు భగవత్సాన్నిధ్యమును హొందిన విధమే మనకు గోచరించును.

జయదేవుడు ఈ కావ్యమును కేవలము వేదాంత గ్రంథముగా వ్రాయలేదు. శృంగార మహా కావ్యముగను హరిచరణ స్మరణ నిమిత్తముగను వ్రాసినటుల స్పష్టము కాగలదు.

> యద్గాంధర్వకలాసు కౌశల మనుధ్యానంచ యద్వైష్ణవం
> యావచ్ఛృంగార వివేక తత్త్వ రచనాకావ్యేషు లీలాయితం
> తత్సర్వం జయదేవపండితకవేః కృష్ణైకతా నాత్మనః
> సానందాః పరిశోధయంతు సుధియ శ్రీగీతగోవిందతః
>
> (గీ. గో. 12-10)

అటు కావ్య లక్షణములకు లోటు రానీయక, ఇటు భక్తిభావ ప్రబోధమునకు చోటునిచ్చుచు నాణెమునకు ఇటు నటువలె భక్తియు శృంగారమును కలవనినాడు. ఆ రెండు తెఱగులుగా కావ్య నిర్మితిని జేసినటుల గమనింపగలము. కేవలము బాహ్యమగు శృంగారమునే గ్రహించి ఆంతరమగు భక్తిని విడిచెదరేమో యను శంకను తొలగింప

1 లీ సీగల్ - సేక్రెడ్ అండ్ ప్రొఫేన్ లవ్, పుట 181

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

జేయుటకే 'పరిశీలింపుడ'ని (సానందా : పరిశోధయంతు) చర
పాదమున కోరినాడు. ఈ భావమును మనమునందిడుకొని
ద్వితీయాష్టపదియందు ప్రేమమూర్తిగను పరమాత్మునిగను సమ్మే
నము జేసి భగవద్వర్ణనము గావించినాడు. ఇశ్లే

పూర్వం యత్ర సమంత్వయః రతిపతే రాసాదితాస్సిద్ధయః
తస్మిన్నేవ నికుంజమన్మథమహాతీర్థే పునర్మాధవః
ధ్యాయంస్త్వామనిశం జపన్నపి తవైవాలాపమంత్రావళీం
భూయస్త్వత్కుచకుంభ నిర్భర పరీరంభామృతం వాంఛతి.

(గీ. గో. 5-2)

అను శ్లోకమునందును భక్తి శృంగారములను రెండింటిని మేళవి
పైన వివరించిన అర్థమునకు పుష్టిని గలిగించినాడు. అష్టపదులన్ని
యందును తుది చరణములలో తన భక్తి భావమును, గేయమందు
అంతరార్థమును సూక్ష్మముగ తెలిపియేయున్నాడు. కావున
గోవిందము నందలి ప్రతి భావమును ప్రతి పదమునుగాక సామూహి
పరిశీలనమున మాత్రము ఇందు నిగూఢమయియున్న తత్త్వార్థ
స్ఫురించుననుటకు సందియములేదు. ఇపుడా స్థూల పరిశీలనముచేయు
కర్తవ్యము.

శ్రీమద్భాగవతము భక్తి ప్రధానమగు గ్రంథము. అది ప్రకృ
పురుషుల ప్రేమను సంపూర్ణముగ చిత్రించినది. భాగవత మ
పురాణము గాయత్రీ స్వరూపమగు ద్వాదశాదిత్యుల నాధారము
జేసికొని పండ్రెండు స్కంధములుగ విభజింపబడినది. భాగవత రా
లీల ప్రేరకమైన గీతగోవింద మహాకావ్యమును పండ్రెండు సర్గలుగ
విభజింపబడుటయేకాక జీవబ్రహ్మల అద్వైతమునుగూడ ప్రతిపాది
నది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇక్కావ్యమునందలి శృంగారము ఆధి భౌతికముగా గన వచ్చును. నృత్య సంగీతముల ననుసరించి ఇక్కావ్యము సంపూర్ణ గ్రంథము. వైష్ణవ జనమున కానందము గల్గించు నిరంతర ధ్యాన మిందున్నది. కావున, ఇమ్మహాకావ్యము పరిపూర్ణమగు ఆధ్యాత్మిక తత్త్వప్రధాన గ్రంథము. ఉపాసనా దృష్టితో జూచినను ఇయ్యది పూర్ణమగు ఉపాసనా గ్రంథము. భక్తి కోణమునుండి జూచినను ఆత్మార్పణమిందు గన్పట్టుచున్నది గదా !

ఇట్టి సర్వ సంపూర్ణమగు కావ్యమున రాధామాధవుల క్రీడలు రమ్యముగా వర్ణింపబడినవి.

'మేఘైర్మేదుర మంబర'మ్మను మంగళాచరణ శ్లోకముననే రాధామాధవుల క్రీడలు సర్వోత్కృష్టములని జెప్పి తత్త్వార్థమును గుప్తపఱచినాఁడు కవీశ్వరుఁడు.

"శ్రీకృష్ణుడు నిశియందు భీరువు. గాన రాధా ! నీవే యితనిని యిల్లు చేర్పు"మని నందుని యానతి. శ్రీకృష్ణపరమాత్ముఁడు భీరువగుచో ప్రపంచమెట్లు రక్షింపబడగలదు ? కల్పిత సంసారమునుండి ఎట్లు స్వస్థానమును చేరుదునా యని భయపడువాఁడు మాత్రమే అని ఇందు ప్రతిపాదింపబడిన గూఢార్థము.

భగవంతుఁడు నందుని ఆజ్ఞచే రాధారూపమైన ప్రకృతి మూలమున ఆనందము ననుభవించుట కథావస్తువు. 'ఏకాకీ నరమతే సద్వితీయ మైచ్ఛత్' అని ఉపనిషద్వాక్యము. ఆనందానుభూతికి ద్వితీయ ప్రకృతి కావలెను గదా ! అందుకొఱకు సృష్టింపబడినవాఁడే జీవుఁడు. ప్రకృతి పురుషుల ఈ క్రీడలు శరీరముపై ఆధారపడియున్నవి. ఈ ఏకాంత క్రీడలనే (రహః కేలయః) ఇక్కావ్యము వర్ణించినది. ఈ వర్ణనము మధుర కోమల కాంత పదావళితో గూడినది. అవి చదువుటకును, వినుటకును ఆనందకరములు. దీని శ్రవణమున కధికారి

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

హరిస్మరణాసక్తుడును, కావ్య కలాజ్ఞానియు నయియుండవలెను. రస
పానము నందిచ్ఛగలవాడై యుండవలెను.

యది హరిస్మరణే సరసంమనో
యది విలాస కలాసు కుతూహలం
మధుర కోమల కాంతపదావళీం
శ్రుణుతదా జయదేవ సరస్వతీం (గీ. గో - 1 - 3)

అని కవియే సూచించినాడు.

ఇది ఆత్మరమణుని గానముచేయు కావ్యము. ఆత్మరమణు
సచ్చిదానందము.

అటుల ప్రస్తావనజేసిన యనంతరము వసంతము వర్ణింపబడినది.

లలితలవంగ లతాపరిశీలనములతోగూడిన కోమల
మలయ సమీరములతోగూడిన చైత్రమాసమది.

సుఖ సంకల్పమున కుదయకాలమది. రాధకు (జీవునకు) శుభేచ్ఛ
గలిగినది. కృష్ణానుసారిణియగు రాధను పరమాత్ముని సాన్నిధ్యము
పొందింపజేయు సత్సంకల్పముతో సఖి (ఆచార్యుడు) పురుషకా
మొనర్చినది. సంసారరూపమగు వనమునందు ఆనందమునకై అల
టించుచున్నది రాధ. బ్రహ్మమే ఆనందము. 'ఆనందో బ్రహ్మ
ఆనందసింధువు శ్రీకృష్ణపరమాత్మ. ఈ ఆనందాన్వేషణలో రా
కందర్పజ్వర జనిత చింతాకుల చిత్తయయినది. అవుడు సఖి భ
వంతుని సాన్నిధ్యమునకు జేర్చుటకు ప్రయత్నించి కృతకృత్యు
లయినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇందలి ఇరువది నాల్గష్టపదులయందీ యర్థము ప్రతిపాదితమై యున్నది. శ్రీ మేకా వేంకటాద్రి ప్రభువుల స్వాపదేశమున వివరింపబడిన విషయములను క్లుప్తముగా జూతము.

లీలా విభూతి వైభవమునకు పరమావధియగు బృందావనమునందు విహరించు శ్రీకృష్ణపరమాత్మని వైభవమును, అతడు భక్తులతో కలిసిచేయు నృత్యమును వర్ణింపజేసి శిష్యునకు (రాధకు) పరమాత్మునియందు రుచిని కలిగింపజేసిన ఆచార్య వైభవము తృతీయాష్టపదియందు సూచింపబడినది.

చతుర్థాష్టపదియందు పరమభక్తులు తమకు దగిన అధికారమునకు అనునుగుణముగజేయు సేవా లక్షణమును, వారి సేవలకు మెచ్చుకొని భగవంతుడొసంగిన ఆనంద లక్షణమును వర్ణించి సఖీ స్థానముననున్న గురుడు భక్తునియందు (రాధయందు) సంపూర్ణాభిముఖ్యమును కలిగించినాడు.

పంచమాష్టపదియందు సంపూర్ణాభిముఖ్యముగలిగిన భక్తుడు రాసమండలమునందు విహరించుచున్న శ్రీకృష్ణుని స్మరించి తదీయ సేవామృతమును గ్రోలి సంతసించిన విషయము వర్ణితము.

షష్ఠాష్టపదియందు పరమాత్మని పొందగోరిన భక్తుని స్థితి సాకల్యముగ వర్ణితము.

ఇట్లు మంచి లక్షణములుగల భక్తునియందు భగవంతుడు ప్రసన్నత జూపుటకు ఆలస్యముచేయగా నాతడు నిరాశచే విముఖుడైనాడు. అపుడు పరమాత్మునకు గలిగిన పరితాపము సప్తమాష్టపదియందు సూచితము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

పరమాత్ముడు ఆలసించుటకు కారణము ఆమె గర్వితురా[లు]
కావననే సుందరి ! అని సంబోధించినాడు.

ఎనిమిది తొమ్మిది అష్టపదులయందు ఉత్తమ లక్షణములుగ[ల]
శిష్యునియందు పరమాత్ముడు ప్రసన్నత జూపకపోవుటచే బాధప[డు]
చున్న శిష్యుడగు భక్తుని స్థితిని సఖి స్థానముననున్న గురుడు భ[గ]
వంతునకు తెలియజేసినాడు.

శిష్యుని స్థితిని దెలిసికొనిన భగవంతుడును పరితాపము[ను]
జెందినటుల పదవ అష్టపదియందు వర్ణితము.

గురుడు భగవంతుని భక్తవాత్సల్యమును గమనించి శిష్యు[ని]
కడకేతెంచి ఆతనితో 'హరి అభిమానియనియు, ఇక నాలసింప[క]
ఆతనికోరికను నెరవేర్పుమనియు ప్రబోధించుట పదునొకొండవ అ[ష్ట]
పదియందు వర్ణితము.

పండ్రెండవ అష్టపదియందు భక్తునకుగల భగవత్సేవా లాభజని[త]
పరితాపస్థితి ఆచార్యునిచే భగ[వం]తునకు విన్నవింపబడినది.

పదమూడవ అష్టపదియందు ఆచార్యుడు నిర్ణయించిన కాలము[న]
నకు భగవత్సేవ లభింపకుండుటచే శిష్యుడు పొందిన పరితాపము
వర్ణింపబడినది.

పదునాల్గవ అష్టపదియందు పదునైదవ అష్టపదియందున[ు]
భగవత్సేవను లభింపజేయు విషయమున ఆచార్యులుదాసీనతను జూప[
చుండగా శిష్యుడు "భగవంతుడు తనకంటె అత్యంత భక్తిగల మరొక
భక్తునకధీనుడగుటచే నాతడదృష్టవంతుడ"ని పరితాపమును బొందుట
వర్ణితము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

పదునారవ అష్టపదియందు భగవంతునితో నానందమును పొందుచున్న భక్తుల స్థితియును, భగవద్విరహముచే తపించుచున్న భక్తుల స్థితియును వర్ణితము.

పదునేడవ అష్టపదియందు తనకు సేవనిచ్చుటకు వచ్చిన సర్వేశ్వరుని లక్షణములనుజూచి అంతకుముందు మఱియొక భక్తునకు సేవనిచ్చి యానందించిన స్థితిగతులను గమనించి అసూయతో భక్తుడు పల్కిన విధమిందు వర్ణితము.

పదునెన్మిదవ అష్టపదియందు అకాలకోపము తగదని శిష్యుని ఉద్బోధించిన ఆచార్య సాంత్వనము [1] వర్ణితము. పందొమ్మిదవ అష్టపదియందు భక్తుని విశ్లేషమును సహింపని భగవంతుని స్థితి వర్ణితము.

ఇరువదవ అష్టపదియందు అత్యంతకృపతో తనకు స్వాధీనుడైన భగవంతుని సాన్నిధ్యమును ఆశ్రయింపుమనియు, ఆశ్రయించు విధానమును బోధించిన గురూపదేశములు వర్ణితము.

ఇరువదియొకటవ అష్టపదియందు తనయందపరిమిత ప్రేమను జూపుచున్నను, దానిని తెలిసికొనక భగవత్సాన్నిధ్యమును బొందుటకు లజ్జించుచున్న భక్తుని భగవత్సన్నిధికి శీఘ్రముగ జేరుమని చేయు ఆచార్యబోధ వర్ణితము.

ఇరువది రెండవ అష్టపదియందు భక్తుని చూచిన సమయమున భగవంతునకు కలుగు ఆనందముచే నొప్పు దివ్యమంగళ విగ్రహస్థితియు దానిని భక్తుడు సేవించిన స్థితియు వర్ణింపబడినది.

ఇరువది మూడవ అష్టపదియందు అంతరంగభక్తుని ప్రేమతో జూచి ఆనందానుభవమును బొందుచు భగవంతుని కరుణా కలిత

---

1 స్వాపదేశము — శ్రీ మేకా వేంకటాద్ర్యప్పారాయణింగారు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సూక్తులును, ఈశ్వరునకు చేతనుడు భోగ్యభూతుడనియు, నియా
డనియు సూచింపబడినది.

ఇరువది నాల్గవ యష్టపదియందు భగవత్కైంకర్య నిష్ఠ
భక్తుడు భగవంతునిగూడ నియమించి పనిగొను రీతియు, పర
భక్తునకు భగవంతుడుగూడ నియామ్యుడను విషయమును, నియ
చియు పొందితరింపగలరను విషయము వర్ణింపబడినది.

ఈ విధముగ ఇరువది నాల్గష్టపదుల యందును రాధా భా
మును మానవ భాషయందు లౌకికరూపమున జయదేవ మహా
ప్రబోధము జేసినాడు.

"మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః (గీత 5 -7)
అను భగవద్గీతావచన ప్రకారము రాధ జీవలోకమున జీవునిగా అ
రించినది. పరమాత్ముని ఆన్వేషించుట ప్రారంభమయినది.

"సంచర దధరసుధా మధురధ్వని ముఖరిత మోహనవంశం
రాసే హరిమిహ విహిత విలాసం
స్మరతి మనోమమ కృతపరిహాసం"

రాధకుగల బ్రహ్మజిజ్ఞాస ఇందు వర్ణింపబడినది.

పరమాత్ముడు భక్తాధీనుడని ఆచార్య ప్రబోధము జరిగిన
కాని జీవునకు తననుపేక్షించి అన్యులను ఆదరించుటకు సహింపని స్థి
కలిగినది.

"యో మాం పశ్యతి సర్వత్ర సర్వంచ మయిపశ్యతి" (గీత - 6 .
అనిగదా గీతావాక్యము. 'ఈశ్వర స్సర్వ భూతానాం' అని శ్ర
వాక్యము. అందుచే ఒకతెకు కౌగిలి ఇచ్చి మరొకతెకు చుం
మిచ్చియు ఆదరించినాడు పరమాత్ముడు. ఇట్టి స్థితియందు జీవు
దుఃఖమేకలిగినది. ఈ ఈర్ష్యా దుఃఖములతో ఆశచివురించి
భగవన్నామ స్మరణము జరిగినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0 In Public Domain, Digitizagtion by eGangotri

భగవంతుడును తన పక్షమును జేరుటకు భక్తుడు పురోగమించుచో

క్షమ్యతా మపరం కదాపి తవేదృశీ నకరోమి (గీ. గో. 3-7-7)

అని పరమాత్ముడు అంతకన్న పదిరెట్లు జీవుని సమీపించుచునే యుండును.

హరిరభిమానీ రజనిరిదానీం ఇయమపియాతి విరామం
కురుమమ వచనం సత్వరరచనం పూరయ మధురిపుకామం (11-7)

అని ఆచార్యుడు ప్రబోధము చేసినాడు.

పరమాత్ముడు సాక్షాత్కరింప బోవు సమయమున

"రజనిజనిత గురుజాగర లోచన రాగకషాయితమలస నిమేషం -
యాహి మాధవ యాహి కేశవ!
తామనునర సరసీరుహలోచన యా తవహరతి విషాదం" (17-1)

అని అతి దుఃఖితుడై ఈర్ష్యాపరుడై భగవదనుగ్రహమునకు పాత్రుడు కాలేకపోయినాడా జీవుడు. ఆచార్య బోధ మరల ప్రారంభమయినది.

కిమపరమధిక సుఖం సఖి! భవనే.
మా కురు మానిని మానమయే!

ఈ లౌకిక స్థితిలో సుఖములేదు. ప్రశాంత చిత్తముతో ఉండుమని బోధించినది.

జీవునకు తనతోగల అభేదమును ప్రసాదించుచున్నటుల దివ్య వాణి వినిపించినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

త్వమసి మమ భూషణం
త్వమసి మమ జీవనం
త్వమసి మమ భవజలధి రత్నం
ప్రియే చారుశీలే! (19-3)

ఆత్మకును పరమాత్మకును అద్వైతము సూచింపబడినది. జీవుడు ఆత్మజ్ఞానముపొంది తనను తాను తెలిసికొనినాడు, పరమాత్మను గ్రహించినాడు. రాగద్వేషములను విడిచినాడు. అహంకార మమకారములకు దూరుడయినాడు.

"హరిమేకరసం చిరమభిలషిత రూపం సా దదర్శ (22-1)

చిరవాంఛితము నెరవేరినది. ఆత్మ సాక్షాత్కారము గలిగినది.

కిసలయ శయనతలే కురుకామిని
క్షణమధునా నారాయణం. (24-1)

జీవులకు స్థానమైనవాడను నారాయణుడను నేను.

అధర సుధారసముపనయ భామిని.

అని అద్వైత రహస్యమును బోధించినాడు.

వామాంకే రతికేళి సంకులరణారంభే తయా సాహస
ప్రాయం కాంతజయాయ కించిదుపరి ప్రారంభి యత్సంభ్రమాత్
నిష్పందా జఘనస్థలీ శిథిలితా దోర్వల్లి రుత్కంపితం
వక్షో మీలితమక్షి పౌరుషరసః స్త్రీణాం కుతస్సిద్ధ్యతి?
(గీ. గో. 12-1)

ప్రకృతి అస్వతంత్రులురా. కావుననే పరమాత్మ వశమయినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కురు యదునందన! చందనశిశిరతరేణ కరేణ పయోధరే
మృగమదపత్రక మత్రమనోభవ మంగళకలశ సహోదరే.

గీ. గో. (24-1)

'సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ'

అనుగీతా వాక్యానుసారముగా జీవుడు పరమాత్మని శరణు బొందినాడు. ప్రకృతి పురుషుల కభేదము గావుననే భక్తునిచే పరమాత్ముడును నియామ్యుడను విషయము సూచింపబడినది.

ఈ విధముగ గీతగోవింద మహా కావ్యమున జీవేశ్వరుల ఐక్యమునిగూఢముగ ప్రతిపాదింపబడినది.

ఇందు ఏ మాత్రము వక్రత లేదనియు సూటిగనే చెప్పితిననియు

శ్రీ జయదేవ భణిత మధరీకృతహారముదాసితవామం
హరినిహితమనసా మధితిష్ఠతు కంఠతటీమవిరామం. గీ. గో. (20-8)

నుడివినాడు. ఇది అద్భుత కేళి రహస్యమని ముందుగనే చెప్పినాడు.

శ్రీ జయదేవ భణితమిదమద్భుత కేశవ కేళిరహస్యం
బృందావన విపినే లలితం వితనోతు శుభానియశస్యం (గీ. గో. 4-8)

ఇంత తత్త్వార్థమును నిగూఢముగా నుంచి ప్రతిపాదించుటచే ఇది అద్భుతమైనదియే. ఇదియే రహస్యకేళి.

ఇట్టి వేదాంతార్థ స్ఫురణమును ప్రతిపాదించుటచేతనే భక్తాగ్రేసర చక్రవర్తి యగు జయదేవుడు రచించిన గీత గోవింద మహా కావ్యము ఆస్తిక ప్రపంచమునకు శిరోధార్య మయినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గీతగోవిందము - గాంధర్వ కలా వైభవము

“శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగానరసంఫణిః
కోవేత్తి కవితాతత్త్వం ఈశ్వరోవేత్తివా నవా”

అను నార్యోక్తి ప్రకారము సర్వజనాకర్షణమయినది సంగీతము. కవితా తత్త్వము పూర్వ ప్రకరణములో నివేదింపబడినది. ఆ పాతమధు మయిన సంగీత విషయము ఈ అధ్యాయమున ప్రసక్తమయినది. భ ప్రచారమునకు సంగీతము అనుకూలమైనంతగా మరేదియు నుపక పడు. కావుననే నారదాది భక్తులు పదములతోను, కీర్తనలతోను గానముచేసి తాము తరించి ప్రపంచమును తరింపజేసినారు. నారదు తన మహతితో నిరంతరము పరమాత్ముని కీర్తించినట్లు పురాణ లందు తెలిసికొనుచున్నాము.

సంగీతమునకుగల మహత్త్వమునుగురించి సంగీతశాస్త్రము వేనోళ్ళ శ్లాఘించినవి.

“తస్యగీతస్య మాహాత్మ్యం కే ప్రశంసితు మీశతే
ధర్మార్థ కామమోక్షాణామిదమేవైవ సాధనం”

(సంగీతరత్నాకరము)

ధర్మార్థ కామమోక్షములకు సంగీతమే ప్రధానమైన సాధనమని శా దేవుని యభిభాషణము.

“యోగధ్యానాదికం యస్మాత్ సర్వలోకానురంజకం
తస్మాదనంత ఫలదం గీతం స్యాత్ భుక్తి ముక్తిదం”[1]

“సంసారే సారభూతం య చ్ఛ్రవణామృతముత్తమమ్
నవేత్తి గీతం యో మూఢస్తస్య జన్మ నిరర్థకం”[2]

సంగీతచూడామణి పు 2 శ్లో॥ 11, 12

అని జగదేకమల్లుడు సంగీతము తెలియనివాని జన్మ నిరర్థకమని సి సించినాడు. సంగీతమునకుగల ప్రశస్తి అంత మహోన్నతమయినది

1, 2 సంగీత చూడామణి - జగదేకమల్లుడు - పుట 2 శ్లో. 11, 12.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గీత గోవింద మహాకావ్యము అట్టి సంగీత భరిత కావ్య రాజము.

'యద్గాంధర్వ కలాసు కౌశలం
సానందాః పరిశోధయంతు సుధియః శ్రీ గీతగోవిందతః

(గీ గో. 12–10)

అని జయదేవ మహాకవియే తన కావ్యము గాంధర్వ కళాకౌశలము గలదని తెలిపినాడు. విద్వత్ప్రార్థనావ్యాజముతో ఆత్మప్రశంసను జేసికొనుట ఆతని ఆత్మప్రత్యయమునకు తార్కాణము.

గాంధర్వ కళయనగా రసిక ప్రియ వ్యాఖ్య యందు

"గాంధర్వో మార్గ దేశీవత్. తస్యకలా అంగ విన్యాస వైచతుర్యాదికాః తత్ర కౌశలమ్. తత్ర గాంధర్వస్య స్వపదాత్మకత్వేన మార్గకత్వాత్. అత్ర సంభవిత్వేఽపి కేవల దేశ్యాం గాంధర్వ శబ్దవృత్తిరుపచారవృత్త్యాబోద్ధ వ్యేతి సుస్థితమ్"[1] అని కుంభరాణా వ్యాఖ్యానించెను.

సంజీవనీ వ్యాఖ్యయందు

"కించ యద్గాంధర్వ కలాసు గాన విధానేషు కౌశలం నైపుణ్యం ప్రావీణ్యం. గాంధర్వో మార్గ దేశీవత్. కలా నృత్యాంగ భేద విలాసాః"[2] అని వనమాలి భట్టును,

జయంతీ వ్యాఖ్యయందు

"గంధర్వాః దేవగాయకాః తత్సంబంధిత్వాత్ గాంధర్వం. సంగీతం. తస్యకలాసు కౌశలం కుశలానాం భావః కౌశలం చాతుర్యం నానా తాలాలంకార షాడ వౌడవ మూర్ఛనాదికేన రంజనం యత్"[3] అని కృష్ణపండితుడును పదద్యోతనిక వ్యాఖ్యయందు

1. రసికప్రియ వ్యాఖ్య · కుంభరాణా - పుట 200.
2. సంజీవనీ వ్యాఖ్య – వనమాలిభట్టు పుట 384
3. జయంతీ వ్యాఖ్య - కృష్ణ పండితుడు పుట 3 5

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"యత్ జయదేవ పండితకవేర్గంధర్వకలాసు గానవిద్యాసు కౌశలం పటుత్వం ప్రావీణ్యామిత్యర్థః" [1] అని నారాయణ పండితుడును వ్యాఖ్యానించిరి.

ఈ వ్యాఖ్యలవలన గాంధర్వ కళయనగా సంగీత నాట్యములను భావము స్పష్టమగుచున్నది.

అంతియగాక కావ్య ప్రశంసజేయుచు

"యది హరిస్మరణే
....
మధుర కోమల కాంత పదావళీం
శ్రుణుతదా జయదేవ సరస్వతీం (1–3, గీ. గో.

మధురకోమల కాంత పదావళీయుతమగు జయదేవ సరస్వతిని వినుడని కోరినాడు కవిశేఖరుడు. కావ్యమును చదువవలెను గాని వినుట ఏమి? అనిన తన పదావళి గానయోగ్యమనియు గాంధర్వ సంబంధి అనియు, తాను పాడుచుండగా వినవలసినదేగాని కేవలము చదువుట గాదను భావమును స్ఫురింపజేసినాడు.

రామాయణము "పాఠ్యే గేయేచ మధురమ్" అను ప్రశంసను బొందినదిగదా !

గీతగోవింద మహాకావ్యమునందిరువది నాల్గు గేయములుగలవు ఇందలి గేయములన్నియు సామాన్యముగా ఎనిమిది చరణములను గలిగియుండుటచే వీనిని అష్టపదులనుట సమంజసముగనే యున్నది. ప్రపంచమందంతటను వీనిని అష్టపదులనియే వ్యవహరించుచున్నారు. ఈ ఇరువది నాల్గింటికిని రాగ తాళములను జయదేవుడు సూచించి తన కాలమునాటి సంగీత విషయములను ప్రపంచీకరించియున్నాడు.

---

1. పదద్యోతనిక వ్యాఖ్య - నారాయణ పండితుడు, పుట 385

Dr. Urmila Sharma Collection, Varanasi

 CC-0. In Public Domain, Digitizagtion by eGangotri

కావ్య సౌందర్యముతో సంగీతమును మేళవించి తన సంగీత శాస్త్ర పాండిత్యమును నిరూపించుకొనినాడు.

ఛాందోగ్యోపనిషత్తుకాలమునుండి నేటివఱకు సంగీతము వేదాంతులను ఆకర్షించుచునే యున్నది. మన పురాణములు, కథలు సంగీతావతరణమునుగూడ తెలుపు మహాగ్రంథములు. బ్రాహ్మణములు ఉపనిషత్తులు ప్రాతిశాఖ్యలుగూడ సంగీతమును పేర్కొనినవి. రామాయణమున సూర్యవంశీయుల వర్ణనమందును, ద్రావిడ దేశరాజ వర్ణనమందును, రావణవర్ణనమందును సంగీత విషయములు పేర్కొనబడినవి. మహాభారతమునందు అర్జునుడు బృహన్నలగా నున్నపుడు ఉత్తరకు సంగీత నాట్యములందు శిక్షణ నిచ్చెనుగదా!

కాళిదాసు మేఘ సందేశ కావ్యమున

"మద్గోత్రాంకం విరచితపదం గేయముద్గాతుకామా"

అని పదము గానము చేయబడుటనుగూర్చి చెప్పినాడు.

ఇట్లు పలు కావ్యములలో సంగీత ప్రశంస మాత్రమే చేయబడినదిగాని సంగీతమునకు ప్రవేశమును గల్పింపలేదు. జయదేవ మహాకవి తన కావ్యమునందు పూర్వములేని విధముగా సంగీతమును ప్రవేశపఱచి ఒక నూతనత్వమును గల్పించినాడు.

సంగీత గ్రంథకర్తలను పేర్కొనుచు **Ethel Rosenthel** వ్రాసిన విషయమిది.

"పంద్రెండవ శతాబ్దమున ఉన్న జయదేవుడు సంగీత శాస్త్రకారులలో ఒకడు. గాయకుడు రచయిత అయిన జయదేవుడు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

రాగతాళ సంబంధియగు విషయములను, ప్రతి గేయమునకు గల రాగతాల విధానమును మనకు దెల్పినాడు"[1]

శ్రీ స్వామి ప్రజ్ఞానంద తన 'Indian Music' అను గ్రంథమున

"పంౘ్రెండవ శతాబ్ద ప్రారంభమున జయదేవుడు గీతగోవిందమును రచించినాడు. నాటి రాగతాళములను అందు నిబంధించినాడు మంఠ, ప్రతిమంఠ, యతి, రూపక ఏకతాళి కాలములను అందు సూచించినాడు. అవి నేడు మారినవి. భరత శాస్త్రానుగుణముగ రాగతాళములు కూర్చబడినవి."[2] అని భరతుని నాట్యశాస్త్ర సంప్రదాయానుగుణముగ గేయములను రచించినట్లు పేర్కొని నారు.

---

1. " Another early muscian was Jayadeva, the author of G. G, who lived at the end of twelth century Jayadeva was both the Author and singer and furnished information respect- ing the Tala and Raga or melody mode associated with each song" Ethel Rosenthel – Indian music in the past and present- Page 4.

2. " In the early 12 th century A. D. Thakur Jayadeva composed his Gita Govinda. The current Ragas and Talas were incorporated in his pada Gitis. The Talas were mantha, yati, Rupaka, prati mantha and Ekatali and their forms or rhythimic patterns can easily be disappeared The arrangements of the microtones, in relation to seven notes were made according to the system adopted by Bharata " – Sri Swami Prajnananda - Indian Music - Page 193 - Chap 7.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

పదునాల్కండవ శతాబ్దమునుండి పరిశీలించినచో నారదుని సంగీత మకరంద గ్రంథము మనకలనాటి సంగీతశాస్త్ర విషయములను దెలుపు గ్రంథరాజమని ఎఱుంగగలము. ఇతనికి పిదప శార్ఙ్గదేవుడు సంగీత రత్నాకర గ్రంథమునందు నారదుని పేర్కొనినాడు, పన్రెండవ శతాబ్దమునందు లోచనకవి రచించిన రాగతరంగిణి యొక అద్భుత సంగీత గ్రంథము. ఈ లోచనుడు బల్లాలసేనుని ఆస్థానకవి. ఇతడు పన్రెండు ముఖ్య రాగములను పేర్కొనినాడనియు వీనినుండి 86 రాగములుద్భవించెననియు శ్రీ ప్రజ్ఞానందులవారి యభి ప్రాయము.

ఈ లోచనుని యనంతరము జయదేవుని గీతగోవిందము మఱి యొక సంగీతభరిత గ్రంథరాజము. రాధా కృష్ణుల ప్రణయ లీలలను మధురాతి మధురముగ సంగీత నాట్యకళాభరితముగ రాగ తాల లయాన్వితముగ ఇరువదినాల్గు గేయములలో రచించి, ప్రతి గేయము నకును రాగ తాలములను సూచించినాడు జయదేవకవి. ఈ గేయము లన్నియు అభినయానుకూలముగ రచింపబడినవి. జయదేవుడు పాడగా పద్మావతి నాట్యముచేసినటుల మనమూహింప వీలగును.

పద్మావతీ చరణచారణ చక్రవర్తియట! జయదేవుడు. లక్ష్మణసేన మహారాజు నటగీతియందుత్సుకత గలవాడుగానే జయ దేవుడు అతని యాస్థానము నలంకరించుట జరిగినదని భావింప వచ్చును.

గీతగోవిందమునందలి ఇరువదినాల్గు గేయములకును జయ దేవుడు సూచించిన రాగతాళములను (బొంబాయి ప్రతిననుసరించి) పరిశీలింతము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

	గేయనామము	రాగము	తాళము
1.	ప్రళయపయోధిజలే	మాలవగౌడ	రూపక
2.	శ్రితకమలా	గుర్జరీ	నిఃసార
3.	లలితలవంగ	వసంత	యతి
4.	చందనచర్చిత	రామకరీ	యతి
5.	సంచరదధర	గుర్జరీ	యతి
6.	నిభృత నికుంజం	మాలవగౌడ	ఏకతాళీ
7.	మామియంచలితా	గుర్జరీ	యతి
8.	నిందతిచందన	కర్నాట	ఏకతాళీ
9.	స్తనవినిహితమపి	దేశాఖ	ఏకతాళీ
10.	వహతిమలయసమీరే	దేశీవరాడీ	రూపక
11.	రతిసుఖసారే	గుర్జరీ	ఏకతాళీ
12.	పశ్యతి దిశిదిశి	గుణకరీ	రూపక
13.	కథితసమయ్యేపి	మాలవ	యతి
14.	స్మరసమరోచిత	వసంత	యతి
15.	సముదితమదనే	గుర్జరీ	ఏకతాళీ
16.	అనిలతరళకువలయ	దేశవరాడీ	రూపక
17.	రజనిజనితగురు	భైరవీ	యతి
18.	హరిరభిసరతిమధుపవనే	గుర్జరీ	యతి
19.	ప్రియేచారుశీలే	దేశవరాడీ	అష్టతాళీ
20.	విరచితచాటువచనం	వసంత	యతి
21.	మంజుతర కుంజతల	వరాడీ	రూపక
23.	రాధావదన విలోకన	వరాడీ	యతి
23.	కిసలయ శయనతలే	విభాస	ఏకతాళీ
24.	కురుయదునందన	రామకరీ	యతి

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇట్లు జయదేవుడు

మాళవ, గుర్జరీ, వసంత, రామకరీ, మాళవగౌడ, కర్నాట, దేశాఖ, దేశవరాడీ, గుణకరీ, భైరవి, వరాడీ, విభాస,

అను పండ్రెండు రాగములను

రూపక నిఃసార యతి ఏకతాళ అష్టతాళ అను ఐదు తాళములను మాత్రమే చెప్పియున్నాడు. కాలక్రమమున ఈ రాగములు మార్పునొందినవి.

లక్ష్య లక్షణములు కాలానుగుణముగా మారుచు వచ్చినవి. ఈ సందర్భమున శ్రీ ఎస్. గోపాలన్‌గారి అభిప్రాయము జూతము :

"Each Astapadi is composed in a different Raga. The Ragas and Talas are all mentioned by the Author himself. But the modes in which they were sung in the days of Sri Jayadeva have all changed beyond recognition in Modern Practice both in the North and in the South. And at the present day, the astapadies have been assigned particular ragas according to latter-day Sampradaya both North in the South 1"

"ప్రతి అష్టపదికిని రాగములను తాళములను సూచించినాడు. జయదేవునికాలమునాటి రాగములను నేడు మార్పుకొని పాడుచుండుటచే ఆనాటి రాగములను గుర్తింపలేకపోవుచున్నాము. ఈనాటి సంప్రదాయానుగుణముగ రాగములు కూర్పబడినవి."

1 Gita Govinda Abhinaya Commentary - introduction by S. Gopalan. Page-2.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

లక్ష్యమునుబట్టి లక్షణములేర్పడుట సహజము. అవి మారుట యును సహజమే. ఇట్టి యవకాశముండుటచేతనే సంగీత శాస్త్రము అనంతముగా అభివృద్ధిగాంచినది.

వేయి సంవత్సరములకు పూర్వము ఒకే శాస్త్రము కొన్ని స్థానికములగు మార్పులతో దేశమంతటను నుండినది. అనంతరము హిందుస్థానీ - కర్నాటకము అను భేదములు పొడసూపినవి.

హనుమంతుని మతముపై యాధారపడి హిందుస్థానీ సంగీత మును, నారదునిమతముపై యాధారపడి కర్నాటక సంగీతమును ఏర్పడినవని శాస్త్రజ్ఞుల ఊహ.

భారతీయ సంగీతమును చారిత్రక దృష్టితో ప్రాచీనయుగము- మధ్యయుగము - ఆధునికయుగము అను మూడు యుగములుగ విభ జింపవచ్చును. ఈ మూడు యుగములందును సంగీతము ప్రత్యేకమైన లక్షణములను గల్గియున్నది. ప్రాచీన సంగీతము మార్గదేశి భేదము లుగా విభజింపబడినది. దేశియనునది ఆధునికము. ఇంద్రలోక సంబంధి మార్గ. కాన అతి ప్రాచీన వృత్తాంతముగల మార్గ సంగీత మును చర్చించుట సాధ్యముగాని పని.

ప్రాచీన సంగీతమున గ్రామ మూర్ఛన జాతి అను మూడు భేదములుద్భవించినవి. ఆనాడు నృత్యమునకు నాట్యమునకు సంగీతము విధేయమని భావింపబడినది.

ఇంక మధ్యయుగమున సంగీతోత్పత్తి సంఘటనలు గమ నార్హము. ఉత్తర భారత సంగీత ప్రచార మధికమైనది. ఈ మధ్య యుగమునాటి రచనలు సంగీతమును స్వతంత్ర ప్రతిపత్తిగల శాస్త్ర ముగ తలంచినవి. నృత్య నాట్యములపై ఆధారపడనక్కరలేదని నిరూ పించినవి. ఆధునిక రాగములు ఈ మధ్యయుగముననే ఉద్భవించినవి

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

నారదుని సంగీత మకరందావిర్భావానంతరము మధ్యయుగమనియు, పూర్వము ప్రాచీనయుగమనియు తలంపవచ్చునని విజ్ఞుల అభిప్రాయము.

జయదేవుడు కూర్చిన రాగములు అన్నియు నేడు మారినట్లు ఆయా వ్యాఖ్యలవలన తెలిసికొనగలము.

ఈ సందర్భమున శ్రీ ప్రజ్ఞానందస్వామి

"కవిలోచనుని రాగతరంగిణియందును, హృదయ నారాయణుని హృద్యకౌతుకమునందును చెప్పబడిన రాగములతో జయదేవుని రాగతాళములను పరిశీలింపవచ్చున [1]"ని ప్రకటించిరి. దీనినిబట్టి జయదేవుడీ రాగములను నూతనముగా చెప్పలేదనియు, అంతకు పూర్వముండిన రాగములనే పేర్కొనియుండెననియు ఊహింపవచ్చును.

ఈ కావ్యమునందున్న వేదాంతార్థము, కావ్యసౌందర్యముల నటుంచి ఇందలి గీతిమాధుర్యముచే ప్రపంచమంతయు దీనిని ఆదరించినదనియు, అందుచే నిది నాట్యానుకూలమైన గీతికావ్యముగా పరిగణించుట జరిగినదనియు శ్రీ జగన్నారాయణగారి యభిప్రాయము. [2]

---

1. "It is possible to determine or discover the real forms of the ragas, Current in Jayadeva's Time (12 th A. D.) by comparing them with the melody types (Ragas) as depicted in Kavilochana's Raga Tarangini & Hrudya Narayana's Hurdaya Koutuka" – (Historical development of Indian Music by Swami Prajnanda - Chap. 7 – Page 193)

2. Sri S. Jagannarayana in his Tamil Translation. preface)

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

జయదేవ మహాకవికి గుర్జరీ రాగమందు మక్కువ ఎక్కు
యని తోచెడిని. ఈ రాగమును ఆరు అష్టపదులయందుపయోగిం
నాడు.

శ్రీ వింజమూరి వరాహనరసింహాచార్యులవారు గీతగోవిం
మందలి రాగములనుగూర్చి యిట్లు వ్రాసియున్నారు.

"[1] గుర్జరీ రాగములతోగలవి భైరవి ధన్యాసి భూపాల
సావేరి రామకరీ రాగములతోజేర్చి వ్యాఖ్యానకర్తలు జెప్పిరి. వీని
భైరవి తోడి చాళి కేదారగౌళ సావేరి యదుకుల కాంభోజి రాగము
చొప్పున కర్ణాట గాయకులు పాడుచున్నారు. ఒక్క రాగమున
యష్టపదులిట్లు కాలానుసరణముగ మార్చుట కమనీయము.
కాలతత్త్వము ననుసరించుట సంగీతమునకు ముఖ్యమగుచున్న
భావానుగుణము రసము. రసానుగుణము రాగము. కావున భావ
మారుకొలది రాగము మారుచుండుట నీ దేశమున జాతము. ఇప్పు
ఘూర్జరీరాగము పదునేనవ మేళకర్తజన్యమై సరిగమ పదనిస సని
మగరిస - ఇట్లారోహణ అవరోహణములు కలిగియున్నది. పూర్వ
ఘూర్జరీ రాగమునకిట వ్యత్యాసము కలిగినది" అని విశదీకరిం
ఇంతియేకాక నేటి యాంధ్రులు వీనిని ఎట్లు మార్చి పాడుచుం
వివరించియున్నారు.

"2. వసంతరాగము 3, 14, 20 అష్టపదులందు జూతి
ఈ రాగమునకు తుల్యముగ వీనియందు వసంత సారంగ కళ్యాణి
ములు చేర్చి పాడుచున్నారు.

3. మాళవరాగము 1, 13 అష్టపదులందుగలదు. వీని
దిప్పుడు వరుసగ సౌరాష్ట్రము ఆహిరి రాగములను పాడుచున్నా

1. ఆంధ్ర సాహిత్యపరిషత్పత్రిక 1937 డిశంబరు 1938 జనవరి. శ్రీ
మూరి వరాహనరసింహాచార్యులు — అష్టపదులు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

4. రామక్రియ 4, 24 అష్టపదులందు కలదు. ఈ రాగమునకు మారుగ కామవర్ధని, మంగళకౌశికి రాగములిప్పుడు వాడబడు చున్నవి.

5. వరాళి రాగము 21, 22 అష్టపదులందు చెప్పబడెను. ఇందు లకు భిన్నముగ నిప్పుడు ఘంటా, మధ్యమావతి రాగములతో వీనిని పాడుచున్నారు.

6. దేశవరాళి రాగము : 10, 16, 19 అష్టపదులందు కలదు. ఇప్పుడు వీనియందు వరుసగా ఆనందభైరవి, పున్నాగవరాళి, ముఖారి రాగములు చేర్చబడెను.

7. 6 వ అష్టపదియందలి మాళవగౌడ కాంభోజిగను, 8 వ అష్టపదియందలి కర్నాట రాగము కన్నడగను, 9 వ అష్టపదియందలి దేశాఖ్యరాగము బిలహరిగను, 12 వ అష్టపదియందలి గుణకరీరాగము శంకరాభరణముగను 17 వ అష్టపదియందలి భైరవి రాగము ఆరభిలేక మోహనరాగముగను మార్చి భిన్నరాగములతో పాడుచున్నారు. 23 వ అష్టపదియందలి విభాస రాగమునకు మారుగ నాదనామక్రియ రాగము చేర్చబడెన''ని చెప్పిరి.

ఇక యతి రూపకము ఏకతాళములకు మారుగ చాపు చతురస్ర, త్ర్యస్రజాతి త్రిపుట, ఝంప తాళములుగను, నెలయించి పాడు చున్నారు. నిఃసార తాళము త్రిపుటగను, అష్టతాళము ఝంప తాళముగను మార్చబడెను.

నేటి సంగీత ప్రచారకులు మిశ్రితరాగములతో ఈ గేయము లను గానముచేయుచున్నారు. ఏ రాగమున పాడుకొనిన నేమి ? మాధుర్యమున్నచో ఏ రాగమయినను చెల్లును "Melody is the life of the music"

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

'గీతగోవిందము' అని జయదేవుడు పెట్టిన పేరువలననే గీతి ప్రధాన గ్రంథమని మనము గ్రహింపగలము. ఇది గోవిందుని గురించి గానము చేయబడిన గ్రంథము. ఇందలి గేయములను పదావళి అనుట సముచితమే. ఏదేని ఒకరాగములో సమకూర్పబడిన సాహిత్యమునకు పదము అనుపేరు వాడబడుచున్నది.

పదము అనగా సాహిత్యపరమైన అర్థమునందు అర్థయుక్తమగు అక్షర సముదాయము అని భావము. కాని సంగీత శాస్త్రమునందు పదము గానయోగ్యమను అర్థమందే ప్రయోగింపబడినది. జయదేవుడు

"మధురకోమల కాంత పదావళీం శృణు" 1 - 2

అని తన పదావళియందు సంగీత సాహిత్యములను వినిపించినాడు.

జయదేవుని అనంతరకాలమునందును భక్తి గీతముల పరముగ 'పద' ప్రయోగము చేయబడినది. పురందరదాసుని కన్నడపదములు, కుట్టుతాండవార్ వ్రాసిన తమిళపదములు భక్తిగీతములే,

తాళ్ళపాక చిన తిరుమలాచార్యులు

"వేదంబులు పౌరాణిక
వాదంబులు వరకవిత్వవాణీ వీణా
నాదంబులు కృతసుజనా
హ్లాదంబులు తాళపాక అన్నయ పదముల్"

అని తాతగారి పదములను ప్రస్తుతించుటను గమనింపవచ్చును.

భక్తశిఖామణి శ్రీ త్యాగరాజు అసావేరీ రాగమున

"పదము త్యాగరాజనుతునిపై గానిది
పాడియేమి ఏడ్చితే నేమి?

అని భక్తిపరముగ పదప్రయోగము జేసినట్లు స్పష్టమేగదా!

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

రఘునాథరాయలు 'శృంగార సావిత్రి'యందు

"ఘనమును రక్తియుంబొలక
గాఁదగు గీతములం బ్రబంధములే
మనుషగ రాగముల్ పదములం
బియిమీఱ పొలంబుఁదెచ్చుచో"

అని పదమును పేర్కొనెను.

పదము అనిన కేవలము భావకవితా సంకలనమే యన్నచో జయదేవ కవీంద్రుల అష్టపదులే భారతీయ భాషలన్నింటియందును ప్రప్రథమములని చెప్పుట నిర్వివాదాంశము. ఈ గేయములన్నింటను ఎనిమిది చరణములుండుటచే నివి అష్టపదులని పేర్కొనబడుచున్నవి. పదియవ పండ్రెండవ శతాబ్దముల మధ్యకాలమందు కవిత్వమంతయు సంస్కృతమందే సాగినది. కావున జయదేవుని మధుర కోమల కాంత పదావళి యావద్భారతదేశమునందే కాక ప్రపంచమందంతటను ప్రఖ్యాతివహించినది.

ఆధునిక యుగమున సంగీత ప్రపంచమున పదము అనునది నిరుపమాన సంగీతభరిత శృంగార సంబంధియగు గేయమను నర్థమున స్థిరత్వమును బొందినది. జయదేవుల అష్టపదులిట్టివియేగదా! ఇందలి శృంగారము లౌకికముగాదు. కేవలమలౌకికము. ఇది భావనామయ ప్రపంచమున మాత్రమే తీవెలుసాగినది. దీనినే మధురభక్తియంటిమి శ్రీకృష్ణపరమాత్ముడే నాయకుడు. భక్తుడే నాయిక. ఇది యిందలి పద లక్షణము.

ఈ గీతగోవిందాష్టపదులు అనేకములగు భజన కాలక్షేపముల యందును, దేవాలయ ప్రాంగణములందును పాడబడుచున్నవి. పూరీ దేవాలయమునందు నేటికిని ప్రతిదినము ఈ యష్టపదులు గానము

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

చేయబడుచున్నవి. ఆ దేవాలయమునందలి గోడలపై ఈ జయదేవాష్ట పదులు లిఖింపబడియుండుటను జూచిన వీని పావిత్ర్యమును ఊహింప గలము. తులసియాకులపై ఈ అష్టపదులుకొన్ని లిఖింపబడి వానితో పూజలు చేసెడివారని అచటి పౌరాణికుల కథనము. ఈ తులసీ దళములను బరికింపుడు.



ఇవి పూరీ ఆలయమునందలి పూజారిచే ఈ వ్యాసకర్తకు బహూకరింపబడినవి.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఒక భక్తి భావమునుగాని వేదాంత విషయమునుగాని ప్రచారము గావింపవలెనన్నచో దానికి తగిన ముఖ్యసాధనము సంగీతము "Music opens the sealed doors of the perception" వైష్ణవభక్తిలో సంగీతము ప్రముఖపాత్రవహించినది. మోక్షసాధనకు సంగీతము సులభోపాయమని వీరు గ్రహించినట్లూహింప వచ్చును. శ్రీకృష్ణుని వేణునాద మిట్టి సంగీతమునకు చిహ్నము. ఆ వేణునాదము జీవులను పరమాత్మ తనకడకు పిలచు వాదముగా ధ్వనించును. గీత రచనలో కళాదృష్టియేగాక అందు దాగిన ఈ యంతరార్థమునుగూడ గ్రహింపవలయును. ఇదియే భగవంతుని జేరుటకు మార్గము. సంగీతబద్ధ రచనలే సులభ ప్రచార యోగ్యములైనవి గదా! తెలుగున ద్విపదలు అట్లేర్పడినవే. ఒక ప్రక్రియ ప్రారంభింపబడినపుడు అది వన్నెలు దిద్దుకొని నిర్దిష్టమును నిర్దుష్టమును అగు రూపమును బొందును. పదము నేడట్టి స్థానమును జేరినది. తాళ్ళపాక అన్నమయ్య పదకవితా పితామహుడయ్యెను. క్షేత్రయ్య నాల్గువేల పదములకు పైననే వ్రాసినాడు.

జయదేవుని కావ్యగీతి శ్రావ్యమైనది. అది గానముచేయుటకే ఉద్దేశింబడినది. అనేక పర్యాయములు పాడబడినవి.

"పరాశరాది ప్రియవర్గకంఠే
శ్రీ గీతగోవింద కవిత్వమస్తు!" (12 – 11)

శ్రీ జయదేవభణిత మిదమనుపద నిగదిత మధురిపుమోదం
జనయతు రసికజనేషు మనోరమ రతిరస భావవినోదం (3 - 8)

విహితపద్మావతీ సుఖ సమాజే
భణతి జయదేవ కవిరాజరాజే. (21 - 8)
శ్రీ జయదేవభణిత రతివంచిత ఖండిత యువతివిలాపం
శ్రుణుత సుధామధురం విబుధా విబుధాలయతోऽపిదురాపం. (17 - 8)

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ జయదేవభణితమితి గీతం

సుఖయతు కేశవపదముపనీతం. (౧ — ౮)

సుధామధురములైన తన గీతములను వినుడని జయదేవుడు శ్లో నాడు. అవి పాడువారిని వినువారిని సుఖింపజేయునని మనవిజేసి కొనినాడు.

కాళిదాసాదులకు వాగర్థములమీదనున్న అధికారము మహో త్కృష్టమయినది. జయదేవునకును అట్టి అధికారమున్నది. జయదేవ మహాకవి శబ్ద సౌందర్యమునకొక విశిష్టతను సమకూర్చి పద్యకావ్యము నందే గీతి కావ్యముగూడ మలచి సంగీత ప్రాధాన్యముగల గ్రంథముగ రూపొందించినాడు. కాళిదాసాదుల మహాకావ్యములు కేవల పాఠ్య ములే. సహృదయస్వాదువులే. జయదేవుని పదవిన్యాసము, సమా సములు రాగయుక్తములు. మాధుర్యయుతములు. శ్రవణ సుఖము లును. ఈ గీతగోవిందములందలి శ్లోకములు సుమధుర భావనాభరిత ములు. గీతములు మధుర మకరంద ప్రవాహములు.

ఇట్టి గేయములను రచించుట కాధారమేమి? యను ప్రశ్న ముదయింపకపోదు. ఇట్టి గేయరచన జయదేవుని సృష్టియా? కాదు. జయదేవునకు పూర్వము పదునొకండవ శతాబ్దమందలి కాశ్మీర పండితు డగు క్షేమేంద్ర మహాకవి తన దశావతార చరిత్రమున ఒకక గేయ మును మాత్రమే శ్లోకములమధ్య నిబంధించినాడు.

శ్రీకృష్ణావతారమును దశావతారములలో నొకటిగా వర్ణించుచు

Dr. Urmila Sharma Collection, Varanasi

1 యచ్ఛన్గోకుల గూఢకుంజ గహనాన్యాలోకయన్కేశవః
సోత్కంఠం వలితాననే వనభువా సఖ్యేవరుద్ధాధ్వని
రాధాయా న న నేతి నీవిహరణే వైక్లబ్య లక్ష్యాక్షరాః
సస్మార స్మరసాధ్వసా స్ఖలతనో రోవోక్తి రిక్తాగిరః (171)

గోవిందస్య గతస్య కంసనగరీం వ్యాప్తా వియోగాగ్నినా
స్నిగ్ధశ్యామల కూలలీన హరిణే గోదావరీ గహ్వరే
రోమంథస్థిత గోగణైః పరిచయాదుత్కర్ణ మాకర్ణితం
గుప్తం గోకులపల్లవే గణగణం గోప్యః సరాగా జగుః (172)

2 లలిత విలాసకళా సుఖ ఖేలన
 లలనాలోభన శోభన యౌవన మానితనవమదనే
అలికులకోకిల కువలయ కజ్జల
 కాలకలింద సుతావివలజ్జల కాలియకులదమనే
కేశికిశోరమహాసురమారణ దారుణ
 గోకులదురిత విదారణ గోవర్ధన ధరణే
కస్య న నయనయుగం రతిసజ్జే
 మజ్జతి మనసిజ తరళతరంగే వరరమణీరమణే (173 పుట 80)

ఉద్గీయమానే గుణ సాగరస్య గుణేగుణే రాగరసేన శౌరేః
గోపాంగనా గూఢరసానురాగా ముహుర్ముహుర్మోహహతా బభూవుః
(174)

ఇట్లు క్షేమేంద్రుడు కృష్ణావతారస్తుతిలో ఒకే ఒక్క గేయమును (173) శ్లోకములమధ్య కూర్చినాడు. అమ్మహాకవి వ్రాసిన ఈ గేయము జయదేవుని గేయ రచనమున కాధారభూతమైనది. దానినను

1. దశావతార చరిత్ర — క్షేమేంద్రుడు — పుట 80.
2. ” ” — పుట 80–173.

CC0. In Public Domain, Digitizagtion by eGangotri
Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కరించినందులకు కృతజ్ఞతా సూచనగా తన గేయరచనలో కథారంభ
ప్రారంభమునగల తృతీయాష్టపదిని రచించుచు

"లలిత లవంగలతాపరిశీలన కోమలమలయ సమీరే" (8 - 1)

లలిత అను పదముతో ప్రారంభముజేసినాడు. ఇట్లే బ్రహ్మవైవర్త
పురాణములోని

"మేఘావృతం నభోదృష్ట్వాశ్యామలం కాననాంతరం"

అను శ్లోకములోని భావమును గ్రహించుటచే తన నాందీ శ్లోకము

"మేఘైర్మేదుర మంబరం వనభువశ్యామా స్తమాలద్రుమైః (1 - 1)

అని మేఘపదముతోనే కావ్యారంభమునుజేసి బ్రహ్మవైవర్త పురాణ
మునందు తన కృతజ్ఞతను వెల్లడిజేసికొనినాడు.

క్షేమేంద్రుని గేయశైలికి జయదేవుని గేయశైలి సరిపో
చున్నదిగదా! అందున్న ఆ గేయము ననుకరించుచు ఇరువదినా
గేయములను రచించి ప్రపంచ ప్రఖ్యాతినార్జించి మహాకవియైనా
జయదేవుడు. పండ్రెండవ శతాబ్దియందు కృష్ణభక్తి వంగదేశము
దధికముగా నుండెడిది. జానపదులలో ఆ కృష్ణభక్తి పాటలే పాడబ
చుండెడివి. జయదేవుని గీతగోవింద కావ్యమునందలి గేయము
ఆ జానపద గేయముల ప్రభావముగూడ యుండి యుండవచ్చున
అసమంజసముగాదు. గేయములను పాడుటకే రచించెనుగాన వా
ఏ రాగ తాళములలో పాడవలెనో తానే పేర్కొని నాటి సం
విద్యను అర్వాచీనుల కందజేసినాడు.

"తవ కితవ! విధాయామంద కందర్పచింతాం
రస జలనిధిమగ్నా ధ్యానలగ్నా మృగాక్షీ" (6 - 1)

ఇందలి పదగుంభనము జయదేవుని కవితాశక్తికి నిదర్శనము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ధీరసమీరే యమునాతీరే
వసతివనే వనమాలీ
గోపీపీన పయోధర మర్దన
చంచల కరయుగశాలీ (11 1)

ఇందు భావవముకంటె గీతి మాధుర్యము ప్రధానమైనది.

ధ్వని ప్రధానమైనదియే ఉత్తమ కావ్యము. జయదేవుని గీత గోవిందమునందుగల ధ్వని ఒక ప్రత్యేకత నాపాదించుకొన్నది. అది ఆత్మను ప్రబోధించునది. ఇంద్రియ సుఖకరమైనది. వైష్ణవ సమాజమున మధురభక్తి ముఖ్యమైనదిగదా!

ఇందలి గేయములన్నియు చక్కని నడకలో మనురాతి మధురము కోమలమునగు విధముగ నడచినవి.

"స్మర సమరోచిత విరచిత వేశా"
గళిత కుసుమదర విలులిత కేశా
కాపి మధురిపుణా
విలసతి యువతి రత్యధికగుణా
హరిపరిరంభణ వలిత వికారా
కుచకలశోపరి తరళిత హారా (14వ గేయము)

ఈ గేయమును చదువునపుడు తక్షణమే పాఠకుడు ఆ కవితా ప్రవాహములో మునకలు వేయును. ఇందు కఠినాక్షరములు లేవు. సంయుక్తాక్షరములును అతిస్వల్పముగా అవసరమునుబట్టి ఉపయోగింపబడినవి.

సముదితమదనే రమణీవదనే చుంబనవలితాధరే
మృగమదతిలకం లిఖితి సపులకం మృగమివరజనీకరే గీ. గో. (15-1

ఇందలి ప్రాససౌకుమార్యముతో గేయమాధుర్యమును కవితా ప్రవాహవేగమున వ్యక్తముగావింపబడినది. యమకమును అంత్యనియమమును జయదేవుడు తఱచుగ వాడినాడు. పాఠకుని మనస్సును స్పందింపజేయుటకే ఇట్టి పద చమత్కృతిని గూర్చినాడు. వాస్తవము

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

నకు యమకము అక్కరలేకపోయినను అది సందర్భానుగుణము
ప్రయోగింపబడినపుడు శ్రుతి సుభగమగును.

"సంచరదధర సుధామధురధ్వని ముఖరిత మోహనవంశం
చలితదృగంచల చంచల మౌళికపోల విలోలవతంసం"

ఇందలి సుమధురమైన గీతి ఎవరిని స్పందింప జేయకుండును.

కావ్య ప్రపంచమున విరహముగూడ మధురమే. ఆ మధు
విరహమును మధురాతి మధుర గేయములలో సమకూర్చినా
ఛందస్సువలనను శైలివలనను మాధుర్యము గలిగినది.

మహాకవులకు ఛందస్సు మైనమువలె కరగును. వలసిన రూపు
సంతరించుకొనును. ఇందలి గేయములు పద్ధడీ (పద్ధతి) ఛంద
నాధారముగా జేసికొనబడి రచింపబడినవి.

"షోడశమాత్రాః పాదే పాదే
యత్రభవంతి నిరస్తవివాదే"
ఆవృత్త్యా సర్వపాదానాం గీయతే ధ్రువవస్యవా
చరణాంత సమప్రాసా పద్ధడీఛందసాయుతా" [2]

పాద పాదమునకు పదునారు మాత్రల నియమముగలది ప
ఛందస్సని శార్ఙ్గదేవుని కథనము. ఈ లక్షణమే జయదేవాష్టప
యందు చూడగలము.

[3] "చీర్నా జే జో జో లీర్వారి న్త్యేను ప్రాసేపద్ధతిః"
ఛందోనుశాసన. తృ. అ. 73 శ్లో..

"చగణ చతుష్టయం పాదాంత్యేనుప్రాసే సతిపద్ధతిః"
అని హేమ చంద్రసూరి పద్ధతి అను ఛందస్సునందు చెప్పినాడు.
అనగా మాత్ర. చతుష్కలః చ సంజ్ఞకః. అనగా నాల్గు మా

2. సంగీతరత్నాకరము శార్ఙ్గదేవుడు పుట 301 శ్లో. 294
3 హేమ చంద్రసూరి ఛందోనుశాసనము తృ అ. శ్లో 73

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గలది. అట్టివి నాల్గు గణములున్నచో అది పద్ధతి యను ఛందస్సునకు సంబంధించినదని సూరి మతము.

2 11	2 11	2 11	1111	
నిందతి	చందన	మిందుకి	రణమను	16 మాత్రలు

2 11	211	22	
నిందతి	ఖేదమ	ధీరమ్	12 మాత్రలు

మాత్రలు తక్కువయిన స్థలములందు రాగముతో పూరింపదగును.

హరిరభి సరతివ హతిమధు పవనే 16 మాత్రలు

కిమపర మధికసు ఖంసఖి భవనే 12 మాత్రలు

ఇట్లు లక్ష్యములను పరిశీలింపవచ్చును.

శ్రీ గీతగోవిందాష్టపదులన్నింటికిని సర్గములకు - నామముల నుంచినటుల దశావతార కీర్తిధవళము, హరివిజయమంగళాచారము, మాధవోత్సవ కమలాకరము సామోద దామోదర భ్రమరపదము మొదలగు విధముగా నామముల నుంచినాడు. ఈ నామ సార్థక్యములను కుంభరాణా తన సంగీత రాజమున పేర్కొనియున్నాడు. ఉదాహరణమునకు లలితలవంగ అను తృతీయాష్టపదికి మాధవోత్సవ కమలాకరమని పేరుంచబడినది. దీనిని వివరించుచు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"రచితో గద్యపద్యాద్యైర్వసంతే పార్థివోత్సవే
వసంతరాగే ఝంపతాలే మధ్యలయాంచితే
గమకాలప్తి భూయిష్ఠః పూర్ణకల్పః ప్రకీర్తితః
పూతాషన స్తేన పాతస్వరాంచిత విరాజితః
మాధవోత్సవ కమలాకరనామా ప్రబంధరాట్.
ఇతి మాధవోత్సవ కమలాకరనామా తృతీయ ప్రబంధః" [1]

అని తన సంగీతరాజమున పేర్కొనిన విషయములను రసికప్రియ
వ్యాఖ్యయందుట్టంకించినాడు. ఇవి స్వకపోల కల్పితములు. ఛందోను
శాసనమునందు హేమ చంద్రసూరి ఈ అష్టపదులలోగల నామము
లకు కొన్నింటికి లక్షణములను జూపినాడు. అవియన్నియు ఇం
అన్వయించునని చెప్పవీలులేదు. సంగీతరత్నాకరమునను శార్ఙదేవుడు

"యస్తు గద్యేన పద్యేన గద్యపద్యేన వాకృతః [2]
కైశిక్యా మంగలాచారః స నిఃసారుః స్వరాన్వితః (297 శ్లో)

త్రివిధోధవలః కీర్తి ర్విజయో విక్రమ స్తథా
చతుర్భిశ్చరణైః షడ్భిరష్టభిశ్చ క్రమాదసౌ (298 శ్లో)

అని లక్షణమును జెప్పినాడు.

దశావతార కీర్తి ధవళమను ప్రథమాష్టపదియందు పది చర
ములు గలవు. దశావతార వర్ణనము గనుక రెండు చరణము
పెంచవలసి వచ్చినది. శార్ఙదేవుడు చెప్పినది సామాన్య సూత్రము

రెండవ యష్టపది హరివిజయ మంగళాచారము. 'కైశికీరా
నిఃసారుతాలేన స్వరసహితో యో గీయతే స మంగలాచారః గద్య

1 కుంభరాణా రసికప్రియవ్యాఖ్య పుట 32
2 సంగీతరత్నాకరము శార్ఙదేవుడు పుట 306 శ్లో 298 శ్లో

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

పద్యజః గద్యపద్యజః ఇతి మంగళాచార ప్రబంధః" అని చెప్పిన లక్షణానుసారము 'శ్రితకమలేత్యా'ది ద్వితీయాష్టపది నిస్సారు తాళమందు కూర్పబడినది. జయదేవుడు దీనిని కైశికీరాగమునందు శాకగుర్జరీ రాగమునందు నిబంధించినాడు.

ఇటుల గీతగోవిందాష్టపదుల నామముల శాస్త్రబద్ధముగ నుంపబడినవియేయని తెల్లమగుచున్నది. ఈ విధముగ సంగీతశాస్త్రానుగుణముగ గానముచేయబడుటచే నికావ్యమునకు 'గీతగోవిందము' అని నామమిడుట సమంజసమగుచున్నది.

అపార సంగీత శాస్త్ర పాండిత్యమును అనన్యభక్తితో మేలవించి, అనిదంపూర్వమైన కవితారసాయనమును సృష్టించి, హనుమన్నారదాది పరమ భాగవతకోటితో సరిగద్దె నిల్చినవాడు జయదేవ మహాకవి.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గీతగోవిందము - అభినయ కళా వైభవము

గాంధర్వకళలో అభినయముగూడ ప్రధాన భూమికను వహించి నది. అభినయమనగా అంతరంగమునగల ఆనందమును శరీరముతో బహిర్గతమొనర్చుటయే. సంగీతముతో భగవంతుని కీర్తించినటుల అభినయముతోను పరమాత్మని మెప్పింపవచ్చును. విష్ణు ధర్మోత్తర పురాణమునందు భగవానుడు స్వయముగా మార్కండేయునకు జెప్పిన విషయములను బరిశీలించిన తెల్లమగును.

"మార్కండేయ ఉవాచ :

అతీవ రమణీయాంగం కిం తత్ బ్రూహిమే విష్ణు ధ. పురాణం శ్లో॥

శ్రీ భగవానువాచ :

నృత్తేనా రాధయిష్యంతి భక్తిమంతస్తు మాం శుభే
త్రైలోకస్యానుకరణం నృత్తే దేవి ప్రతిష్ఠితమ్. (17 శ్లో)

దేవతారాధనం కుర్యాద్యస్తు నృత్తేన ధర్మవిత్
స స్వకామానవాప్నోతి మోక్షోపాయం చ విందతి (28 శ్లో॥)

స్వయం నృత్తేన యః కుర్యా ద్దేవస్యపూజనం
విశేషేణ మహాభాగ తస్య తుష్యతి కేశవః
ఇతి శ్రీవిష్ణు ధర్మోత్తరే తృతీయఖండే మార్కండేయ-వజ్ర
సంవాదే నృత్తశాస్త్ర వర్ణనోనామ చతుర్వింశత్తమోఽధ్యాయః

అని విష్ణు ధర్మోత్తరఖండ పురాణము అభినయమునుగూ చెప్పినది. ఈ రహస్యము నెఱింగిన వాడగుటచేతనే జయదేవ మ

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శవి అభినయానుగుణముగ ఇరువది నాల్గు మధురమగు అష్టపదులను రచించి ధన్యుడైనాడు.

[1] "ఈ అష్టపదులన్నియు అభినయముకొఱకు ఉద్దేశింపబడినవి. ఈ విషయము కావ్యమునందలి రెండవ శ్లోకము 'పద్మావతీ చరణ చారణ చక్రవర్తీ' నిర్ధరించును. తాను పాడుచుండగా పద్మావతి నాట్యముచేసినదని గ్రహింపవచ్చును.

"విహిత పద్మావతీ సుఖసమాజే
భణతి జయదేవ కవిరాజరాజే" (21 - ౯)

అను గేయమునందీ విషయమును తెలిపినాడు.

ఈ విధముగా నృత్యమునకుద్దేశింపబడిన ఈ యష్టపదులన్నిటిని సంప్రదాయము చెడకుండ భద్రపరుపవలెన"ని శ్రీ ఎస్. గోపాలన్ గారి అభిప్రాయము.

---

1. " It is note worthy feature of the Astapadis that they have all been composed for the express purpose of being used for vrity (Dance with Abhinaya) This is indicated by the reference."

In the text of Astapadi, to the fact that Jaydev sang these Astapadies to the accompaniment of Nritya by his devoted wife, Padmavathi. He calls himself in introductory Verse No. 2 an expert indirecting the feet of Padmavati in her dance. (పద్మావతీ చరణ చరణా చక్రవర్తీ). and again he refers to the collaboration of Padmavati in his recital in astapadi 21. (విహిత పద్మావతీ సుఖ సమాజే భణతి జయదేవ కవిరాజరాజే) having thus been composed for the express purpose oy Nritya. The Abhinaya for all the picees must have been determined and preserved by tradition.

Sri S. Gopalan Abhinaya Vyakhaya introduction Page 3.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కవి కావ్యావతారికలో[1] తన ప్రశంసను జేసికొనుచు "జానీతే జయదేవ ఏవ సందర్భ శుద్ధింగిరాం" అని చెప్పుకొనినటులనే

వాగ్దేవతా చరిత చిత్రిత చిత్తసద్మా
పద్మావతీ చరణ చారణ చక్రవర్తీ
శ్రీవాసుదేవ రతికేళి కథాసమేత
మేతం కరోతి జయదేవ కవిః ప్రబంధమ్" (1 - 2)

అను శ్లోకమునందు తనను పద్మావతీ చరణ చారణ చక్రవర్తిగా వ్యంగ్యధోరణిలో చెప్పుకొనినాడు. ఇట

"పద్మావతీ చరణ చారణ చక్రవర్తీయను విశేషణమునందు

[1] పద్మావతీ = లక్ష్మియొక్క, చరణ = పాదములయొక్క, చారణ = పరిచర్యచేత, చక్రవర్తీ = కవిరాజైన అనియును

పద్మావతీ = పద్మావతి అను తన భార్యయొక్క చరణ = పాదములచే చారణ = నాట్యము చేయించుటయందు చక్రవర్తీ = నేర్పరియైన జయదేవ మహాకవి" అను రెండర్థములును పొసంగునట్లు కవి నేర్పుగా తెలుపుకొనినాడు.

"భగవత్సన్నిధియందు నాట్యాద్యుపచారములను శ్రీకృష్ణునకు సమర్పించుట భాగవత లక్షణమైనందునను, ఈ కావ్యము శృంగార ప్రధానమగుటం జేసి యా రసమున కాలంబన విభావముగ తన ప్రియురాలి తోడంగూడి భగవల్లీలాను సంధాన మొనర్చుట సమంజసమైనందునను, ఇంతియగాక జయదేవునకు తన ప్రియురాలి యందు భార్య అను జ్ఞానము మాత్రమే కాక భాగవతీ ప్రతిపత్తిగూడ

1. ఉత్పలవారి వ్యాఖ్య పుట 8

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గలిగి యున్నందున భాగవత సహాయుడై భగవద్ధ్యానము సేయుట యుక్తమైనందునను, సర్వేశ్వరుడగు శ్రీకృష్ణునియెదుట తన భార్యను నృత్యము సేయించుట బాగుగనే యిన్నది"[1] అని గీతగోవిందమునకు ఆంధ్రమునందు వ్యాఖ్య రచించిన శ్రీ ఉత్పల వేంకట నరసింహాచార్యులవారి అభిప్రాయము.

కావున జయదేవుడు పద్మావతీ చరణ చారణ చక్రవర్తియని స్వవిషయముగ చెప్పుకొనినటుల యూహించుట సమంజసమేయగును. పైయభిప్రాయమునకు తోడు కావ్యమున ఈ గేయములు భక్త సమాజముతో గలిసి పాడినటుల

"తవచరణే ప్రణతా వయమితిభావయ
కురుకుశలం ప్రణతేషు" (2 - 8)

"విహిత పద్మావతీ సుఖసమాజే
భణతి జయదేవ కవిరాజరాజే" (21 – 8)

పరాశరాది ప్రియవర్గకంఠే
శ్రీ గీతగోవింద కవిత్వమస్తు (2 సర్గ - 11 శ్లో॥

అను పాదముల వలన గ్రహింపవచ్చును.

ఈ ఇరువది నాల్గు గేయములందలి అభినయానుకూలమగు విషయములను బరిశీలింతము.

---

1. ఉత్పల వేంకట నరసింహాచార్య గీ. గో. వ్యాఖ్య పుట 6

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఈ సందర్భమున డా॥ యస్. సి. ముఖర్జీగారి అభిప్రాయము చూతుము.

"శ్రీకృష్ణ పరమాత్ముని స్తుతించు భావముతో అష్టపదీ రచనము గావింపబడినది. అనుసంధానముగా శ్లోకములు వ్రాయబడినవి. ఇది నాటకసరళికి జెందదు. ఇందలి మూడు ప్రధాన పాత్రలును ఏక పాత్రాభినయములవంటివి... జయదేవుని ఈ భక్తికావ్యము పరమాత్ముని సమ్ముఖమున నాట్యము సేయుచు గానము చేయుటకు కూర్చ బడినది. పద్మావతీ జయదేవులే రాధా కృష్ణ పాత్రధారులై యుండ నగును. జయదేవుడు పాడినాడు. పద్మావతి అభినయించి నది." 1

---

1 The Astapadies are introduced by Verses setting out the situation which gives them birth and they are followed by prayers addressed to Krsna. There is no dilogue in the strict sence of Drama, and the three Characters are engaged in a kind of Lyrical monologue.

It is said that the celestial song of Jayadev was meant for singing before Krsna Govinda with the accompaniment of dance.

It may be that the poet and his wife actually played the roles of Radha & Krsna. Jayadev sang and Padmavati danced"

Dr. S. C. Mukharji - A study of Vaishnavism in ancient and medival Bengal, Page 95.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

జయదేవుడు పాడుచుండగా పద్మావతి నృత్యము చేసినట్లు చెప్పినారు." శాసనాధారముల మూలమున పూరియందును, కెందూలి యందును గీతగోవిందము గానము చేయబడినది. అభినయింపబడినది.

(From inscriptioal and other Evidences, it is proved that the Gita Govinda was actually danced or sang at Puri and KENDULI.) [1]

ఇందు చెప్పబడిన శిలాశాసనము 1348 వ సంవత్సరమునందు వేయబడినదని యమ్. ఆర్. మజుందార్ బొంబాయి విశ్వవిద్యాలయ పత్రికయందు గలదని తెలిపినారు. [2]

గీత గోవిందమును ప్రథమముగ ఆంగ్లమునందనువదించిన విలియమ్ జోన్సు కెందూలియందు జయదేవుడు పద్మావతియు అభినయించినటుల ఏషియాటిక్ జర్నలు రెండవ వాల్యూమునందు 168 వ పుటలో తెలిపినాడు.

నేటికిని ఈ యష్టపదులు ప్రతిదినము పూరీయందలి జగన్నాథాలయమున గానము చేయబడుచుండుటను ఈ వ్యాసకర్త చూచుట జరిగినది.

జయదేవుడు కేవలము కవితా సౌందర్యమునకుగాని ఆనందము కొఱకుగాని, ప్రజ్ఞా ప్రదర్శనమునకుగాని గీత గోవిందమున అష్టపదులను వ్రాయలేదు. తన కవనశక్తితో బాటు తన సంగీత మాధుర్యముతో బాటు నాట్య పద్ధతియందు తన భావములను అభినయపూర్వకముగ ప్రదర్శించు మహోన్నత భావముతో అష్టపదులను రచించినట్లు ఊహింపగలము.

1. Dr. S. C. Mukhargi - IBID

2 Bombay University Journal – Vol 6 Page 6, 125.

19]

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"శ్రీ జయదేవ భణిత మిదమధికం
యదిమనసా నటనీయం
హరివిరహాకుల వల్లవయువతి సఖీ
వచనం పఠనీయమ్" గీ. గో. (8 - 8)

జయదేవుని సూక్తి మనస్సుతో అభినయింపదగినది' అను భావమును ప్రకటించినాడు.

ఈ సందర్భమున శ్రీమతి కపిలవాత్స్యాయనగారి యభిప్రాయ మును బరికింతము. [1]

"నాట్యము మూలమున జయదేవాదులు నిర్మాణాత్మక సిద్ధాంతమును సమాజమున కందించిరి. మత సిద్ధాంతము, ఆధ్యాత్మిక భావము ఇట్టి కళారూపమున అందజేయబడుచున్నది"

కావ్యములలో నాట్యమును ప్రవేశపెట్టుట ప్రాచీనమైనదేగాని నూతనముగాదు. విష్ణు ధర్మోత్తర పురాణము నాట్య శాస్త్ర వర్ణనము జేసినది.

అశ్వఘోషుడు బుద్ధచరిత్రయందు ముఖముతో చూపెడు భావ ప్రకటనలు, ముద్రలు వాయిద్య విశేషములు మొదలగువాని దెలిపినాడు.

---

1. Thorugh dance they have communicated abstract theories, and not a small part of our mytholgy, religion and spiritual thought is closely related to or symbolized in this art form" – Kapilavatsyayan - classical Indian dance literature Page 16:.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కాళిదాసు రఘువంశ మహాకావ్యమునందు రఘు మహారాజు యొక్క పుట్టుక సందర్భమున ప్రమోద నృత్యమునుగూర్చి ముచ్చటించినాడు.

శ్లో. సుఖశ్రవాః మంగళతూర్య నిస్వనాః ప్రమోదనృత్తైః
సహవారయోషితామ్
న కేవలం సద్మని మాగధీపతేః పథివ్యజృంభత దివౌకసామపి
(రఘువంశ – సర్గ ౩ – శ్లో 19)

అట్లే మాలవికాగ్నిమిత్రమున మాలవికకు ఛలితమను నాట్యమును నేర్పించినట్లును, నాట్యాచార్యులు హరదత్త గణదాసులనువారు అగ్నిమిత్రుని ఆస్థానమున నున్నటుల దెలిపినాడు. మాలవిక నాట్యమును ప్రదర్శింపజేసినాడు కాళిదాస మహాకవి.

కుమారసంభవమునందు పార్వతి శివుని నాట్యమును బ్రహ్మచారికి వర్ణించి చెప్పును

[1] చలచ్ఛిఖాగ్రో వికటాంగ భంగః
సుదంతురః శుక్ల సుతీక్ష్ణతుండః
భ్రూ వోపవిష్టః స హి శం రేణ
తస్యా వినోదాయ ననర్త భృంగీ.

కంఠస్థలీలోల కపాలమాలో
దంష్ట్రాకరాలాననమ భ్యనృత్యత్
ప్రీతేన తేప ప్రభుణా ప్రణున్నా
కాలీ కలత్రస్య ముదే ప్రియస్య -

భారవి కిరాతార్జునీయమునందు గణికులు తమ నాట్యముచే అర్జునుని ఉత్తేజపరచినటుల దెలిపినాడు.

1. కుమార సంభవం – కాళిదాసు – ౮ వ సర్గ ౪౫ శ్లో, ౪౮ శ్లో.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్లో. "సమఃథరా వర్గిత పీవర స్తనీః పరిశ్రమ క్లాంతవిలోచనోత్పలాః
పరీక్షితుం నోపరరామ వల్లవీ రభిప్రవృత్తా ఇవ వారయోషితః
(భారవి కిరాతార్జునీయమ్ IV-1)

దండి మహాకవి దశకుమార చరిత్రమునందు కల్పసుందరి కళలను వర్ణించినాడు.

కామరూపేశ్వరస్య కళిందవర్మనామ్నః కన్యాకల్ప సుందరీ కలాసు రూపేచ అప్సరసోః పృతిక్రామంతీ మభిభూయవర్తతే 1

ఈ విధముగా ప్రాచీన కవులు తమ కావ్యములలో నాట్య సంబంధియగు విషయములను దెలిపి తమ నాట్యకళాభిజ్ఞతను ప్రదర్శింపగా, జయదేవ మహాకవి ప్రత్యక్షముగా తాను చరణ చారణ చక్రవర్తినని చెప్పుకొనినాడు. అష్టపదులను అభినయానుకూలము లుగా రచించి ప్రపంచ ప్రఖ్యాతినందినాడు.

ఇక జయదేవుడు అభినయ కళాకుశలు డెట్లయినాడో పరి లింతము.

నాట్యము, నృత్యము, నృత్తము అను మూడు విధములైన ప్రదర్శనములలో గీత గోవిందము నృత్యమునకు సంబంధించినది.

"నృత్యము అనగా పతాక త్రిపతాక అర్ధపతాక మొదలగు హస్తములయొక్క ప్రయోగములతో ఒక పాటయొక్కగాని పదము యొక్కగాని అర్థమును దెలుపుచు తాళ లయలననుసరించి పదవిన్యాసము జేయుట

రసభావ ప్రదర్శనలేక కేవలము కొన్ని మృదంగజతులకు తాళములకు స్వరములకు అంగ విన్యాసము ప్రదర్శించుట నృత్తము

1. దండి — దశకుమార చరిత్ర ఉత్తర పీఠిక - తృ. ఉ. పుట 91

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఒక కథను ఆధారముజేసికొని అనేక పాత్రప్రవేశము చేయబడి గాన అభినయాదుల మూలమున భావప్రకటనము జేయుచు కథను నడిపించునది నాట్యము.

ఈ మూడింటి లక్షణములను బరిశీలింపగా గీత గోవిందాష్టపదులు నృత్యమునకే సంబంధించినవని తెలియనగును." 1

నృత్యములో ఒక భావమును ప్రదర్శించుటకుగాని ఒక పాట యొక్క అర్థమును దెలుపునపుడుగాని చేతివ్రేళ్ళు చాచుట, ముడుచుట, అనేక పద్ధతులలో ఆకారములు కల్పించుట అనుదానికి 'హస్త' మని యనబడును. ఈ హస్తములనే ముద్రలనికూడ పిలచుచున్నారు. అసంయుత హస్తములు సంయుత హస్తముద్రలు గ్రీవాభేదములు మొదలగు భరతుని నాట్యశాస్త్ర లక్షణముల ననుసరించి ఈ అష్టపదులను రచించినట్లు అభినయ వాఖ్య దెలుపుచున్నది.

ఈ అభినయ వ్యాఖ్య కేవలము గీత గోవింద శ్లోకములకు గేయములకు ప్రతిపదమునకు అభినయ విధానమును జూపు గ్రంథము. దీని రచయిత ఎవరో తెలియలేదుగాని ఈ గ్రంథము జయదేవుని శిష్యులలో నొకరై యుండవచ్చునని తంజావూరు గ్రంథాలయాధికారులు శ్రీ యస్. గోపాలన్ గారూహించి యున్నారు.

"లలిత = లోలితాల పల్లవేన
లవంగ = కించిదూర్ధ్వానీత తర్జనీక కపిత్థేన
లతా = లతాహస్తేన
పరిశీలన = మిలితసూచీ ముఖాభ్యాం
కోమల = చలితాంగుష్ఠ హంసాస్యేన
మలయసమీరే = ఊర్ధ్వస్థితాలపల్లవ త్రిర్యగ్గతోర్ధ్వతల
చల త్రి పతాకేన" 2

1. నటరాజ రామకృష్ణ - నాట్యకళా చరిత్ర.
2. అభినయ వ్యాఖ్య — పుట 24 T. J M S. S.)

Dr: Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అని ప్రతి పదమునకు ఎట్లు నృత్యము చేయవలయునో ఈయ బడియున్నందున ఇయ్యవి అభినయ యోగ్యములనుటకు సందియ మేమున్నది. భరతుని నాట్యశాస్త్రము ననుసరించియే ఈ గేయము లన్నియు వ్రాయబడినటుల స్పష్టమగును.

గీత గోవిందాష్టపదులు సాత్త్వికాభినయములు. భరతుడు తన నాట్యశాస్త్రమున

"స్వేదః కంపోఽథ రోమాంచః స్వరభంగోఽథవేపథుః
వైవర్ణ్యమశ్రుప్రళయా విత్యష్టౌ సాత్త్వికా స్మృతాః

అని చెప్పినాడు ఈ సాత్త్విక వికారములు ఎనిమిది.

అవి చెమట, వణకుట, గగుర్పాటు, స్వరము మారుట, చ నము, నైవర్ణ్యము, కన్నీటుగారుట, కన్నీరు లేకుండుట.

"అలస నిమీలితలోచనయా పులకావలి లలితకపోలం
శ్రమజల సకల కళేబరయా వరమదన మదాదతిలోలం (6 - 4)

చెక్కిళ్ళయందు గగుర్పాటు కలిగెనని రాధ చెప్పినది.

"పులకావలి = అంగదర్శిత చలద్దండవిపక్షేణ
లలిత = లోలితాలపల్లవేన
కపోలం = ఉత్తాన వంచితేన" [1]

ఇట్లు ప్రదర్శింపవలయునని అభినయ వ్యాఖ్య.

"మామియం చలితా విలోక్యవృతం వధూనిచయేన
సాపరాధతయా మయాఽపి నవారితాఽతిభయేన (7 – 1)

ఈ యష్టపదియందు నాయకుడగు కృష్ణుని మదనావస్థ చెప్పబడి ఇది స్మరణమను మదనావస్థ.

1. అభినయ వ్యాఖ్య - షట 63

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

రసార్ణవ సుధాకరమందు స్మరణమీవిధముగా నిర్వచింప బడినది.

"అర్థానాం అనుభూతానాం దేశకాలానువర్తినాం
సాతత్యేన పరామర్శః మానసస్యానుస్మృతిః" 1

"చింతయామి తదాననం కుటిలభ్రుకోపభరేణ
శోణపద్మ మివోపరిభ్రమితాకులం భ్రమరేణ (7 - 3)

ఇందు గుణకీర్తనమను నాల్గవ మన్మథావస్థ చెప్పబడినది.

చింతయామి = హృద్గత సందంశేన ముకులయా దృష్ట్యా చ
తత్ = పార్శ్వగత సూచీముఖేన
ఆననం = హనోరధోవర్తిత త్రాలపల్లవేన
కుటిల భ్రు = తామ్రచూడే నోత్క్షిప్తయా భ్రువా క్రుద్ధయా దృష్ట్యా, ఉరోదేశాచ్చల
కోపభరేణ = దూర్ధ్వసమానీత త్రిపతాకే నోద్వాహితశిరసా
అని అభినయ వ్యాఖ్య.

"తన్వి ఖిన్నమసూయయా
హృదయం తవాకలయామి
తన్నవేద్మి కుతో గతాఽసి
న తేన తేఽను నయామి" (7 - 5) గీ గో.

ఇందు పూర్వార్థమున ఉద్వేగావస్థ చెప్పబడినది. ఉత్తరార్థమున విలాపావస్థ చెప్పబడినది.

1. ఉత్పల వేంకటనరసింహాచార్య వ్యాఖ్య - పుట 81

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"క్షమ్యతామపరం కదాపి తవేదృశం నకరోమి" 7 – 7

"ఆతస్మిం స్తదితి భ్రాంతి రున్మాదా దేవ జాయతే"

అనునట్లు ఈ పాదమునందు ఉన్మాదావస్థ చెప్పబడినది.

జయదేవుడు అష్ట విధ నాయికాభినయమునకు అవకాశము గల్పించు విధమున కథాభాగమును పెంచి గేయములను రచించినాడు.

శ్లో॥ నాయికా లక్షణైర్యుక్తా గీత కావ్యేషు దర్శితా

ఏకైవ నాయికా వ్యాపి హరమూర్తిరి వాష్టధా॥

నాయిక ఒకర్తుకయే యయినను శివుడు అష్టమూర్తులను ధరించిన విధమున ఎనిమిది రూపములను బొందవచ్చునని భరతుని లక్షణము.

తత్ర వాసకసజ్జా చ విరహోత్కంఠితాపి వా

స్వాధీనభర్తృకా చాపి కలహాంతరితాపి వా

ఖండితా విప్రలబ్ధా వా తథా ప్రోషిత భర్తృకా

తథాభిసారికా చైవా జ్ఞేయ స్త్వష్టౌ తు నాయికాః

ద్వావింశోధ్యాయః - 211 - 21 శ్లో

వాసకసజ్జిక విరహోత్కంఠిత స్వాధీన భర్తృక కలహాంతరిత ఖండిత విప్రలబ్ధ ప్రోషితభర్తృక అభిసారిక - అను ఎనిమిది విధములుగా ఈ నాయికా భేదములు చెప్పబడినవి. జయదేవుడు ఈ నాయికావస్థలను ఏయే గేయములందు జూపెనో పరిశీలింతము.

1. వాసక సజ్జిక : రతి సంభోగలాలసయై సంతోషముతో అలంకరించుకొను నాయిక.

"ఉచితే వాసకే యాతు రతిసంభోగలాలసా

మండనం కురుతే హృష్టా సా వై వాసక సజ్జికా"

ద్వావింశోధ్యాయ - 218 శ్లో.

రసార్ణవ సుధాకరమునందు వాసక సజ్జిక లక్షణ మిట్లుగలదు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్లో. భరతాద్యైరభిదధే స్త్రీణాం వాసస్తు వాసకః
స్వవాసక వశాత్కాంతే సమేష్యతి గృహం ప్రతి
సజ్జీకరోతి చాత్మానం యా సా వాసక సజ్జికా.

ప్రథమ విలాసము శ్లో 1:8

ఈ నాయికను పంద్రెండవ గేయమునందు నిరూపించినాడు.

గుణకరీరాగేణ - రూపకతాళేన గీయతే

పశ్యతి దిశి దిశి రహసి భవంతం
త్వదధర మధూని పిబంతం
నాథ! హరే! జగన్నాథ! హరే!
సీదతి రాధా వాసగృహే
ముహురవలోకిత మండన లీలా
మధురిపు రహమితి భావనశీలా ....సీదతి ...
భవతి విలంబిని విగళితలజ్జా
విలపతి రోదితి వాసక సజ్జా నాథహరే
శ్రీ జయదేవకవే రిదముదితమ్
రసిక జనం తనుతా మతిముదితం. „

ఇందు రాధ సంకేతస్థానమునందు తగిన ఆభరణములను ధరించి కృష్ణునికొఱకై ఎదురుచూచుచున్నది. అతడు వచ్చుట ఆలస్యము కాగా లజ్జను విడిచి విలపించుచున్నది. ఇది అభినయమునకు దగిన గేయము. దీని అభినయవిధము అభినయ వ్యాఖ్యలో సంపూర్ణముగ నీయబడినది. 1

రెండవ నాయిక విరహోత్కంఠిత

1. అభినయ వ్యాఖ్య — పుట 107

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అనేక కార్యవ్యాసంగాద్యస్యా నాగచ్ఛతి ప్రియః
తదనాగత దుఃఖార్తా విరహోత్కంఠితాతు సా

భరత : ద్వావింశోధ్యాయ : శ్లో 214

"ఆగంతుం కృతచిత్తోపి దైవాన్నాయాతి యత్ప్రియః
తదనాగమ దుఃఖార్తా విరహోత్కంఠితామతా !"

సాహిత్యదర్పణ – తృతీయపరిచ్ఛేద – 88 శ్లో.

తగిన దినమందు ప్రియుడు నాయిక చెంతకు రాకుండుటచే విర
హాగ్నితో దహింపబడు నాయిక విరహోత్కంఠిత యనబడును.

ఈ నాయికా లక్షణము ఎనిమిదవ అష్టపదియందును అర(వ)
యష్టపదియందును నిరూపింపబడినది.

కర్ణాట రాగైకతాళి తాళాభ్యాం గీయతే

1. నిందతి చందన మిందు కిరణమను నిందతి ఖేదమధీరమ్
వ్యాళనిలయ మిళనేన గరళమివ కలయతి మలయ సమీరం
మాధవ మనసిజ విశిఖ భయాదివ భావనయాత్వయి లీనా
సా విరహే తవదీనా (8 - 1)

2. విలిఖతి రహసి కురంగమదేన భవంత మసమశర భూతం
ప్రణమతి మకర మధో వినిధాయకరేచ, శరం నవ చూత(మ్)
సా విరహే తవదీనా

8. శ్రీ జయదేవ భణిత మిద మధికం యది మనసానట నీయ(మ్)
హరి విరహాకుల వల్లవ యువతి సఖీ వచనం పఠనీయం.

ఈ గేయమునందు రాధా విరహము నిరూపింపబడినది. చం(దన)
మును నిందించినది. చంద్రుని చూడజాలకున్నది. మలయ సమీ(ర)

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

బాధాకరముగా నున్నది.

3. స్వాధీన భర్తృక :- నాయకుడు సురతాతి రసబద్ధుడై తన సమీపముననే యుండగా సంతోషము, అభిమానము గలిగియుండు నాయిక.

సురతాతి రసైర్బద్ధో యస్యాః పార్శ్వే తు నాయకః
సాంద్రామోదగుణ ప్రాప్తా భవేత్ స్వాధీన భర్తృకా

భరత : ద్వావింశోధ్యాయ 215 శ్లో.

ఈ లక్షణము పదునైదవ యష్టపదియందు గలదు.

గుర్జరీ రాగైకతాళీతాళేన గీయతే

1. సముదితమదనే రమణీవదనే చుంబనవలితాధరే
మృగమదతిలకం లిఖతి సపులకం మృగమివ రజనీకరే
రమతే యమునా పులినవనే
విజయీ మురారి రధునా

2. ఘనచయరుచిరే రచయతి చికురే తరళిత తరుణాననే
కురవక కుసుమం చపలా సుషమం రతిపతి మృగకాననే

4. జితబిసశకలే మృదుభుజయుగళే కరతళనళినీదళే
మరకతవలయం మధుకరనిచయం వితరతి హిమశీతలే

7. రమయతి సుదృశం కామపి సుభృశం ఖలహలధరసోదరే
కిమఫల మవసం చిరమిహ విరసం వదసఖి ! విటపోదరే

8. ఇహరస భణనే కృతహరిగుణనే మధురిపుపదసేవకే
కలియుగ చరితం నవసతు దురితం కవినృప జయదేవకే॥

ఈ గేయమునందు స్వాధీన భర్తృకలక్షణములుగలవు. నాయు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కుడు ప్రియురాలియందు కస్తూరిని దిద్దుట, కేశములయందు పుష్ప ములనుంచుట, హారము నలంకరించుట, లత్తుకను పూయుట మొద లగు పనులను ఆనందముగా చేయుచుండగా నాయిక సంతోష పార వశ్యమును బొందుచున్నది.

ఇరువది మూడవ గేయమునందును ఈ స్వాధీనభర్తృకలక్షణ ములు నిబంధింపబడినవి.

1. కిసలయశయనతలే కురు కామిని! చరణ నళిన వినివేశం
తవ పదపల్లవ వైరిపరాభవ మిద మనుభవతు సువేశం।
క్షణ మధునా నారాయణం
అనుగతమనుసర రాధే

5. అధరసుధారసము పనయభామిని! జీవయమృతమివదాసం
త్వయి వినిహితమనసం విరహానల దగ్ధవపుష మవిలాసం॥

6. శశిముఖి! ముఖరయ మణిరశనాగుణ మనుగుణకంఠనినాదం
శ్రుతియుగళే పికరుతవికలే మమ శమయ చిరాదవసాదం॥

నాయికకు నాయకుడు అనుకూలుడైనాడు. ఆతని చేష్టలకు నాయిక పారవశ్యమును బొందుచున్నది.

4. కలహాంతరిత :- ఈర్ష్యా కలహమువలన వెడలిన ప్రియుడు మరలి రాకుండుటచే కోపమును జెందిన నాయిక కలహాంతరిత యనబడును. దీనికి భరతుడు జెప్పిన లక్షణము

ఈర్ష్యా కలహనిష్క్రాంతో యస్యా నాగచ్ఛతి ప్రియః
సామర్షవశసంప్రాప్తా కలహాంతరితా భవేత్
భరత : ద్వావిం 6-216 శ్లో

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఈ కలహాంతరితను ప్రవేశపెట్టుచు కవి వాచ్యముగ

శ్లో. "తామథ మన్మథఖిన్నాం రతిరసభిన్నాం విషాదసంపన్నామ్
అనుచింతిత హరిచరితాం కలహాంతరితామువాచ రహసి సఖీ.

గీ. గో. 9 – 1

గుర్జరీ రాగయతి తాళాభ్యాం గీయతే

1. హరిరభి సరతి వహతి మధుపవనే
కిమపరమధికసుఖం సఖి భవనే
మాధవే మా కురు మానిని మానమయే॥

2. తాళఫలాదపి గురుమతి సరసమ్
కిం విఫలీకురుషే కుచకలశం ? మాధవే॥

5. సజల నళినీదళ శీతల శయనే
హరిమవలోకయ సఫలయ నయనే ,,

8. శ్రీ జయదేవ భణిత మతి లలితం
సుఖయతు రసికజనం హరిచరితం ,,

ఇందు నాయికయొక్క కోపస్వభావము, ఆమె సంతాపము చక్కగ సూచింపబడినది.

5. ఖండిత నాయిక

5. ఖండిత :– నాయికతో గూడియుండవలసిన సమయమున ప్రియుడు మఱొక నాయికతో గూడియుండి తన కడకు రానిచో అట్టి దుఃఖముతో కుములు నాయిక ఖండిత యనబడును

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వ్యాసంగాదుచితే యస్యా వాసకే నాగతః ప్రియః
తదానగమ దుఃఖార్తా ఖండితా సా ప్రకీర్తితా

భరత. ద్వా. అ 211 శ్లో

దీనికి రసార్ణవ సుధాకర లక్షణము

శ్లో. ఉల్లంఘ్య సమయం యస్యాః ప్రియస్చాన్యోపభోగవాన్
భోగలక్ష్మాంకితః ప్రాతరాగచ్ఛేత్సా హి ఖండితా॥

ప్రథమ విలాసము 130 శ్లో

దీనికి లక్షణాంతరమును గలదు.

శ్లో. నిద్రా కషాయ మకులీకృత తామ్రనేత్రో
నారీ నఖత్రిణ విచిత్ర సర్వగాత్రః
యస్యాః కుతోఽపి గృహమేతి పతిః ప్రభాతే
సా ఖండితా నిగదితా కవిభిః పురాణైః

(పదద్యోతనిక వ్యాఖ్య - పుట 162)

ఈ లక్షణముగల నాయిక పదునేడవ ప్రబంధమునందు ప్రవేశ పెట్టబడినది.

భైరవరాగే యతి తాలేన గీయతే

1. రజనిజనితగురు జాగరరాగ కషాయితమలస నిమేషమ్
వహతి నయనమనురాగమివ స్ఫుటముదిత రసాభినివేశమ్
హరిహరి యాహి మాధవ! యాహి కేశవ! మావదకైతవవాదమ్
తామనుసర సరసీరుహలోచన! యా తవహరతి విషాదమ్.

2. కజ్జల మలిన విలోచన చుంబనవిరచిత నీలిమరూపమ్
దశనవసనమరుణం తవ కృష్ణ! తనోతి తనోరనురూపమ్.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

3. వపురనుహరతి తవ స్మర సంగర ఖర నఖరక్షతరేఖమ్
మరకత శకలకలిత కల ధౌతలిపేరివ రతిజయలేఖమ్.

5. దశనపదం భవదధరగతం మమ జనయతి చేతసి ఖేదమ్
కథయతి కథమధునాపి మయా సహ తవ వపురేతద భేదమ్.

7. భ్రమతి భవానబలా కబలాయ వనేషు కిమత్ర విచిత్రమ్
ప్రథయతి పూతనికైవ వధూవద నిర్దయబాల చరిత్రమ్.

8. శ్రీ జయదేవ భణిత రతివంచిత ఖండితయువతి విలాపమ్.
శృణుత సుధామధురం విబుధా! విబుధాలయతో౽పి దురాపమ్.

ఇందు ఖండిత నాయికా లక్షణములగు దూషణాదులుగలవు. నాయకుని కనులెఱ్ఱబడుటకు కారణమూహించినది. పెదవుల గంట్లను కనిపెట్టినది. తనయందు నిర్దయగా కనబడుటకు పూతనాదివధజేసిన కాఠిన్యము కారణమని యూహించినది.

నాయకుడు రేయిరంతయు వేరొక నాయికకడ గడిపి ప్రభాతమున ఈ నాయికకడకు వచ్చినాడు. ఈ ఖండిత నాయికను జూపించి

శ్లో. అథ కథమపి యామినీం వినీయ స్మరశరజర్జరితాపి సా ప్రభాతే
అనునయ వచనం వదంతమగ్రే ప్రణతమపి ప్రియమాహ సాభ్యసూయం

అని పరకాంతాగతుడైన నాయకుడు ప్రభాతముననే వచ్చి బతిమాలుకొనుచున్నాడని జయదేవుడు సూచించినాడు. గేయమున తుది చరణమున వాచ్యముగ జెప్పినాడు. ఇందు శక్తిమంతములగు పదములతోను భావనా బలముతోను ఖండిత నాయిక వర్ణింపబడినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

6. విప్రలబ్ధ యగు నాయిక

6. విప్రలబ్ధ :- దూతిని బంపి సంకేతమును చెప్పియున్నప్పటికిని ప్రియుడు రాకపోవుటచే కుందు ఆ నాయిక విప్రలబ్ధయగును. దీనికి భరత లక్షణము.

యస్యా దూతీం ప్రియః ప్రేష్యదత్వా సంకేత మేవవా
నాగతః కారణేనేహ విప్రలబ్ధాతు సా భవేత్

భరత : ద్వా. అ. 218 శ్లో

"త్వమత్ర సంకేతస్థానే తిష్ఠ తమహమానయామి"
ఇతి కథనేన అత్రైవ స్థితా యా విప్రలబ్ధా

కుంభ వ్యాఖ్య - పుట 114

ఈ విప్రలబ్ధ పదమూడవ అష్టపదియందు వర్ణింపబడినది.

మాలవరాగ యతితాలాభ్యాం గీయతే

1. కథిత సమయే௨పి హరిరహహ న యయౌవనం
మమ విఫల మిదమమల రూపమపి యౌవనం
యామి హే ! కమిహ శరణమ్
సఖీజనవచన వంచిత్వాహమ్.

4. మమ మరణమేవ వరమితి వితథ కేతనా
కిమితి విషహామి విరహానలమచేతనా

7. అహమిహ హి నివసామి న విగణితచేతసా
స్మరతి మధుసూదనో మామపి న చేతసా. ॥యామి॥

8. హరిచరణ శరణజయదేవ కవిభారతీ
వసతు హృది యువతిరివ కోమల కలావతీ॥

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

7. ప్రోషిత భర్తృక :- నానాకార్యాసక్తుడై ప్రియుడు దేశాంతరము వెడలగా కేశ సంస్కారాదులను వర్జించి యుండు నాయిక. దీనికి భరత లక్షణము.

నానాకార్యాణి సంధాయ యస్యా వై ప్రోషితః ప్రియః
నా (ప్ర) రూఢాలక కేశాంతా భవేత్ ప్రోషిత భర్తృకా

భరత : ద్వా వి. శ్లో 219

గీతగోవింద కావ్యమున ఈ నాయిక మాత్రము వర్ణింపబడ లేదు.

8. అభిసారిక :- మద్య మదముచే కాని మదన పారవశ్యముచే కాని లజ్జను వీడి ప్రియునికడకు వెడలు నాయిక అభిసారిక యనబడును. దీనికి భరత లక్షణము

హిత్వా లజ్జాం తు యా శ్లిష్టా మదేన మదనేనచ
అభిసారయతే కాంతంసా భవేదభిసారికా

భరత : ద్వావింశోధ్యాయ - 220 శ్లో

రసార్ణవమునందు దీని లక్షణము

శ్లో. మదనానల సంతప్తా యాఽభిసారయతి ప్రియమ్
జ్యోత్స్నీ తమస్వినీ యానయోగ్యాంబర విభూషణా॥
స్వయం చాభిసరేద్యా తు సా భవేదభిసారికా॥

ప్రథమ విలాసం — 135 శ్లో

ఈ లక్షణము పదునొకండవ యష్టపదియందు గూర్పబడినది. ఇరువదవ యష్టపదియందుగూడ నీ లక్షణముగలదు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

1. రతి సుఖసారే గతిమభిసారే మదన మనోహరవేశమ్
న కురు నితంబిని! గమన విలంబన మనుసర తం హృదయేశం
ధీర సమీరే యమునా తీరే వసతివనే వనమాలీ
గోపీపీనపయోధర మర్దన చంచల కరయుగశాలీ॥

2. నామసమేతం కృతసంకేతం వాదయతే మృదువేణుమ్
బహుమనుతే:తను తే తనుసంగత పవనచలితమపిరేణుం

3. పతతి పతత్రే విచలతిపత్రే శంకితభవదుపయానమ్
రచయతి శయనం సచకితనయనం పశ్యతి తవపంథానమ్

4. ముఖర మధీరం త్యజ మంజీరం రిపుమివ కేలిసలోలమ్
చలసఖి! కుంజం సతిమిరపుంజం శీలయ నీలనిచోళమ్

7. హరిరభిమానీ రజని రిదానీమియమపి యాతివిరామమ్
కురుమమవచనం సత్వర రచనం పూరయ మధురిపుకామమ్

8. శ్రీ జయదేవే కృతహరిసేవే భణతి పరమరమణీయమ్
ప్రముదితహృదయం హరిమతిసదయం నమతసుకృతకమనీయమ్

ఇందు రాధ అభిసారము వర్ణింపబడినది. అభిసారమునకు మంజీరము ఆటంకములు గాన తొలగింపుమని హెచ్చరించినది సఖి. నీల నిచోళము ధరించినచో ఇతరులు గుర్తింపలేరని దెలిపినది. పరమాత్ముడు రాధా సంయోగముకొఱకు వేచి యున్నాడను భావము స్ఫురించుచున్నది.

ఇటుల జయదేవ మహాకవి భరతాదులు చెప్పిన నాట్య లక్షణానుగుణముగ గేయములను రచించి తాను స్వయముగ పా

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

చుండగా తన భార్యయగు పద్మావతి భక్తితో అభినయము చేసినది. అందుచే తాను 'పద్మావతీ చరణ చారణ చక్రవర్తి'యయినాడు. అష్టపదులన్నియు అభినయానుకూలములే. వీనికి అభినయ వ్యాఖ్యయందు హస్త ముద్రలన్నియు సూచింపబడినవి. జగన్నాధాలయము నందు దేవదాసిగణములచే నివి నేటికిని అభినయము చేయింపబడు చున్నవి.

ప్రథమాష్టపదియగు 'ప్రళయపయోధిజలే' అను దశావతారాష్టపదియందు నవరసములు మేళవింపబడినవి. అటులనే 'శ్రిత కమలా కుచమండల'యను ద్వితీయాష్టపదియందును రససమ్మేళనము గావింపబడినది. మిగిలిన యష్టపదులలో శృంగారము విప్రలంభ శృంగారము సంభోగశృంగారము అద్భుతరసము శాంత భయానకరసములు ఆయా తావులకు దగినట్లు వర్ణింపబడినవి. ఈ అష్టపదులందలి పదములు మధురమరందములు. సమాసములు అమృత నిష్యందినులు. పాఠకులు ఈ గేయములను చదువుచో తన్మయత్వముచెంది ఆనందాంబుధి నోలలాడవలసినదే.

ఇట్టి ప్రణయగేయ కావ్యము మరొకటి ఇంతవఱకు నుద్భవింపలేదుగాన గీతగోవింద మహాకావ్యము నిరుపమానమైన అభినయ గ్రంథము. పద్మావతీ చరణ చారణ చక్రవర్తి కృతమైతాకావ్యాభినయ కలావైభవము కనులార కాంచవలసినదేగాని, వర్ణనల కందునదిగాదు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గీతగోవిందానుకరణములు

సంస్కృత సాహిత్యమునందు గీతగోవిందము అనేకులను ముగ్ధులను గావించి విశిష్ట స్థానమును అలంకరించినది. ఏతన్మాధురీ మహిమకు పరవశులైన పలువురు ఈ కావ్యమును అనుకరించిరి. కాళిదాసుని మేఘ సందేశమును బోలి హంస సందేశము, హనుమత్సందేశము మొదలగు అనుకరణములు పొడమినట్లుగా అభినవ గీతగోవింద, రామ గీతగోవిందాద్యనేకానుకరణములు వెలసినవి. ఇట్టి అనుకరణములన్నియు గీతగోవింద ఖ్యాతిని, జయదేవకవి రాజుయొక్క ఔన్నత్యమును ఇనుమడింపజేసినవనుటలో అతిశయము లేదు.

భారతీయ భాషలన్నింటను వెలువడిన అనుకరణములు నలుబదికి మించియే కలవని స్పష్టమగుచున్నది. పద్మభూషణ డాక్టర్ వి. రాఘవన్‌గారును, శ్రీ కేదారనాథ మహాపాత్రగారును అనుకరణములను ప్రత్యేకముగా పరిశీలించుట ముదావహము. లభించిన అనుకరణములను కొన్నింటిని మాత్రము క్లుప్తముగా తెలిసికొందము.

ప్రథమానుకరణము:

మహాభక్త విజయము, భక్తమాల మొదలగు పురాణములందు చెప్పబడిన కథలను ఆధారముగ ఓఢ్రదేశాధిపతి మొట్టమొదటగా గీతగోవిందమును అనుకరించినట్లు తెలియుచున్నది. అనుకర్త జయదేవుని సమకాలికుడు. అంతియకాక పూరీ క్షేత్ర మహారాజు. ఇతడు జయదేవుని గీతగోవిందమువలె 24 అష్టపదులతో కూడిన ఒక గీతగోవిందమును రచించెననియు ఆ రెండు కావ్యములను జగన్నాథుని పదములకడ నుంపగా జయదేవుని గీతగోవిందము అచటనే యుండి రెండవది క్రిందపడెననియు నాటినుండి అతని గర్వము పటాపంచలయినట్లును స్థల పురాణ కథనము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

భక్తమాలలో:

ఉభయం స్థాపయామాస జగన్నాథాగ్రతః స్వయం
....
దదృశ స్తత్ర తే సర్వే జయదేవేన నిర్మితమ్
ఉపరిష్టాత్ స్థాపితం తు తదధో రాజనిర్మితమ్॥

ఆ రాజు పురుషోత్తమ దేవుడని భక్తమాల కథనము. కాని ఇందులకు తగిన ఆధారములు కానుపింపవు.

2. గీత గౌరీపతి లేక గీత గౌరీశము

భానుదత్తుడను మైథిలీయుడు గీతగోవిందానుకరణముగా గీత గౌరీశమను పేరుతో పార్వతీ పరమేశ్వర విలాసములను రచించి నాడు. ఇతడు క్రీ. శ. 1311 - 1325 ప్రాంతమువాడు. ఈ కావ్యము పదిసర్గములుగా రచింపబడినది. కావ్యాంతమున అర్ధనారీశ్వర వర్ణనము గావింపబడినది. మంగళాచరణమున శివతాండవము వర్ణింపబడినది.

గీతగోవిందమునగల దశావతారస్తుతి ఈ విధముగా అనుకరింప బడినది.

మాలవరాగేణ గీయతే

భ్రమతి జగతిసకలే ప్రతిలవమ విశేషం
శమయితుమివ జనన క్లేశమశేషం
శరహారధృత సమీరశరీర జయభువనాధిపతే

ప్రవహతి మధుమథనం నవనీరద దలితం
మరకతమణిరివ వక్షసి తులితం
శరహారధృత హిమవరరూప జయభువనాధిపతే॥

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

క్షీరసింధు లహరీరుచిరం రుచివదజాలం
పరమధామకిము వహసి విశాలం
పురహరధృత హిమకరరూప జయభువనాధిపతే। ఇత్యాది ..

పురుషోత్తమదేవుని గీతగోవింద మాధారము లభించువరకు ఇదియే ప్రథమానుకరణమని చెప్పవచ్చును.

3. అభినవ గీతగోవిందము

— కవిచంద్ర దివాకరమిశ్రుడు

ఈ కావ్యమునకుగల నామమే ఒక క్రొత్త గీతగోవిందమని తెల్పియుచున్నది. దీనిని క్రీ. శ. 1466 లో కవిచంద్ర దివాకరమిశ్రుడు రచించినాడు.

ఇందు పదిసర్గలు మాత్రమే గలవు.

"ఇతి శ్రీ పురుషోత్తమదేవ గజపతిమహారాజకృతే అభినవ గీతగోవింద మహాకావ్యే విరహిణీ వర్ణనే విధురరాధోనామ ప్రథమ సర్గః

"విప్రలబ్ధావర్ణనే విదగ్ధమాధవోనామ పంచమ సర్గః

స్వాధీన భర్తృకావర్ణనే నందముకుందోనామ దశమ సర్గః

ఇందు గీతగోవిందమునందువలె రాగ తాళముల సూచనలతో అష్టపదులు రచింపబడినవి.

శ్రీకృష్ణవర్ణనమందు

"కుసుమితనీప విటపితల విలసితం
నమిత మురళీ మృదువాదన నిరతం ఇత్యాది

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

4. జగన్నాథ వల్లభ నాటకము

— రాయ రామానందుడు

క్రీ. శ. 1497 ప్రాంతమునందు రాజమహేంద్ర పాలకుడైన రాయ రామానందుడు జగన్నాథ వల్లభ నాటకమను నామముతో గీతగోవిందమును అనుకరించినాడు.

"శ్రీ రామానందరాయేణ కవినాతద్గుణాలం కృతం
శ్రీ జగన్నాథ వల్లభర్నామ గజపతి ప్రతాపరుద్రప్రియం
రామానంద సంగీతనాటకం నిర్మాయ సమర్పితమభినేష్యామి.

ఇందు అయిదంకములు గలవు. ఇందు 21 గేయములు కలవు. గీతగోవిందమువలె రాగతాళయుతముగా గీతములను రచించెను.

కేదార రాగేణ గీయతే

"మృదుతర మారుత వేల్లితపల్లవవల్లీ వలిత శిఖండమ్
తిలకవిడంబిత మరకతమణితల బింబితశశిధర ఖండం
యువతీమనోహర వేశం
కలయ కలానిధిమిన ధరణీమను పరిణత రూపవిశేషం(ధ్రువమ్)
గజపతి రుద్రనరాధిప చేతసి జనయతుముద మవారం
రామానందరాయ కవి భణితం మధురిపు రూపమ్ముదారం"
ఇత్యాది

5. పీయూషలహరి

— జయదేవాచార్య

జయదేవాచార్యుడను నామముగల పండితుడు 16 వ శతాబ్దమున పీయూషలహరి అను నామముతో అనుకరించెను.

ఇది ఏకాంకిక

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"అహో భగవతో భాగవత జనశీతమయూఖస్య
నీలాచల మౌలిమండన మహానీలమణేః గరుడ
ధ్వజస్య ప్రాసాదా ప్రసాదమిలితా సామాజికా"

ఇది పూరీ యందలి జగన్నాథాలయమున ప్రదర్శింపబడినట్లు ఊహింపబడుచున్నది.

"శుభమస్తు సర్వజగతాం నిరంతరం
న రిపోరపి స్ఫురతు వైషదం పదం
జగదీశ్వరః కపటదారు విగ్రహః
కరుణా కటాక్షలహరీ విముంచతు"

6. ఛందో గోవింద

—పురుషోత్తమ భట్టు

16వ శతాబ్దమందలి పురుషోత్తమ భట్టు 'ఛందోమంజరి' అను నామముతో గీతగోవిందము ననుకరించెను.

అవిరత ముకులిత లోచనమాలం
దీపశిఖాలస దీక్షణ భారం
స్ఫటికమనోహర గౌరశరీరం
ప్రకట జటాజూట విగలితనీరం
....
శృణుపురుషోత్తమ భణిత ముదారం
ప్రభురపి కలయతి వివిధవికారం" ఇత్యాది....

7. గీత ప్రకాశ

— కృష్ణదాసుడు

క్రీ.శ. 1560 ప్రాంతమందలి కృష్ణదాసుడు గజపతి ముకుంద దేవుని ఆస్థానమున వున్నవాడు. ఇతడు హితప్రకాశమను గీతగోవింద అనుకరణమును రచించెను.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

నాట రాగేణ గీయతే

కించిదుదంచయ చంచలవయనే

సంచిత బహులావణ్యం

వదనమిదం విధుమండలమధునా

సువిశతు మానమగమ్యం (ధ్రువం)

కిమితి కరోషి కృశోదరి రోషం

....

రాధామాధవ కేలికథారసఖచితం

పరమవిధిగీతం

సుఖయతు సజ్జనచిత్తసంతతం

కృష్ణదాసకవి గీతం ॥ ఇత్యాది

8. బాణనగర హరిచందనుని అనుకరణము

క్రీ. శ. 1630 ప్రాంతము నందలి హలధరమిశ్రుని సంగీత కల్పలత అను గ్రంథములో బాణనాగర హరిచందనునిదిగా ఒక అనుకరణము పేర్కొనబడినది.

"లోకయ సఖి విధురుడియుతిగగనే

అభిసర సంప్రతి సురుచిరగమనే

కుచయుగలం కురుచందన సంగం

వర్ధయ యదుపతి మనసిజరంగం -

....

ఇతి హరిరాధా సంగమ రచనం

బాణనాగర హరిచందన భణనం." ఇత్యాది.

9. గీతావలి — రూపగోస్వామి

చైతన్యుని ప్రముఖ శిష్యులలో ఒకడగు రూపగోస్వామి

22]

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

క్రీ. శ. 1517 ప్రాంతములో రాధాకృష్ణ లీలలతో గీతావళిని గీత గోవిందానుకరణముగ రచించెను. ఇందు 42 గీతములు గలవు.

> "యద్యపి సమాధిషు విధిరపి పశ్యతి
> న తవ నఖాగ్ర మరీచిం
> ఇదమిచ్ఛామి నిశమ్య తవాచ్యుత
> తదపి కృపాద్భుత వీచిమ్
> .... ఇత్యాది-

10. గోపాలచంపు — జీవగోస్వామి

రూపగోస్వామి అనుజుడగు జీవగోస్వామి క్రీ. శ. 1592 ప్రాంతమున గోపాలచంపువును గీతగోవిందమునకు అనుకరణముగా రచించెను. ఇందు 70 అధ్యాయములలో 26 గేయములు అనుకరించుచు వ్రాయబడినవి.

> రాధా రాకా శశధరమురళీకర గోకులపతికులపాల
> జయ జయ కృష్ణహరే
> రాధాబాధామోచన సుఖరోచన విదలిత గోకుల కాళి
> జయ జయ కృష్ణహరే ఇత్యాది.

11. గోవిందదాసుని గేయము

కవిరాజు గోవిందదాసుడు క్రీ. శ. 1535 ప్రాంతమున సంగీత మాధవమను గ్రంథమును రచించెను. అందు ఒక గేయము ఉదహరింపబడినది.

> "ధ్వజ వజ్రాంకుశ పంకజ కలితం
> వ్రజ వనితాకుచ కుంకుమ లలితం

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వందే గిరివరధర పదకమలం
కమలాకర కమలాంచిత అమలం
మంజుల మణినూపుర రమణీయం
అతి లోహిత అతిరోహిత భాసం
మధు మధుపీకృత గోవిందదాసం" ఇత్యాది.

12. శృంగారరస మండనము — విఠలేశ్వరుడు

మతస్థాపకుడైన వల్లభాచార్యుని కుమారుడు విఠలేశ్వరుడు. ఇతడు క్రీ. శ. 1473 ప్రాంతమువాడు. ఇతడు గీతగోవిందానుకరణముగ శృంగారరస మండనమను గ్రంథమును రచించినట్లు డాక్టర్ యస్. యన్. దాస్‌గుప్తగారి కథనము.

13. గోప గోవిందము

క్రీ. శ. 1697 లో రఘునాథరథ శర్మ తన 'నాట్యమనోరమ' యను గ్రంథమున "గోపగోవిందము" ను ఉట్టంకించినాడు. ఆ గోప గోవిందము, గీతగోవిందమునకు అనుకరణము. కర్తృత్వము తెలియ రాదు.

"శిశిర శీతల మంజువంజుల మృదుకిసలయ సంకులం" ఇత్యాది.

14. ముదిత మాధవము

ఆనడిమిశ్ర యను కవీశ్వరుడు మణిమాల యను నాటికను రచించినాడు. అందు తన తండ్రి ముదిత మాధవమను గీతికావ్యము రచించినట్లుదాహరించినాడు.

"పారిపార్శ్వక :- (స్మరణమభినీయ)

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఆ : జ్ఞాతం యజ్జనకస్య శ్రీ శతంజీవకవే ముదిత మాధవా భిధ గీతకావ్యగానామృతోర్మిణా సామాజికజన హృదయం వయం పురాస్యమజ్జయామ. ఇత్యాది.

15. ముకుందవిలాస మహాకావ్యము

— యతీంద్ర రఘూత్తమతీర్థులు

పూరీ నివాసియగు రఘూత్తమ తీర్థులు క్రీ. శ. 1589 ప్రాంత మున గీతగోవిందానుకరణముగా ముకుందవిలాస మను కావ్యమును రచించినారు.

శ్రీ మద్బాణ పురాంతరేచ్యుతపురే వారా విధావుత్తరే
జాతం శీలవతీ తపే భగవతీవక్షేశయో రంతికే
కావ్యం శ్రీ హరిచందనస్య నృపతేః ....

హరిచందనరాజు పాలించిన కాలమున ఇయ్యది రచింపబడినది.

గీతగోవిందము వలె 12 సర్గలు గలవు. సర్గనామములు గలవు. 'నారదోపదేశోనామ' తృతీయ సర్గః ఇత్యాది.

మంగల గుజ్జరీరాగేణ గీయతే -
ప్రణతజన ప్రియకారిణి భయహారిణి
విమల కమలముఖిదేవీ జయ గిరిరాజసుతే - (ధ్రువం)
సుర హరకామదకామినీ గజగామినీ సురచిర కాంచనగౌరి" ఇత్యాది.

16. శివలీలామృత మహాకావ్యము

— నిత్యానంద క

నిత్యానంద పండితుడు గీతగోవిందానుకరణముగ శివలీలా మృతమును రచించినట్లు స్పష్టమగుచున్నది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"ఇతి శ్రీమగ్నిచిత్ నిత్యానంద పండితకృతే
శివలీలామృత మహాకావ్యే ప్రథమ సర్గః"

ఇతని దేశకాలాదులను చెప్పుకొనలేదు.

రాగ మంగలగుజ్జరీ

కవితసుధానిధి మండనలలిత భుజంగమహార జయ జయ లోకపతే
సమధిక శంబరశాసన, మదనాశన నయనదనంజయకీల
జయ జయ లోకపతే" ఇత్యాది

17. శ్రీకృష్ణలీలామృత మహాకావ్యము

— నిత్యానందపండిత కవి

శివలీలామృతమును రచించిన నిత్యానంద పండితుడే శ్రీకృష్ణ లీలామృతమును గూడ రచించినాడు. ఇది గీతగోవిందమునకు అనుకరణము. ఇందు 8 సర్గలు మాత్రమే గలవు. సర్గనామములు గలవు.

శ్రీ గోపికాపూర్వరాగోనామ ప్రథమః సర్గః"

"పశ్యత నందకుమారం
ప్రణత నందకుమారం
రుచిర తనురుచి గంజితమారం
మంజు కుసుమసుకుమారం
మురలీ వాదనలోలం కుండలలోలిత కపోలం
కనకనిచయ రుచిపీతనిచోలం వటవిటపికృతదోలం
....
ప్రతిపద విగల దలకృతిసారా
మదన మదాహిత వివిధవికారా
అపద నివేశిత విభూషా, వనమాలిన మనుధృత పరితోషా" ఇత్యాది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

18. కేలికల్లోలిని

—అనాదిమిశ్ర

మణిమాల నాటికారచయితయగు అనాదిమిశ్ర పండితుడే కేలికల్లోలిని అను రాధాకృష్ణ లీలావిలాసములను గీతగోవిందానుకరణముగ రచించెను. ఇందు అయిదు తరంగములు గలవు.

శ్రీరాధా కుచకుంభ కుంకుమరజోరాజి విరాజితయా
సంధ్యాదీధితిసాంద్ర సుందరతరః విందన్నమస్తం నభః
సుస్మేరః స్మరచంద్రసాగర హృది శ్యామాది రామాజనే
బృందారణ్య వరేణ్యకల్ప విటపీగోపీపతిఃపాతువః ॥
"మదనముదిత రాధాకృష్ణహా సైక ఫేనా
విలసితరసలీలోల్లోల కల్లోలినీయం
ప్రతిపదమనురాగానల్ప రాగాబ్జతుంగా
స్ఫురతు రసికసింధౌ కేలికల్లోలినీయం ।
....
రతిపతి పరతర వీర నినాదం
భ్రమకృతి కృతిపవన కుక్కుటరావం" ఇత్యాది.

19. రాసగోష్ఠీ రూపకము — అనాదికవి

గీతగోవింద ప్రభావితుడైన అనాది కవి రాసగోష్ఠీరూపక మను ఏకాంకికను రచించెను.

కాలోఽసౌ కలహంసకేళికలికా ప్రోల్లాసకల్పద్రుమో
గోపీశస్య విలాసరాస చరితం చిత్రం ప్రియార్థాస్పదం
వీర శ్రీమదనాదివిప్రకవితా భావాంబుజోదంబి నీ
సంగీతాధు శతాధూగావయమపీత్యానందమాస్కందతి ఇత్యాది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

20. సమర్ధ మాధవ నాటకము

— కవిభూషణ గోవిందసామంతరాయు

అక్బరు చక్రవర్తి ఆస్థానకవీంద్రుడైన కవిభూషణ గోవింద సామంతరాయలు 'సమర్థ మాధవ నాటకము' ను గీత గోవిందానుకరణముగా రచించెను. ఇతడు క్రీ. శ. 1778 ప్రాంతమువాడు. ఇందు ఏడు అంకములు గలవు. అంకనామములు గలవు. 'సానందగోవిందో నామ చతుర్థోంకః తథ్యమనోరథోనామ సప్తమోఽంకః-

సూత్రధారః :- భరద్వాజ వంశావతారస్య - గోవింద కవి భూషణ సామంతరాయస్య.

"తస్య కృతిః కృతిరుచిరం చిరం రసాదిధ్వని ప్రచురం
నవ్యం కావ్య ముదితే మధురంహిసమృద్ధమాధవం నామ ఇత్యాది.

21. సంగీత చింతామణి

— కమలలోచన ఖడ్గరాయలు.

వంగదేశీయుడగు కమలలోచన ఖడ్గరాయలు సంగీత చింతామణి యను అనుకరణమును గావించినాడు. ఇతడు పదునెనిమిదవ శతాబ్దివాడు. ఇందు 8 ప్రహారములు (సర్గలు) గలవు. బృందావన లీలలు వర్ణితములు.

"సంగీత చింతామణి నామ్ని కావ్యే
ప్రీణాతి హీనప్రభవేతి భవ్యః
సిద్ధేబుధానాం మధుమక్షికాణాః
మాధ్వీరసే బుద్ధిరుదేతి సాధ్వీ"
యః కృష్ణ ఖడ్గరాయోఽభూద్ గోవింద కవిభూషణాత్ తన్నందనః
ప్రబంధస్యకర్తా కమలలోచనః ." ఇత్యాది-

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

22. గీత ముకుందము

— కమలలోచన ఖడ్గరాయలు.

ఇందు పదునాల్గు సర్గలు కలవు. ఇది గూడ కమలలోచన ఖడ్గ రాయలచే విరచితము.

"ఇతి శ్రీ కమలలోచన కవిచంద్ర విరచితం గీతామృతం సంపూర్ణం."

గూర్జరీ రాగేణ గీయతే

మస్తక విలసదఖండ శిఖండ కమండలి మండితకేశమ్
మదన శతార్బుదగర్వదలనకర విరచితనటవరవేశమ్ ॥
రాధే భజ వ్రజరాజకుమారమ్
పరమురలీకర మురతర హాతమ్ (ధ్రువం)
గంజితకంజ విలోచన మంజులగతిజిత ఖంజన పుంజమ్
సితకరమందర హసితమధుర రసదధధిగత కుంజమ్ ॥ ఇత్యాది.

ఇందలి గేయములు
గీతగోవిందమునందువలెనే రాధాకృష్ణులచేతను, సఖిచేతను గానము చేయబడినవి.

23. వ్రజయువ విలాసము

—కవిచంద్ర కమలలోచనుడు

ఇదియును పూర్వోక్త కమలలోచనుని అనుకరణమే. ఇందు 17 సర్గలు గలవు, రాధాకృష్ణలీలలు వర్ణితము. వ్రజయువ విలాసము గీతగోవిందానుకరణము.

సంగీత చింతామణిలో

యః కృష్ణఖడ్గరాయోఽభూద్ గోవిందకవి భూషణః
తస్యపుత్రకృతీ శ్రీమాన్ కవిః కమలలోచనః ॥ ఇత్యాది

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

24. చండికా చరిత చంద్రిక

—కృష్ణదత్తుడు

మైథిలీయుడగు కృష్ణదత్తుడు గీతగోవిందానుకరణముగా చండికా చరిత చంద్రిక అను గీతికావ్యమును వ్రాసెను. ఇందు 11 సర్గలు చండికనుగూర్చి వర్ణింపబడినవి.

చంద్రచూడాం చిదానందచుంబి చందనచర్చితమ్
చంచలం చంచలాం చారుచింతయే చండికాం చిరమ్
....
మంగలమయి జనమంగల నామ సహస్రే
ప్రథయసిదామని రుద్ధతమిస్రే
శ్రీమతి గతిరసి జగదంబ జయ జయ దేవి శివే!
హరిమివ బోధయసి చ రహసి చ విధిభేదం
జనయసి మధుకైటభమతి భేదం

ఇతి శ్రీ కృష్ణదత్తకృతౌ సిద్ధిలక్షణాయాం చండీచరిత చంద్రికాయాం సంప్రసాదవర ప్రదానో నామ ఏకాదశ సర్గః॥ ఇత్యాది.

25. గీత గోపీపతి

—కృష్ణదత్త ఝా

మైథిలీయుడగు కృష్ణదత్త ఝా గీతగోవిందమును అనుకరించుచు గీతగోపీపతి అను గీతి కావ్యమును రచించెను.

..."ఇతి శ్రీ మైథిల కృష్ణదత్త కృతౌ శ్రీ గీతగోపీపతౌ సుప్రీతపురుషోత్తమోనామ - సర్గః" ఇత్యాది.

26. గీత గిరీశము

—శ్రీ రామభట్టు

శ్రీనాథభట్టుని కుమారుడైన శ్రీ రామభట్టు క్రీ. శ. 1702 ప్రాంతమందలివాడు. ఇతడు గీత గిరీశమను పేరుతో గీతగోవిందాను

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కరణమును రచించెను. ఇందు 12 సర్గలు గలవు. ఇందు పార్వతీ పరమేశ్వరుల విలాసములు వర్ణితములు. ఇందు శ్రీహర్షుని భారవిని, కాళిదాసును, జయదేవుని ప్రస్తుతించినాడు.

హర్షం శ్రీహర్షనామా రచయతి వచనై
రద్భుతార్థైర్దురూహైః

గంభీరైర్భావతో భారవిరపి చిత్తపద్మం ప్రబోధం
వాగ్గుంఫైః సప్రసాదైః మృదుగదితపదైః
కాళిదాసః ప్రసీద
తుచ్ఛైర్లకిషు తేషామహిమపి చరణాంభోజ భృంగోఽస్తి రాకః

హర్యక్షం కపిరనువర్తతే యథాయం
ఖద్యోతరవిమపి నిర్ధనోధనాఢ్యం
ఔస్త్రక్యాదహమధునాతథానుకుర్వే
లాలిత్యం కవిజయదేవ భారతీనాం ఇత్యాది.

అనుకరణ కుదాహరణ

"గజవరవదన విభూషతి పదరూషిత వి
మధుకర గాయక గీత సుఖయ గణాధిపతయే ....
ఇతి శ్రీ గీతగిరీశో సుప్రీత పార్వతీపతిర్నామ ద్వాదశః సర్గః ఇత్యాది.

27. గీత శంకరము

—మహామహోపాధ్యాయ భీష్మమిశ్ర

భీష్మమిశ్రుడను పండితుడు గీతశంకరమును రచించినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గౌడ మాలవరాగే గీయతే
"వహసి వితత వపుషా కుసుమోదమహారం
తరువర భూధరవరపరివారం
శృంగార ధృత భూషిన్వరూప
జయ భువనేశవిభో (ధ్రువం)

ఇతిగీత శంకరే శ్రీమాన్ మైథిల మహామహోపాధ్యాయ భీష్మత మిశ్ర విరచితే ఏకాదశః సర్గః"

28. గీత శంకరము

—హీరపండితుడు

"శ్రీమాన్ మైథిల ధీరజేన కవినా హీరేణ పర్ణాపరే ధీరోత్సాహిమనః" అని అనుటచే ఇతడును గీత శంకరమును గీతగోవిందానుకరణముగా రచించెను.

ఉదా :

భ్రమదర కలిత రసాలసమీలిత
విలసిత విహిత వినోదం
అలిరివ నయన మిదం తవ సంప్రతి
కథయతిమానసమోదం
శివ శివ పాహి శంకర నీలలోహితం
మా కురు చేతసి ఖేదమ్
కామ సునయ నయకోవిద పాదయమాచన భేదం ఇత్యాది.

29. సంగీత గంగాధరము

— నంజరాజు

మైసూరు వాసియగు నంజరాజు క్రీ. శ. 1739 ప్రాంతమున సంగీత గంగాధరమును గీతగోవిందానుకరణముగా రచించెను. ఇందు 24 అష్టపదులలో శివుడు - ఋషి భార్యల విలాసములతో కూడిన

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

లీలలు వర్ణింపబడినవి. 6 సర్గలు కలవు. కాశీపతి అను పండితుడు దీనికి శ్రవణానందినీ అను వ్యాఖ్య వ్రాసెను.

"శ్రీనంజక్షితిపాలకేన రచితం సంగీతగంగాధరం
తం ప్రీత్యై తదుదీరతో వివృణతే కాశీపతి పండిత ఇత్యాది."

30. గీత సీతావల్లభము

శితికంఠ కవి

సదాశివ సంస్కృత కళాశాల, పూరీ యందలి ఒక పత్రికలో శ్రీ ఎ. టి. శర్మగారు గీత సీతావల్లభము గీతగోవిందానుకరణమని పేర్కొనిరి.

ఇందు రెండు సర్గలు మాత్రమే లభించినవి.

"నీలాంబరీయ పదపంకజ యుగ్మ శశ్వన్నిర్యాద్రస
ప్రసరలోలు పచిత్త భృంగః
శ్రీ రామచంద్ర చరితామృత సానందగర్భ మేతం కరోతి
శితికంఠకవిః ప్రబంధమ్"

యది మతిరత్నాపసమద్భృతౌ
యది రతి దురితేషు నిరాకృతౌ
లసదలంకృత మంజువద ధ్వనిం
శృణు తదా శితి కంఠ సరస్వతీం.
వాచః శ్రీ కవిచంద్ర వక్త్రగలితాః పీయూషవత్త్రోపదాః
చంచద్గాంగ తరంగ సంచరి జగన్నాథన్యతావద్వచః
కాశీనాథ కవేః గిరశ్చిరతరం ధ్యేయాః సదావాసినీ
వాణీకాపి చ నీలకంఠ కలితా విద్వన్మనోహారిణీ"

ఈ రెండు శ్లోకములు 'యది హరిస్మరణే, వాచః పల్లయతి' అను శ్లోకములకనుకరణములు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గూర్జరీ రాగేణ గీయతే

విహరతి చంచలతం చరణోజ్జ్వలనూపుర నవరావ కామే
కలిత శిఖండక కుండలమండిత గండయుగాధికదామే
రామే మునివర నివేశిత చిత్తం
అనుసహితం మమ నయనహారిత్తం (ధ్రువం)
శ్రీ శితికంఠ గదిత మిద మద్భుత రాఘవరూప ముదారం
వలయతు భూతంసారతరం తవ కలిభవ కల్మషభారం ఇత్యాది.

31. రామ గీత

— కృష్ణకవి కళానిధి

ఆంధ్రదేశీయుడగు కృష్ణభట్టు జయపుర మహారాజగు ఈశ్వర సింగుయొక్క ఆస్థాన పండితుడు. ఇతడు క్రీ. శ. 1743 ప్రాంతము వాడు. ఇతడు గీతగోవిందానుకరణముగా రామ గీతను రచించెను. ఇందు 13 సర్గలు గలవు.

సీతారాముల క్రీడలభివర్ణితములు.

"ఇదమలౌకిక మాద్యరసాత్మకం
కలిత కోమల కావ్య కలాకులం
రఘుపతే విరుదం విశదం వచః
శృణు కవి ప్రవరస్య కళానిధేః

దశావతారస్తుతివలె

తాదృశ — సింధుజలే తరణైకవిదావం
ధృతవానసి శృంగే జలయానం
రాఘవబృశమద్భుత మీన! తారయ దీనజనం
....
వేధోద్ధారకరం ధృత క్షితిధరం బిభ్రాణముర్వీతరం
దైత్యం ద్రాసుహరం బలిచ్ఛలకృతే త్రైవిక్రమాడంబరం
క్షీణక్షత్ర పరంపరం రఘువరం సీరాగ్రజాగ్రత్కరం
వందే జీవదయాధరం యవనహత్ కాలాంతరం తం పరం ఇత్యాది.

మొదలుగా జయదేవుల బాణిని, పదములనుగూడ అనుకరించినాడు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గీతగోవిందమందలి సాధ్వీమాధ్వీక అను శ్లోకమువలె

త్వం పీయూష దివోపిభూషణమసి
ద్రాక్షే పరీక్షేత కో
మాధుర్యం తవ విశ్వతోపి విదితా మాధ్వీక
సాధ్వీకథా
ఏతత్ కింతు తథాప్యరుం తుదమివ
భ్రూమోవయం సాంప్రతం
యః కావ్యామృతపానజోమధురిమా
నాన్యత్ర కుత్రాపి సః

ఇత్యాదిగా ననుకరించెను.

32. కృష్ణ లీలా తరంగిణి

— నారాయణ తీర్థులవారు

క్రీ. శ. 1700 ప్రాంతమున గోదావరీ తీరస్థుడగు నారాయణ తీర్థుడు కృష్ణలీలా తరంగిణిని రచించెను. ఇది గీతగోవిందమువలె సుప్రసిద్ధము. జయదేవుడే నారాయణతీర్థునిగా అవతరించినట్లు ఐతిహ్యము. ఇందలి తరంగములు అష్టపదులవలె సర్వజనరంజకములు.

"మూషికవాహన మునిగణవంద్య
దోషరహిత దురితాసుర బృంద
శేషభూషణ శైవవారిధి చంద్ర
యోషిత పరిజన షష్ఠ్యైక కంద
జయ జయస్వామిన్ జయ ఇత్యాది.

33. కాశీ గీత

— చంద్ర దత్తుడు

మైథిలీయుడగు చంద్ర దత్తుడు గీతగోవిందము ననుకరించుచు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కాశీగీతను రచించెను. గంగాతీరమందలి పార్వతీపరమేశ్వరుల విలాస క్రీడలను 12 సర్గలలో వర్ణించెను.

యది హరిస్మరణే సరసం మనో
యది వివేక కలాసు కుతూహలం
సదపదేశ మహేశ కథాపరం
శ్రుణు తదా కిల మైథిలీ భారతీం.

అంతమునందు జయదేవునిఅనుకరించి నట్లు కనియే

ఉక్తం యజ్జయదేవ పండితకవే రత్రోచితం తన్మయా
సర్వం తాదృశమేవ కేవలమిహ ప్రాలేఖి పద్యం శుభం
అన్యత్ కల్పితమేవ యదిపున స్తత్రాపి చేద్దూషణం
తత్సర్వం కృపయా విశోధ్య సుధియాక్షంతవ్య మేషాం జలిః
....
ఇతి శ్రీ మైథిలీ చంద్రదత్తకృత కాశీగీతే ద్వాదశః సర్గః ఇత్యాది.

34. సంగీత రఘునందనము

— ప్రియదాసుడు

బుందేల్‌ఖండ్ వాసియగు ప్రియదాసుడు సంగీత రఘునందనమును గీతగోవిందమునకు అనుకరణముగా రచించెను. ఇతడు క్రీ. శ. 1832 ప్రాంతమువాడు[1]

గురుకృపారఘువరః శ్రీ ప్రియదాస ఇహ విశ్వనాథాంతర గీతకారీ ఇత్యాదిll

---

1 Bengal Asiatic Journal Vol. VII.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

35. సంగీత రాఘవము

—గంగాధర కవి

నాగపూరు బొన్స్లే రాజుల ఆస్థానపండితుడగు గంగాధర కవి సంగీత రాఘవమును అనుకరణగా వ్రాసెను.

శ్రీ భోసల కులమణినా జ్ఞానన్పపేణార్థితః ప్రభుప్రీత్యై
సంగీతరాఘవం కవిగంగాధర ఉచ్చకార సమ్మోదితః
షడష్టసప్త్యైకమితే శాలివాహన శకేఽమలే
గంగాధర కవిశ్చక్రే గ్రంథం సంగీత రాఘవం

ఇందు 6 సర్గలు గలవు.

ఉదా :-

రాఘవధృత మనుజ శరీర
జయ జయ రామహరే
తనయసువంశకృతే ధృతవానవతారం
విహిత పవిత్ర చరిత ముదారం
....
దశరథముఖ్య మహో స్వశరై హృతవానస్త్వం
దనుజకులం ప్రథమన్మజ తత్త్వం ఇత్యాది.

36. గీత రాఘవము

— హరిశంకరుడు

హరిశంకర కవి గీత రాఘవమును గీత గోవిందానుకరణము రచించెను. ఇది మక్కికి మక్కిగా అనుకరింపబడినది. దేశకాలాదులు తెలియరావు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఉదా :-

వాగ్దేవతా చరిత చిత్రిత చిత్తసద్మా
శ్రీ జానకీ చరణ చారణ చక్రవర్తీ
శ్రీరామ చంద్రవనవాసకథా సమేతం
కావ్యం కరోతి హరిశంకర భూమిదేవః
అతనువనాస్త్ర నవశ్రీకల్పిత శిలాకృతి
రివ హృది విలసతి ...
....

ద్విజ హరిశంకర విరచితా గీతరఘునందనము

ముమ్మడి దేవుల తిరుమలకవి గీత రఘునందనమును గీతగోవిందమునకు అనుకరించి వ్రాసినట్లు శ్రీ ఆచార్య జోగారావుగారు ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో ప్రకటించిరి.[1] ఆంధ్ర వాఙ్మయమునకు చెప్పుకోదగిన అనుకృతులలో గీత రఘునందనము ప్రథమమని ఆచార్యులవారి కథనము.

— హరి ఆచార్యపండితులు.

ఇతడు క్రీ. శ. 1866 ప్రాంతీయుడు. మిడ్నపూరు జిల్లాయందలి చంద్రకోణవాసియగు హరి అచార్య పండితుడు జానకీ గీతగా అనుకరించినాడు.

1. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక — P. P. 51.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గాంధారరాగే - ఏకతాలితాలే

జయ జయ జానకి రఘుపతి దయితే
విధి శివ సనక శుకాదిక మహితే
దేవి శరణం తవ వరుణాభిలాషి తా (ధ్రువం)
త్రిభువన గురుణా
....
విద్యాది భూషణయుతో రంజనాభి
పాదార విందమగ:వో యది దం వ్యధత్త
శ్రీ జానకీ చరిత గీతముద్రప్రభావాత్
తత్సాధవః ప్రతిదినం ముదితాః పఠంతు ॥ ఇత్యాది.

39. రామ గీతగోవిందము

— జయదేవుడు

'ఇతర రచనలు' అను శీర్షికయందీ గ్రంథమును గుఱించి విపులముగ చర్చింపబడినది. ఇందు కేవలము కావ్యము ననుకరించుటయే కాక కవి నామమునుకూడ అనుకరించినాడీ కావ్య కర్త.

సీతారాముల విలాసములిందు వర్ణితములు. 6 సర్గలు మాత్రమే గలవు. ఇది మక్కికి మక్కి అనుకరణమే.

యది రామపదాంబుజే రతిర్యది వా
కావ్య కలాసు కౌతుకమ్
పఠనీయ మిదం తదౌజ సా
రుచిరం శ్రీ జయదేవ నిర్మితమ్ ॥
....
"స్మృతి వేదాద్యుద్ధారక జనతారక ఏ
శంఖశమన సురవంద్య జయ జయరామ హరే! (ధ్రువం)
శ్రీ జయదేవ విధాయక యుతశాయక ఏ
కురు కుశలం ప్రణతేషు జయజయరామ హరే! ఇత్యాది

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

40. సంగీత రాఘవము

— చిన్న బొమ్మ భూపాలుడు

ఇది తంజావూరు సరస్వతీ మహాలు గ్రంథాలయమందున్న గ్రంథము. కవి కాలాదులు తెలియరావు.

ఇది 8 సర్గల కావ్యము.

శ్రోతవ్యం మధురం వచో యది
యది స్మర్తవ్యమాద్యమహః
సంగీతామృత మజ్జనం యది
పునః కర్తవ్యమవ్యాహతం
గీతం సంసది గీతరాఘవమిదం
ధీరాస్తదా కర్ణ్యతాం
సాహిత్యం నలబొమ్మభూపజనుషః
శ్రీ బొమ్మభూమీపతేః ॥

శ్రీ రమణ పురాణపురుష పురుషేణ
దారుణరఘనతరేణ శరేణ
కారుణిక విభో వచిరేణ (ధ్రువం)

....

బొమ్మ మహిపతినా
కధిత మిద కృతినా॥ ఇత్యాది.

41. గీత సుందరము

— సదాశివ దీక్షితుడు

తంజావూరు సరస్వతీ మహాలు క్యాటలాగునందు 10950 నెం. గల గీత సుందరము అను వ్రాతప్రతి గలదు. ఈ సదాశివ దీక్షితుడు తంజావూరు పాలకుడగు తులజేంద్రుని ఆస్థాన విద్వాంసుడు. 18 వ శతాబ్దియందలివాడు. ఇందు 6 సర్గలు గలవు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"భారతీ సరస కేలిమందిరం
సోమసుందర కథా దురంధరమ్
శ్లాఘనీయ రసభావ బంధురం
లాలయతు మమ గీత సుందరం

శ్రీమతే పరమ శివాతివాది మూర్ధన్యస్య సదాశివ దీక్షితస్య కృతిషు చతుఃసార సంగ్రహే గీత సుందరే షష్ఠోఽధ్యాయః.

43. గీత శంకరము

— అనంత నారాయణ కవి.

గీత గోవిందానుకృతులై అవతరించిన కృతులలో గీత శంకరము ప్రముఖమైనది. దీని కర్త పంచరత్నకవి బిరుదాంచితుడగు అనంత నారాయణ కవి. ఈ వ్రాతప్రతి తంజావూరు సరస్వతీ మహలునందు 6661 నెం. తో నున్నది.

గీత గోవిందమునందువలె ఇందు శ్లోకములు అష్టపదులును గలవు.

ఉదా -:

"శమిత జగత్రితయే త్వయి మాయాలీనా
గర్భగతాఖిల జగదతిదీనా
నిర్మల నిగమాగమ వేద్య జయ జయదేవవిభో" ఇత్యాది.

శ్రీ అత్రికుల తిలకాయమాన అనంత యజ్వకుల కలశ సింధు కౌస్తుభాయమాన కృష్ణదీక్షిత తుర్యతనయ మృత్యుంజయార్య తనూ సంభవ అనంత నారాయణ నామధేయ పంచరత్న కవి కృతం గీత శంకరం సమాప్తం. దీనికి శ్రీ మంచాల జగన్నాథరావుగారు సంగీత రచనజేసిరి. ఆంధ్రప్రదేశ్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీవారు దీనిని ముద్రించిరి.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

43. శివగీతి మాలిక

— శ్రీ చంద్రశేఖర సరస్వతి

62వ కంచి కామకోటి పీఠాధిపతియగు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వాములవారు శివగీతి మాలికను అనుకరణముగా రచించిరి. ఇందు పండ్రెండు సర్గలు గలవు.

"సకల విఘ్న నివర్తక శంకర
ప్రియసుత ప్రణతార్తిహర ప్రభో
మమ హృదంబుజ మధ్యలసత్ మణీ
రచితేయమష్టపదా సరసోత్సవ
విద్యా వినీత జయదేవకవేరుదార
గీత ప్రబంధసరణి ప్రణిధాన మాత్రాత్
ఏషా మయా విరచితా శివగీతిమాలా
మోదం కరోతు శివయోః పదయోజనీయం

ఇతి శ్రీ కాంచీ కామకోటి పీఠాధీశ శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీయతి విరచితాయ శివగీతిమాలికాయాం దశమః సర్గః. ఈ పీఠాధిపతి 17 వ శతాబ్దియందలివారు.

44. రామాష్టపది

— రామశాస్త్రి

ఇదియును తంజావూరు సరస్వతీమహాలునందు గలదు. షహాజీ మహారాజు కొలువులోని ఆస్థాన విద్వాంసుడైన బంచేశ్వర దీక్షితుని సోదరుడు. ఇతడును 17 వ శతాబ్దివాడు. శివాష్టపదిని అనుకరించుచు రామాష్టపదిని రచించినాడు.

మొదలు

"జయ సంపద్విజిత ధనపతిమద రతిపతిసదృశ
శారునకరుణాలయ"

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తుదిని

"అనుకంపయ మయి శ్రీ రామ మహీంభుజేంద్ర
'శ్రిత కవీంద్ర' నుతనరేంద్ర సాంద్రమ్. ఇత్యాది.

45. షహా విలాస గీతము

— దుంఢిరాజు

ఇదియును సరస్వతీమహాలు గ్రంథాలయమందున్నది.

"లీలాం వర్ణయితుం వ్యదేశి సదసి శ్రీ దుండిరాజః సుధీః"
"విధీయతే వ్యాకరణే పురాణేష్వధీతినా శహనృపాశ్రితేవ
ప్వేప్రేమ ధామ్నా కిల ధుండి నామ్నా మనోహరం శహవిలాసగీతం'
విధృత యవ నవేషాన్ యాతుధానాదశేషా
నాధికిల వినిహంతుం శౌరి భేదావతీర్ణం
భువి నరపతిమేవం సాధు గాయామి గీతై
రభినవ జయదేవః సోఽహమేవం ప్రణీతైః ఇత్యాది

46. శ హా రా జా ష్ట ప ది

ఇది తంజావూరు సరస్వతీ మహాలు గ్రంథాలయమున 10959 నంబరుతో గలదు. కర్తృత్వములేదు.

మొదట

ధీరసమీరే ఛాయలో గలదు.

"శాహ మహీశే సుదతినకాశే
చలతి తవా ను వనాంతమ్
నచలసి కథమివ కిమితి మిషదసి ?
పునరనుసర పిశికాంతమ్
శాహ మహీశే సుదతిసకాశే - ఇతి. ॥ వల్లవీ ॥

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అంతమున

శహజేంద్ర ఏలేలో
గుణసాంద్ర ఏలేలో
క్షితిచంద్ర
నృపతీంద్ర వీరాతివీర
సాకారమార సౌందర్యసార
తుల్య కల్య వల్యాదీశా
బాలసమశీల గుణలీల రతిలోల ఏలేలో ఇత్యాది.

47. రసిక కర్ణామృతము

— శహమహారాజు

ఈ గ్రంథమును తంజావూరు సరస్వతీమహాలునందలి ఆంధ్ర విభాగాధిపతి శ్రీ యస్. విశ్వనాథన్‌గారు పరిష్కరించినారు. ఈ రసిక కర్ణామృతము శహామహారాజుచే గీతగోవిందమునకు అనుకరణముగ రచింపబడినది.

"శ్రీ భోసల కులావతంస శ్రీ శహామహారాజేంద్ర విరచితం శ్రీ త్యాగేశాంకితం రసిక కర్ణామృతం లక్షణ ప్రబంధం అథు నాలిఖ్యతే.

అథ నాందీపద

"కమలక శేఖర పహా — కామినీ మనీ ఐసా
కామకుజనా పేక్షే — కమినీయ చరిత్రయాచే
మదన శాసన పహా — మహాప్రబల అధికార
మదవతి ష్టణూన్ — మహనీయ ముద్రాప్రకటకరూన్ ఇత్యాది.

48. కృష్ణగీతి

— మానవేద

కేరళరాజగు మానవేదుడు గీతగోవిందమునకు అనుకరణముగా కృష్ణగీతిని రచించెను. ఇతడు 17 వ శతాబ్దియందలివాడు. ఇందు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

8 ఆశ్వాసములుగలవు. కథాకళి నృత్యమున కనుకూలముగా గేయములు రచింపబడినవి. గురువాయూరు దేవాలయములో ప్రతి సంవత్సరము ఇది ప్రదర్శింపబడునని తెలియుచున్నది.

49. సంగీత మాధవము

— ప్రబోధానందుడు

చైతన్యుని శిష్యుడగు ప్రబోధానందుడు సంగీత మాధవమును గీతగోవిందమునకు అనుకరణముగా రచించెను. ఇందు 15 సర్గలుగలవు. జయదేవు ననుసరించి 28 గీతములను అనుకరించెను.

తవ లలితకుండలం విధుత విధుమండలం
చారుముఖం అమృతనిధిసారం
స్మరతి మమ మానసం కిమపి రతిలాలసం
స్యంది మృదు హసతిమధు ధారం
ప్రియే క్వాసి రాధే
దేహి మయి కిమపి శుభదృష్టిమ్
తవ నిమేష కౌతుకే కిరతి మయిదారుణో
విషమ విష శరవృష్టిమ్ ధ్రువపదం ఇత్యాది

50. కృష్ణాష్టపది

— మనవిక్రమ ఎత్తన్ రాజా

ఇది విద్వాన్ మనవిక్రమ ఎత్తన్ రాజావారిచే రచింపబడినది ఇది గీతగోవిందమునకు అనుకరణమే.[1]

1. ఈ అనుకరణము పాలఘాటునందు Kampron Bros వారిచే 1 0:లో ముద్రింపబడినది

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"మందస్మేరముఖారవింద మకరందాస్వాద
లోల స్ఫురత్
వేణుస్యందిత నిస్వనామృత రసాస్పందాక్ష
గోపీజనం
మంజీభూత జగద్విలాస మధురం వందామహే
నందజం
శ్రీ బృందావన పుణ్యపూర విభవం కారుణ్యవారాన్నిధిం"

అను ప్రార్థనతో మొదలిడి

"కలయే మాధవ మనసి భవంతం"

అని పల్లవితో

కలిత కృపారస వదన సరోజం
విలసదినాభ కిరీట మనంతం
కులిశకరాది సురానతి భాజం
సులలిత వేణు రవామృతకాంతం
కలయే ॥

అని వ్రాసి "ఇతి కిరీతస్తోత్ర ప్రథమాష్టపదీ సమాప్తా, ద్వితీయాష్టపదీ సమాప్తా" అని రెండష్టపదులను వ్రాసినపిదప కృతులను వ్రాసినాడు. తుదకు

"ఇతి దశావతార పద్ధతి సమాప్తా" అని ముగించెను. 2

2. ఈ గ్రంథము అడయారు థీసాఫికల్ గ్రంథాలయమున P. H. 821.9 man అను సంఖ్యతో గలదు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

-ఇవిగాక

నవనీత కుసుమాంజలి అను అనుకరణము వెంకట నారాయణునిచే రచింపబడినది.

గీతవీతరాగము అను అనుకరణము అభినవ చాటు చక్రవర్తిచే రచింపబడినది.

సంగీత రఘునందనము విశ్వనాథునిచే రచింపబడినది.

గీత గీర్వాణము: ఇయ్యది శ్రీ బి. వేలణకరుడు వ్రాసిన గ్రంథము.

గీతజబాహరము: అస్సాము దేశమున శ్రీ రామకిశోరమిశ్రునిచే రచింపబడినది.

గీత గణపతి: రామభట్టుచే రచింపబడినది.

గీత దిగంబరము: కర్తృత్వము తెలియదు.

గీత దోషవిచారము: కర్తృత్వము తెలియదు.

ఈ విధముగా వివిధ దేశములలోగల కవులు జయదేవుని కృతిని అనుకరించిరి. "ఆ పద్మావతీ చరణ చారణ చక్రవర్తి ప్రప్రథమముగా కళాధిదేవతా కటకఝుళం ఝుళ విన్న వేళావిశేష మేమోగాని, అనని కృతిలో ఆ పాతమధురము ఆలోచనామృతమునగు ఆ మాతృప్రవాదముల రెండుపాలును సరిసమానముగా బడినవి. అది మొదలుగ ఉభయ కళా సుభగములైన రసిక హృదయములు ఆ కృతికి జోతలు పెట్టినవి.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అనుకృతులు అనేకములు వెలసినవి. అందులో ఆంధ్ర వాఙ్మయమున గీత రఘునందనాదులు ప్రముఖమైనవి" [1] అని ఆచార్య శ్రీ యస్వీ. జోగారావుగారు వక్కాణించిరి.

వీని నన్నింటిని పరిశీలింపగా రాధాకృష్ణుల లీలా విలాసముల అనుకరణములతోబాటు పార్వతీ పరమేశ్వరులయొక్కయు, సీతా రాములయొక్కయు లీలావిలాసములును అనుకరింపబడినవి. చండికను గూర్చియు గేయములుగా అనుకరింపబడినవి.

గీతగోవింద ప్రాశస్త్య, ప్రాచుర్యములకును, ప్రాభవప్రాబల్యములకును నివాళులెత్తినవీ యనుకరణములు.

"అనుకరణము ఋజుతమ ప్రస్తుతి రూపము" [2] గదా !

---

1. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక - 1866 - Page 50. — by Prof. S. V. Joga Rao garu.

2. Imitation is the sincerest form of flattering.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ద్వితీయ భాగము

ఆంధ్రీకరణములు

మహాకవి జయదేవుని గీతగోవిందము నందలి మాధుర్యమునకు ముగ్ధులై ఆకర్షింపబడిన కవిశేఖరులెల్లరును దానిని తమ శక్త్యాలది తమ తమ భాషలలోనికి అనువదించుకొనిరి. ప్రపంచములోని భాష లన్నిటియందును గీతగోవిందమహాకావ్యము అనువదింపబడినది.

అనువాదమునందలి గుణగణములను పరిశీలింతము.

ఏ అనువాదమైనను మూలభావమును పూర్ణముగ నందింప లేదని చెప్పుట సమంజసమే యగును. మూలమునకు, అనువాదము నకు మధ్య అంతరము లనేకముగా నుండుట సహజము. అందులకు కారణము భాషావైవిధ్యమేయని వక్కాణింపవచ్చును. ఇది భాషతో పాటు సంస్కృతియును వేరుగావచ్చును. కాన ఏ రెండు భాషలకును అవినాభావసంబంధము పూర్ణముగా ఉండదు. ఒక భాషాపదము మఱి యొక భాషాపదమున కెన్నడును సామ్యము గాకపోవచ్చును. అగ్ని అను సంస్కృత పదమునకు FIRE అనునది సమానార్థకము కాదు. అగ్ని యనినంతనే తోచిన పవిత్రభావము FIRE అని ఉచ్చరింపగా స్ఫురింపదుగదా ! అంతియకాక అనువాదకుని అభిప్రాయము, సంస్కృతి వేరుగా ఉండవచ్చును. వారి ఉద్దేశ్యము ఒకటియే యైనను భిన్న దృక్పథములు గలవారగుటచే అనువాదము మూలమునకు భిన్నమై యుండవచ్చును.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కావుననే జాన్సన్ శామ్యూల్ "కవిత్వమును అనువదింపలేము."[1] అనిచెప్పి నాడు కాబోలు.

సంస్కృత కావ్యమందలి ఆదర్శములు, ఆశయములు సూక్ష్మాతిసూక్ష్మభావములు, వాక్య నిర్మాణములు ఇతర భాషలకు భిన్నములు. భారతీయ భాషలకు మాత్రము కొంత అనుకూలింపవచ్చును. కారణము అవి సంస్కృతముతో గూడిన భాషలు అగుటయే. కావున సంస్కృతకావ్య వాఙ్మయమును అనువదించుటకు వీలులేదనలేముగాని కష్టసాధ్యమనుట తగును.

సంస్కృతమున సంక్షిప్తముగా చెప్పు శైలి, ఛందోవిన్యాసము, శబ్దమునకు భావమునకుగల అన్యోన్యతలను ఇతర భాషలలోనికి గొనివచ్చుట కష్టమైన పని. అయినను అనేకులు గీతగోవిందానువాదమున కొంతకుకొంత కృతకృత్యులయిరి.

అనువాద మనునది ఒక క్లిష్ట సమస్య. అనువాదమునకు రెండు భాషలు క్షుణ్ణముగ తెలియుట ఆవశ్యకమని చెప్పనక్కరలేదు. తు. చ. తప్పకుండ యథామూలముగ అనువదించినచో భాషా సంప్రదాయములు విచ్ఛిన్నమై స్వారస్యము చెడును. ఒక్కొక్క భాషకు జీవనోత్తేజకమగు ఒక్కొక్క సంప్రదాయ ముండును. ఆ సంప్రదాయము విచ్ఛిన్నమగుచో సహృదయ హృదయాహ్లాదమును కలిగింపలేదు. కావుననే భారతానువాదము చేసిన కవిత్రయము వారును, భాగవతానువాదము చేసిన పోతనాదులును ఇంకను ఎంద

1 "Poetry cannot be translated" — Cited by B Q. Morgan Bibilography' in Brower Page 271.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

రెండరో మహాకవులు తమ భాషాసంప్రదాయ సంరక్షణకై స్వాతంత్ర్యము నవలంబించి తమ గ్రంథములందు పెంచవలసిన తావులలో పెంచి కుదింపవలసిన తావులలో కుదించిరి. సంప్రదాయసిద్ధికి, సందర్భశుద్ధికి ,రసపోషణకు స్వాతంత్ర్య మవలంబించినపుడు మూలమును యథాతథముగ అనుసరించుట సంభవముగాదు. అందువలన అనువాదమనునది ఒక క్లిష్టసమస్యయే. "అనువాదకుడు ద్రోహి"[1] అను ఇటలీవారి లోకోక్తి కేవలము సత్యదూరమనుట తగదు.

స్వతంత్రరచనకంటె అనువాదము కష్టతరము. స్వతంత్ర రచనలో కవి తన మనోభావములను యథేచ్ఛగా, నిరర్థకములయిన పదములతో పాదపూరణగావింపక, వ్యక్తపఱుపగలడు. తెనుగునకు అనువాదము జేయునపుడు యతిప్రాసలకై పాదపూరణమునకై మూలమునందు లేని అంశములను చేర్చుకొనుట జరుగును. నిరర్థకములయిన పదములను వాడును. మహాకవులనదగినవారికే ఇట్టి కష్టములు తప్పలేదు. మూలమునలేని అంశములను తెలియజేయుపదములు మూలమునందలి ముఖ్యభావములకు పోషకములుగా అమరియున్న యెడల అవి మెచ్చుకోదగినవియే. కనుక అనువాదములను పరిశీలించునపుడు ఈ విషయములను గమనింపవలయును.

ఒక గ్రంథమును అన్యభాషనుండి అనువదించునపుడు మూడు ప్రధాన పద్ధతులు గలవు. ఆచార్య శ్రీ దివాకర్ల వెంకటావధాని గారు తమ భారతాంధ్రీకరణ విమర్శన గ్రంథములో దెలిపిన పద్ధతులను జూతము.

---

1. Translator is a traitor

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అందొకటి కథానువాద పద్ధతి. ఇందు భాషాంతరీకర్త మూల గ్రంథమునందలి కథను గ్రహించి, అందలి వివిధ సన్నివేశములను విడనకుండ, వివిధ పాత్రలు నిర్వహించు కార్యముల నుజ్జగింపకుండ వర్ణనాదులను రసపోషణమును తన ఇచ్ఛవచ్చినట్లు ఒచునరించు రచన సాగించును. ఇందు మూలమునకు అనువాదమునకు గథావిధానమున మాత్రమే సన్నిహితమైన సంబంధము కానిపించును. మిగిలిన రసభావ వర్ణనాదులందు మూలకర్త యాత్మీయతకంటె ననువాదకర్త యాత్మీయతయే యధికముగా గోచరించును. అందుచే నిది నామమున కనువాదమయ్యును స్వభావమున స్వతంత్ర గ్రంథమువలెనే కానవచ్చును.

రెండవది భావానువాద పద్ధతి. ఇందు భాషాంతరీకర్త మూలమునందలి కథనేకాక భావములనుగూడ సన్నిహితముగా ననుసరించును. ఇందు మూలకర్త వెలువరించిన భావముల నుచితమైన భాషలో సుందరమైన శైలిలో స్పష్టముగా వ్యక్తము చేయుటయందే యనువాదకర్త నైపుణ్యము గోచరించును. ఈ పద్ధతియందు కథాఘట్టములుకాక భావములు లేక వానిని వెలువరించు వివిధ శ్లోకాదులు ప్రమాణముగా (Unit) స్వీకరింపబడును. ఇది యంత యతిస్వతంత్రమును అతివిధేయమునుగాని మధ్యస్థ పద్ధతి. ఇందు మూలకర్త భావములన్నియు సమగ్రముగా వ్యక్తము చేయబడినను ఆతడు వాడిన పదములన్నిటికిని బర్యాయపదములు కనబడకపోవచ్చును.

మూడవది పదానువాద పద్ధతి. ఇందు మూలమునందలి కథాభావములేకాక పదములు కూడ ప్రమాణములుగా గ్రహింపబడును. మూలస్థపదము లన్నియు నిందనువదింపబడును. ఇది మూలమునకతి విధేయమైన పద్ధతి. ఇందు మూలమునందలి పదమునకు పదము వేయుటకంటె భాషాంతరీకర్త స్వతంత్రత యేమియు గోచరింపదు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఆంధ్రవాఙ్మయమున పై మూడు పద్ధతులకును ఉదాహరణములు గోచరించుచున్నవి. కవిత్రయమువారి పద్ధతి కథానువాద పద్ధతికిని, శ్రీనాథాదులది భావానువాదమునకును ఆధునిక నాటకానువాదకులది పదానువాదమునకును నిదర్శనములని చెప్పవచ్చును.[3] అను శ్రీ ఆచార్యులవారి అభిప్రాయము సర్వజనామోదమైనది.

గీతగోవిందము ప్రపంచభాషలనేకములలోనికి అనువదింపబడినది. ఈ సందర్భమున లీసీగల్ యొక్క అభిప్రాయమును జూతము.

---

3. నన్నయ భారతము - పుట - 582—ఆచార్య దివాకర్ల వేంకటావధాని.

"కావ్యమనునది అనువాదమునకు సాధ్యమగునది కాదు. రూకెర్టువంటి (గీతగోవిందమును జర్మనుభాషలో అనువదించినవాడు) కవులు సంస్కృతమూలము నాధారముగాగొని చక్కని కృతులను రచింపవచ్చును. కాని ఇతర విధములవలఁబించి అట్టివానిలో సొగసునునింపవచ్చును. మఱి అంగ్లభాషలోని పద్యానువాదములు సహింపరానంత అల్పస్థాయికి చెందినవి. మూలమునందలి శైలిలోని సంక్షిప్తత, ఛందసౌందర్యము, భావస్ఫోరకమైన శబ్దసంయోజనము ఆంగ్లమునందు మందునకైనను గానరావు.

మూలమునగల శైలి, ఛందోసౌందర్యము, భావానుగుణమగు పదజాలము అనువాదమందు జొన్పుట కష్టతరము. కేవలము భావానువాదముగాని పదానువాదముగాని మూలమునందున్న శృంగార రసమును, శబ్దసౌందర్యమును, సమాసరచనమును పోషింపలేవు. కావ్యము అనువదింప సాధ్యముగానిది. అందులకు అది సంస్కృతమునందుండుటయేకాక అది సంస్కృతమగుటయే కారణము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గీతగోవిందము ప్రపంచభాష లనేకములలోనికి అనువదింపబడినది. ఈ సందర్భమున లీసీగెల్ యొక్క అభిప్రాయమును జూతము.

[" The Kavya literature .. is essentially untranslatable. German poets like Ruckert (Who translated the Gita govinda into German, can indeed base excellent work on sanskrit originals, but the effects produced are achieved by wholly different means. while English efforts at Verse Translations fall invariablly below a tolerable mediocrity, their defuse tepidity contrasting painfully with the Brilliant condensation of Style, the elegence of Metere, and the close adaption of sound to sense of the originals.]

Neither the literary nor the literal approach can convey the sensual impact of the poem the sense sound of the original: nor can they convey that intensity in Kavya which arises from the compactness and condensity achived by compounding groups of words into monolithic units. Kavya is Untranslatable because it is not only in Sanskrit, it is Sanskrit." [1]

లీసీగెల్ అభిప్రాయమునసుసరించి గీతగోవిందమును అనువదించుట తగని ప్రయత్నము అనుట సత్యదూరముకాదు.

---

1. Lee Siegel — Sacred and profane dimensions of love in Indian Translations. Page 234, 235.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizaqtion by eGangotri

పాశ్చాత్యుల అనువాదములను గురించి లీసీగెల్ అభి ప్రాయమును తెలిసికొందము.

"సంస్కృత కావ్యములను ఆంగ్లమున కనువదించిన ప్రారంభకుడు సర్ విలియమ్ జోన్సు. ఇతడు చేసిన అనువాదము సాహసోపేతమైనది. పదునెనిమిదవ శతాబ్దపు సొగసు ఇతని అనువాదమున నున్నను అది సంక్షిప్తమైనదే కాని సంపూర్ణము కాదు.

"ఎడ్విన్ ఆర్‌నాల్డ్ రచించిన 'ఇండియన్ సాంగ్ ఆఫ్ సాంగ్స్' గీతగోవిందకావ్య ప్రేరితమైన విక్టోరియాయుగ శృంగార కావ్య భేదమే గాని పూర్ణమగు అనువాదముగాదు.

"జార్జికీటు యొక్క ఆంగ్లానువాదము మూలమునకు అనుగుణముగానున్నను అది భావానువాద ప్రయత్నమే. చక్కని ఆంగ్ల కవిత్వము వ్రాయు సంకల్పము వలన, అది మూలమును మరుగుజేయలేకపోయినది."

"డంకన్ గ్రీన్‌లీస్ యొక్క 'సాంగ్స్ ఆఫ్ డివైన్ లవ్' అను ఆంగ్లానువాదము దివ్యజ్ఞానపరమగు అనువాదము. ఇది క్రైస్తవ మార్మికతపై ఆధారపడినది. డంకన్ గ్రీన్‌లీస్ ఇతరానువాదకులను ప్రాచ్యావిద్వాంసులుగను, సంస్కృతజ్ఞులుగను, శృంగారకావ్య రస గ్రహపారీణులుగను మాత్రమే గుర్తించెను. ఇతరులు గీతగోవిందమునగల మాధుర్యమును అనువాదమునందు చూపలేకపోయిరని ఇతని భావము.

"Sir William Jone's Translation, one of the first Translations of any sanskrit work directly into English, is heroic

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

and Elegent full of an Eighteenth - Centuary Charm and grace But it is fragmentary and often paraphrastie."

"Edwin Arnold's 'The Indian songs of songs' is more of a Victorian idyll inspired by the Gitagovinda than a Translation "

George Keyt's Translation often stays quite close in general purport to the Sanskrit, but again the effort to be literaty, to compose English Poetry, often obsecres the meaning of the original and obstructs an understanding of what Jayadeva wrote.

గీతగోవిందదమును అనువదించిన మానిక్ వర్మ తన అనువాద విధానమును ఇల్లు తెల్పెను.

"అనువాదకుడు మూలమునందు గల తత్త్వార్థమును గ్రహించి తన అనువాదమున ప్రయోగించి తనకు తోచిన వ్యాఖ్యను జేయ వచ్చును. అపుడాయనువాదము భాషాపరమైనదేగాక భావానువాద మగును."

డా॥ బంకేబిహారీ ప్రయత్నము విఫలమయినదనియే చెప్పన గును. ఇతని అనువాదము పేలవముగానుండి మూలవిరుద్ధముగా నుండుటచే అతడు అనువాదమునకు గట్టిప్రయత్నము చేసినట్లు తోపదు.

Duncan Greenlees 'The song of devine love' is a theoso-

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

phical rendering of the Gitagovinda heavily laden with the language of Christian nysticism. He (Duncan greenlees) critizes other translators (Too often they have been mere crientalists, Scholars of Sanskrit, or dilettantes of Erotism, and so they have spoiled the sweetness ..)[1] "

"Monik Varma describes her method of rendering the poem:—[2]

The translation can enter into the philosphical feel of poem and trans create and interpret ..... It is then not merely a Translation of the languae but a Translation of the Bhava"

"Dr. Bankey Bihari[3]'s paraphrase is so loose and free that it is difficult to know whether or not he has Tried to translate this Verse at all."

ఈ విధముగా లీసీగెల్ తన గ్రంథమున ఇతర అనువాదకుల అభిప్రాయములను ప్రకటించినాడు.

ప్రస్తుత వ్యాసకర్త కేవలము ఆంధ్రమునందలి అనువాదములను మాత్రమే పరిశీలించుటకు నిర్ణయించుటవలన వానినిమాత్రమే

---

1. Greenlees – OP. Cit P. 6.

2. Monik Varma OP. Cit P. 5.

3. Behari OP. Cit P. 18.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇందు స్థలాభావముచే సంక్షేపముగా చెప్పుట జరుగుచున్నది.[2] ఇతర భాషలలో అనువదించిన వారిపేరులు మాత్రము (వ్యాసకర్తకు లభించినవిమాత్రము) ఇందు పేర్కొనబడుచున్నవి.

ఆంగ్లభాషానువాదకులు :

1) William Jones – Gitagovinda 1792 Published in 1836
2) M. K. K Menon 1971 Trivendram
3) Sunit Kumar Chatarji, Sahity Acadamy, Delhi
4) Edwin Arnold – The Indian song of Songs
5) George Keyt (Cylon) The love of Krishna and Radha - 1940
6) Duncan Green Lees – The Song of Divine love
7) Monik Varma – Writer's Work shop, Calcutta
8) Dr. Bankey Bihari, Bombay University
9) Prof. M. R Apparao 1976. Vice - Chancellor, Andhra University
10) Jugal Kishore Dhan Dhania, Calcutta
11) Barbara Stoler Miller. Mysore (American Scholar)
12) S Lakshmana Sastry – Madras
13 Lee Siegel - Prose Translation

---

1. Leesigal ... . ibid. PP. 235-238.
2. ఆంధ్రానువాదముల సంపూర్ణ. పరిశీలనమునకు ఆంధ్రా యూనివర్శిటీ గ్రంథాలయమునందలి వ్రాతప్రతి చూడనగును.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

LATIN :

1) C. Laseen Bonn 1835

FRENCH :

1) H. Fouche - Paris 1850
2) G. Courtillier - Paris 1904

GERMAN :

1) F. H. Vondalbrg - Erburt 1802
2 F Ruckert - Berlin 1829
3) R. Wogen - Halle 1907

DUTCH :

1) B. Faddegon Santpoort 1932

RUSSIAN :

Recently Translated

బెంగాలీభాషానువాదకులు :

1) రసమయదాస
2) ప్రసన్నకుమార విద్యారత్న
3) రాజకుమార భట్టాచార్య
4) కాళిదాసరాయ
5) శ్రీరామ మజుందార్
6) అవినాశచంద్రముఖోపాధ్యాయ

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

7) విజయచంద్ర మజుందార్
8) కాళీమోహన విద్యారత్న
9) విమలశంకరదాస
10) నృపేంద్రకృష్ణచటోపాధ్యాయ
11) ఆనంద
12) శరచ్చంద్ర బందోపాధ్యాయ & నాగేంద్రఘోష్
13) విశ్వేశ్వర భట్టాచార్య
14) పార్వతీచరణముఖోపాధ్యాయ M S S
15) గిరిధర
16) మహాతపశ్చంద్రపాల
17) తికండి విశ్వాస
18) లాలామోహనదాస్ (Prose)
19) అధరచంద్ర చక్రవర్తి (Prose)
20) బంకించంద్రదాసగుప్త (Prose)
21) యోగీంద్రనాథచటోపాధ్యాయ

గుజరాతీభాషానువాదకులు :

1) కంగి మాధవ్‌జీ — బొంబాయి
2) కేశవలాల్ హర్షరాయధృవ — అహ్మదాబాద్ 1918

అస్సామీభాషానువాదకులు :

1) రామ సరస్వతి
2) గోస్వామి

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తమిళభాషానువాదకులు :

1) శ్రీ సి. ఆర్. శ్రీనివాసయ్యంగార్
2) శ్రీ ఎన్నం శ్రీరామంజనేయ — మద్రాస్
3) శ్రీ యస్. జగన్నారాయణ — మద్రాస్

మరాఠీభాషానువాదకులు :

1) మనోహర కేశవ
2) దత్తాత్రేయ అనంతఆప్టే — ఖానాపూర్ 1911
3) యమ్. దేశాయ్
4) ఆర్. సి. శ్రీ ఖండే
5) చేతోహరదేవ్

పంజాబీభాషానువాదకులు :

1) గోవిందసింహగురు — 1948

మళయాళభాషానువాదకులు :

1) సి. కృష్ణపిల్లై — త్రిచూర్ 1950
2) యు. వి. శర్మ [వ్యాఖ్య మాత్రమే]
3) రామపురథు వారియర్ — త్రివేంద్రం 1947
4) గోపురద్వార త్రిశే — కాశీ BHU 1961

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కన్నడభాషా నువాదకులు :

యస్. వి. పరమేశ్వరభట్ట — మైసూర్ 1961

కావ్యశ్రీ — బెంగుళూరు

కులవర్మ బాలకృష్ణ — ధార్వారే

బి. యస్. మంజునాధభట్ట — దావణగెరె

యస్. యస్. అనంతరంగాచార్య — 1968, 28 చర్చ్‌రోడ్, బెంగుళూరు

ఇ. బి. సీతారామ్ — శ్రీ వెంకన్న స్మారక గ్రంథమాల మైసూరు

ఒరియాభాషా నువాదకులు :

ధరణీధరదాస

బృందావనదాస

నజారిదాస

ఉద్ధవదాస

దినకృష్ణదాస

చైతన్యదాస

పిండికా శ్రీచందన

శ్యామసుందరభాంజా

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఆంధ్రానువాదకులు :

1) శ్రీ ఉప్పలూరి కనకయ్యగారు 1874
2) " పతికి శ్రీనివాసరావుగారు 1890
3) శ్రీ మేకా వేంకటాద్రి అప్పారావుగారు 1936
4) " గట్టి లక్ష్మీనరసింహశాస్త్రిగారు
" కూచిభట్ల ప్రభాకరశాస్త్రిగారు 1940
5) " చల్లా పిచ్చయ్యశాస్త్రిగారు 1946
6) " భువనగిరి విజయరామయ్యగారు 1953
7) " వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు 1959
8) " రామచంద్ర కౌండిన్యగారు
9) " కన్నెకంటి రాజమల్లాచారిగారు 1969
10) " మణిగొండ వెంకటరమణ కవిగారు [అలభ్యము]
11) " సూరాబత్తుల సూర్యనారాయణకవిగారు
12) " ముప్పిపల్లి సోమభూపాలుడు
13) అనామకుడు
14) శ్రీ వేంకటనార్యుడు [వ్రాతప్రతి] ఋగ్వేది శ్రీ వేంకటాచల కవి

వ్యాసకర్తకు లభింపని అనువాదము లింకను ఎన్నిగలవో !

ఆంధ్రానువాదములను సంక్షిప్తముగ సమీక్షించితము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గీతగోవింద కావ్యము

— శ్రీ ఉప్పలూరి కనకయ్యగారు

లభ్యానువాదములలో శ్రీ ఉప్పలూరి కనకయ్యగారి గీతగోవిందాంధ్రీకరణము మొట్టమొదటిగా పేర్కొనవచ్చును. కీ. శే. కనకయ్యగారు 1874 ప్రాంతమున దీనిని ఆంధ్రీకరించియుండిరి. వీరు ...ల్లూరి గ్రామవాసి.

శ్రీ కనకయ్యగారు సాత్రాజితీ విలాసము అను యక్షగానమును ప్రారంభించి తృతీయాశ్వాసమున కొంతభాగమువఱకు రచించి ...డిచినట్లుగా ఈ కావ్యమునకు ప్రచురణకర్త అయిన బందా కనకరాజుగారి పీఠిక తెలుపుచున్నది.

దేవీభాగవత పీఠికలో శ్రీ దాసు శ్రీరామ కవిగారు కనకయ్యగారిని గుఱించి —

సీ. ఏవానితో గూడి యిసుకపై గురులఘు
ప్రస్తార పంక్తులు వ్రాసినాడ
ఏవాని బిడ్డగా నెంచి మా తలిదండ్రు
లంచిత ప్రేమ బోషించుకొనిరి
ఏవాఁడు నను బిల్చి యిదిచూడమని గీత
గోవిందమును దెలుంగున రచించె

అతని సుమతిని, నా మేనయత్త సుతుని
ఉప్పలూరి మహాన్వవాయోద్భితుని మ
హితుని సంతతషఠితసంహితుని భీర
హితుని గనకాఖ్య కవిలోకహితుని దలతు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఈ అభిప్రాయము ననుసరించి శ్రీ కనకయ్యగారు పిన్ననాటనే కవిత్వము నలవఱచుకొనిరని తెలియుచున్నది. శ్రీరామకవిగారు సంగీతకళాభిజ్ఞులు. వారు అనేకములగు జావళీలు, కీర్తనలు రచించి గానముచేసి యుండుటచే ఆ యింటనే పెరిగిన కనకయ్యగారును సంగీతపాండిత్యము గలవారైయుండవచ్చునని ఊహించుటలో దోషము లేదు. అయినను వీరు జయదేవుని సుమధుర గేయములను పద్యములలోనే రచించిరి. అల్లూరి పుంతలలో ఈ కవీశ్వరులు ఆ గేయములను అనేక పర్యాయములు గానము చేసినారట.

జయదేవునివలె వీరికిని బాల్యముననే హరి స్మరణము, విలాస కలాకుతూహలము అలనడినవి. కావుననే గీతగోవిందమును ఆంధ్రీకరింప బూనిరి.

ఈ రచనము బాల్యరచన యగుటచే ఇందు ప్రౌఢపదబంధము అడుగడుగునను కన్పట్టినను ఎడనెడ అపరిణతి కూడ కానవచ్చును. అయినను ఇది సుకృతియే అని తోపకమానదు.

... ... జయదేవుఁడు గేయముగా రచించెఁ దా
దైవతభాష నే జలిపెదన్దగఁ బద్యములన్ దెలుంగుగాన్ - 3.
అని గ్రంథాదియందును,

"... ... మఁన్ శ్రీ జయదేవసత్కవి రచించెన్ గీతగోవిందమయ్యది యాంధ్రించిన వ్రాసె నీ కనకయాఖ్యామాత్యుఁడిం పొందగన్" - 253.

వారక ఉప్పలూరికులవార్ధి సుధాకరుఁడంబుజాక్షు సే
వారతుఁడైన కన్క కవివర్యుఁడు దీని రచించె రమ్య వా

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ర్ధోరణి భక్తబృందములకున్ స్మరణ ప్రతిపాదకంబు శృం
గార కథాభిలాషులుదగన్ జరితార్థులఁ జేయునెంతయున్. 253

హరిచరణమె శరణంబుగ
బరగిన యీ కనకసుకవిభారతి సుం
దర సుకళావతివలె స
త్పురుషుల డెందంబునందుఁ బొందిి వసించున్. 254

అను గ్రంథమునందలి అంశములనుబట్టి హరిచరణములందె లగ్నమానసుడయిన శ్రీ కనకయ్యగారు జయదేవునివలె భక్తశిఖామణియనియు, పరాశరాది ప్రియవర్గ కంఠమునందు జయదేవుని భారతి యుండినటులనే సత్పురుషుల డెందంబున కనకసుకవిభారతి మెలఁగునని ఆత్మప్రత్యయముతో చెప్పుకొనిన మహానుభావుడని గ్రహింపగలము.

ఈ గీతగోవిందాంధ్రీకరణము పూర్తిగా స్వేచ్ఛానువాదము.

ఇది స్వేచ్ఛానువాదమని యంటిమిగదా! శ్లోకములను, గేయములను పద్యములుగనే అనువదించినారు. గేయమందలి చరణమునకు ఒక్కొక్క పద్యము చొప్పున ఏడు చరణములకు ఏడు పద్యములనో అవసరమగుచో ఎనిమి పద్యములనో కూర్చినారు. గేయములు గానయోగ్యములు, అభినయానుకూలములుగదా! ఒక్కొక్కపుడు మూలభావమును పెంచుటయు జరిగినది.

"హృది బిసలతాహారో" అను శ్లోకము ననువదించుచు -
నొసట దిద్దినది సింధూరబంధుర తిల
కము గాని చిచ్చరకన్నుగాదు - 73.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఈ చిచ్చరకన్ను మూలమునందు లేదు. అయినను సొగసైన జోడింపు. సీసంపు నడక సుందరముగా నున్నది.

ఇట్లే "భ్రూచాపే నిహితః కటాక్షవిశిఖో" అను శ్లోకమునకు -

స్తంభేరమాహిత స్ఫూర్తియా లేఁగాను
బాయకధృతిపీడఁజేయుఁగాన - 76.

నీనడుము నాధైర్యమును సన్నగిల జేయునను నీభావము ఆమూలకము.

వీరి యాంధ్రీకరణమున ఆశ్వాసాంతపద్యములు విడువబడినవి. ఆ పద్యములందత్యంత రామణీయకత యున్నది. అట్టివానిని విడచుట సమంజసము గాదనిపించును. ఆ శ్లోకములన్నియు హరి స్మరణములు. శృంగారమునుండి మరల్చుటకును, జయదేవుని కృష్ణభక్తిని గ్రహించుటకును అవి అవశ్యకములు. అట్టివానిని విడచి స్వాతంత్ర్య మవలంబించిరి. కొన్ని పద్యములను తారుమారుచేసి ముందుది వెనుక వెనుకది ముందుకు వచ్చునట్లు మార్చిరి.

నిబిడాంధకారమై నెగడెడు బొదరింట
హరిదా వసించియు నాత్మదలచు
ఆ రాధవచ్చి నన్నాలోకము సేయుఁ
బలుమారు మరుకథల్పలుకుఁబ్రీతి

అను ఈ పద్యము 'సామాంద్రక్ష్యతి వక్ష్యతి స్మరకథాః ప్రత్యంగమాలింగనైః' /5-5/ అను శ్లోకమునకు ఆంధ్రీకరణము. ఇది పంచమసర్గ మందలి పంచమ శ్లోకము. 3, 4 శ్లోకముల పిదప నుండవలసిన పద్యము ముందున్నది. దీని పిదప 3, 4 శ్లోకములు తెనిగింపబడినవి.

Dr. Urmila Sharma Collection, Varanasi

 In Public Domain, Digitizagtion by eGangotri

వీరు ఈ క్రింది శ్లోకములను ఆంధ్రీకరింపలేదు.

1) రాసోల్లాసభరేణ
2) సాకూతస్మిత
3) సారోమాంచతి
4) రిపురివ సఖీసంవాసోయం
5) శశిముఖి! తవభాతి
6) సౌందర్యైకనిధే
7) సానందం నందసూనుః
8) జయశ్రీ విన్యస్తైర్మహిత
9) వ్యాకోశః కేశపాశః
10) ఈషన్మీలితదృష్టి
11) ఇత్థం కేళితతీర్విహృత్య అను మంగళాంత శ్లోకములతోబాటు అన్ని సర్గములందలి అంతమున చెప్పిన శ్లోకములన్నియు విడువబడినవి.

ఈ అనువాదమునందు జయదేవుని ముద్రాంలంకారశోభ లోపించినది. శార్దూలము పృథ్వి పుష్పితాగ్రము శిఖరిణి ఉపేంద్ర వజ్ర అను ఆ అయిదు శ్లోకములను తెనిగించినను అన్యవృత్తములనే ఉపయోగించినారుగాని ఆయా ప్రత్యేక వృత్తములందు గూర్పలేదు.

దురాలోక స్తబక ... ... శిఖరిణీయం నసుఖయతి 2 - 4

అను శ్లోకమునకు -

ఇంచుక పూతపట్టి ... ...

... ...

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitization by eGangotri

చంచల చంచరీక మృదుఝంకృతియుక్త రసాలవల్లరీ
సంచయమెంతొ గూర్చెడు నసౌఖ్యము నామదికిన్ సఖీ
మదీ - 63.

అని ఉత్పలమాల యందును

అనాసో విపినాయతే ... ... శార్దూలవిక్రీడితం

అను శ్లోకమునకు

నిను నెడఁబాయు దాపమున నీరజనేత్ర గృహంబు కాననం
బనుచు ప్రియాళులున్వలయటంచును నూర్పులు దావవహ్నియం
చనిశము నెంచి లేడివలె నార్తినిఁ జెంద మనోభవుండు భీ
షణమగు బెబ్బులింబలె నెసంగి యమాకృతి దాల్చె మాధవా
- 87.

అని చంపకమాలయందును,

స్మరాతురాణాం ... ... ఉపేంద్రవజ్రాదపి దారుణోసి

అను శ్లోకమునకు -

కామమహాజ్వరాకులత ... ...
... ... సు
త్రామశరంబుకన్న నతిదారుణవృత్తి వహింతునీయెదన్. -95

అని ఉత్పలమాలయందును,

ఇట్లే "దృశౌ తవ మదాలసీ" అను పృథ్వీవృత్తమును సీసము నందును ఆంధ్రీకరించిరి. గాన జయదేవుని ముద్రాలంకరశోభ ఇందు లుప్తమైనది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

జయదేవ మహాకవి ప్రతి గేయమునకు ఒక శుభనామము
ఉంచుచు, సర్గనామ మునిడి వ్రాయగా ఇందు అవి విడువబడినవి.

గేయము లందుగల తుదిచరణము లందున్న స్వనామాంకిత
ముగు ముద్ర మూలమున నుండగా ఆంధ్రీకరణమున ఆ చరణము
ను వేనిని తెనిగింపలేదు.

శ్రీజయదేవ భణిత మితిగీతం
సుఖయతు కేశవపదముపనీతం

ఇట్టివానిని విడచుట సమంజసముగా వచ్చును. కవి జయదేవ
భావములనే గైకొనెను గాని ఇవి జయదేవుని వాక్కులు కావుగదా!
కొన్ని తావులందు అమూలకములగు పద్యములను ఔచిత్య
శోభితములుగ జేర్చిరి.

నవమ సర్గమున సఖి రాధకు రహస్యముగా చెప్పు సందర్భమున
శ్రీపతియగు మాధవునెడ
కోపము వలదింక నీకు గోపాలుని మే
ల్ప్రాపువహింపఁగదే రజ
నీపతి సమవదన! వికచ నీరజనయనా!

ను భావము అమూలకము.
పదునెన్మదవ అష్టపదియందు

హరి రభిసరతి మధుపవనే
కిమపరమధిక సుఖం సఖి! భవనే
మాధవే
మాకురు మానిని! మానమయే!

యున్నది. ఆభావమునే ముందుగా నొక పద్యమున చెప్పినారు
కనకయ్యగారు.

28]

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

వీరు పద్యములను గూడ గేయమాధుర్యముతో రచించినట్లు ఈ క్రింది ఉదాహరణము స్పష్టముగా తెలుపగలదు.

మంజుతర కుంజుతల కేళిసదనే
ఇహ విలసతి రభసహసిత వదనే
ప్రవిశ రాధే ! మాధవ సమీప మిహ
కురు మురారే ! మంగళ శతాని ॥ ధ్రువపదం ॥

[21 వ అష్టపది]

దీనికి తెనుగు —

క. రతిరభస హసిత వదనా
యతిమంజుల కుంజ కేళి కాలయమందుం
జతురుడగు కృష్ణుఁజేరియు
సతతము గ్రీడింపు మనము సంతసమందున్ - 21

క. కలశకుచతరళహారా
సలలిత నవకిసల శయన సారంబౌ నీ
విలసన్ని కుంజమందున
జలజాక్షునిఁజేరి క్రీడసల్పుము వేడ్కన్ - 2

క. కుసుమ సుకుమార దేహా
కుసుమ నిచయరచితవాస కుంజంబున నీ
వసమాన సరసరచనల
వసుదేవతనూజుఁజేరి వర్తిలు కేళిన్ - 2

క. విలసవళిలలితగీతా
చలితానిల విమలసురభిశైత్యంబౌ నీ
లలిత నికుంజగృహంబున
జలజాక్షుని జేరి క్రీడసల్పుము వేడ్కన్ - 2

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

క. దశనరుచి రుచిర శిఖరా
విశద మధుతరళపరభృత విమలధ్వనుల
న్వశమగు కుంజగృహంబున
శశిముఖుఁడగు కృష్ణుఁజేరి సల్పుము క్రీడన్ - 216

క. పీన కుచకుభంజఘనా
మానిత బహుళవల్లిదళ సమంచితమా నీ
సూనాంచిత కుంజంబున
శ్రీనాయకుఁజేరి క్రీడఁజేయుము వేడ్కన్ - 217

క. మదనశర రభస భావా
సదమల మధుముదిత మధుపసంఘ రవంబుల్
బొదలెడు నీ కుంజంబున
సదయుండగు హరినిఁజేరి సల్పుము క్రీడల్ - 218

ఈ పద్యము లన్నియు జయదేవుని గేయముల గీతిసౌలభ్యము బొందియుండుటయేగాక పదచమత్కృతికి అనర్గళకవితాధారకు కపోపలములుగా గన్పట్టుచున్న వనుటకు సందియము లేదు. మధుర కోమలకాంత పదావళియే ఈ పద్యము లందంతటను గన్పట్టుచున్నవి.

ప్రథమాష్టపదియగు "ప్రళయపయోధిజలే" అను దానిని ఆంధ్రీకరించుచు ఒక్కొక్క పద్యమునందొక్కొక్క యవతారమును వర్ణించిరి. ఆ పద్యములలో తుదిచరణము లందు ధ్రువపదము వలె ప్రతిపాదము నందును కూర్చిరి.

1. లయసమయాంబురాశి పదిలంబుగఁజొచ్చి విధాతగూర్కవో
యి యునికి యొకెడన్ గృతవహిత్ర చరిత్రములైన వేదముల్
నయగతితో నఖేద కలనస్ఫురణంబున నుద్ధరించితౌ
జయజయ వాసుదేవ! ధృతసద్వన చారిశరీర కేశవా! - 6

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇట్లు పది పద్యము లందును –

2. జయజయ వాసుదేవ! ధృతవసత్కమఠేంద్ర శరీర కేశవా! - 7
3. „ „ ధృతసత్కిటి వల్లభ రూప కేశవా! - 8
4. „ „ ధృతసన్నర కేసరిరూప కేశవా! - 9
5. „ „ ధృతసద్వటువర్య శరీర కేశవా! - 10
6. „ „ ధృతసద్భృగురామ శరీర కేశవా! - 11
7. „ „ ధృతసద్రఘురామ శరీర కేశవా! - 12
8. „ „ ధృతసద్బలరామ శరీర కేశవా! - 13
9. „ „ ధృతసద్వరబుద్ధ శరీర కేశవా! - 13
10. „ „ ధృతసద్వర కల్కిశరీర కేశవా! - 14

అని పది చరణములకు పది పద్యములను ధ్రువపదముతో ననుకరించిరి.

" వేదానుద్ధరతే " అను దశావతారస్తుతిని శ్లోకమున శాక్ష సీసమున జెప్పిరి.

శ్రీ కనకయ్యగారి శైలి మనోహరమైనది. వారి కవితాధార గాంగఝరి.

" హృది బిసలతాహారో " ॥ 3–3 ॥ అను శ్లోకమును ఆంధ్రీకరించిన విధము గమనించిన వారి శైలీవిధానము తెలియగలదు.

సీ. ఎదమీద బొదలుచున్నది పద్మవల్లికా
హారంబుగాని శేషాహిగాదు
గళసీమ యది వన్నెగల నల్లకలువ క్రొ
వ్విరిగాని హాలాహల రుచిగాదు
మైనలందినది కమ్మని మంచిగందంపు
బూంతగాని మహావిభూతిగాదు
నొసట దిద్దినది సింధూరబంధుర తిల
కముగాని చిచ్చరకన్నుగాదు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గీ. ప్రాణవల్లభ నెడఁబాసి పాలిజెంది
బడలు నాయందు హారపరిభ్రాంతిఁ జేసి
యేలఁదరి మెదు రునిషంక నేచఁబోకు
భ్రమరగుణకీర కంబాణ! పంచబాణ! - 73

ఇందలి శైలి మధురము. కాని శ్లోకము నందలి "అనంగ" పదస్వారస్యమును వీరు విడిచిరి.

మూలమున "అనంగ! క్రుధా కిముధావసి" అని బెదిరింపు గలదు. శివునిమీదకు దండెత్తి అనంగుఁడవైతివి. నా మీదకు వచ్చినచో అదిగూడ నీకు దక్కదు. నీవు నామరూపములుగూడ లేకుండ నశింతువు సుమా! యను బెదిరింపు కృష్ణుని మాటలలో ద్యోతకమగుచున్నది. ఆంధ్రీకరణమున వేడికోలు కన్పట్టుచున్నది.

"తాని స్పర్శసుఖాని ... ... ॥ 3 - 7 ॥ అను శ్లోకమునకు

సీ. చారుకోమల దేహసంస్పర్శ సౌఖ్యంబు
లవ్వియేగాని యింకెవ్విగలవు
తరళచంచలనేత్ర సరసవిభ్రమ కల
లవ్వియేగాని యింకెవ్విగలవు
సద్వక్త్రపంకజ సౌరభాతిశయంబు
లవ్వియేగాని యింకెవ్విగలవు
అమృతధారాస్యందియైన వాగ్వక్రిమం
బద్దియేగాని యింకెద్ది గలదు

గీ. అధరబింబాతి మాధుర్య మదియగాదె
యనుచు నీరీతి విషయసక్తాత్ములగుచు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ప్రియసతీలగ్నచిత్తులౌ ప్రియులనింక
విరహవేదన మెట్లుగా వేచునొక్కొ — 76

ఇది మూలమునకు తగిన యనువాదము.

"పూర్వం యత్ర ... ... ॥ 5-2 ॥ అను శ్లోకమును తెనుగున జెప్పిన పద్యము -

మ. మను నీతోడ మనోజసిద్ధులెచటన్ బొందెనే జెలీ! తన్నికుం
జనవీనాంగజ తీర్థమందు మరలన్ నాళీకనేత్రుండు దా
ననిశంబున్ జపియించుచు నాత్మనుత్వదీయాలాపమంత్రంబు దా
ననువౌ త్వత్కుచకుంభసంభరణ మోక్షాయత్తచిత్తస్పృహన్ - 106

ఈ పద్యమునందు జయదేవుల హృదయము చక్కగా గ్రహింపబడినది.

సిద్ధులు, కుంజతీర్థము, జపియించు, మంత్రము, మోక్షము, అను పదములను శృంగారముతో జోడించి మధురభక్తికి "బునాది" వేసినాడు మహాకవి. తెనిగింపునందును ఇట్టి సొగసు కొనిరాబడినది.

అష్టమ సర్గమున రాధ కృష్ణుని అధిక్షేపించుచు -

మమాద్యప్రఖ్యాత ప్రణయభరభంగేన కితవ
త్వదాలోకశ్శోకాదపి కిమపిలజ్జాం జనయతి

కితవ = వంచకా! అని సంబోధించినది. దీనికి తెలుగున -

అనురాగంబు స్ఫురించెనో యనగ బాహ్యంబందు గన్పించుద
ద్వనజాక్షీ పదలక్తకచ్ఛవితత వ్యాప్తారుణంబైన నీ
ఘన వక్షంబును జూడ దుఃఖమెనయన్ గాసిల్లెగాం జిత్తమున్
జనియించెన్ మది సిగ్గు కొండొకగతిన్ జక్రీ! వినోదక్రియా!
— 175

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇందు "కితవ" అను శబ్దమునకు వినోదక్రియా! అని అనువదింపబడినది. ఖండితనాయికా లక్షణము దూషణమే గదా! వంచకుఁడనుటయే సమంజసము.

"దృశౌ తవ మదాలసే" ॥ 10 - 7 ॥ అనుశ్లోకమునందు రాధా వర్ణనము అద్భుతము. అందలి సభంగశ్లేష చాతుర్యము ప్రశస్యము. తెలుగున —

సీ. లలనచూపులు మదాలసలీల వర్తిల్లె
 నువిద మోమిందు మత్యుజ్జ్వలంబు
మగువనాస తిలోత్తమఖ్యాతి వహియించె
 హరిణీవిలాసంబు నందెఁ గనులు
ననఁబోణి గమనంబు జనమనోరమయయ్యె
 రమణి యూరులు చారురంభలయ్యె
అతివ నీరతి కళావతి మీఁఱెఁగనుబొమ
 ల్చిత్రరేఖలభాతిఁ జెలువుఁగాంచె

గీ. చానరో! భూమి బొడమిన దానవయ్యు
సమరకాంతల భావంబు నందినా వి
దేమి యాశ్చర్యమో కాని మెఱుఁగ దీని
నంగ జోపనిషద్గాథయానె రాధ - 199

ఇందు మూలమునలేని తిలోత్తమ యధికముగా జెప్పబడినది.

"ఉవిదమోమిందు మత్యుజ్జ్వల" మ్మనుచోట ఇందుమతీ + ఉజ్జ్వలం అనియే ఆంధ్రమున విభజన చేయవచ్చును గాని ఇందుం + అతిఉజ్జ్వలం అని విభజింపగలమా? ఇది అనువాదమున కసాధ్యమైనది

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

గాన వీరును ఆ సమాసమునే యథాతథముగ నుంచిరి.

జయదేవుని అలంకార రచనవలె నీ కవిశేఖరులును తమ అనువాదము నందు శబ్దాలంకరణమునకు ప్రాధాన్యము నొసంగిరి.

కరుణగైకొని వృత్త్యలంకరణ యమక
శయ్యలమరార రచియింప జాలె నితఁడు — 5

అని జయదేవుని కొనియాడుచు తానును అట్లే రచియింప జాలెనని తెల్పుకొనిరి.

దశావతార వర్ణనము నందు —

గీ. ... ...
అంచిత దశావతారుఁడై మించినట్టి
జిష్ణు వర్ధిష్ణు రోచిష్ణుఁ గృష్ణు గొలుతు - 16

అను పద్యమున వృత్త్యనుప్రాసమును బోషించిరి. (ఈ పద్యము పోతనామాత్యుని దలపించుచున్నది.)

ఇట్టి అలంకరణములను కొన్నింటిని జూతము -

మంజు వంజుల లతాకుంజాలయమునకు - 139

మదనా నందన చందనానిల - 164

నయన కురంగ తరంగ నిచయము - 246

మాధవికా లతాంత సుకుమారతఁ జెందు ప్రతీకపాళితో
మాధవ వేళల న్వనుల మానక రాధిక దాఁ జరింపుచున్
మాధవి సాయకోత్కర ఘనవ్యథ నెంతయు సోలిసొక్కు-
చున్
మాధవుజూడగోరుటయు మానిని గాంచి వయస్య ఇట్లనెన్
— 24

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

జలయుక్తమగుచు విగళిత
నళినీ నాళంబులైన నాళీకముల

ఇట్లు కతిపయాలంకారములె గలవు గాని జయదేవుని వలె మాత్రము అలంకార రచనను జేయలేదనుట సాహసము గాదు.

శ్రీ కనకయ్యగారు గీతగోవిందము నందలి భక్తితో బాల్యముననే అనువదించుటకు బూనుకొని కృతార్థులైరి.

ఆంధ్ర పాఠకలోకము —

గీతగోవింద కావ్యము

— శ్రీ పతికి శ్రీనివాసరావుగారు

గీతగోవింద మహాకావ్యమునకు అనువాదమనదగిన గ్రంథములలో నిది యొకటి. శ్రీ పతికి శ్రీనివాసరావుగారు రాజమహేంద్ర పురవాసులు. కొండపల్లి వీరవెంకయ్య & సన్సువారు ప్రప్రథమమున 1957 లో 'జయదేవుని గీతాలు' అను పేరుతో ఈ అనువాదమును ప్రకటించియుండిరి. ద్వితీయ ముద్రణము 1968. ఈ ద్వితీయ ముద్రణమున శ్రీ మల్లాది లక్ష్మీనరసింహశాస్త్రిగారి తాత్పర్యములును గలవు.

సీ. శ్రీ ప్రసాద సుపాద శ్లేషజంఘోజ్జ్వల
మధుకోరుయుగ సౌకుమార్యమధ్య
సామ్యఘనశ్రోణి చారుదీపన కుచౌ
దార్యకంధర శాంతి దోర్యుగాఢ్య

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

స్ర్యోజః కరాంబుజ సుసమాధి చుబుకస
వైదర్భ ముఖరోష్ఠి వచన దనరి
కైశుక ముఖవృత్తి గండదృగ్భ్రూనాస
కావ్యపాక ద్రుమ కర్ణ వదన

గీ. భావశయ్యా ప్రవేశమై బరగు పతికి
శ్రీనివాసేంద్రుఁ డాంధ్రంబు జేసినట్టి
యష్టపదియను నాయికా శ్లిష్టుఁడగుచు
నందనందను డానంద మొందుఁగాత!

(పుట 140 - ద్వి. ము)

ఈ పద్యము వలన శ్రీనివాసరావుగారు అష్టపదిని ఆంధ్రము జేసినట్లుగా చెప్పుకొనుట జరిగినదిగాని ఆంధ్రాష్టపదులు గ్రంథము నందు లేవు. గ్రంథాంతమున

"గద్యము"

"ఇది కృష్ణదాస జయదేవకవిచే రచింపబడి యిరువది నాల్గష్టపదులతోడను, పన్నెండు సర్గలతోను, శ్రీపతికి శ్రీనివాస కవివన్యస్త పద్యరత్నములతోను, ఆంధ్రతాత్పర్య సహితముగా విరాజిల్లు గీతగోవింద మహాకావ్యము సంపూర్ణము"

అని గలదు. దీనినిబట్టి కేవలము పతికి వారు పద్యములనే వ్రాసినట్లు అష్టపదులను ఆంధ్రీకరింపక విడచినట్లు తెలియుచున్నది. ఇంతకు మించి కావ్యమందెచటను ఆంధ్రీకర్తృ ప్రసక్తిలేదు.

పరిష్కర్తలగు శ్రీ మల్లాది లక్ష్మీనరసింహశాస్త్రిగారు తొలి పలుకులలో

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

"కొందరు భక్తుల ప్రోత్సాహము వలన దీనికి నేను తాత్ప ర్యము వ్రాయనెంచి, పతికి శ్రీనివాసరావు రచియించిన పద్యము లను మాత్రము ఆయా శ్లోకములక్రింద జేర్చి యావద్గ్రంథముల సహాయము వలన యెల్లవారల కర్థమగునటుల నా నేర్చినకొలది తాత్పర్యమును వ్రాసియుంటని. మూలమునందలి శ్లోకములకు పద ముల ఆంధ్రీకరణము స్వతంత్రించుటవలన, సరిపడినచోట్ల పద్యము లను చేర్చితిని. కొన్ని శ్లోకములను ఆంధ్రీకరింపలేదు. కొన్నిచోట్ల రెండుమూడు శ్లోకములకు ఒకే తెలుగు పద్యము చెప్పబడినది.

పద్యములే చేర్చితినిగాని కీర్తనలు విస్తరభీతిచే చేర్చలేదు. కీర్తనలు చాల రసవంతముగా నున్నవి. ... ... (పీఠిక. పుట 18)

ఇది తొలిపలుకు. ఈ పరిష్కర్త ఉట్టంకించిన విషయములను బట్టి పరిశీలించినచో శ్రీనివాసరావుగారు రసవంతములగు కీర్తనలను గూడ రచియించియుండిరనియు, నవి దురదృష్టవశమున ఈ యను వాదమునందు చేర్పబడకపోవుటయు జరిగినది.

ఇక శ్రీనివాసరావుగారి ఆంధ్రీకరణవిధానమును బరిశీలింతము

రెండుమూడు శ్లోకములకు గలిపి పద్యములను రచించిరనుట చేతను, అనువాదమునందు మూలభావమునకంటె స్వాతంత్ర్య మవ లంబించిరని పరిష్కర్తలు వ్రాయుటచేతను వీరి యాంధ్రీకరణము స్వతంత్రమని విదితమగుచున్నది. కేవలము భావమును మాత్రము గ్రహించి కొన్ని పద్యములను పెంపుజేసిరి. ఆశ్వాసాంత మంగళ శ్లోకములను ఆంధ్రీకరింపనేలేదు. సీ పద్యములందు వీరు వర్ణించిన ఘట్టములు వీరి కవితకు మచ్చుతునకలు.

ఈ అనువాదయిత అనువదింపక విడచిన శ్లోకములు మెండుగా

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

లవు. కథాభాగమునకు నాటంకములేదను నెపమున పరిష్కర్తలు విడచుటయో లేక అంగీకరింపకుండుటయో జరిగియుండవచ్చును. వీరు విడచిన శ్లోకములు నలువది.

అందులకు కారణము గ్రంథవిస్తర భీతియని పరిష్కర్త పేర్కొనుట మన దురదృష్టము. కొన్ని అనుపలబ్ధములై యుండ వచ్చును. ఈ విడువబడిన శ్లోకములు రసవంతములైనవియేగాని నీరసములు గావు. జయదేవ మహాకవి మొత్తము తొంబది రెండు శ్లోకములను, ఇరువదినాల్గు అష్టపదులను వ్రాసియుండగా శ్రీనివాస రావుగారు ఏబదిరెండు శ్లోకములను మాత్రమే తెనిగించి మిగిలిన నలుబది రెండు శ్లోకములను, ఇరువదినాల్గష్టపదులను విడచిరన్న మాట. అనగా మూలప్రతిక గ్రంథము తెనిగింపబడలేదని తెలియు చున్నది. లభించిన ముద్రితానువాదములలో నసంపూర్ణ మగు అను వాదమిది యొక్కటియే.

వీరి అనువాదమున గల విశేషము మూలమును పెంపుజేసి వ్రాయుట. కొన్ని తావులలో వీరుజేసినయట్టి పెంపు మూలమునకు వన్నె దెచ్చిపెట్టినదని చెప్పవచ్చును. పరిశీలింతము.

మూలమునందు —

"వాగ్దేవతా చరితచిత్రిత చిత్తసద్మా" అను శ్లోకమునకు

సీ. స్ఫురిత వాగ్దేవతా చరితచిత్రిత గుణ
సద్మమై నిజమనః పద్మమలర
సరస పద్మావతీచరణ చారణ చక్ర
వర్తినై తగులసమ్మూర్తి యలర

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఫణిన కణాదాది బాదరాయణ సూత్ర
భరణియై ప్రతిభానుసరణి యలర
వర చతుర్విధ కవిత్వమరంద నిర్ఝరీ
వేణియై సరస సద్వాణి యలర

గీ. నలరు జయదేవకవి సముజ్జ్వలతర నవ
రత్నమూర్తుల నవరస రమ్యభూష
ణములవలె మేనదాల్చిన నంద నంద
నోత్తమరతి ప్రబంధము నొాగి రచించె.

(పుట - 21)

ఈ పద్యమందుగల ఫణిన కణాదాది ... ... ప్రతిభానుసరణి యలర - వఱకుగల రెండు పాదములును అనువాదకుని కల్పనయే అయినను సమంజసముగానున్నది. జయదేవుని కవిత్వము మరంద నిర్ఝరీవేణియగు సరసవాణిగాదా! సకలకళాపారీణుడు జయదేవుడు ప్రతిభానుడే.

తృతీయ సర్గమందు —

"శ్లో. ఇత స్తతః తామనుసృత్యరాధికా" (3 - 2)

రాధావియోగమును భరింపజాలని కృష్ణుడు మన్మథబాణ డితుడై ఆమెకొఱకు బృందావనమున వెదకి వెదకి కానక విచారించు చుండెననిభావము. ఈ శ్లోకమునకు విశేషమగు పెంపును జేయుచు ఆంధ్రీకరించిరి.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సీ. కల్పపాదకాంక్ష గల్గు భృంగముమాడ్కి
వల్లవీ లతికల నెల్లమాని
నవ వసంతాగమనముగోరు పికమన
గల నాగవేణు వైఖరి ఘటించి
జన వహ్నిపొదల వేధ వహించు హరిమాడ్కి
స్మర ఘోర శరపరంపరల జిక్కి
పెన్నిధి గోల్పడి వెదకు మానవుమాడ్కి
తరుణిఁగోల్పడి బోధ దరులఁద్రొక్కి

గీ. భృంగ కంజాబ్జ చక్ర ప్రభంగ విభ్ర
మాభ్ర సైకత కదళి కూర్మాబ్జ లలిత
యమున రమణీ మణిని జెంతనమర ద్రావ
వలపు తలకెక్కి మరుతండ్రి తలచి పొక్కు.

(పుట - 50)

ఇందు కృష్ణుని కల్పపాదమును బొందగోరిన భృంగముగాను)
వసంతాగమనమును గోరిన పికముగాను, పెన్నిధి గోల్పడిన మాన
వునిగాను బోల్చి మన్మథబాణ పీడితుడయ్యెనని చెప్పుచు యమునా
నదిని గూడ వర్ణించుటకై గీతమున మొదటిరెండు పాదములందును
విశేషణమునుంచి మూలమునలేని భావమును కల్పించినారు.

కృష్ణునకు ఆమె చిత్తరువును ద్రావగా వలపు గలిగెనట ! రమ్య
ముగా నున్నది.

ఇట్లే "హృదిబిసలతాహారోనాయం భుజంగమ నాయకః"
(3 - 3

అను శ్లోకమునకు అనువాదము.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

చ. మలయజ రేణుపాళి బసుమంబని, యుత్పలజాల కాళిమన్
గళగరళంబటంచు బిసకాండములన్ ఫణిహారపాళియం
చలతి సరోజ పత్రముల నైందనమంచును గాంచనాంబర
బలపులి చర్మమంచు స్మర యార్చకు నేహరినాదు జూడ
గన్. (పుట - 53)

ఇందు సరోజపత్రములను, కాంచనాంబరమును గూడ జొనిపి ప్రాచిత్యమును పాటించిరి. వృత్తమును గైకొంటచే పద్యపూరణము నకు నావశ్యకమేయయినను సముచితమైన పెంపుదల ఇది.

శ్లో. అత్రాంతరే చ కులటాకుల వర్త్మపాత" (7- 1).
అను శ్లోకమునకు ——

సీ. అని యిల్లు చెలి పల్క వినుచుండ కృష్ణుండు
నంతలో జగమెల్ల సంతసింప
ప్రాచీ దిశాంగనా ప్రావీణ్యముఖబింబ
విలసిత శ్రీ గంధ తిలకమనగ
చాంసులామార్గ విధ్వంసనం బొనరింప
గా సంభవించిన దోసమనగ
స్ఫుట శాంబరీకాంత ఘటనచే రాజిల్లు
కటిక చీకటిని చటుల దీప

తే. మనగ విలసిల్లి మంత్రియై మనసిజునకు
ముదముజేయుచు మదవతుల్ బెదరగాను
బదము విడచును రాధికా హృదయమునకు
గదయ నొదవుచు జందురుండుదయమయ్యె.
(పుట - 83)

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఇందు చీకటి శాంబరీ కాంతచే రాజిల్లినదని పెంచినారు. ఇందలి గీతమందు మన్మథునకు మంత్రిఅయ్యెనని చంద్రుని మూలాతి శయముగ వర్ణించినారు. గీతమంతయు పెంపుదలయే. అంతియుకాక "అత్రాంతరే" అనియుండగా

"అని యిట్లు చెలి పల్క వినుచుండ" నని వివరించి మూల మునకు స్పష్టత గలిగించినారు.

ఏకాదశ సర్గమున

శ్లో. సుచిర మనునయేన ప్రీణయిత్వా మృగాక్షీం (11-1)

అను శ్లోకమున కృష్ణుడు రాధను ఓదార్చి తన కనుకూలవతిగా జేసు కొనిన విదప తాను ఒక పొదరింటి యందు వేచియుండగా రాధతో నొక చెలి యిట్లు పలికినది అని మాత్రమేయుండగా

సీ. సౌగంధిమణి ప్రశస్త భూషణపాళి
యనురాగకళిక నా యనుపునొసగ
మౌక్తికహార సమంజసప్రభ లైదన్
మరుని ముల్కులు నాటు వెరవు దెలుప
శ్యామల రుచిరాంగ ధామ నైధనమంగ
జాతాగ్ని కమలిన జాడ విప్ప
వను నయానూన దీనాలాప ముఖరత
సంచారి కాభావ సరణి నెరప

గీ. నునుపు విరిశయ్యనుండు కృష్ణునటు సూచి
జరిణులకు నాథనిదాన సరణి జూపు
సంజెచీకటి గప్పునుత్సాహలీల
రాధతో బల్కె నొక్క బింబాధరిట్లు (పుట 117)

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఈ సీసమునందుగల నాల్గు పాదములు అమూలకములు. అయినను తమ స్వతంత్రతను బ్రకటించుటకై యట్లు సముచితముగా బెంపు సేయుట గమనింపదగినది.

ఏకాదశ సర్గమునందు

శ్లో. " త్వాచింత్తైవ చిరంవహన్ " (11-5)

శ్లో. " సా ససాధ్వసానందం " (11-6)

అను శ్లోకములను తెనుఁగు సేయుచు

సీ. మదనాప మృత్యువున్ మాప సుధానిధి
యగు తీవి నీ మోవి నాని యలఁగ
ననుతు వేధా దరిద్రముఁ బాప వసుఖని
శ్రీఁగుల్కు నీకుల్కు చేకొనంగ
స్మర వరజ్వరమడంచఁగ నోషధీవల్లి
గతి బూను నీమేను కౌఁగిలింప
నంగజు బాణగ్రహం బడంపగ మంత్ర
మనిశంబు మణితంబు నొనర వినఁగ

తే. గీ. సారె నవ్వీల్లు యూరనీసామి యదిగా
వెన్నెలకు గాచు జీనంపు వెరపుఁ జూచి
కాచెడి నటంచుఁ జెలివల్కు కంజనయన
రంగులలరంగ విభునిజేరంగ వచ్చె. (పుట 134)

ఇందు "స్మరవర జ్వరమ" ను మూడవపాదము నుండి గీతము నందలి "కంజనయన" వఱకుగల భావము అమూలకము.

ద్వాదశ సర్గమునందు

శ్లో. " గతవతి సఖీ బృందే " — 12-1

అను శ్లోకమునకు దెనుగు జేసిన ధను ను బరిశీలింతము

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సీ. నెలనంచు నొంచు వెన్నెలయించు నొంచునన్
జిరునవ్వు నవ్వుమో మొరవుదాని
మరువింటి నంటివే మసనొంటి చంటి ప
క్కను గుల్కు కుల్కు చూపలరు దాని
దొరదీవి కావికా తెర తీవి తావి య
య్యాజుల్కు జుల్కు మాటాడు దాని
వక్షీదాకు చాకుకైనడి బ్రాకు మా కుమా
రుని గాంచు నంచుపై చెనుచుదాని

తే. గీ. సుందరామద మందాక్షు మొందు తనదు
డెందమందు డిందు మేల్పొందుదాని
నిందిరానందనుండు సొక్కు మందబోలు
యిందు ముఖిగాంచి పల్కె గోవిందుడపుడు

[పుట 130]

ఈ జయదేవుని శబ్దమాధుర్యము, పదముల పొందిక పద్య రచనాచమత్కృతి, భావనాబలము, ప్రాససౌకుమార్యము ఈ ఒక్క పద్యమునందు నిక్షిప్తము జేసినట్లు శ్రీపతికి శ్రీనివాసరావుగారు చక్కని ధారాశుద్ధితో దీనిని ఆంధ్రీకరించిరి.

మూలమునందు మన్మథ సంబంధములగు భావములతో రాధ గన్పట్టుచున్నదను సూచన మాత్రమే చేయబడినది. దాని నాధారముగ నిందు అమావాస్య అణుగద్రొక్కు వెన్నెలవంటి చిరునవ్వు గలిగినదియు, మన్మథ బాణములవంటి స్తనద్వయముతో కులుకు కుల్కు చూపులుగలదియు, బాకునబె ప్రాకు మాకుమారునిగాంచు కుతూహలము గలదియునగు రాధను చూచి కృష్ణుడిట్లు పలికెనని యూహించిన కవి చాతుర్యము మెచ్చదగినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ద్వాదశ సర్గాంతమున

శ్లో "రచయ కుచయోః పత్రం" (12-9)

ను శ్లోకమునకు సీసమును వ్రాయుచు

సీ. అధరామృతంబున కరిగాపు నెట్టు మీా
కవిత నాసామౌక్తి కచ్ఛలమున
స్తన దుర్గములకు రక్షకపాళి గూర్చుమీా
చారు పత్రాలి వ్యాజంబువలన
నీవి గావగ భటానీకంబు బూన్పుమీా
లలితకాంచన మేఖలామిషమున
గచ నీలరత్న ప్రకరముణలే డాదుమీా
క్రమ కుసుమదామ కైతమున

తే. గీ. రమ్య వైభవపదముల రక్షజేయ
గటకములనుంచుమీా రూపకాంచనంబు
పురుషరత్న కలాప ప్రపూర్తిగావు
మీా, యనెడి రాధ కజుడిట్టులింపొనర్చు

[పుట 139]

మూలమునందు కేవలము "రచయ కుచయోః పత్రం, జఘనే
కాంచీం ఘటయ, ముంచ కబరీభరే స్రజం" అని క్లుప్తముగా మాత్రమే
యుండగా నాంధ్రీకరణమున "స్తన దుర్గములకు రక్షను కల్గించుటకై
చారు పత్రముల నుంచుము. కాంచన మేఖలను భటునిగ నీవీ రక్షణ
మున కుంచుము" అని కోరినది. ఆయా చోటుల నుంపవలసిన వానికి
ఒక కారణము జూపుచుకోరుట సమంజసముగా నున్నది. వాని రక్షణ
కొఱకు అందము కొఱకు ఆయా పత్రరచనాది కార్యములను తీర్చి

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

దిద్దవలసినదని ప్రార్థించి తెలుగు రాధ కొంత వాక్చాతుర్యమును ప్రదర్శించి ప్రౌఢ యనిపింప జాలినది. ఎంతయు శ్లాఘనీయముగా అనువదింపబడినది.

మూలమునందుగల ముద్రాలంకారశోభ తెలుగునందునుగొనిరాబడినదిగాని ఏలకో ఒక్క శిఖరిని మాత్రము శార్దూలమున మలచిరి. ఇట్టి ముద్రాలంకారములు శార్దూలము, పుష్పితాగ్రము, ఉపేంద్రవజ్ర, శిఖరిణి, పృథ్వీమాత్రమే.

జయదేవుని కవిత అలంకార భూషితయగు పద్మిని. ఆ కవితా మాధురి అనితరలభ్యము. అతనిది మధురకోమల కాంత పదావళి, ఆ సులలిత పదరచనా చమత్కారము అనువాదమునందును గొనివచ్చుట ధర్మము.

శ్లో. హస్తస్రస్త ... ... పశ్యామి హ్యాప్యామిచ (2-3) అను దానిని అనువదించుచు

శా. నాళీకానన దివ్యలోచనలసన్నాళీక పత్రార్చితుం
గాళీజాత నిదాఘ సార్ద్రిమకరీఝాళీక పోలున్ సుకం
కేళీ కుంజగళత్సువేణు నిరతీఝాళీ విలోలన్ ననున్
హేలంజూచి హసించు కృష్ణునిలసద్దేళీ ప్రభుంజూచెనన్
[పుట - 47]

ఇట్లు మూలమునందు లేని శబ్ద చమత్కారమును జూపిరి. శ్రీ శ్రీనివాసరావుగారు మూలమందలి సౌందర్యమును సాధ్యమగునంతవరకు కాపాడుటకే ప్రయత్నించి రనుటకు ఈ పద్యమొక తార్కాణము.

ఈ విధముగ శ్రీ పతికి శ్రీనివాసరావుగారు తమ శక్తికొలది నాంధ్రీకరించి శ్రీజయదేవ మహాకవి యందుగల గౌరవమును జూపి ధన్యాత్ములయినారు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ రాజా మేకా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు

శ్రీ గీతగోవిందమును ఆంధ్రీకరించిన ప్రముఖులలో 'కళా ప్రపూర్ణ' 'సాహితీ వల్లభ' శ్రీ మేకా వేంకటాద్రి అప్పారావు బహద్దరు వారు అగ్రగణ్యులు. సమస్త కళలను పోషించిన కళాతపస్వి. ఆ రాజ శిఖామణి అనేకులగు కవులను ఆదరించి పోషించిన సాహితీ కళాపోషకులు. అన్నిటిని మించి పరమ భాగవతోత్తములు. పద్మనాయక వెలమ వీరులకు ప్రఖ్యాతిగన్న నూజివీటి ప్రభువులు. ఉయ్యూరు సంస్థానాధీశులు. ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులు శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు బహద్దరువారు వీరి చిరంజీవియే.

శ్రీ వేంకటాద్రి అప్పారావుగారు విజయనామ సంవత్సరమున వైశాఖ శుభ చతుర్దశి అనగా 29-4-1893నాడు శనివారపు పేటలో జననమందిరి. వీరు సంస్కృతాంధ్ర ఆంగ్ల భాషా పండితులు, కవులు, సంగీత నాట్యకళాభిజ్ఞులు. చిత్రలేఖన శిల్పకళాకోవిదులు. బాల్యమునుండియే కవితావ్యాసంగమును అలవరచుకొనిన మహానుభావులు.

సీ. తొలుతగా లఘుకావ్యములను గీతములుగా
ద్విపదలన్ లలికథల్ దీర్చినాఁడ
చారిత్రక పురాణ శాస్త్రసంగతు లంత
నాటకములుగ నొనర్చినాఁడ
కాకతి రుద్రాంబికథ యక్షగాన ప్ర
బంధశోభల పొందుపరచినాఁడ
జ్యోతిష సంగీత సులభజంత్రికల నాం
ధ్రాష్టపదీ సుధనలరినాఁడ.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

తే. గీ. లలి తెనుంగున కృష్ణలీలా తరంగ
శోభ లెనయించి పంచపట్టాభిషేక
రామకథగూర్చి యుత్తర రామచరిత
మెనయ పదికీర్తనల రచియించినాఁడ.

(ఉత్తర రామాయణ కీర్తనలు - నివేదిక)

అని తమరచనలను కొన్నింటిని ఇందు చూపినారు. వీరు రచించిన గ్రంథములు 1. పృథ్వీరాయని అంతము, 2. దుర్యోధనాంతము 3. స్నేహలత 4. శ్రీ శోభనాచల మాహాత్మ్యము 5. గోవర్ధనోద్ధరణము 6. కాకతిరుద్రాంబ యక్షగానము 7. ఉత్తరరామాయణకీర్తనలు 8. శ్రీ వేంకటేశ్వర స్తోత్రచూర్ణిక 9. శ్రీకృష్ణ జననము 10. స్వాతి తిరునాళ్ కీర్తనలు 11. దేవీ నవరాత్రకీర్తనలు 12. పురందరదాసు చరిత్ర 13. తులసీదాసు చరిత్ర 14. తిరుప్పావై సప్తపదులు (ఇది ప్రకటింపబడిన గ్రంథము) 15. శ్రీధరా సూర్యనారాయణ దండకము 16. శ్రీరామనామములు అను సంబోధన రామాయణము 17. సరస్వతీ బ్రహ్మల కళ్యాణ ప్రశ్నోత్తరములు 20. శ్రీ దుర్గా మల్లేశ్వర బిరుదవచనములు 21. ఆంధ్ర గీతగోవిందము 22. భారతాష్టపది 24 జ్యోతిర్లీల 25. శ్రీకృష్ణ లీలాతరంగ నవరత్నములు 26. శ్రీ రాజ్యలక్ష్మి శోభనాచల కళ్యాణము 27. శ్రీ కృష్ణ కర్ణామృత శ్లోకానువాదపంచకము 28. లాలిపాట, చాటువులు 29. శ్రీకృష్ణ చరిత్ర 30. శ్రీరామపట్టాభిషేకము 31. రాసలీల 32. మన్మథాష్టకము 33. శ్రీ రామదాస చరిత్రము 34. కాళిదాస రామాయణము మొదలగునవి.

ఈ రచనలను పరిశీలించినచో వీరికి కృష్ణభక్తి మెండు అని ద్యోతకము కాగలదు. అట్టి భక్తాగ్రణి కావుననే శ్రీ జయదేవ కవీంద్రుని గీతగోవిందమును భక్తితో అనువదించిరి. గీతగోవింద మహాకావ్యమును అనువదించుటకు లలితకళా పాండిత్యమొక్కటియే చాలదు. హరిస్మరణము ముఖ్యము. అట్టి భక్తిభావము కలవారని వీరి అనువాదమే తెలియబఱుచును.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

ఈ అనువాదము చేయుటకు ముందు అష్టపదులను అనుకరించు 'గమనిక' గల పాటలను పద్యములను రచించిరి. వీరి వియ్యంకులు, పీఠికాపురాధీశులును అగు శ్రీరావు సూర్యారావు బహద్దరు వారితో ముచ్చటింపగా వారు ఆనందమును పొంది మిగిలినవానినిగూడ తెనిగింపుమని కోరిరి.

ఉ. ఈ మహనీయ కావ్యమున నే మును కొన్నిపదుల్ తెనుంగులో
ప్రేమను పాటగూర్చుటలో పీఠపురంబున బావగారితో
నే మహనీయులో తెలుప నే గనునప్పుడు వారుకొన్నిటిన్
దా మునువించు మంచివివి తక్కినవిన్ దెనింగింపు మీయనన్

ఆంధ్రాష్టపది పుట 238

గీ. పీఠపుర మహారాజులు భేషు యనిరి
వారి కొమరులు యువరాజు వహవయనిరి
సోదరులు మరదంద్రుు సొంపెయనిరి
సతియు హితులును పెద్దలు సరియె యనిరి.

శ్రీ వేంకటాద్రి ప్రభువులు 1936 సంవత్సరములో గీతగోవిందమును ఆంధ్రీకరించిరి.

గీ. అయిదు వేల ముప్పది యెన్మిదబ్దమరుగు
కలిశకంబున నీశ్వర కార్తికమున
బహుళపంచమి జయదేవ భవ్యకృతికి
నాంధ్రపరివర్తనము గంటి హరికరుణను.

ప్రథమ ముద్రణమును సంస్కరించుచు 1942లో ద్వితీయ ముద్రణమును శోభాయమానముగా వెలువరించిరి. 1943వ సంవత్సరమున మటికొన్ని పరిష్కారములతో

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

మూడవ ముద్రణమును వెలయించిరి. 1968లో చతుర్థ ముద్రణమును ఇంకను కొన్ని చేర్పులతో ముద్రించిరి.

శ్రీ వేంకటాద్రి ప్రభువుల అనువాదము మూలమునకు విధేయమగు అనువాదము. గేయములనుకూడ వీరు రాగతాళములకనుగుణముగ రచించిరి. ఆంధ్రీకర్తలలో గేయములను గేయములలోనే అనువదించిన వారు ఇరువురే. ఒకరు శ్రీ రాజావారు. మరియొకరు శ్రీ చల్లా పిచ్చయ్యశాస్త్రిగారు.

ప్రళయ పయోధిజలే అను అష్టపదిని తెనిగించుచు

ప్రళయాబ్ధిజలముపై బలిమినోడరూపై
తొలివేదములకు వెలసితి ప్రాపై
కేశవ! ఓమ్ మీనావతార! జయ జగదీశహరే!

అని రచించిన గేయమున ఓమ్ మీనావతార! అనునది మూలాతిరిక్తమే అయినను సముచితముగ నున్నది. ఓంకారము ప్రణవ మంత్రము. సర్వప్రపంచము దీని నుండియే ఉద్భవించినది. సృష్టికి మూలభూతుడయిన అవతారమూర్తిని స్తుతించుటకు ముందు ఓమ్ అని చేర్చుట ఈ అనువాదయితయొక్క ఆధ్యాత్మిక భావము గోచరించును. చరణములన్నింట తుదను విజ్ఞానోద్ధారీ, మందరగిరిధారీ; హిరణ్యాక్షహరీ! ప్రహ్లాద త్రాణకారీ; త్రివిక్రమ ప్రచారీ, విప్రవీరవిహారీ; పితృవాగనుసారీ; హలాయుధధారీ; మహావిమలోద్ధారీ; సర్వకల్మషహారీ! అని ఆయా అవతార విశేషములను వర్ణించు సందర్భమున సముచితమగు సంబోధనలుంచి మూలమునకు వన్నె దెచ్చిరి. ఇట్లే పలు తావులలో సముచితమగు కల్పనలు చేసిరి.

ప్రియే! చారుశీలే! అను పందొమ్మిదవ అష్టపది యందలి ఎనిమిది చరణములను తెనిగించిన పిదప మిత్రపల్లవినికూడ చేర్చిరి.

పల్లవి. ప్రియా! మంచిదానా! ప్రియా! మంచిదానా
దయమాని కిన్కగొననౌన

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అనుపల్లవి నయమేదె మరుబారి - నా మనసులోన
దయసేయు మోవిసుధ చాన - ప్రియా నీ వాడ నేనౌదుగాన

1. చేకూర్చు పలురుచుల - చిన్ని వెన్నెలమాట
చీకటులు నా మది తొలగున్
నీ కెంబెదవితేనె నెమ్మోము శశిగాంచి
నా కనుచకోరములు వెలుగున్-ప్రియా మోదమునమెలగున్

2. నిక్కముగ నాపైన నెలతరో కోపమా
నీ గోట నను గీటరాదే
నొక్కవే మనుపంట నొత్తవే కౌగింట
నొప్పించు మింకేటి వీదే - ప్రియా కినుక సరికాదే!

3. నా మేల్మినగలీవె - నా ప్రాణమగు దీవె
నా మనికి కడలి రతనమ్మా
నా మనువు లీవె వినుము - నా వినతులివెగొనుము
నా కోర్కె నీ కొరకె సుమ్మా - ప్రియా ననునేలుకొమ్మా

4. నల్ల కల్వలచెల్వు నన్ దనరు నీ కనుల్
నాతి చెంగల్వలను మించెన్
చెల్లులే! పూవిలుతు సెలుగులై యీ నీదు
శ్రీకృష్ణ ననురక్తి బెంచెన్ - ప్రియా కూర్మి సాధించెన్

5. మొల్లంపు చనులపై - ముత్యాల మణిసరుల్
ముగుద నీ వుపొంగ తూగున్
ఘలుఘల్లు మనునగలు - కాంత నీ నెమ్మేన
కంతునాటల బాగ మ్రోగున్ - ప్రియా మనకేళిసాగున్

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

6. మెట్ట తామరబోలి - మేలి చమవులదేలి
మెలత - నా మదినేలి వెలయున్
పెట్టెదను పాదముల - పెంపుల త్తుకపూత
ప్రేమం బలుకుము నమృత మొలయున్ ప్రియా
మనసులును గలియున్

7. మెలగు కంతుని కలము - గెలుచు పల్లవ పదము
లలన ! నా తల - చేర్చుమింకన్
చెలగి నాలో తూగి - వలపు తాపము నాగి
యలరు నా మది వీడి శంకన్ - ప్రియా తలిచి నెలవంకన్ !

8. చతురుడై యతివలను - బ్రతిమాలగల శౌరి
సరసముగ నిటువేడు రాధన్
పతులపై కోపించు - సతుల శాంతుల జేయు
భవ్యమిది జయదేవు గాథన్ - ప్రియా ! లాలితసుబోధన్

మిశ్రమము (పల్లవి) ఇంత కోప మిదేల వలదే
నా - చెంత లోపంబేమికలదే
నే - నింతవలకెటుపోవలేదే
నీ - చింతయే నా పూజకాదే
ఆ - వంత నా మది వేరుపోదే
వే - రింతిపేరు నాకు రాదే
ఏ - కాంతములు నీ తోనగాదే - రాధే

పరమ మిశ్రమము - సంతతము నీ సరస కంతుపంతము వింత
సంతోషమేగాని కొంత వేతెలుగన్ - రాధే

ఇందు మిశ్రపల్లవినుండి వీరి కల్పనము. దీనిని సరళముగ అభినయానుకూలముగ పెంచి వ్రాసినారు. ఇది వీరి సంగీత పాండిత్యమునకు అభినయ కళాకౌశలమునకు

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

నికషోపలము. అప్పారాయ కవీంద్రులకుగల సంగీత శాస్త్రపాండిత్యము అపారము. సంగీత పరిషత్తులు వీరిని సన్మానించినవి. మంగళగిరి సంగీత పరిషత్తునందు వీరిచ్చిన సంగీతోపన్యాసము ముద్రితము. తమ కొలువులో సంగీత విద్వాంసులను రప్పించి కచ్చేరీలు చేయించెడివారు. వీరు ఈ గీతగోవిందమునేకాక భారతాష్టపది కృష్ణకర్ణామృతము స్వాతి తిరునాళ్ కీర్తనలను వీరు ఆంధ్రీకరించి గానము చేయుచుండెడివారు. ఆ విశేషానుభవముతో పసందైన పదజాలముతో శ్రావ్యమైన సంగీత సరళిలో గీత గోవిందాంధ్రీకరణము చేసి ధన్యాత్ములయినారు.

జయదేవుని అనుప్రాసము, పదమాధుర్యము, అభినయానుకూలత మొదలగు వానిని ఈ ఆంధ్రీకర్త తమ రచనలో చూపిరి.

ఈ కావ్య నిర్మాణమున వీరు పూనిన చాతుర్యము అనన్యము. ఒక్కొక్క పుటయందు సందర్భోచితమగు చిత్రములను ముద్రింపించిరి. ఆయా సన్నివేశములకు తగిన ఇతర కవుల పద్యములను ఉట్టంకించినారు. ఈ అనువాదమునకు పరిష్కర్తలు శ్రీమాన్ బొమ్మకంటి వీరరాఘవాచార్యులుగారు.

భక్తాగ్రగణ్యులగు అప్పరాయ కవీంద్రులును కృష్ణైకతానాత్ములై సంగీత నాట్యకళా విశారదులై ఆంధ్రలోకము మెచ్చురీతిలో గీత గోవిందమును ఆంధ్రీకరించుటచే వీరును అభినవ జయదేవులే.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ చల్లా పిచ్చయ్యశాస్త్రిగారు

సరస కవితానిధి, సంగీతకళాభిజ్ఞులు, కవిసమ్రాట్, అభినవ జయదేవ బిరుదాంచితులు శ్రీ చల్లా పిచ్చయ్యశాస్త్రిగారు జీవితము నంతటిని సారస్వతసేవకు అంకితము చేసిన మహనీయులు. తిరుపతి వేంకటకవులవలె శతావధాన చాతురీ ధురీణులు. బాల్యమునందే అంజనేయునిపై గేయమును రచించిరనిన వారి కవనశక్తి ఎట్టిదో ఊహింపగలము. దాదాపు ఇరువది రచనలను చేసినారు. వీరు గీత గోవింద కావ్యమును అనువదించి అభినవ జయదేవ బిరుదమున సత్కరింప బడిరి. గీత గోవింద రహస్యమును రచించి అందలి భక్తితత్త్వమును ప్రపంచీక రించిన భక్తశిఖామణి వీరు. సంగీతము - సాహిత్యము - భక్తి మూడును వీరియందు అనన్య సామాన్యములగుటచే గీత గోవింద మహాకావ్యమునకు ఈ కవీశ్వరులు గావించిన అనువాదము మూలముతో సాటియగుచున్నది. శ్లోకము లను పద్యములుగను, గేయములను గేయములుగను అనువదించిన ఆంధ్రాను వాదకులు ఇరువురే. అందు ప్రథములు శ్రీ మేకా వేంకటాద్రి ప్రభువులని తెలిసి కొంటిమి కదా! రెండవవారు శ్రీ పిచ్చయ్యశాస్త్రిగారు.

సంగీత కళానిధి శ్రీ పారుపల్లి రామకృష్ణయ్యగారు శ్రీ పిచ్చయ్యశాస్త్రిగారిని గూర్చి ఇట్లు వ్రాసిరి.

"మూలగ్రంథమందలి నవరసభావాలంకారకల్పనలను రాగతాళ గమన నియమాదులతో వన్నెపెట్టురీతిని పద్యములను గేయములను ఆంధ్రీకరించిరి."

ఆంధ్రప్రదేశ ఆస్థానవిద్వాంసులు మధ్వశ్రీ కాశీ కృష్ణాచార్యులవారు

శ్రీ జయదేవ వాగమృతసేవల మేల్రసపుష్టినంది క్రొం
జాజుల సొంపునింపు వెదజల్లుచు నెంతయు నీదు పద్దెముల్
రాజిలుచుండు సర్వ కవిరాజుల డెందములందు సమ్మద
శ్రీ జలియింపఁ జేసి కవి శేఖర పిచ్చయశాస్త్రినిచ్చటన్ - పీఠిక

ఇది అక్షరసత్యము. ఇట్లు శ్రీ శాస్త్రిగారి అనువాదము అనేక పండిత ప్రకాండుల మెప్పును పొందినది.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ పిచ్చయ్యగారి అనువాదము స్వేచ్ఛానువాదము. కావ్య సౌందర్యము కు కొన్ని మార్పులను చేర్పులను చేసిరి. కావ్య ప్రారంభమున మూలమున లేని యమునా పరిసర ప్రకృతిని కల్పించుకొని నందుడు రాధతో కృష్ణని తీసికొని వెళ్ళుమని అనుటకు తగిన వాతావరణమును సృష్టించిరి.

వీరి అనువాదము కమనీయ కవితా గోస్తనీరసఝరి. పదపదమునను పందులు చిందునట్లు లలితపదములతో శ్రవణ సౌఖ్యములగు శబ్దాలంకారములతో వ్య గేయరచనము చేసిరి. పదునొకండవ గేయమును అనువదించుచు

ఈక రాలినను నాకు కదలినను
నీ వరుదెంచితి వనుచున్
పోకలు వింతగ దలిరుల సెజ్జను
బొనరుచు నీ దెసగనుచున్ 11-3

కదలుచు వదలక మ్రోగెడు నందియ
వదలుము పగతుని పగిది
పొదలు చిమ్మచీకటి పొదరింటికి
కదలుము నల్లని మసుగూది 11-4

ఇది తెనుగుదనము ఉట్టిపడు కవిత. శ్రీ చల్లా పిచ్చయ్యశాస్త్రిగారు సంగీత సాహిత్య ధారదులై పండిత పామరులను రంజింపజేయు నేర్పు కలిగి కమ్మని కవిత్వమును ల్లిన పెద్దలు. వారి కవితలలోని మాధుర్యమునకు ఈ చరణములే శరణములు.

రసవంతంబుగ రక్తియుతంబుగ రాధాపతి చరితంబు
పొసగించెను కవిరాట్జయదేవుడు పోలియగ గలిదురింతంబు—
15-8

జయదేవ మహాకవి ఎట్లు రసవత్తరముగ భక్తియుతముగ గీతగోవింద కావ్యమును రచించెనో ఈ కవిశేఖరులును అట్లే శబ్దాలంకార మాధుర్యముతో రసవత్తరముగ భక్తియుతముగ ఆంధ్రీకరించినారు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సీ. లయతాళరాగాభినయగతి గమకాది
సంగీతశాస్త్ర ప్రశస్తిగాని
రసభావకల్పనారంజితౌచిత్య శృం
గార కావ్యవిధాన కలనగాని
తైలధారాభిన్న తాత్త్వికధ్యాన యో
గాచ్యుత భక్తి యోగమునగాని
విద్వత్కవీంద్ర హృద్వికసనా పాదన
ప్రకృతి సాక్షాత్కృతి ఫణితిగాని.

గీ. కృష్ణలీనాత్మ జయదేవకృతి కవీంద్ర
శక్తి శోధింత్రుగాక యష్టపదులొప్ప
గీతగోవింద కావ్యనిరీతి రీతి
బుద్ధిమంతులు సత్కలాపూర్ణులెలమి. పుట 165

జయదేవుని గ్రంధమునందువలెనె తన గ్రంధమునందును అట్టివానిని పరిశీలింపు మనియే అనువాదకుల అభిప్రాయము. స్వతంత్రభావ కల్పనలతో అనన్య సామాన్యముగా కావ్యానువాదము చేసిన కవిసమ్రాట్టులు శ్రీ చల్లా పిచ్చయశాస్త్రిగారు అభినవ జయదేవులే.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ గట్టి లక్ష్మీ నరసింహశాస్త్రిగారు

శ్రీ కూచిభట్ల ప్రభాకరశాస్త్రిగారు

శ్రీ గీతగోవింద మహాకావ్యమును ఆంధ్రీకరించిన ప్రముఖులలో శ్రీ గట్టిలక్ష్మీ నరసింహశాస్త్రిగారు, శ్రీ కూచిభట్ల ప్రభాకరరాస్త్రిగారును ముఖ్యులు. వీరు ఏకోదరులు. ఇందు గట్టి ప్రయత్నమును చేసినది గట్టివారే. వీరు ప్రస్తుతము పరివ్రాజకాచార్యులై శ్రీ శ్రీ నృసింహభారతీనామధేయముతో చీరాల సమీపమున స్వర్ణగ్రామమున శంకర పీఠమును అధిష్టించియున్నారు. వీరు అరువదికిపైగల గ్రంథములను రచించిన కవులు, పండితులు. ఇందు కావ్యనాటకాది ప్రక్రియలు అనేకములు కలవు. అమరుకము, భగవద్గీత, గాథాసప్తశతి ప్రబోధ చంద్రోదయము, నాగానందము మున్నగు కావ్యములు వీరి అనువాదకౌశలమును తెలుపును. ఆధ్యాత్మికతత్త్వవేత్తలగు వీరు గీత గోవిందకావ్యమును ఆంధ్రీకరించుట ఆంధ్రుల అదృష్టము. 1940 ప్రాంతమున ఈ అనువాదము వెలువడినది ఇది స్వేచ్ఛానువాదము. గేయములను పద్యములుగానే ఆంధ్రీకరించిరి. అనర్గళ కవితా ప్రవాహముతో జాతీయముతో భక్తి భావ భరితముగా రచన సాగినది.

వీరి అనువాదమునకు మచ్చు తునక ఈ క్రింది పద్యము

సీ. కాదు కాదిది భుజంగమ తారహారంబు
తామర తూడుల దండగాని
కాదు కాదిది ఘోరకాల కూటపు మచ్చ
నలగల్వ రేకుల వెలుగుగాని
కాదు కాదిది గరగరలాడు బసుమమ్ము
పూసిన గందపు బొడియెకాని
కాదు కాదిది సుధాకరు పదాఅవ రేక
పెలితమ్మి పువు తొలి దలముగాని.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

సీ. లయతాళరాగాభినయగతి గమకాది
సంగీతశాస్త్ర ప్రశస్తిగాని
రసభావకల్పనారంజితౌచిత్య శృం
గార కావ్యవిధాన కలనగాని
తైలధారాభిన్న తాత్త్వికధ్యాన యో
గాచ్యుత భక్తియోగమునగాని
విద్వత్కవీంద్ర హృద్వికసనా పాదన
ప్రకృతి సాక్షాత్కృతి ఫణితిగాని.

గీ. కృష్ణలీనాత్మ జయదేవకృతి కవీంద్ర
శక్తి శోధింత్రుగాక యష్టపదులొప్పు
గీతగోవింద కావ్యనిరీతి రీతి
బుద్ధిమంతులు సత్కలాపూర్ణులెలమి. పుట 165

జయదేవుని గ్రంథమునందువలెనె తన గ్రంథమునందును అట్టివానిని పరిశీలింపు మనియే అనువాదకుల అభిప్రాయము. స్వతంత్రభావ కల్పనలతో అనన్య సామాన్యముగా కావ్యానువాదము చేసిన కవిసమ్రాట్టులు శ్రీ చల్లా పిచ్చయశాస్త్రిగారు అభినవ జయదేవులే.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ గట్టి లక్ష్మీ నరసింహశాస్త్రిగారు
శ్రీ కూచిభట్ల ప్రభాకరశాస్త్రిగారు

శ్రీ గీతగోవింద మహాకావ్యమును ఆంధ్రీకరించిన ప్రముఖులలో శ్రీ గట్టిలక్ష్మీ నరసింహశాస్త్రిగారు, శ్రీ కూచిభట్ల ప్రభాకరశాస్త్రిగారును ముఖ్యులు. వీరు ఏకోదరులు. ఇందు గట్టి ప్రయత్నమును చేసినది గట్టివారే. వీరు ప్రస్తుతము పరివ్రాజకాచార్యులై శ్రీ శ్రీ నృసింహభారతీనామధేయముతో చీరాల సమీపమున స్వర్ణగ్రామమున శంకర పీఠమును అధిష్టించియున్నారు. వీరు అరువదికిపైగల గ్రంథములను రచించిన కవులు, పండితులు. ఇందు కావ్యనాటకాది ప్రక్రియలు అనేకములు కలవు. అమరుకము, భగవద్గీత, గాథాసప్తశతి ప్రబోధ చంద్రోదయము, నాగానందము మున్నగు కావ్యములు వీరి అనువాదకౌశలమును తెలుపును. ఆధ్యాత్మికతత్త్వవేత్తలగు వీరు గీత గోవిందకావ్యమును ఆంధ్రీకరించుట ఆంధ్రుల అదృష్టము. 1940 ప్రాంతమున ఈ అనువాదము వెలువడినది ఇది స్వేచ్ఛానువాదము. గేయములను పద్యములుగానే ఆంధ్రీకరించిరి. అనర్గళ కవితా ప్రవాహముతో జాతీయముతో భక్తి భావ భరితముగా రచన సాగినది.

వీరి అనువాదమునకు మచ్చు తునక ఈ క్రింది పద్యము

సీ. కాదు కాదిది భుజంగమ తారహారంబు
తామర తూడుల దండగాని
కాదు కాదిది ఘోరకాల కూటపు మచ్చ
నలగల్వ రేకుల వెలుగుగాని
కాదు కాదిది గరగరలాడు బసుమమ్ము
పూసిన గందపు బొడియెకాని
కాదు కాదిది సుధాకరు పదాఅవ రేక
పెలితమ్మి పువు తొలి దలముగాని.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

కాను నేను హరుండ గడు బాధపడినాడ
నోస్మరుండ ; కోపమూని యుఅక
కాలు ద్రవ్వేదేల కయ్యాల కీలీల ?
రాధఁబాసి పొగులు మాధవుండ. పుట 27

ఇందు గల చతుర్ధ భావము అమూలకమైనను సుందరమగు జోడింపు. వీరు సీస పద్యరచనమున చూపిన నేర్పు నిరుపమానము.

వే యేల ? శ్రీలోల ! పాయని నీయెడ
బాటున వనమయ్యె వాసభూమి

ఇట్టి పద్యములందలి గీతి మాధుర్యము ప్రశంస్యము. ఈ జంటకవులు అనువాదమున అనేకములగు మార్పులను చేర్పులనుగావించి మధుర మరందధారలు జాలువారునట్లు తెనిగించి అభినందనీయులైరి.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ భువనగిరి విజయరామయ్యగారు

కవితా కళానిధి, ప్రతిభారవి శ్రీ భువనగిరి విజయరామయ్యగారు గుంటూరు వాస్తవ్యులు. గుంటూరు పట్టణములో లోకల్ ఆడిట్ కార్యాలయములో ఉద్యోగించుచు కవితా వ్యవసాయమును చేసినవారు. ఈ కవీశ్వరులు ఇరువదికిపైగా ఆధ్యాత్మిక గ్రంథములను రచించిరి. వీరు 'తేనె నుడి సోనలు' అను శీర్షికతో రచించిన ఖండ కావ్యములో రాధామాధవలీల అను పేరుతో శ్రీ గీత గోవిందమును స్వేచ్ఛాను వాదము గావించిరి. గేయములను అనువదింపక విడిచిరి. వీరి అనువాద విధానమునకు మచ్చుగా ఒక్క పద్యము.

కనులౌరౌర మదాలసాభలగు వక్త్రంబిందు మత్యుజ్జ్వలం
బు నడల్స్వరమ - ల్త్రాడలౌ గెల్పు గ్రంథ ! లోహో రతి
న్నైను బొందింతు కళావతి ప్రతిభ దన్వీ చిత్రలేఖల్బామ
త్తనువందేసురయావతం బఖిల మొందన్ ధాత్రి జన్మించితే

ఇది దృశౌ తవ మదాలసే (10-7) అను శ్లోకమునకు అనువాదము. ఇచట మదాలస ఇందుమతి మనోరమ రంభ కళావతి చిత్రలేఖ మొదలగు పదములందున్న స్వారస్యము తెనుగుననుగొని రాబడినది. మూలమున పృథ్వీవృత్తమున నుండగా అనువాదకులు మత్తేభమునందు కూర్చిరి. శ్రీ విజయరామయ్యగారు గీతగోవిందము నందలి రక్తితో భక్తితో అనువాదము చేసి ధన్యులయిరి.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ వఝ్ఝమూడి గోపాల కృష్ణయ్యగారు

రసమయ కవితా ప్రసవంతియగు జయదేవ కవీంద్రుని గీత గోవిందమును ఆంధ్రీకరించినవారిలో వాఙ్మయ మహాధ్యక్షులు, డాక్టర్ వఝ్ఝ మూడి గోపాలకృష్ణయ్య గారు ప్రఖ్యాతిగాంచినవారు. బాల్యము నుండియు సారస్వత సేవ జేయుచు హైదరా బాదు నగరమందున్న ప్రాచ్యపరిశోధన సంస్థకు అధ్యక్షులుగ నుండిరి. ఈ కవి శేఖరులు మరుగునపడిన అనేక ప్రాచీన కావ్యములను వెలుగునకు తెచ్చిరి. వీరు ఇరువదికి పైగా రచనములను చేసినట్లు తెలియుచున్నది. కవితారాధనలో కాకలు తీరిన కవీంద్రులగుటచే వీరి శ్రీగీతగోవిందాంధ్రీకరణము సుకృతియని పండిత ప్రకాం డుల మెప్పును పొందినది. ఈ అనువాదమునకు ప్రేరకులు శ్రీ రాజా యం. అర్. అప్పారావుగారని కవిగారు పీఠికలో తెలిపిరి. శ్రీ గోపాలకృష్ణయ్యగారి అనువాదము స్వేచ్ఛానువాదము. వీరు గేయములనుకూడ పద్యములోనే తెలిగించి నవ్యతను ప్రకటించిరి.

శ్రీ గీతగోవిందానువాదమునకు జయదేవకృతి అను పేరిడిరి. ఇది వీరి ధారాశుద్ధికి నికషోపలము. తెలుగు నుడికారముతో, పదలాలిత్యముతో జయదేవుని మాధుర్యమును ఆంధ్రీమునకు అందించి ధన్యులయినారు ఈ కవి శేఖరులు.

నీల మేఘముడాలు డీలుసేయ గజాలు
        శుభకరంబగు మేని సొబగువాఁడ
వీనుల విందుగావించి సొక్కెడు రక్తి
        వేణుగానంబు కావించువాఁడ
భక్తులాపదలలోబడి పేడుకొనునెడ
        కరుణాంతరంగిపై కాచువాఁడ
గోపాలకులు గోవులాపదన్ బడువేళ
        మహిధరంబును దాల్చి మనుచువాఁడె

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

అల కుచేలున కొసగితి వమిత భాగ్య
మాప్తి రచించినాఁడ వహ ! గజేంద్రు
మంగళము పాడి వేడితి మాధవుండ
నన్ను దయజూడుమా కరుణాలవాల !

ఇది శ్రితకమలా అనుద్వితీయాష్టపది అనువాదమందలిది. జయదేవునకుగల సరసపద ప్రయోగము, అనర్గళధారాశుద్ధి, పదలాలిత్యము గలదనుటకు ఈ పద్యము నిదర్శనము.

"తనపై పంచశరుండు ముమ్మురముగాఁదాకింపనై" పుట 38
"గోపకామినీ తతికిని ముద్దు ముచ్చటలు" పుట 54
"మలమల మాడ్చుమో మలయ మారుతమా" పుట 69

ఇట్లు తెలుగు నుడికారముతో వీరి కవిత్వము కమ్మగా సాగిపోయినది. జయదేవుని కవితా వైభవమునకు ముగ్ధులై జయదేవకృతిని రచించిన డాక్టర్ శ్రీ గోపాల కృష్ణయ్యగారు ప్రశంస్యులు.

Dr. Urmila Sharma Collection, Varanasi

CC0. In Public Domain, Digitizagtion by eGangotri

శ్రీ కన్నెకంటి రాజమల్లాచారిగారు

శ్రీ కన్నెకంటి రాజమల్లాచారిగారు 'యమునాతీరం' అను నామముతో గీత గోవింద కావ్యమునకు స్వేచ్ఛగా గేయాను వాదముచేసిరి. ఈ కృతికర్త మార్కాపుర వాసవీకన్యకాపరమేశ్వరీ కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పనిచేయుచున్నారు. వీరు కవులేగాక మధురగాయకులును.

